ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : పదిహేడవ రోజు)
సోమవారం, 13, మార్చి 1989.

(ఉదయం 8.50 గంటలకు సమావేశమైనది.)
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నలు - వాటికి సమాధానములు

మోడల్ మండలాలలో పర్యాటక కేంద్రాలు

151—

* 8159 - శ్రీమతి పి. వెంకటరత్నం (తిరువూరు), యు. వెంకటేశ్వర్లు (బాపట్ల) :—చిన్నతరహా పరిశ్రమలు, పర్యాటకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా :

(ఆ) మోడల్ మండలాలలో పర్యాటక కేంద్రాలను నెలకొల్పుటకు ప్రభుత్వమునకేమైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) ఎందుకు, అందుకు సంబంధించిన వివరాలేవి ?

Minister for Tourisam (Sri Basheeruddin Babukhan) :— (a) No Sir.

(b) Does not arise.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—అధ్యక్షా ! అసలు మండలాలకు మోడల్ మండలాలకు మధ్య తేడా ఏమి ఉంది ? మోడల్ మండలాలకు అదనపు సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా ? ఇతర విషయాలలో కూడా మోడల్ మండలాలకు ఉన్నటువంటి ప్రత్యేకతలు ఏమిటి ?

Sri Basheeruddin Babu Khan :—Model Mandals are selected by the Government. For each District, one Model Mandal.....

Sri P Venkatapathi :—How many Model Mandals are there ?

Sri Basheeruddin Babu Khan :—The list is with me.....

శ్రీ పి. వెంకటపతి :—వాటికున్నటువంటి ప్రత్యేకతలు ఏమిటి ?

మిస్టరు స్పీకరు :—ప్రత్యేకతలు ఏమీ లేవని అన్నారు.

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి. వెంకటపతి :—ప్రత్యేకత ఏమీ లేకపోతే మోడల్ మండలం అనేది ఎందుకు ?

మిస్టరు స్పీకరు :—మోడల్ మండలం అంటే దానిలో కాన్‌సెంట్రేట్ చేసి దానిని అభివృద్ధిచేసి ఆ ప్రకారంగా మొత్తం మండలాలను అభివృద్ధి చేయవచ్చునని.

Sri Basheeruddin Babu Khan :—For example, in Anantapur, only one model mandal is there where there is tourist interest. Hindupur is only one model mandal in Anantapur District with tourist importance.

శ్రీ పి. వెంకటపతి :—దానికి అసలు పంచాయతీరాజ్ మినిస్టరుగారు సమాధానం చెప్పవలసి ఉంది.

Sri V. Sriramulu (Wardhannapeta) :— Is it only Hindupur in Anantapur District ?

Sri Basheeruddin Babu Khan :— Wherever there is tourist importance or interest, that particular model mandal.....

(Interruption)

శ్రీ పి. వెంకటపతి :—దీనికి పంచాయతీరాజ్ మంత్రిగారు సమాధానం చెప్పవలసి ఉంది. ఇది పర్యాటకశాఖ మంత్రిగారికి ఎట్లాగ పోయింది?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—అధ్యక్షా! ప్రశ్న టూరిజం మినిస్టరుగారని అడిగారు కనుక వారు టూరిజం పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పారు. అసలు మండలానికి, ఆదర్శ మండలానికి తేడా ఏమిటి అంటే-1104 మండలాలు ఒకేసారి ఒకే పద్ధతిలో అన్ని సౌకర్యాలు సమకూర్చు కొనడానికి ప్రభుత్వానికి సాధ్యంకాదు కనుక ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులను బట్టి ప్రతి జిల్లాకు కనీసం ఒక ఆదర్శ మండలం ఉండాలని, అందులో అక్కడ పోలీసు స్టేషను, జూనియర్ కళాశాల, మార్కెట్‌యార్డు మొదలైన సర్వ సౌకర్యాలు కలుగచేయాలనేది ఉద్దేశం. ఇది పరమార్థమైనటువంటి విషయం కనుక ఈ విషయాలన్నీ క్రోడీకరించి, కేంద్రీకరించి ఆదర్శ మండలం ఏర్పాటు చేయాలనేది ఉద్దేశం. ఈ విధంగా ఒక ఆకృతి అందుకోబోతున్న దని చూపాలనే విధానంతో ఈ ఆదర్శ మండలాలు ఏర్పాటు చేయబడ్డాయని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—రెవిన్యూ మండలాలను, పంచాయతీ మండలాలను ఒక మండలంగా కలిపి ఒక వ్యవస్థను నడపడానికి ఉద్దేశించబడింది మోడల్ మండలం అని మాకు యివ్వబడిన అవగాహన. అది కరక్టా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఒక మోడల్ మండలమేకాదు, ప్రతి మండలం కూడా రెవిన్యూ అండ్ పంచాయతీరాజ్ కోటర్మినస్. అన్నిరకాలుగా ఆవర్భించడంగా చేయాలని వాటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరికైనా చూడడానికిగాని, మనం చూసుకొనడానికిగాని అది అన్నిరకాలుగా అభివృద్ధి పొందితే బాగుంటుందని – అన్నీ ఒకసారి చేయలేము కనుక అది ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు :—ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా అన్ని ఏర్పాట్లతో యిప్పటికి ఎన్ని మోడల్ మండలాలను ఏర్పాటు చేశారు, ఎన్ని మోడల్ మండలాలు పూర్తి అయినాయి ?

మిస్టరు స్పీకరు :—అది వేరే ప్రశ్న. ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు.

పర్వాడ మండలంలోని స్వయంభువరం గ్రామంలో సరుగుడు చెట్ల అమ్మకం

152—

* 10572 – సర్వశ్రీ పి. అప్పలనాయుడు (పరవాడ), కె. చిట్టినాయుడు (పాడేరు), యం.వి.వి. సత్యనారాయణ (చింతలపల్లి), ఎ. రామచంద్రరావు (పెందుర్తి) :—రెవెన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విశాఖపట్నం జిల్లాలోని పర్వాడ మండలంలోగల స్వయంభువరం గ్రామంలోని భూస్వాములు అదే గ్రామానికి చెందిన సర్వే నెంబర్లు 36, 74/1 నుండి 7, 150, 35, 37/2, 54, 158, 33/3, 74/4, 69, 140/1 లలో గల సరుగుడు చెట్లను అమ్మి 4 లక్షల రూపాయలను అక్రమంగా ఆర్జించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు భూస్వాములపై తీసుకొన్న చర్య ఏమి ?

రెవిన్యూ శాఖామాత్యులు (శ్రీ డి. వీరయ్య చౌదరి) :—(అ) పరవాడ మండలంలోని స్వయంభువరం గ్రామంలోని సర్వే నెం. 150 భూమిలో 50 సెంట్లు మరియు సర్వే నెం. 7లో 50 సెంట్ల భూమిలోతప్ప ఎచ్చటనూ సరుగుడు చెట్లను అక్రమముగా విక్రయము చేయుట జరుగలేదు.

(ఆ) అక్రమముగా పంట విక్రయము జరుగుతున్నదని కలెక్టరుగారికి సమాచారము అందినందున, సంబంధిత మండలాధికారి కలెక్టరుగారి ఆదేశముల ప్రకారం విక్రయములను నిలుపుదలచేసి పంటను వేలము వేసినారు. దీనిపై అక్రమణదారులు హైకోర్టులో రిట్ నెంబరు 1201 89 ని దాఖలు చేసినారు. హైకోర్టులో సదరు రిట్ ఇంకను పరిష్కారం కాలేదు.

శ్రీ పి. అప్పలనాయుడు :—అధ్యక్షా! గత 20 సంవత్సరాలునుంచి భూస్వాములు జరుపుతున్నటువంటి ల్యాండు గ్రాబింగు సమస్య ఇది. 1983లో మొట్టమొదటగా నేను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు ముఖ్యమంత్రిగారికి చెబితే వారు ఎంక్వయిరీకి ఆదేశాలు జారీ చేశారు. ఎంక్వయిరీ జరిపిన పట్టాలన్నీ క్యాన్సిలు చేయడం జరిగింది - భూస్వాముల తాలూకువి. కాని యిప్పటికి ఆ భూస్వాముల ఆక్రమణలోనే వున్నటువంటి విషయాన్ని నేను రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారు సర్వే నెం. 150 భూమిలో 50 సెంట్లు మరియు సర్వే నెం. 7లో 50 సెంట్లు భూమిలో తప్ప ఎచ్చటనూ సరుగుడు చెట్లను అక్రమముగా వికయ్రము చేయుట జరుగలేదని చెప్పారు. అది వాస్తవంకాదని మనవిచేస్తున్నాను. సర్వే నెం. 7 లో 7 ఎకరాల 89 సెంట్లు విస్తీర్ణంలో 15 మంది, 23/3లో ముగ్గురు, 34/1లో ఒక కుటుంబానికి చెందిన 10 మంది, సర్వే నెం. 35లో భూస్వాములైనటువంటివారు 2 ఎకరాల 50 సెంట్లు ఆక్రమణ చేశారు. సర్వే నెం. 36లో 3 ఎకరాల 60 సెంట్లు ఆక్రమణ చేశారు. సర్వే నెం. 37/2లో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు 29 ఎకరాల 50 సెంట్లు భూఆక్రమణ చేశారు. ప్రభుత్వాధికారులతో లాలూచీపడి పట్టాలు లేకుండా, సాగుబడి రిజిష్టరులో భూమి ఖాళీగా వుందని వ్రాయడం జరుగుతున్నది. కాని భూమి మీద తోట ఉంటుంది. ఆ విధంగా భూస్వాములు, అధికారులు లాలూచీపడి రికార్డులలో ఫలసాయం లేదని తప్పుడు రికార్డులు చూపించి అమాయకులైన ప్రజలకు యిచ్చిన పట్టాలను దురాక్రమణచేసి తోటలు పెంచుకొని అమ్ముకున్నటువంటి విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాను. వెంటనే అధికారులు వారిమీద చర్యలు తీసుకుని - ఈ విషయంలో 17-10-88న ఈ సరుగుడు తోటలను సీజ్ చేసే విషయంలో కలెక్టరు ఆదేశాలు జారీ చేశారా? లేదా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలో అడిగిన సర్వే నెంబర్లలోని 76 ఎకరాల 12 సెంట్లలో 24 ఎకరాల 40 సెంట్లకు యిది వరకే ప్రొవిజనల్ మరియు డి-ఫారం పట్టాలు జారీ చేయడం జరిగింది. మిగిలిన భూములు ఆక్రమణలో వున్నమాట వాస్తవం. ఒక ఎకరంలో సరుగుడుతోట కొడితే కలెక్టరు వేలం వేయడం జరిగింది. దానిపై వారు కోర్టుకెళ్లి ఉత్తర్వు తెచ్చారు. సరుగుడు తోటలు ప్రభుత్వ ఆధీనంలో వున్నవి వెరిఫై చేయడం, అర్హత వున్నవారికి పట్టాలు యివ్వడం, అర్హత లేనివారిని తొలగించడానికి కలెక్టరు చర్య తీసుకొంటున్నారు.

శ్రీ పి. అప్పలనాయుడు :—ఆక్రమణలోవున్న తోటలను గుర్తించడం జరిగింది. నోటీసులు జారీ చేయడం జరిగింది. వారిని తొలగించి ఆ సరుగుడు చెట్లను వేలం వేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. అలా వేయకుండా భూస్వాములు యింకా ఆక్రమించుకొని వుండడానికి కారణం ఏమిటి ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ప్రభుత్వం భూస్వాములకు అండగా వుండడం లేదు. ఆక్రమించుకొన్న వారి లిస్టు వుంది. అర్హులైనవారికి పట్టాలు యిచ్చి, అర్హత లేనివారిని తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. కోర్టు స్టే ఉత్తర్వులను వెకేట్ చేయించడానికి కూడా ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ పి. అప్పలనాయుడు :—అధికారులు లాలూచీ అయ్యారు—కాబట్టి ఒక కమిటీ వేసి.....

మిస్టర్ స్పీకర్ :—ప్రతిదానికీ కమిటీ వుండదు. చాలా స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది. దాంట్లో డౌట్ లేదు.

శ్రీ పి. అప్పలనాయుడు :—రికార్డులలో ఫలసాయం లేదంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—స్టే వెకేట్ చేయించడం జరుగుతుంది.

శ్రీ పి. అప్పలనాయుడు :—ఇంకా చాలా వుంది . ....

మిస్టర్ స్పీకర్ :—అది కూడా విచారణలోకి తీసుకుంటారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—వారు చెప్పిన ప్రకారం 78 ఎకరాల 12 సెంట్లు కాక యింకా ఏమైనా వుంటే, వారు తెలిపితే చర్య తీసుకుంటాము.

శ్రీ పి. అప్పలనాయుడు :—ఇందులో వాస్తవం లేకపోతే నాకు శిక్ష యివ్వండి - ఆ వివరాలు అన్నీ వున్న పేపర్సును మంత్రిగారికి పంపుతున్నాను. విచారణ జరిపించడానికి.

(పేపర్సు మంత్రిగారికి పంపించారు)

పంచాయతీలు వృత్తిపన్నును వసూలు చేయుట

1531—

*10075 - (ఎల్) - సర్వశ్రీ డి. చిన మల్లయ్య, (ఇందుర్తి) యు. సాంబయ్య, (నేదేళ్ళ) ఎం. ఓంకార్ :—పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) వృత్తి పన్ను వసూలు చేయు అధికారాన్ని గ్రామ పంచాయతీల నుండి తొలగించి, వాణిజ్యపు పన్నుల శాఖకు అప్పగించిన విషయం వాస్తవమేనా;

(ఆ) గ్రామ పంచాయతీలకు నష్టం వాటిల్లుచున్నప్పటికీ ఆ అధికారాన్ని తిరిగి వాటికి ఇవ్వని విషయం వాస్తవమేనా;

(ఇ) ఐనచో, అందుకుగల కారణము లేవి?

పంచాయతి రాజ్ శాఖ మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్) :—(అ) అవునండీ.

మాత్రమే యిచ్చినామని మంత్రిగారు చెబుతున్నారు. ఆడిట్ కాకపోయినా వారి డబ్బు వారికి ముందు చెల్లించి ఆ తరువాత మీరు ఆడిట్ చేయించుకోండి. వారికి యివ్వవలసిన మొత్తం డబ్బు చెల్లించండి. అసలే గ్రామ పంచాయతీలు ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఇంతకు ముందు వసూలు చేసినటువంటి డబ్బు వారికి యిచ్చి వేస్తే బాగుంటుంది. యిది అన్యాయం. ఎక్కౌంట్సు తేలిన తరువాత మినహాయించుకోవచ్చు.

శ్రీ పి. చంద్రశేఖర్ :—సభ్యులు గమనించాలి. దీని గురించి 1987 సంవత్సరములో ఏక్టు అయినది. 1987 సంవత్సరము ఆడిట్ రిపోర్టు రావలసి ఉంది. మూడు సంవత్సరాలు ఆడిట్ కావలసి ఉంది. ఆడిట్ రిపోర్టు రాగానే వారి బాక్సులు వారికి యివ్వడం జరుగుతుంది.

శ్రీ యస్. విజయరామరాజు (నాగూరు) :—ప్రొఫెషనల్ టాక్సు ప్రభుత్వం వసూలు చేస్తున్నట్లుగా పంచాయతీలలో కూడా ప్రొఫెషనల్ టాక్సు వసూలు చేయాలని ఆదేశాలిచ్చారా?

శ్రీ పి. చంద్రశేఖర్ :—లేదండి.

సాంఘిక సంక్షేమ శాఖ అధికారులచే నిధుల దుర్వినియోగం

154—

*8885-సర్వశ్రీ ఎస్. చంద్రమౌళి (చీరాల), సి హెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల), జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట), సి. విఠల్ రెడ్డి (నర్సాపురం), మహమ్మద్ రజబ్ అలి (సుజాతా నగర్), యు. నారాయణ రావు (మునుగోడు) :—సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

(అ) బి. జె. ఆర్. కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బి. ఆర్. అంబేద్కర్ కళాశాల మొ॥ నగర కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ అధికార్లు సుమారు ఏడు లక్షల రూపాయిల మేరకు నిధుల దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్ర వ్యాప్తంగా యితర అనేక కళాశాలలు మరియు వసతి గృహాలలో కూడా అట్టి మోసపూరిత కార్యక్రమాలు జరుగుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఈ విషయంలో విచారణ చేయుటకు ఒక సమితిని నియమించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ జి. అప్పలసూర్యనారాయణ) :—

(అ) అవునండి.

(ఆ) నల్గొండ, కడప, విశాఖపట్టణం, విజయనగరం, గుంటూరు జిల్లాలలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలున్నాయి.

(ఇ) లేదండి. నల్గొండ, కడప జిల్లాలలో జాయింటు కలెక్టర్లను విచారణాధికార్లుగా నియమించడం జరిగింది. జంట నగరాలకు సంబంధించి (నిధుల అమలు శాఖ) డైరెక్టరు జనరలు, అవినీతి నిరోధక శాఖ సి.బి.సి.ఐ.డి. వంటి సంస్థలు ఇచ్చిన పలహా ప్రకారం చర్యను తీసుకోవడం జరుగుతున్నది. విశాఖపట్టణం, విజయనగరం, గుంటూరు జిల్లాలలో నిందితులైన అధికార్లపై శాఖాపరమైన చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ డా. యస్. చంద్రమౌళి :—సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో చాలా అవినీతి జరిగిన మాట నిజమేనా అంటే, 'అవునండి' అని మంత్రిగారు సమాధానం చెప్పారు. ముఖ్యంగా సిటీలో కాలేజీ విషయాన్ని బయటకు తీసుకుని వస్తూ యీ రాష్ట్రములో జరిగినటువంటి అవకతవకలు గురించి సభ దృష్టికి తీసుకుని రావాలన్నది మా ఉద్దేశ్యము. వారు ఒప్పుకున్నారు. యిట్లాంటి అవకతవకలు రాష్ట్రంలో యితర జిల్లాలలో కొన్ని చోట్ల జరిగినట్లు ఒప్పుకున్నారు. యిట్లాంటి అవకతవకల పలన యితర కాలేజీలలో ఏ మేరకు ఎంత నష్టాన్ని కలుగచేసినారు? సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటులో దీనికి సంబంధించిన అధికారులను ఎంత మందిని సస్పెండు చేసి వారి మీద చర్యలు తీసుకున్నారో మంత్రిగారు తెలియజేస్తారా? హాస్టల్సులో అనేక మైన అవినీతి కార్యక్రమాలు—చేసినటువంటి వార్డెన్ల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటువారు సప్లయి చేస్తున్నటువంటి పుస్తకాలు బయిట బజార్లలో ఓపెన్‌గా అమ్ముతున్నారు. యిది చాలా హాస్యాస్పదం మా నియోజకవర్గమైన—మార్కాపురం డివిజనులో అమ్ముతుంటే మీ డిపార్టుమెంటుకు ఫిర్యాదు చేస్తే ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. వీటి అన్నింటిని విచారణ చేయించడానికి సభా సంఘాన్ని ఏర్పాటుచేసి న్యాయం చేకూర్చుతారా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—1987 సంవత్సరములో అప్పటి సోషల్ వెల్‌ఫేర్ మినిష్టరు ఎంక్వారీ చేయుమని ఇన్‌స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. మూడు ఇనిస్టిట్యూషన్సు మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. 244 నాన్ ఎగ్జిస్టింగ్ స్టూడెంట్సు విషయంలో 3 లక్షల 65 వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఐడెంటిఫై చేయడం జరిగింది. విజిలెన్సు డిపార్టుమెంటుకు సంబంధించిన తనిఖీ విభాగము యీ ప్రోబ్‌లోకి వెళ్లడం జరిగింది. 1984-85, 85-86, 86-87, సంవత్సరాలలో 7 లక్షల 87 వేల రూపాయలకు 377 ఫిక్టీషియస్ కేసులున్నట్లుగా క్రాస్ అవుట్స్ ఐడెంటిఫై చేయడం జరిగింది. యిద్దరు జాయింటు డైరక్టర్సును, డిప్యూటి డైరక్టరును అసిస్టెంటు డైరెక్టరును సస్పెండు చేయడం జరిగింది. ట్రిబ్యునల్‌కు వారు వెళ్లడం జరిగింది. గవర్నమెంటు చేసిన యాక్షన్ బాగుందని స్టే యివ్వలేదు, సుప్రీంకోర్టు కూడా స్టే యివ్వలేదు. రెవ్యూ పిటిషను వేస్తే—అందులో

టైము లిమిట్ యిచ్చినారు. ఏప్రియల్ 30వ తేదీలోగా చర్యలు తీసుకోపలసిందిగా చెప్పడం జరిగింది. ఆఫీషియల్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—బాబు జగ్‌జీవన్‌రామ్ కాలేజి, అంబేద్కర్ కాలేజీలలో మొదలయినటువంటి నగర కళాశాలలో సుమారు ఏడు లక్షల రూపాయలు మేరకు అవినీతి జరిగింది. అదే విధంగా నల్గొండ 1986-87 సంవత్సరములో 4,21,000 రూపాయలు దుర్వినియోగం జరిగింది. అదే విధంగా నల్గొండ జిల్లాలో 1984-85 సంవత్సరములో 2కో,07,000 రూపాయలు దుర్వినియోగం జరిగింది. మొత్తం 60,28,000 రూపాయలు అవినీతి జరిగింది. సిడీలో బాబుజగ్‌జీవన్‌రామ్ కాలేజీ, డాక్టరు అంబేద్కర్ కాలేజీ మొదలయిన కాలేజీలలో జరిగిన 7 లక్షల రూపాయల దుర్వినియోగం, మొత్తం కలుపు కుంటే 67 లక్షల రూపాయల దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమేనా? యింతవరకు దీని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? మన రాష్ట్రములో మొత్తం జరిగినటువంటి అవినీతి విషయంలో క్షుణ్ణంగా పరిశీలించేందుకు హౌస్ కమిటీని వేయడానికి మంత్రిగారు అంగీకరిస్తారా? ఆ డబ్బు రాబట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వారిని సస్పెండు చేశారా? లేక వదిలిపేశారా? మంత్రిగారు హౌస్ కమిటీ వేసే విషయం పరిశీలిస్తారా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—సభ్యులు నల్గొండ జిల్లాలో 4,21,000 రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఐడెంటిఫై చేసారు. ఈ ఇర్రెగ్యులారిటీస్ గురించి ఎ సి బి ఇన్వెస్టిగేషన్ గురించి ఈ సర్కు ఎంటరెస్ట్ చేయడం జరిగింది. మా దగ్గర స్టాఫ్ లేని కారణంగా దీని విషయంలో ఎక్కౌంటెంట్ జనరల్ కార్యాలయంలోని సవరేటు వింగ్ ద్వారా లెక్కలు తేల్చాము. 56,00,000 రూపాయలు కన్‌ఫర్మ్ అయినది. శ్రీ యస్. రామస్వామి, డిప్యూటీ డైరక్టరు గారిని సస్పెండు చేశారు. వారు ట్రిబ్యునల్‌కు వెళ్లితే రీఇన్‌స్టేట్ చేయమని ట్రిబునల్‌కు చెప్పడం జరిగింది. ట్రిబ్యునల్‌కు ఈ ఆర్డరు విషయంలో టైము యివ్వండి, ఆయన మీద కేసులు ఉన్నాయి అని చెప్పడం జరిగింది. ట్రిబ్యునల్ నుంచి యింకా ఇన్‌స్ట్రక్షన్స్ రాలేదు. జాయింట్ కలెక్టరు గారిని రిపోర్టు పంపమని అడిగాము. రిపోర్టు వచ్చినది. యాక్షను ఇనిషియేట్ చేయడానికి వెంటనే రెడిగా వుంది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—అధికారులను అరెస్టు చేశారా? వారి మీద క్రిమినల్ కేసులు పెట్టవచ్చు, వారిని సస్పెండు చేసి వదలి వేశారా? అరెస్టు చేశారా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—సస్పెండు చేయడం జరిగింది. జాయింట్ కలెక్టరు రిపోర్టు కావాలని అడిగితే వారు రిపోర్టు పంపించారు. దీని మీద వెంటనే చర్యలు తీసుకోవడానికి రెడిగా ఉన్నాము. సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఓ. హనుమంతు (పాలేరు) :—కాలేజీలోనే కాకుండా—రూరల్ ఏరియాలలో కూడా యస్. సీల, యస్. టీల విషయంలో స్కాలర్‌షిప్స్ వారికి యివ్వవలసిన పుస్తకాలు, బట్టలు యివ్వకుండా దుర్వినియోగం చేస్తున్న మాట నిజమేనా? నా ని జకవర్గంలోని కూసుమంచి దగ్గర, దేవినేని పల్లి అండాడితాండ ఉంది. వారి పిల్లలకు బట్టలు యివ్వలేదు. స్కాలర్‌షిప్స్ యివ్వలేదు. ఈ దుర్వినియోగం అరికట్టడానికి హౌస్ కమిటీని నియమిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కాబట్టి అ చిధముగా ఒక హౌస్ కమిటీని నియమిస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—మా నాయకులు అయిన రామారావుగారు కూడా అదే ఉద్దేశ్యముతో చెప్పారు. కాబట్టి వీటి విషయములో స్టేట్ లెవలు కమిటీని వేద్దామని అన్నారు. ఆ కమిటీలో సోషల్ వెల్‌ఫేరు సెక్రటరి గారు, ఫైనాన్స్ సెక్రటరీగారు, ఎడ్యుకేషను సెక్రటరీగారు ఉంటారు. ఏంటీ కరప్షన్ బ్యూరోకు చెందిన డిజిలెన్స్ ఉద్యోగులు కూడా ఉంటారు. వీరి అందరితో ఒక కమిటీని స్టేట్ లెవలులో ఏర్పాటు చేసి కొన్ని గైడు లైన్సు తయారుచేసి యిటువంటి అవకతవకలు ఎరాడికేట్ చేయాలని ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రిన్సిపాల్ సెక్రటరీ గారి ఆధ్వర్యములో మీటింగు కూడా జరిగింది.

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి :—1984-85 లో ఈ మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. ఇందులో మొత్తం 56 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిలే యిప్పటికీ విచారణ చేస్తామంటున్నారు: ఇది రెండు మూడు జిల్లాల సమస్య కాబట్టి దీనిమీద హౌస్ కమిటీ వేయడానికి మంత్రిగారు అంగీకరిస్తారా ? ఉ॥ 9.0(

(జవాబు లేదు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :—ఇపుడు మంత్రిగారు దుర్వినియోగం జరిగిన సంఘటనలు కొన్ని చెప్పారు. కాని వారు సిస్టమేటిక్‌గా ఈ కరప్షన్‌ను తగ్గించడానికి ఈ రకమైన చర్యలు తీసుకుంటున్నారు అనేది కనిపించడంలేదు. కొంతమందిని సస్పెండు చేశామంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత 5, 6 సంవత్సరాలనుంచి ఈ విషయాలన్నీ ఈ హవుస్‌లో డైజ్ చేసాము. దానిమీద కొంతమందిని సస్పెండు చేస్తున్నారు. తరువాత ఎవరో వచ్చి ఎన్‌క్వయిరీస్ చేయగానే వారు రివోక్ అవుతున్నారు. ఇంతకుముందు మీ దృష్టికి వచ్చినవారు ఊస్ట్ అయినవారు ఎవరైనా ఉన్నారా ? వారిదగ్గర డబ్బును రికవరీచేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు ? ఎంత రికవరీ చేశారు ? అదే రకంగా ఒక్క ఏ. సి. కాలేజీ గుంటూరులోనే ఒక గుమస్తా వీటిని డీల్‌చేసి అందిన కాడికి బోగస్ బిల్లులు ట్రాన్స్‌ఫర్ చేస్తే లక్ష రూపాయలు యిచ్చి మరల అదే సీటుకు వచ్చాడు. 50 లక్షల రూపాయలు ఏ. సి. కాలేజీలో స్టూడెంట్సు డబ్బు

దుర్వినియోగం అయినట్లు తెలుస్తున్నది. స్టూడెంట్సు అంటెండెన్సు లేకుండా వారి పేరుతో డబ్బు యిచ్చిన కేసులు ఉన్నాయి. కాబట్టి వీటన్నింటిని కంప్యూటరైజేషన్ చేసి యిటువంటివి ఎలిమినేట్ చేయడానికి ఆలోచన చేస్తారా? ఇంతకుముందు వచ్చినవారి నుంచి కూడా డబ్బు రికవరీ చేసుడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ పి. వెంకటపతి :—ప్రత్యక్షంగా బి. సి. వెల్‌ఫేర్ కమిటీవారు గుంటూరుకు వచ్చినపుడు గుంటూరులో స్టూడెంట్సు మేనేజిమెంటు చేసే హాస్టల్సుకు స్టూడెంట్సు తీసుకువెళ్ళి కమిటీ వారికి చూపించినపుడు అక్కడ హాస్టలు బోర్డు లేకుండా, బోర్డు వుండి స్టూడెంట్సు లేకుండా పిల్లలు లేని పరిస్థితిని చూసారు. అక్కడ ప్రత్యక్షంగా 10 లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగిన హాస్టల్స్‌ను చూపించారు. అంత స్పష్టంగా వున్న వాటిమీద కూడా ఈ ప్రభుత్వం చర్య తీసుకోకపోతే ఈ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు మీద ప్రభుత్వానికి ఏమి నమ్మకం ఉంటుంది?

శ్రీ జి అప్పల సూర్యనారాయణ :—ఇంద్రసేనారెడ్డిగారు అడిగిన దానికి సమాధానం ఏమిటంటే—మూడు కాలేజీలలో దుర్వినియోగం జరిగిందనే ఉద్దేశ్యంతో ఒక డెప్యూటీ డైరెక్టరును, ఒక అసిస్టెంటు డైరెక్టరును, ఇద్దరు జాయింటు డైరెక్టర్లను, 27 నాన్ గెజిటెడ్ ఆఫీసర్సును కూడా సస్పెండు చేయడం జరిగింది. అదే విధంగా మాకు ఎక్కడ కంప్లెయింట్ వచ్చినా యాక్షన్ తీసుకుంటున్నాము. అదే విధంగా కడప జిల్లాలో ఒక డిప్యూటీ డైరక్టరును, ముగ్గురు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్సును కూడా సస్పెండు చేయడం జరిగింది. నల్లగొండ జిల్లాలో కూడా అక్కడ ఉన్న రిపోర్టు ఆధారంగా తీసుకొని ఎన్. రామస్వామి యింక యితర నాన్ గెజిటెడ్ ఆఫీసర్సును సస్పెండు చేసాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఆఫీసర్సునుంచి వారు దుర్వినియోగం చేసినది ఎంత మొత్తం రికవరీ చేసారు?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—ఇపుడు ఈ నలుగురు ఆఫీసర్సు మీద విజిలెన్సువారికి పంపి స్క్రూటినీకి పంపాము. వారికి చార్జి మెమోలు పంపించడం కూడా జరిగింది. వారినుంచి సమాధానం వచ్చిన వెంటనే వారిపైన వెరిఫికేషన్ జరిగిన వెంటనే డిపార్టుమెంటు ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—గుంటూరు జిల్లానుంచి ఏమీ కంప్లెయింట్సు లేవా ? అక్కడ చాలా గోలగా ఉంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :—గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలనుంచి రెండు చార్జీలు ఉన్నాయి. అవేమంటే—మేము ఎమౌంట్స్ యిచ్చాము. కాని అది రీ ఎంబర్సుమెంటు చేయకుండా అట్లాగే ఉంచేసుకుంటున్నారు. ఆ విధంగా కొంత మొత్తం కాలేజీలలో ఉన్నట్లు

అయిడెంటిఫై అయింది. తరువాత కొన్ని మాల్ ప్రాక్టీసెస్‌ను కూడా అయిడెంటిఫై చేయడం జరిగింది. ఈ రీఎంబర్స్ కాని మొత్తం ఖచ్చితంగా గవర్నమెంటుకు యిచ్చి వేయాలని మా డిపార్టుమెంటువారు తెలియజేసారు. మేము 5 కోట్ల రూపాయలు దీనికొరకు యివ్వడం జరిగింది. దానిమీద రెండు కోట్ల రూపాయలు వాపసు వచ్చింది. ఇంకా మూడు కోట్ల రూపాయల విషయంలో ఇన్‌ఫర్‌మేషన్ అడిగాము.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు ఆయన దగ్గర ఉన్న ఇన్‌ఫర్‌మేషన్‌తో సంతృప్తికరంగా సమాధానం యిచ్చారు. ఇపుడు మంత్రిగారు రికార్డులు ఏమీ లేకుండా చెప్పడానికి అష్టావధానం చేయలేరు కదా ?

శ్రీ పి. వెంకటపతి :—ఇపుడు స్టూడెంట్సు మేనేజిమెంటు చేసే హాస్టల్సులో పప్పు, నెయ్యి యివేమీ లేకుండా లక్షల రూపాయలు మొత్తం సెంట్ పెర్సంట్ తినివేస్తున్నారు. దీని మీద ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. దీనిమీద ఏమి పిగ్‌వెంటివ్‌యాక్షన్ తీసుకోవాలని అనేది చూడాలి. దానిమీద ఏమి ఎంక్వయిరీ చేయాలని ఆలోచన చేయాలి. ఇపుడు జరిగిన వాటికి సమాధానం చెప్పారు. ఇకముందు విషయం ఆలోచించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—దీనిమీద ఎంక్వయిరీ చేయడానికి ఒక హవుస్ కమిటీని వేయాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :—ఇపుడు జిల్లాలవారీగా పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో మంత్రిగారితో సహా అందరూ ఒప్పుకున్నారు. మిస్‌అప్రొప్రియేషన్ జరిగింది. అంతేకాకుండా మలకపేట డెఫ్ అండ్ డంబ్ హాస్టలులో సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారు నడిపిస్తున్న దానిలో పిల్లలు నాశిరకం భోజనం పెడుతున్నారని అడిగితే వారిని బయటకు పంపి హాస్టలు తాళాలు వేసినారు. దానిమీద మాజీమంత్రి గారిని ఘెరావో కూడా పిల్లలు చేసారు. ఆ విధంగా యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు నడుస్తున్నది. ఈ హాస్టల్సులో పిల్లలు గతి ఏమిటనేది చూడాలి.

శ్రీ వి. శ్రీరాములు :—దయచేసి వీటన్నింటిమీద ఎం. ఎల్. ఏలతో ఒక హవుస్ కమిటీకి మంత్రిగారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. టి. రామారావు :—గౌరవసభ్యులు అందరూ కూడా కోరుతున్నారు కాబట్టి నాకేమీ అభ్యంతరంలేదు. దయచేసి ఒక హవుస్ కమిటీని వేయండి. మొత్తం అంతా అందులో ఆలోచన చేయవచ్చును.

శ్రీ పి. జనార్థనరెడ్డి (ఖైరతాబాద్) :—అసలు యీ హవుస్ అనేది ఉంటుందా ?

మిస్టర్ స్పీకర్ :—హవుస్ లేకుండా ఎక్కడికి పోతుంది. ఇది ఎల అయిన హవుసు. House Committee is appointed.

శ్రీ వీ. ధర్మారావు (దుగ్గిరాల) :—హవుస్ కమిటీ టెరమ్స్ ఆ రిఫరెన్సు ఏమిటి ?

Mr. Speaker :—You can put all your suggestions there.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :—వీ. సి. కాలే విషయంలో హవుస్ కమిటీ వేసారు. కాబట్టి వీటిమీద రెండు హవుస్ కమిటీ అవసరంలేదనుకుంటాను. Because the subject matter is the same.

కంప్యూటర్లను ప్రవేశపెట్టుట

155—

*10078-(హెచ్) - సర్వశ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్), వి. శ్రీరాములు ఆర్. శ్రీనివాస్ రెడ్డి (రాయాయంపేట) ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి, (అలంపూర్) శ్రీమతి అల్లు భానుమతి (విశాఖపట్నం-II) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రములో శాఖలవారీగా ఎన్ని కంప్యూటర్లను ప్రవేశ పెట్టినున్నారు ;

(ఆ) కంప్యూటర్లను అమర్చుటవలన ఎంత సొమ్ము దుబారు చేయవచ్చును ;

(ఇ) ఈ కంప్యూటర్లను అమర్చుటవలన వందలమంది ఉపాధి కోల్పోదురన్న విషయం వాస్తవమేనా ?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఎం. రాజయ్య) :— (అ) కంప్యూటర్లు నెలకొల్పిన, నెలకొల్పుతున్న శాఖల జాబితాను దీనికి జతపరచడమైనది.

(ఆ) (ఇ) సమాచార విధానాన్ని మెరుగుపరచడానికి విపరీతంగా శీఘ్రంగా ప్రాసెస్ చేయడానికి కంప్యూటర్లు సాధనాలుగా ఉపకరిస్తాయి సమాచారాన్ని నిలువచేసి, నిర్ణయాలు తీసుకునేటప్పుడు దాన్ని సులభంగా తిరిగి పొందడానికి వీలుంటుంది. ఆదా అయ్యే మొత్తాలను ఈ దశలో లెక్క కట్టడం సాధ్యం కాదు. అయినప్పటికీ క్రమేణా మొత్తాలు ఆదా కాగలవు. కంప్యూటర్లను నడపడానికి నైపుణ్యంగల సిబ్బంది అవసరం వుంటుంది గనుక ఉద్యోగాల విషయంలో నష్టం వీది జరగదు.

అధ్యక్ష ! ఈ ప్రశ్నకు జవాబు టేబుల్‌మీద వుంది. సభ్యులు ఏదైనా అడిగితే నేను చెబుతాను.

నివరణ-ఎ

కంప్యూటర్లు నెలకొల్పిన శాఖలు

వరుస సంఖ్య	శాఖ
(1)	(2)
1.	అటవీశాఖ
2.	ఉపాధి కల్పన - శిక్షణ శాఖ డైరెక్టరు కార్యాలయం
3.	రవాణా, రోడ్లు, భవనాలశాఖ
4.	భూమిశిస్తు కమీషనరు
5.	కార్మికశాఖ కమీషనరు
6.	ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ
7.	చీఫ్ ఇంజనీరు, గ్రామీణ నీటి సరఫరా
8.	శ్రీశైలం ప్రాజెక్టు, ప్రత్యేక కలెక్టరు కార్యాలయం
9.	ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం
10.	ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ
11.	ఆర్థిక, ప్రణాళిక (ప్రణాళికా విభాగం) శాఖ
12.	ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగు పరిశోధన ప్రయోగశాల
13.	మార్కెటింగుశాఖ కార్యదర్శి (ఆహార, వ్యవసాయ) శాఖ
14.	ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్
15.	చీఫ్ ఇంజనీరు (పరిశీలన) సాగునీటిశాఖ
16.	రిజిస్ట్రేషను, స్టాంపుల ఇన్‌స్పెక్టరు జనరల్ కార్యాలయం
17.	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగి సంస్థ
18.	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య
19.	పరిపాలనా శిక్షణ సంస్థ
20.	హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను
21.	కోళ్ళ పరిశ్రమ, కోడిగుడ్ల ఎ.ఐ.ఇ.ఆర్.పి. (ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం)
22.	ఇంజనీరు-ఇన్-చీఫ్, రోడ్లు, భవనాల శాఖ
23.	ఆంధ్రప్రదేశ్ స్టీల్స్ లిమిటెడ్

(1)	(2)
24.	మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయం
25.	ఆంధ్రప్రదేశ్ ఫుడ్స్
26.	చీఫ్ ఇంజనీరు, చిన్నతరహా సాగునీటి శాఖ
27.	వాణిజ్య పన్నుల శాఖ
28.	జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజన్సీలు
29.	ఎ.పి.సి.ఓ.ఎస్.టి.
30.	విజయవాడ మునిసిపల్ కార్పొరేషను
31.	పోలీసు రవాణా సంస్థ
32.	శ్రీ వేంకటేశ్వరా వ్యవసాయ కళాశాల, తిరుపతి
33.	ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ
34.	విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషను
35.	ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ సంస్థ
36.	ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణమండలి
37.	ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కళాశాల, బాపట్ల
38.	ఆంధ్రప్రదేశ్ హెచ్.ఎం.ఇ.ఎల్.
39.	హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్
40.	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖ శాఖ
41.	దేవాదాయ శాఖ
42.	సింగరేణి కాలరీస్
43.	పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి
44.	ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు
45.	ఆర్థిక శాఖ
46.	ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

వివరణ-బి

కంప్యూటర్లు నెలకొల్పుతున్న శాఖలు

వరుస సంఖ్య	శాఖ
(1)	(2)
1.	ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ

(1)	(2)
2.	ఎస్.ఐ.ఇ.టి.
3.	మార్కెటింగుశాఖ డైరెక్టరు
4.	నెల్లూరు కలెక్టరు కార్యాలయం
5.	రివబ్లిక్ బోర్డ్ కంపెనీ
6.	జిల్లా ట్రెజరీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
7.	సహాయశాఖ కమీషనరు
8.	ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్
9.	సింగరేణి కాలరీలు-IIబ్యాచ్ 18పిసి 6 ఎటిలు
10.	(భూమి రికార్డులు) కమీషనరు
11.	ప్రభుత్వ గృహ శాఖ

శ్రీ బి. బాల్‌రెడ్డి :—ఈనాడు దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరిగిపోతోంది. 18 కోట్లమంది నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారు. 24 కోట్ల చేతులతో ఉద్యోగము కోరుకుంటూ 48 కోట్ల కళ్ళతో ఎదురుచూస్తున్నారు. యిప్పుడు యింకా ఎన్ని శాఖలలో ఈ కంప్యూటర్లను నెలకొల్పడానికి ప్రయత్నము చేస్తున్నారు? దీనిని నడపడానికి ఎంతమంది ఉద్యోగులను తీసుకున్నారు? వీటిలో ఎన్ని పనిచేస్తున్నాయి? ఎన్ని మూలపడ్డాయి? ఈ కంప్యూటర్సు తీసుకురావడంచేత ఉన్నటువంటి ఉద్యోగులను తీసివేయకుండా ప్రభుత్వం ఏమైనా హామీ ఇస్తుందా? 9.10 a.m

శ్రీ ఎం. రాజయ్య :—ఈ కంప్యూటర్సు ప్రవేశంతో నిరుద్యోగ సమస్య ఏమీ రాదు. చాలామందికి ఉద్యోగము పోవడం ఏమీ జరుగదు. వీటిని నడపడానికి యింకా ఉద్యోగాలు క్రియేట్ చేయబడతాయి. దీనిని స్పీడప్ చేయడానికి ఉద్యోగాలు ఫిలప్ చేయడం జరుగుతోంది. అన్ ఎంప్లాయ్‌మెంటు రాదు. ఎక్కడెక్కడ కంప్యూటర్సు పెడుతున్నాము అనేది లిస్టు యిచ్చాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—ఎన్ని కంప్యూటర్సు పనిచేయడంలేదు.

మిస్టర్ స్పీకర్ :—అవి అన్నీ గవర్నమెంటుకి వదిలి పెట్టండి.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఉద్యోగులను తీసివేసే ప్రశ్న లేదు. మేము మా సమాచారాన్ని కంప్యూటర్సులో ప్రిజర్వు చేస్తున్నాము అంతే.

శ్రీ వి. శ్రీరాములు :—ఉద్యోగాలు లాస్ లేనంతవరకు ఎవరికి అభ్యంతరంలేదు. కలెక్టర్ల ఆఫీసులలోను, ఆర్.డి.ఓ.ల ఆఫీసులలోను ఓల్టేజి

పెన్షన్ను వగైరాలకు వేలకొలది అప్లికేషన్ను వస్తాయి. అటువంటిచోట కంప్యూటర్ను పెడితే క్విక్‌గా పని అవుతుంది. అప్లికేషన్ను తొందరగా స్క్రూటినైజు చేయవచ్చు. అటువంటిచోట పెడతారా ?

శ్రీ ఎం. రాజయ్య :—లిస్టులో యిచ్చిన ఆఫీసులలో యింతవరకు నెలకొల్పడం జరిగింది. మిగతా ఆఫీసుల విషయం తప్పకుండా పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :—ఈ ప్రశ్నకు బడ్జెట్ బుక్‌లో ఉంది చూసుకోమన్నారు. ఉన్నది చదివిన తరువాత చెబితే బాగుండేది. ఎంత ఎమౌంట్ సేవ్ అవుతుందో చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :—కంప్యూటరు యొక్క యుటిలిటీ దాని లాభాలు అందరికి తెలుసు. ఎడ్మినిస్ట్రేషనులో ఎఫిషియన్సీ పెంచడానికి ఏర్పాటు చేయడం జరుగుతున్నది కాబట్టి దీనిని గురించి ఏమీ అడగనక్కరలేదు.

శ్రీ ఎం. రాజయ్య :—రిప్లయిలో వుంది. కాని ఆదా అయ్యేది ఎంత అనేది చెప్పడం కష్టం. దీని తరువాత దానిని కాలుక్యులేట్ చేస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు :—సేవింగు అనేది ఏమీ లేకుండా ఎక్స్‌పెండిచరు వుంటుంది.

శ్రీ యస్. టి. రామారావు :—ఇప్పుడు ఢిల్లీ నుంచి రాష్ట్రానికి ఉంది, రాష్ట్రం నుంచి కేంద్రానికి ఉంది. అట ఒక నెట్‌వర్క్, డాటా ప్రిజర్వేషను చేయడం.

మిస్టర్ స్పీకర్ :—మెంబర్స్ కోరికపై ప్రశ్నలు 156(*10678), 157 (*10173) వాయిదా వేస్తున్నాను.

వినియోగదారుల సహకార కేంద్ర స్టోర్సు లిమిటెడ్, రాయచోటిలో దుర్వినియోగం

158—

*6010–శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :—సహకార శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయము తెలిపెదరా :

(అ) రాయచోటిలోని కడప వినియోగదారుల సహకార కేంద్ర స్టోర్సు లిమిటెడ్ అధికార్లు, అనధికార్లు 17 లక్షల రూపాయల మొత్తమును దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) తప్పు చేసినవారిపై ఎ.సి.బి. కేసు దాఖలు చేసినప్పటికీ తదుపరి ఎట్టి చర్యనూ అనగా నేరస్థులను అరెస్టు చేయుట వంటిది జరుగని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఐనచో, అందుకుగల కారణము లేవి ?

సహకార శాఖా మంత్రి (శ్రీ జి. సూర్యారావు) :—(అ) రాయచోటి లోని కడప కన్స్యూమర్సు సహకార సెంట్రల్ స్టోర్సులో రూ. 9,71,500 విలువ గల సరుకు దుర్వినియోగ పర్చినట్లు కనుగొనబడినది.

(ఆ) కడపలోని నిఘా విభాగం విచారణ నిర్వహించింది కాని అవినీతి నిరోధక శాఖ కాదు.

ఈ క్రింది డిపో గుమాస్తాలు ముగ్గురిని అరెస్టు చేసి బెయిలుపై విడుదల చేశారు.

1. శ్రీ కె. నాగమల్లయ్య, రాయచోటి డిపో గుమాస్తా.
2. శ్రీ బి. యర్రం రెడ్డి, లక్కిరెడ్డిపల్లి డిపో గుమాస్తా.
3. శ్రీ వై. వెంకటసుబ్బన్న, లక్కిరెడ్డిపల్లి డిపో గుమాస్తా.

క్రిమినలు కేసును దాఖలు చేయడమయింది.

మాజీ బోర్డు సభ్యులు కోర్టు నుండి యాంటిసిపేటరీ బెయిలు పొందారు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I) :—8 లక్షలు దుర్వినియోగం అయిందని మంత్రిగారు ఒప్పుకున్నారు. అయితే ఆ 8 లక్షలు ప్రభుత్వ ధనాన్ని రాబట్టుకోడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

శ్రీ జి. సూర్యారావు :—లక్కిరెడ్డిపల్లి, రాయచోటి ఈ రెండు చోట్ల జరిగినటువంటి అవకతవకలలో జరిగినటువంటి దుర్వినియోగమునకు ముగ్గురు అధికారులను సస్పెండు చేయడం, ఆస్తులను జప్తు చేయడం, నాన్ అఫిషియల్సు ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగింది. 16వ తేదీన కోర్టులో వేయడం జరిగింది. ఫైనల్ జడ్జిమెంటు వచ్చినతోడనే ఆస్తులను రాబట్టుకోడానికి చర్యలు తీసుకోబడతాయి.

శ్రీ ఎ. ధర్మారావు:—రాష్ట్రంలో ఈ కోఆపరేటివ్ కన్స్యూమర్సు స్టోర్సు విపరీతంగా ఫ్రాడు చేయడం మిస్-ఎప్రోప్రియేట్ చేయడం జరుగుతూ వుంది. వీటి మీద సరిఅయిన ఆడిట్ లేదు. మేనేజింగ్ డైరెక్టర్సుని కూడా తీసివేసి నాన్ అఫిషియల్సు వారి ఇష్టము వచ్చిన వారిని వేసుకుని విచ్చల విడిగా దుర్వినియోగం చేస్తున్నారు. తెనాలి, మాతృశ్రీ కో-ఆపరేటివ్‌లో లక్షల రూపాయలు దుర్వినియోగం అయింది. 8 లక్షల రూపాయల షేర్ కేపిటల్ కూడా అయిపోయింది. అక్కడ మేనేజింగ్ డైరెక్టరుని లేకుండా చేసుకుని వారే చేస్తున్నారు. వారి టరమ్ అయిపోతే కూడా హేండోవరు చేయడం లేదు. ఇలాంటి ఫ్రాడు జరుగకుండా వాటిని చెక్ చేస్తారా ? టరమ్ అయిపోయినా కంటిన్యూ అవుతున్నారు. అట్లా కాకుండా చూస్తారా ?

-20 a.m.

శ్రీ జి. సూర్యారావు :—అధ్యక్షా, రాష్ట్రంలోని సహకార సంఘాలలో ఎక్కడ ఏ రకమైన అవినీతి, అన్యాయం జరిగినా మా దృష్టికితెస్తే వెంటనే చర్య తీసుకోవడమే కాకుండా అక్కడ వున్న అధికారులపైగాని అనధికారులపైగాని చట్టరీత్యా చర్యలు తీసుకొన్న సంఘటనలు గౌరవ సభ్యులకు తెలుసు. ఇప్పుడు తెనాలిలో జరిగిన విషయం మా దృష్టికి తెచ్చారు. ఆ విషయమై వారు ఫిర్యాదు ఇస్తే తప్పకుండా పరిశీలించి తగిన రీతిలో చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—ఈ స్టోర్స్‌లో 8 వేలమంది సభ్యులు ఉంటే 5 వేల మందిని తీసివేసి వెయ్యికి తగ్గించారు జేబు సంస్థగా చేసుకొనడానికి. రు. 8 లక్షల ఫ్రాడ్ జరిగింది. ఇదివరకు డిపార్ట్‌మెంటే కంప్లయింట్ పెట్టి ఉంది. కాని వాళ్ళపై చర్య తీసుకోకుండా పైగా వాళ్ళ ఎలక్షన్‌టర్మ్ అయిపోయినాకూడా వాళ్ల టర్మ్‌ను పొడిగించారు.

శ్రీ జి. సూర్యారావు :—అది నా దృష్టికి రాలేదు. ఇప్పుడు నాదృష్టికి తెచ్చారు కాబట్టి తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) :—అధ్యక్షా, మంత్రిగారు సమాధానమిస్తూ కార్యదర్శి, తదితర ఉద్యోగులపై క్రిమినల్ చర్యలు తీసుకున్నామన్నారు, ఇక నాన్-అఫీషియల్ ప్రాపర్టీస్‌ను జప్తు చేశామంటున్నారు. ఉద్యోగులపై సివిల్, క్రిమినల్ కేసులు పెట్టినట్టు నాన్-అఫీషియల్స్‌పై కూడా ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదు? నాన్-అఫీషియల్స్‌పై క్రిమినల్ కేసులు పెట్టక పోవడానికి కారణం వారు అధికార పీఠానికి దగ్గరివారో లేక బంధువులో అన్న అనుమానం ప్రజలలో ఉంది. దానిని నివృత్తి చేసుకోవడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి నాన్-అఫీషియల్స్‌పై కూడా క్రిమినల్ కేసులు పెట్టి 8 లక్షల రూపాయల బిల్లర రాబట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. సూర్యారావు :—నాన్-అఫీషియల్స్ ఎవరు వారు అన్నది అక్కడి ప్రజానీకానికి తెలుసు. పోతే వారు భాధ్యతను స్వీకరించిన సభ్యులు గనుక, ఆనాడు దుర్వినియోగమైన వరకులో వారి పాత్ర కూడా ఉంది కనుక వారిపై కూడా సివిల్ ఏక్షన్, క్రిమినల్ ఏక్షన్ తీసుకోవడం జరిగింది. అది కోర్టులో ఉంది. 16వ తారీఖునాడు వాయిదా ఉంది. కోర్టు ఇచ్చే ఆదేశాను సారం చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నర్సీకల్) :—అధ్యక్షా, ప్రశ్న వేయడమంటేనే స్పెసిఫిక్‌గా మీ దృష్టికి తీసుకురావడమే అని భావించాలి. లేకపోతే ప్రతిదాని విషయంలోనూ స్పెసిఫిక్‌గా మా దృష్టికి తెమ్మంటే ఇబ్బందికరంగా ఉంటుంది. గౌరవ సభ్యులు 7లక్షల రూపాయల మేరకు ఫ్రాడ్ జరిగిందని చెప్పారు, ఫ్రాడ్ జరిగిందని ప్రశ్నలోనే అడిగినప్పుడు మంత్రిగారు దానికి సంబంధించి ఎంక్వయిరీ జరిపించి పూర్తి సమాచారంతో రావలిసిన అవసరం ఉంటుంది కదా? మిస్ ఎప్రాప్రియేషన్ జరిగిందన్నప్పుడు ప్రభుత్వమే స్వయంగా

చొరవ తీసుకొని అరికట్టడానికి ఐదుగురు సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా, స్పెసిఫిక్‌గా వారు ఇస్తే చర్య తీసుకొంటామని మంత్రిగారు అనడం అర్థం కాకుండా ఉంది.

శ్రీ జి. సూర్యారావు :—ఎవరో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని అక్కడ ఎంక్వయిరీ చేయలేదు. అక్కడ దైనందిన బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులే రెండు, మూడు నెలలకు ఒకసారి వెళ్లి రికార్డ్స్ తనిఖీ చేస్తున్న సందర్భములో ఈ అవకతవకలు వెలుగులోకి రావడం జరిగింది. దానిపై సమగ్రమైన దర్యాప్తు చేయడం జరిగింది. ఇకపోతే నిర్దిష్టంగా ప్రభుత్వ దృష్టికి తెచ్చిన ప్రతి విషయంలోనూ ప్రభుత్వం తగిన చర్య తీసుకొంది. ఇందులో నేను స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పానని మనవిచేస్తున్నాను.

ఎరువుల తయారీదారులు పొందిన సబ్సిడీలపై అమ్మకపుపన్ను చెల్లింపు

159—

*9586 — సర్వశ్రీ జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట), కె. యర్రన్నాయుడు, కె. సత్యనారాయణ (ఇబ్రహింపట్నం), ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :—న్యాయ మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గత పది సంవత్సరాల నుండి తీసికొన్న సబ్సిడీలపై అమ్మకపు పన్ను చెల్లించవలసిందిగా ఎరువుల తయారీదారులకు ప్రభుత్వం నోటీసులను అందజేసిందా ;

(ఆ) ఐనచో, దాని ఫలితాలేమి ?

న్యాయ, వాణిజ్య పన్నుల శాఖా మంత్రి (శ్రీ సి. ఆనందరావు) :—(అ) అవునండీ, ఎరువుల ధరలు నిలిపివుంచే పథకం క్రింద ప్రభుత్వం నుండి తీసికొన్న సబ్సిడీ మొత్తం పై ఎరువుల అమ్మకాల టర్నోవరుగా అమ్మకం పన్ను విధిస్తూ నోటీసులను కొన్ని సంవత్సరాల కోసం కొన్ని కేసుల విషయంలో జారీ చేయడం జరిగింది.

(ఆ) ఒక డీలరు విషయంలో రెండు సంవత్సరాలకు పన్ను మదింపు చేయటం జరిగింది. ఈ డీలరు మదింపును అక్షేపిస్తూ అపీలు చేశారు. ఇది ఒక సంవత్సరం అమ్మకం పన్ను అప్పిలెటు ట్రిబ్యునలు ముందు, రెండవ సంవత్సరం డెప్యూటీ కమీషనరు (అప్పీళ్ళు) ముందు వుంది. డీలరు హైకోర్టులో రిట్ పిటీషను కూడ దాఖలు చేసారు. అది ఇంకా పరిష్కారం కావలసివుంది. ఇతర కేసులు సంబంధిత అధికార్ల పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—అధ్యక్షా, ఎరువుల ఫ్యాక్టరీలు ఎరువులు మానుఫ్యాక్చర్ చేసేటప్పుడు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. అయితే ఆ సబ్సిడీ పోర్షన్‌పై మాత్రం టాక్స్ చెల్లించడంలేదు. ఉదాహరణకు 200 రూపాయల

బస్తాను, 150 రూపాయలకు రైతుకు అమ్మితే ఆ డబ్బుపైనే టాక్స్ కడుతున్నారు తప్ప సబ్సిడీపై టాక్స్ కట్టడం లేదు. ఆ విధంగా వారు ఎక్కువ ప్రాఫిట్స్ సంపాదిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి పచ్చే ఆదాయం తగ్గిపోతున్నది కాబట్టి సబ్సిడీ పోర్షన్‌పై కూడా టాక్స్ చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ? ఇక భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా సబ్సిడీమీద కూడా పన్ను కడుతున్న సందర్భాలు ఉన్నాయా ?

శ్రీ సి. ఆనందరావు :—మన దగ్గర 8 మానుఫ్యాక్చరింగ్ కంపెనీలు ఉన్నాయి. వాటికి సంబంధించి 6 సంవత్సరాలు లెక్క తీస్తేరూ. 265 కోట్ల 79లక్షల టర్నోవరు మీద వాళ్లు టాక్స్ కట్టలేదు. అందువల్ల వాళ్ళకు నోటీసులు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలోనే కాక గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలలో కూడా రిబెట్టన్ పైసా లెక్క పెట్టుకొని టాక్స్ కట్టాలని మానుఫ్యాక్చరర్స్‌కు నోటీసులు ఇవ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—రసాయనిక ఎరువులపై అమ్మకం పన్ను వేయడం మూలంగా ఆ భారం రైతులపై పడుతున్నది. మనది ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం కాబట్టి ఇతర రాష్ట్రాలతో పోల్చకుండా మన రాష్ట్రంలో అమ్మకం పన్నును ఉపసంహరించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ సి. ఆనందరావు :—సేల్స్ టాక్స్ ఆక్టు ప్రకారం 4 పర్సెంట్ టాక్స్ ఉంది. అయితే రీబెట్టన్ పైసా మీద సెంట్రల్ గవర్నమెంట్ మ్యానుఫ్యాక్చరర్‌కు సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది కాని దానివల్ల రైతులపై భారం పడదు. ఏదైతే కన్సెషన్ పైసా ఉందో దానిపై 4 పర్సంట్ కలెక్టు చేయడం జరుగుతుంది. దానిలో కూడా కొన్ని సందర్భాలలో ఎగ్జంప్షన్ ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని ప్రవృత్తి రైతులు లేక పెస్టిసైడ్స్‌కు సంబంధించి - రిప్రజెంటేషన్స్ వచ్చినప్పుడు వాళ్ళకు అమ్మకం పన్ను మినహాయింపు ఇవ్వడం జరుగుతున్నది.

ఉన్నత విద్య కొరకు ఖర్చును విద్యార్థులనుండి వసూలు చేయుట

160—

*10871 —సర్వశ్రీ జె. వెంకయ్య (అల్లూరు), ఎన్. రాఘవరెడ్డి, పి. వెంకటపతి, ఎ. చిత్తరంజన్ (ఆచంట) :—విద్యాశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో ఉన్నత విద్యకయ్యే ఖర్చును ఇకనుండి రాష్ట్ర ప్రభుత్వం భరించదని 11-11-88న జరిగిన రాష్ట్ర అభివృద్ధి మండలి సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఉన్నత విద్యకయ్యే మొత్తం ఖర్చును విద్యార్థుల నుండి వసూలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) ఐనచో, అందుకుగల కారణాలేవి?

విద్యాశాఖామంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :— (అ), (ఆ) మరియు (ఇ) లేదండీ. అయితే, రాజ్యాంగ బాధ్యత ఉన్నరీత్యా రాష్ట్రప్రభుత్వం ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నది. రాష్ట్ర పెట్టుబడిలో అధిక మొత్తాలను ప్రాథమిక విద్యకు కేటాయిస్తున్నది. ఉన్నత విద్యకు సంబంధించి రాష్ట్రప్రభుత్వ పాత్ర ప్రధానంగా సామాజిక నిధుల సమీకరణ ప్రారంభించడానికి చొరవ, విద్యాప్రశిష్టతలుగా ఉంటాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఉన్నత విద్యకు సంబంధించి ప్రభుత్వానికి బాధ్యత లేదని, ప్రభుత్వం ఏమాత్రం దీని బాధ్యతను భరించ బోవడం లేదని నవంబరు 10వ తేదీన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 'ఈనాడు' పత్రికలో వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఇలా చెప్పడం వాస్తవం కాదా? మంత్రిగారేమో లేదని చెబుతున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, నిరక్షరాస్యతను పోగొట్టడానికి ప్రైమరీ ఎడ్యుకేషన్ బాధ్యత ప్రభుత్వానిది. ఆయితే పై చదువులు చదువు కొనేవారు పెద్ద పెద్ద యోచనలతో, పెద్ద ఉద్యోగాలకోసమో లేక భవిష్యత్తులో ఒక సాధన కోసమో వాళ్లు చేస్తున్నారు కాబట్టి ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ చూపవలసిన అవసరం లేదేమో ఈనాడు ఉన్న ఖర్చుని బట్టి. ఈనాడు వెనుక బడిన తరగతులవారి పిల్లలుగాని, షెడ్యూల్డు కులాలు, తరగతులవారి పిల్లలు గాని పేదరికాన్ని మరచిపోయి చదువుకొనేందుకు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసో, మరొక విధంగానో ప్రాథమిక విద్యా సౌకర్యాలు కల్పించే దానిని పటిష్టం చేయాలని చెప్పాను. ఇప్పుడు వున్న పద్ధతిలో కాదు అన్న విషయాన్ని తెలియజేశాను తప్ప ప్రత్యేకంగా ప్రభుత్వానికి ఏమాత్రం కూడా దానితో సంబంధం లేదని చెప్పలేదు. ఎప్పటికప్పుడు విద్యావిధానం ఏ విధంగా సాగుతున్నదని చూడటం ప్రభుత్వ ధర్మం, ప్రభుత్వ కర్తవ్యం కూడా, కాబట్టి దానిని విస్మరించడం జరగదు. దీని విషయంలో మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ప్రాథమిక విద్యకు మాత్రం ప్రభుత్వం బాధ్యత వహిస్తోందా? ఇప్పటికే ప్రాథమిక విద్య ప్రయివేటైజేషన్ అవు తోంది. వ్యాపారమయమవుతోంది. అసలు ఇప్పటికే సమాజములో ఉన్నటువంటి పిల్లలలో సగం మందికి కూడా చదువు చెప్పలేని పరిస్థితి ఒక దిక్కు ఉండగా విద్యకు పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పడం సబబేనా?

శ్రీ ఎన్.టి. రామారావు :—గౌరవ సభ్యులకు తెలుసు. ఏదైనా వృత్తి పరమైనటువంటి విద్యా విధానాలు కేవలం ప్రయిమరీ ఎడ్యుకేషన్ విధానంగా కాదు. నిరుద్యోగ సమస్య సాల్వ్ చేయడం, వారందరు కూడా వారి కాళ్ల మీద నిలబడేటటువంటి ఒక వృత్తి విద్యా విధానం ప్రోత్సహించడం,

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఇప్పుడు ఉన్నత విద్యా సౌకర్యాలు మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రములో సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. మరి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఈ ఉన్నత విద్య గురించి వారి పోలసీ, తాము ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తున్నటువంటి విషయం క్లియర్‌గా చెప్పారు. అటువంటప్పుడు ప్రైవేటు రంగములో అయినా కాని ఉన్నత విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేసుకునేటటువంటి అవకాశాన్ని కల్పిస్తారా? లేకపోతే అమ్మ పెట్టను పెట్టదు, అడుక్కుతినా నివ్వదు అన్నట్లుగా ఉంటోంది. ఇతర రాష్ట్రాలలో మాదిరిగా మన రాష్ట్రములో కూడా ప్రయివేటు రంగములో అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు :—ఇది వరకు ప్రయివేటు రంగములో కూడా- ఇప్పుడు మిషనరీ స్కూల్స్ కాని మిగతావి కాని అక్కడ వాటికి కేవలం రిజిస్ట్రేషన్ చేసుకున్నంత మాత్రాన వాటికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతోంది. నిరాకరించడం జరగడం లేదు. కాకపోతే కేపిటేషన్ ఫీ మాత్రం ఉండడానికి వీలులేదు. స్వంతముగా వారు గవర్నమెంటు ఎయిడ్ మీద ఆధారపడకుండా నిర్వహించేవారు ట్యూషన్ ఫీజు వారిష్టము వచ్చినట్లుగా ఒక పరిమితిలో పెంచుకోవచ్చని వారికి ఉత్తరువులు ఇచ్చింది కాబట్టి దీని విషయములో విద్యావ్యాపారంగా వారికి సౌకర్యాలు కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశముగా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ప్రభుత్వం సౌకర్యాలు కల్పించదు, మరి ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించదు. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో ఇంజనీరింగు కాలేజీలు, మెడికల్ కాలేజీలు ఎన్నో వందలు ఉన్నాయి. ఇక్కడి నుండి విద్యార్థులు అక్కడికి వెళ్లి కోట్ల రూపాయలు ఆ రాష్ట్రాలకు లాభాన్ని కలిగిస్తున్నారు. మరి డబ్బు మనది మనమైనా ఉపయోగించుకొని లాభపడవచ్చు కదా? ఇది ఎందుకు ప్రభుత్వం ఆలోచించదు?

శ్రీ ఎన్.టి. రామారావు :—గౌరవసభ్యులు మనవి చేసినటువంటి విషయాన్ని నేను పూర్తిగా గుర్తించాను. ఇప్పుడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ ఫ్టడీస్ కూడా పెట్టబోతున్నాము. 600 ఎకరాలు ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేయడం జరిగింది. ఒక కోటి రూపాయలు ఆ వ్యవస్థకు ఇవ్వడం జరిగింది. దీనికి బాధ్యులైన వారిని నియమించడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా మన వారందరికీ వసతులు కల్పించాలని ఇప్పుడే చెప్పారు. అదే ఉద్దేశముతో ఎవరయితే మెరిట్ ఉన్నవారు ఉంటారో వారికి కాలేజీలలో మెరిట్ లిస్ట్ అనేది ఉంది. వారయితే పాస్ అవుతారు. మెరిట్ లేని వారి కోసం ఒక ఆరు నెలలు రిఫ్రెషర్ కోర్సు పెట్టి వారికి ఒక విధానముగా ఎంట్రెన్స్ విధానాన్ని కల్పించి ఎవరికి అయితే 50 మార్కులు ఉండాయో వారికి సరిపోయేటటువంటి పద్ధతిలో వారికి అనువు కలిగించడానికి, వసతులు కల్పించడానికి ఆలోచన ఉన్నది. మన రాష్ట్రం అత్యంత

ఆదర్శవంతమైన పద్ధతిలో అందరికీ కూడా ఒక విధమైన సదుద్దేశమును కలిగించే పద్ధతిలో ఈనాడు వ్యవహరించబోతోందని వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—ప్రయివేటు ఇనిస్టిట్యూషన్స్ వారు రిజస్ట్రేషన్ చేసుకున్నట్లయితే వారు, వారు ఫీజులు కూడా మామూలు దాని కంటే ఎక్కువ తీసుకోవచ్చని ముఖ్యమంత్రిగారు చెప్పారు, సంతోషం. మామూలుగా కంటె ఎక్కువ ఫీజులు కలక్టు చేసుకువచ్చు డొనేషన్స్ మాత్రం తీసుకోకూడదు అనేది ప్రభుత్వ విధానమని చెప్పారు. ఇది కేవలం ఇంగ్లీషు మీడియమ్‌కే పరిస్తుందా? లేక తెలుగు మీడియమ్ వారికి కూడా పరిస్తుందా? ఎందుకంటే తెలుగు మీడియమ్‌తో ప్రయివేట్ స్కూల్స్ పెట్టుకున్న వారిని మీరు ఫీజులు కలక్ట్ చేయడానికి వీలులేదు అని చెపుతూ ఇంగ్లీషు మీడియమ్ వారు ఎక్కువ ఫీజు కలక్టు చేసుకోవచ్చు అంటున్నారు. దీని ఫలన ఆ టీచర్స్‌కి ఎక్కువ పేమెంట్స్ వస్తున్నాయి, అక్కడ సరయినటువంటి విద్య వస్తోంది. తెలుగు మీడియమ్ వారికి మాత్రం రావడం లేదు. కాబట్టి దాని గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించి అందరికీ ఒకే ప్రిన్సిపుల్ అప్లై చేస్తారా?

శ్రీ ఎన్.టి. రామారావు:—అధ్యక్ష, ఇది పదకే మనవి చేశాను, ప్రభుత్వ బాధ్యత అని చెప్పాను. తెలుగు మీడియం క్లాసెస్‌కి ఎయిడ్ ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులకు అందరికీ తెలుసు. మన బిడ్డలను అందరినీ ఎంత డబ్బు ఇచ్చి కాన్వెంట్స్‌లో చేర్పిస్తున్నామో తెలిసినదే. మనమే ఇచ్చి, ప్రోత్సహిస్తున్నాము కనుక దాని విషయంలో వివాదం అవసరం లేదు. పదిపరకున్న కాపిటేషన్ ఫీజు పోయి ప్రత్యేకంగా ట్యూషన్ ఫీజు ఎంత కావాలో తీసుకోవడమైంది. ఇచ్చే వారుండగా వివాదం ఎందుకు? కావాలని ఎందుకు కోరుకుంటున్నారు? 9-40 a.m.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—తెలుగు మీడియంలో కూడా ఇచ్చే వారుంటే ఎందుకు తీసుకోరాదు? ఒకరికి ఒక రూలు, మరొకరికి ఇంకొక రూలు ఎందుకు? లేదంటే ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌కి కూడా తగ్గించండి. కాకతాళీయంగా అన్నిటికీ ఒకటే రూలు వర్తింపచేయండి.

మిస్టర్ స్పీకర్:—తెలుగు మీడియం స్కూల్స్‌కి ఎయిడ్ ఇవ్వడం జరుగుతోంది గ్రాంట్ కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—గ్రాంటు అవసరం లేదు అన్న వారికి ఎక్కువ ఫీజు కలెక్టు చేసే పద్ధతి ఎందుకు ఉండరాదు? ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కి ఉన్నట్లు తెలుగు మీడియం స్కూల్స్‌కి కూడా ఎందుకు ఉండరాదు?

Sri N.T. Rama Rao :—Sir, learing English is a special privilege, not to learn Telugu. Telugu they should and they must. That is why it has been regulated. We are giving aid and the fee is regulated

ard collected. Because they wanted some special and luxury thing and they want to take and undergo and send their children for Missionery Schools having better education, as a foreign education, let them sent out and bear the cost. Why should the Government bear it ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అదే రకంగా తెలుగు మీడియంకి వచ్చే వారు కూడా వారి ఇష్టంతో వస్తుంటే ఎందుకు మనం అడ్డుపడాలి?

శ్రీ ఎన్.టి. రామారావు:-అధ్యక్ష, నేను ముందే చెప్పాను. తెలుగు భాష మనది. భాష నేర్పడం ప్రాథ్యుత ధర్మం. కనుక ఎయిడ్ ఇవ్వడం జరుగుతోంది. అందరికీ చదువుకునే పరిధిలో ఉండాలని కూడా ఉద్దేశం. కనుకనే ఫీజుని కూడా రెగ్యులేట్ చేయడం జరుగుతోంది.

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ జానీ :—ఈ ప్రశ్నలో రెండు భాగాలున్నాయి. ప్రాథమిక విద్య, ఉన్నత విద్య. ప్రాథమిక విద్యకు ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మన రాష్ట్రంలో ఉన్నత విద్య ధనికులకేనా? పేదలకులేదా?

శ్రీ ఎన్. టి. రామారావు :—అందరికీ ఉంది. రిజర్వేషన్స్ ఉన్నాయి. స్కాలర్‌షిప్స్ ఉన్నాయి. అన్ని విధలా సహాయ సహకారాలున్నాయి.

శ్రీ మహమ్మద్ జానీ:—చిన్న ప్రశ్న అడిగాను. రాష్ట్రంలో ఉన్నత విద్య ధనిక వర్గాలకేనా? పేదలకు లేదా? రిజర్వేషన్స్ కొంతమందికే ఉంటాయి. రిజర్వేషన్స్‌లో లేని వర్గాలలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు చాలా మంది ఉన్నారు. విద్యపై ఉత్సాహం గల వారు చాలా మంది ఉన్నారు.

శ్రీ ఎన్.టి.రామారావు :—ఉన్నత విద్య అందరికీ. పేదలకు సర్వ సహకారాలు ఈనాడు కలుగుతున్నాయి. గవర్నమెంటు కళాశాలలు ఉన్నాయి. పరపతి రంగ సంస్థలలో అంటే ఎవరి బిడ్డల మీద వారికి మమత ఉంటుంది. వారి అభిరుచి మీద పని చేయు సంస్థలుగా కల్పించాము. అదే సహకార విద్యా సంస్థల ఆదర్శం. ఎస్.సి., ఎస్.టి. లకు ఇవ్వడంలో ప్రభుత్వం తన బాధ్యతని విస్మరించదనే తెలియ చేస్తున్నాను.

(28-2-1989 తేదీ నుండి వాయిదా వేయబడిన ప్రశ్న)

మాదన్నపేటలో అంతస్తు భవనాల ఫ్లాట్ను అమ్మకము

28—

*10977-సర్వశ్రీ సి హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఎన్. ఇంద్ర సేనారెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— గృహ నిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మాదన్నపేటలో గృహ నిర్మాణ మండలి నిర్మించిన అంతస్తు భవనా (ఫ్లాట్) లను ప్రస్తుతమున్న కిరాయిదార్లకు అమ్ముటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) లేనిచో, అందుకుగల కారణము లేవి?

ముఖ్యమంత్రి తరఫున రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి): (అ) లేదండీ.

(ఆ) ఉద్యోగాల్లో ఉన్న సిబ్బందికి అద్దె ప్రాతిపదికపై నివాస వసతి సమకూర్చే నిర్దుష్ట ఉద్దేశంతో మాదన్నపేట కాలనీలోని అంతస్తు భవనాలను గృహ నిర్మాణ మండలి నుండి కొనుగోలు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈ గవర్నమెంట్ క్వార్టర్స్‌లో 30, 40 సంవత్సరాలుగా నివశిస్తున్న వారున్నారు. ఉద్యోగరీత్యా 25, 30 సంవత్సరాల నుంచి పని చేస్తూ, వాటిలో నివశిస్తున్నవారున్నారు. వారు చాలా సంవత్సరాలుగా ఉంటున్నారు కనుక వారికే ఇవ్వాలి. ధర కాలుక్యులేట్ చేసి ఇవ్వాలనే విషయంలో అంజయ్యగారు కమిటీ వేశారు. ఆ ప్రకారంగా ఎర్రమంజిల్, పాటిగడ్డ, ఆంధ్ర కాలనీ, మాదన్నపేట అన్నిటికి కాంప్రెహెన్సివ్‌గా ఆలోచన చేసి, ఏ విధంగా ఇస్తే బాగుంటుందనే దానిమీద కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు వచ్చిందా? రిపోర్టు వచ్చినట్లయితే ఏ రకంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది? లేకపోతే మరొక కమిటీ వేసి వారికి ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ డి. వీరయ్య చౌదరి:— ప్రభుత్వోద్యోగుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం ఈ క్వార్టర్స్‌ని కొనుగోలు చేయడం జరిగింది. ఎన్. జి. వో. సంఘాల నుంచి, వివిధ కాలనీలలో నివశించే ప్రభుత్వోద్యోగుల నుంచి, సంక్షేమ సంఘాల నుంచి ప్రభుత్వానికి వినతి పత్రాలు విజ్ఞాపనలురాగా, 1984లో రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసినది. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం 21-6-1985న తిరస్కరించినది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఇంతకు ముందు కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్లు ఇవ్వడం జరిగింది. సనత్‌నగర్, సంజీవరెడ్డి నగర్‌లలో అదే ప్రాతిపదిక మీద కమిటీ ఆలోచించి రికమెండ్ చేస్తే, ఇక్కడ (మాదన్నపేట) తిరస్కరించడానికి కారణం ఏమిటి?

శ్రీ డి. వీరయ్య చౌదరి:— గత ప్రభుత్వ కమిటీ ఏం చేసిందోకానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయడం ఆ ప్రకారం ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయించడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోనూ క్వార్టర్స్ అమ్మడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఈ కమిటీ ఇచ్చింది ప్రభుత్వం అంగీకరించలేదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— కమిటీ కూడా అంగీకరించలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— మాదన్నపేట కాలనీలో కట్టిన ఇళ్లు హౌసింగ్ బోర్డు హైర్ పర్చేజ్ క్రింద కట్టారు. ఇది వాస్తవమా? కాదా? అంతకుముందు రెంటల్ బేసిస్‌లో కట్టిన ఇళ్లు—యాకుత్‌పురా, ముషీరాబాదు, పనత్‌నగర్‌లలో హైర్ పర్చేస్ క్రింద ఇచ్చారు. వాస్తవమా? కాదా? మాదన్నపేటలో హైర్ పర్చేస్ క్రింద కట్టిన ఇళ్లను ఎందుకు వారికి ఇవ్వడానికి వెనుకాడుతున్నారు? 1986లో ప్రభుత్వ ఉద్యోగులకు హౌసింగ్ బోర్డు నుంచి కొనుగోలుచేసి ఇవ్వడం జరిగింది. స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి:— మాదన్నపేట కాలనీ ఇళ్లను ప్రభుత్వం హౌసింగ్ బోర్డు నుంచి 7½ ఇళ్లను కొనుగోలు చేసింది. ప్రభుత్వోద్యోగుల కోసం కొనుగోలు చేశారు. పని చేస్తున్న వారికే వీటిలో ఉండే అవకాశం ఉంది. అవుట్‌సేల్‌గా అమ్మే ప్రతిపాదన లేదు ప్రభుత్వం తిరస్కరించింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— బేసిక్‌గా ఈ ఇళ్లను హైర్ పర్చేస్ క్రింద కట్టారు. ఎందుకు ఉల్లంఘిస్తున్నారు? తెలంగాణా ఉద్యమం సమయంలో కూడా ఈ మాదన్నపేటలో ఎవరూ కూడా పోవడానికి సాహసించలేదు. వ్యాపారస్థులకి ఇస్తున్నారు. డబ్బున్నవారికి ఇస్తున్నారు. కాని ప్రభుత్వోద్యోగులకు హైర్ పర్చేజ్ క్రింద కట్టినప్పుడు వారికి ఎందుకు ఇవ్వరు? రెంటల్ బేసిస్ అని ఎందుకంటున్నారు?

శ్రీ డి. వీరయ్య చౌదరి:— గృహ నిర్మాణ సంస్థ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రభుత్వానికి వాటిని అమ్మే అవకాశం లేదు. అమ్మే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— మరొకసారి ఆలోచించడానికి కమిటీ వేయండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి:— అవసరం లేదు.

మిష్టర్ స్పీకర్:— ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు ముగిసినవి.

సభా కార్యక్రమం

50 a.m. శ్రీ పి. జనార్థన రెడ్డి:— అధ్యక్షా, శ్రీ రాజేశ్వరరావు, మంత్రిగారువెళ్లిపోతున్నారు. అధ్యక్షా, కొంతమంది మంత్రులు మా నియోజకవర్గంలో శనివారం నాడు మినీ ప్రొటెక్టివ్ వాటర్ సప్లయి స్కీమ్సు యినాగ్యురేషన్, వీకర్ సెక్షన్స్ హౌసింగ్ స్కీమ్ యినాగ్యురేషన్, స్కూల్ బిల్డింగ్ యినాగ్యురేషన్‌ల, ప్రోగామ్ పెట్టుకున్నారు. డిస్ట్రిక్ట్ యిన్‌ఛార్జ్ మినిష్టర్ సురేంద్రరెడ్డి గారు ముఖ్యంగా ఈ ప్రోగ్రామ్ పెట్టుకోవడం జరిగింది. వారు సంబంధిత ఎం. ఎల్. ఏ., ఎం. పి., మునిసిపల్ చైర్మన్‌కు తెలియకుండా

ప్రోగ్రామ్ పెట్టుకున్నప్పుడు, మేము ఈ విషయం ఆ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, మంత్రిగారు ఆ ప్రోగ్రామ్స్‌ను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. రాజేశ్వరరావు గారు డిస్ట్రిక్ట్ యిన్‌ఛార్జ్ మినిస్టర్ గారు కాదు. ఆయనకు ఏమీ సంబంధం లేదు. అక్కడి మునిసిపల్ ఛైర్మన్‌ను కలిసి మినీ పి. డబ్ల్యు. డి. స్కీము కాజాగూడా ఏరియాలో చేయించడం జరిగింది. చా నియోజకవర్గానికి సంబంధించిన ప్రాంతం అది. రాయదుర్గంలో వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రామ్స్ విషయంలో శంఖుస్థాపన పెట్టుకోగా, మంత్రిగారిని రిక్వెస్ట్ చేయగా పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. లోకల్ ఎం. ఎల్. ఏ., ఎం. పీ., మునిసిపల్ ఛైర్మన్‌తో కన్‌సల్ట్ చేయకుండా ఈ విధంగా చేయడం ఏమి న్యాయం?

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి నుండి యింటరప్షన్)

మిష్టర్ స్పీకర్:— వారు సంబంధిత ఎం.ఎల్.ఏ., సంబంధిత ఎం.పి., సంబంధిత ఛైర్మన్‌కు తెలియకుండా, వేరే మంత్రిగారు, అదీ సంబంధిత మంత్రి కాకుండా, వేరే మంత్రిగారు యినాగ్యురేట్ చేయడం సబబా, మా సంగతి ఏమిటి? అని వారు అడుగుతున్నారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):— వారు నోటీస్ యిచ్చారా?

శ్రీ పి. జనార్థనరెడ్డి:— అధ్యక్షా, నేను నోటీస్ యిచ్చాను.

మిష్టర్ స్పీకర్ :— వారు చెప్పదలచుకున్నది చెప్పనివ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అది గవర్నమెంట్ ఫంక్షన్. వారి పార్టీ పేరు మీద ఫంక్షన్‌ను కన్‌వర్ట్ చేసి 'జై తెలుగుదేశం, తెలుగుదేశం పిలుస్తోంది రా, అలా రండి' అంటూ.....

మిష్టర్ స్పీకర్ :— కార్యకర్తలు నినాదాలు చేయవచ్చు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమం క్రింద కన్‌వర్ట్ చేసి, ఎం. ఎల్. ఏ, ఎం. పి, మునిసిపల్ ఛైర్మన్, వీరెవరినీ పిలవకుండా, ఆ ప్రాంతపు ప్రజలు ఎన్నుకొన్న వారిని కాకుండా, ఎవరో యింకొక మినిస్టర్ ఇనాగ్యురేట్ చేయడం ఏమిటండీ?

Mr. Speaker :— It has been done. What could be done now? Let the Government consider it and evolve norms.

శ్రీ టి. శీతారాం (ఆముదాలవలస) :— అధ్యక్షా, గవర్నర్, కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ప్రతినిధులను పిలువకుండా యిదే విధంగా చేస్తున్నారు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— గౌరవ సభ్యుడు తన నియోజక వర్గంలో జరిగిన అన్యాయం సంగతి వివరించినప్పుడు ఒక మంత్రిగారు మానుకోగా, యింకొక మంత్రిగారు వచ్చి ప్రభుత్వ కార్యక్రమం చేయడం—

Has he done in his official capacity or the President of the Fan's Association? ఆ విధంగా చేయడం జరిగిందా అని ఆయన అడుగుతున్నారు. అధ్యక్షా, మీరు సభ్యుల రక్షణకు రావాలి.

Mr. Speaker :— No answer will come to that.

(Interruption)

Mr. Speaker :— Anything which is not in the Agenda.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ఆయన నోటీస్ కూడా యిచ్చారు.

Mr. Speaker :— I have not admitted. Do yon expect me to take it up. With my permission he has stated. Now the job of the Government is to see that they evolve certain norms.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, యింతకుముందే డైరెక్షన్స్ యిచ్చారు. బుక్స్ కూడా యిచ్చారు, ప్రింటెడ్ బుక్స్ యిచ్చారు. మమ్మల్ని పిలవకుండా ఏమీ చేయవద్దు అని చెప్పారు. అ రకంగా డెసిషన్ హాస్‌లో యిచ్చి, మరలా అదే రకంగా, అఫీషియల్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేయవచ్చునని.....

Mr. Speaker :— Now the Government may take note of what Mr. Reddy has stated.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— యస్. టి. ఆర్. అభిమాన సంఘం నుండి వచ్చారా? మంత్రి హోదాలో వచ్చారా? ఆయనేమన్నా జిల్లా మంత్రివర్యులా? కాంగ్రెస్ నుండి ఎలెక్టు కాబడిన మునిసిపల్ ఛైర్మన్, ఎం. ఎల్. ఏ., ఎం.పి. వున్నారు.

Mr. Speaker :— Now matters Under Rule 304.

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇది చాలా అన్యాయం. మొన్ననే గండిపేటలో డిస్ట్రిక్ట్ ప్లానింగ్ బోర్డు మీటింగ్ పెట్టారు. ఆ విషయంలో రభస అయింది.

మిష్టర్ స్పీకర్ :— నేను ఎలా చేయడం లేదు. మీరు చెప్పడానికి అవకాశం యిచ్చాను. అంతకంటే ఎక్కువ అవకాశం యిచ్చేది లేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఇది పార్టీ కార్యక్రమమా? ప్రభుత్వ కార్యక్రమమా? మంత్రులు ప్రోగ్రామ్స్ పెడతారా? సిగ్గు శరం వుందా?

శ్రీ నాయని నరసింహారెడ్డి(ముషీరాబాద్) :— అధ్యక్షా! జనార్ధన్ రెడ్డిగారు చెబుతున్నది వాస్తవం. తెలుగుదేశం పార్టీ డెమొక్రసీకి విలువ లేకుండా చేస్తున్నది. తెలుగుదేశం పార్టీకి డెమొక్రసీ మీద నమ్మకం వుందా? లేదా? డిక్టేటర్‌షిప్ కోరుతున్నారా? ఏమీ అర్థం కాకుండా వుంది. పొలిటికల్ పార్టీస్ వారిని కన్‌సల్ట్ చేయకుండా చేస్తున్నారు. జనార్ధనరెడ్డిగారు చెప్పింది కరెక్టు

మిష్టర్ స్పీకర్ :— ప్రభుత్వం ఆదేశం యివ్వడం జరిగింది. వారు లేకుండా, అఫీషియల్ ఫంక్షన్స్ చేయడం లేదు అని చెప్పడం జరిగింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా! దగ్గుపాటి వెంకటేశ్వరరావు గారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇంటర్నల్ డెమోక్రసీ విషయం ఏమి అయిందండీ.

శ్రీ జి. ఋచ్చయ్య చౌదరి :— మా పార్టీ విషయాలు మేము చూసుకుంటాం. మీకు ఎందుకు? మీ జనతాదళ్ విషయం మీరు చూసుకోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :— (కొన్ని పేపర్లను ఎత్తి చూపుతూ) తెలుగుదేశం పార్టీ తరపున ఈ ప్రోగ్రామ్ యిచ్చారు.

మిష్టర్ స్పీకర్ :— దయచేసి కూర్చోండి.

శ్రీ జి. ఋచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! ఇది మా పార్టీ వ్యవహారం. జనతాదళ్ విషయం ఢిల్లీలో బాబుల్‌రెడ్డి గారిని చూసుకోమనండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— అధ్యక్షా! ఇది ఏమిటి? తెలుగుదేశం పార్టీ కార్యక్రమమా పెట్టింది? యన్.టి.ఆర్. ఫోటో కూడా వేశారు. సిగ్గు లేదా?

(కాగితాలను చింపి సభలో విసిరివేశారు)

మిష్టర్ స్పీకర్ :— (ఫైనాన్స్ మినిష్టర్ గారిని వుద్దేశించి): మేము పదిసార్లు పిలుస్తూ వుంటే వినరేమిటి? నేను మిమ్మల్ని ప్రారంభించవలసినదిగా కోరాను.

(ధర్మారావు గారి నుండి ఇంటరప్షన్)

Mr. Speaker :- I am requesting umpteen times to bear with me. Every day you are creating this which I cannot permit. I will not conduct the house this way. You are a Senior Member. If you don't co-operate with me how can I conduct the House? Every day I have to use my lung pressure on the subject. There is no zero hour as such.

డాక్టర్ ఎం. పి. మైసురా రెడ్డి (కమలాపురం) :— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Sri A. Dharma Rao :— For the last 10 years there is no recruitment and there are 3,000 Agriculture Graduates. They are on fast.

Mr. Speaker :— There is a method to raise it. If you come to me in the early hours I may permit otherwise I will not permit and it will not go on record. It has become a practice every day, and we are not able to complete the business.

Sri A. Dharma Rao :— The Agriculture Graduates are on fast for the last 10 days.

Mr. Speaker :— There are number of hunger strikes and we are not going to postpone.

Sri A. Dharma Rao :— Sir? We are Producing 400 Agriculture graduates every year.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా! రూల్ 64 కింద అడుగుతున్నాను. నిన్న పేపర్‌లో వచ్చిన స్టేట్‌మెంటును బట్టి, ఆనరబుల్ స్పీకర్‌గారు బడ్జెట్ లీక్ కారణం కాదని మీటింగ్‌లో చెప్పినట్లు వచ్చింది. ఆ విషయంలో 6 కోట్ల పైబడిన ప్రజలు ఆలోచిస్తున్నారు. 31 మంది మంత్రుల రిజిగ్నేషన్ విషయం వాళ్లు ఆలోచిస్తున్నారు.

Mr. Speaker :— A motion which has already been rejected cannot be allowed again. Already Adjourment Motion has been disallowed and it cannot be raised in the same session. I am not permitting this issue unless you want me to waste the time of the house under that pretext. I have rejected your adjournment motion on so many grounds.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి :— బడ్జెట్ లీక్ మీద ప్రివిలేజ్ మోషన్‌ను మీరు డిజ్ఎలో చేశారు. మినిష్టర్లు 31 మంది రిజిగ్నేషన్ చేసిన విషయం....,

Mr. Speaker :—I will not allow.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అది ముఖ్యమంత్రి గారి ప్రొరోగేటివ్.

10.00 a.m. Mr. Speaker :— I am requesting you once again in. Don't force me. I am not permitting you on the adjournment motion. Once it is rejected, it cannot be reopened in the same session. I have rejected the motion. There cannot be any adjournment motion on this issue.

Dr. M V. Mysoora Reddy :— There is a provision under Rule 67.

Mr. Speaker :— I am not allowing you Mr. Reddy. You are disobeying me. Please bear with me. I am requesting you once again to resume your seat.

Dr. M. V. Mysoora Reddy :— Sir, according to Rule 64...

Mr. Speaker :— Mr. Mysoora Reddy, you are disobeying me. I have to name you then. Please sit down. I will not proceed further. Every day this is happening. I am requesting you to resume your seat. This is not the way to behave. You have to sit down. There cannot be any other way. Every Member will stand up and there is some noise from the other side also. Please bear with me. I have requested you three times. I am going to name you Mr. Mysoora Reddy. I will not tolerate this. You have to sit down, otherwise I will adjourn the House. It is being mentioned every day. It is the prerogative of the Government. How are we going to interfere with that? Every day you want to raise the same subject.

Dr. M. V. Mysoora Reddy :— It is the responsibility...

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి, విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి,

Mr. Speaker :— The Opposition has no responsibility. It is the prerogative of the Chief Minister to dismiss or remove the Ministers That is his job and we are not going to interfere. I am not going to allow anything. I am asking you to resume your seat. Here, you are not the only Member. Other Members will also disturb I am requesting you not to disturb.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— రూల్స్, ప్రొసీజర్స్ లేకపోతే ఎలా? నేను ఒక్కడినే ఏదో అల్లరి చేస్తున్నట్లు మీరు ఇలా మాట్లాడడం బాగా లేదు. నాకు స్పీకర్ స్థానం మీద చాలా గౌరవం ఉంది.

Mr Speaker :— I am not listening you. Unless I permit you' you are not going to say anything

Dr. M. V. Mysoora Reddy :— I am referring to...

Mr. Speaker :— Last time, I have given number of reasons. I know Rule 63. You are not going to teach me law. If there is any breach of privilege, I will certainly hear you Please come to my chambers.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— ఛాంబర్స్‌లో కాదు సర్. నిన్న జరిగిన ఇన్సిడెంట్ అయితేనేమీ, ఈ దినం జరుగుతున్నదయితేనేమి....

Mr. Speaker :— My patience is being exhausted. I am not listening you. Nothing will go on record.

Dr. M. V. Mysoora Reddy :— Protesting against your indifferent attitude, I am standing a walk out.

(Dr. M. V. Mysoora Reddy then staged a walk out)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు :

(1) రాష్ట్రంలోని స్టీలు రీరోలింగు మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి, విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! ఈనాడు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత వీర్పడిన సందర్భంగా, ఈనాడు ఏకయితే 304 ద్వారా రెయిజ్ చేసామో, మిని స్టీల్ ప్లాంట్స్ విషయంలో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నాయో మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావడమే నా ఉద్దేశ్యం.

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

ఈనాడు రాష్ట్రంలో దాదాపు 25 మినీ స్టీల్ ప్లాంట్స్ ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇండక్షన్ మెల్టింగ్ ఫర్నేస్ ప్రొడక్షన్, స్టీల్ ప్రొడ్యూస్ స్టీల్ ఇన్‌గాట్స్ క్రింద ఉంది. అయితే ఈనాడు రాష్ట్ర అవసరాలకు దాదాపు 8 లక్షల మెగావాట్లు విద్యుచ్ఛక్తి సాలుకు అవసరం ఉంది. అయితే ఎక్కువ విద్యుత్‌ను కన్‌స్యూమ్ చేస్తున్నాయి. ఇక్కడ జరుగుతున్న అపకతవకలను మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

మినీ స్టీల్ ప్లాంట్స్ అన్నీ కూడా చాలా వరకు లఘు పరిశ్రమలుగా ఉన్నాయి. 35 లక్షల రూపాయలలోపు పెట్టుబడి కలిగినవి ఎక్కువ విద్యుత్‌ను వాడుకొంటున్నాయి. దీనివల్ల దాదాపు 150 ఎం. పి. ఏ. విద్యుత్‌ను వీరు వాడుకోవడం జరుగుతోంది. అయితే వీరు ఎలాంటి పారిశ్రామిక లైసెన్సులు కానీ, అనుమతిగానీ లేకుండానే వారు వీటిని విస్తరణ చేయడంవల్ల, ఏవయితే మధ్య తరగతి పరిశ్రమలుగా మారుతున్నాయో తద్వారా విద్యుత్‌ను ఎక్కువ వినియోగించడం జరుగుతోంది. మోనపూరితంగా బయట నుంచి స్క్రాప్ తీసుకురావడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించవలసిన అమ్మకం పన్ను లేక ఇతర ఎక్సయిజు డ్యూటీలు ఎగవేయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నది ఏమాత్రం లేకపోగా, ఈనాడు విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న సమయంలో, దొంగతనంగా వీరు విద్యుత్‌ను వాడుకోవడంవల్ల-హై టెన్షన్‌లో ఎక్కువ విద్యుత్‌ను వాడుకోవడం వల్ల-సామాన్యుని అవసరాలకు, రైతులకు, ప్రజలకు నష్టం జరుగుతోంది. మీటర్సు పాడుచేసి విద్యుత్‌ను చౌర్యం చేస్తున్నారు. 1500 మెట్రిక్ టన్నుల శక్తిని కనుక వారు వారు ఉత్పత్తిచేస్తే దాదాపుగా 19 లక్షల రూపాయలు ఎగవేస్తున్నారు. సి. ఓ. బి. పర్మిషన్ లేకుండా ఎలా విస్తరణ చేస్తున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. జమురాజ్ ఇన్‌గాట్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ, సర్వోత్తమ్ ఇన్‌గాట్ లిమిటెడ్, సికింద్రాబాద్, యూని మెటల్ అండ్ అల్లైస్ లిమిటెడ్, బాలానగర్, హైదరాబాద్ అదే విధంగా ఎస్. ఆర్. స్టీల్స్ అండ్ అల్లైస్ లిమిటెడ్, కొత్తూరు ఈ ఇండస్ట్రీస్ అన్నీ కూడా ఎలాంటి పర్మిషన్ లేకుండా వారు విస్తరణ చేసి విద్యుత్‌ను ఉపయోగించుకొంటున్నారు. మధ్య తరగతి పరిశ్రమలుగా మార్చుకొని అన్ని సబ్సిడీస్ పొందుతున్నారు. ఒకవైపు విద్యుత్ చౌర్యం చేయడం, రెండవ వైపు సబ్సిడీ పొందడంవల్ల రాష్ట్రానికి రూపాయి ఆదాయం లేకపోగా విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న ఈ సందర్భంలో వీటి మీద సరయిన నిఘా వేసారా, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

(1) రాష్ట్రంలోని స్టీల్ రిరోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

వారు ఈ చౌర్యాన్ని అపడానికి ఎలాంటి చర్యలూ తీసుకోవడంలేదు హిందూపూర్, విశాఖపట్నం, హైదరాబాదులో ఇప్పటికే కోట్లాది రూపాయలు ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టపోయింది. ఈ మధ్యన మన సభకు సంబంధించిన కమిటీ తనికీకి వెళ్లినప్పుడు కూడా జరుగుతున్న అవకతవకల గురించి అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వీరు పర్మిషన్ తీసుకొంటున్నారా: కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం లేదు. పర్మిషన్ లేకుండా ఈ పరిశ్రమలన్నీ విస్తరించారు కనుక మేము పర్మిషన్ ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వంవారు తిరస్కరించిన మాట యదార్థమా: ఎక్సయిజు డ్యూటీ కానీ, అమ్మకం పన్ను కానీ, మరో కన్సైన్‌మెంట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కానీ నష్టపోయినది ఏగయినా సరే కోట్ల రూపాయలలో ఈ రాష్ట్రం నష్టపోయింది. నేను కోరేది ఈ స్టీల్ ప్లాంట్స్‌ను మీరు కంట్రోల్ చేస్తారా: రాష్ట్ర అవసరాలకు ఈ స్టీల్ అథారిటీవారు కానీ డిస్కో నష్లయి ద్వారా కానీ 5 లక్షల టన్నులు వారు మనకు ఇస్తున్నారు. మిగతా అవసరాలు చాలా తక్కువ. ఈ రాష్ట్ర అవసరాలకు సరిపోకపోయినా, ఉత్పత్తి చేసిన దానిలో ఇతర రాష్ట్రాలకు మనం ఎగుమతి చేయడం ద్వారా మనం తీవ్రమయిన విద్యుత్ కొరతను ఎదుర్కోవడం జరుగుతోంది. వీటి మీద తనికీ ఏర్పాటు చేయాలి. లైసెన్సులు తీసుకోకుండా పరిశ్రమలను విస్తరణ చేయడం, విద్యుత్‌ను దోపిడీ చేస్తున్నారో వీటి అన్నిటిని అరికట్టడం కోసం- ఈ కంపెనీలకు సంబంధించిన మీటర్సు కానీ, ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ మీ సబ్ స్టేషన్స్‌లోనే ఏర్పాటు చేసి- వారి ఫ్యాక్టరీలలో ఉన్న విద్యుత్ పరికరాలను మీటర్లును పాడుచేసి విద్యుత్‌ను చౌర్యం చేస్తున్నారు కనుక వాటిని అరికట్టడం కోసం- మీ సబ్‌స్టేషన్స్‌లోనే వాటినన్నిటినీ కూడా ఏర్పాటు చేసి, దాని మీద సరయిన తనిఖీ విభాగాన్ని ఏర్పాటు చేస్తారా: వీరికి ఎంత అనుమతి ఉన్నదో, ఏ స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారో దాని మీద సరయిన తనిఖీ చేయడానికి ఒక కమిటీ వేసి చర్యలు తీసుకొంటారా: తగిన ఏర్పాట్లు చేస్తారా: ఎందుకంటే ఈ హై టెన్షన్ లైన్ విద్యుత్ వినియోగం వల్ల కొన్ని లక్షల మోటార్లకు మనం సౌకర్యం ఇవ్వలేక పోతున్నాము. రైతులు వాడుకొనే దానికి కంట్రోలు పెట్టినందువల్ల పంటలు నష్టపడే పరిస్థితి వస్తున్నది. వీటి మీద సరయిన చర్యలు తీసుకోండి. ఈ విద్యుత్‌ను మరో రంగానికి తరలించినట్లయితే ఎక్కడయినా కొంత మేలు చేయడానికి అవకాశం ఉంటుంది కనుక దయచేసి ఈ విషయాలలో తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా! పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలనేది మేము కోరుకొంటున్నాము. దానికి వ్యతిరేకులము కాము. కానీ

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

స్టీల్ రీ రోలింగ్ మిల్స్ హై టెన్షన్ విద్యుచ్ఛక్తిని దొంగతనంగా వాడుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, లేదా? దాని విషయంలో ప్రభుత్వం ఎంతవరకు వాళ్ల పైన చర్య తీసుకొనే దానికి నేను మూటిగా ప్రశ్న వేస్తున్నాను. నా నియోజకవర్గంలో గండిపేట, కార్వాన్ ఏరియాలలో స్టీల్ రోలింగ్ మిల్స్ చాలా వున్నాయి. అవి వున్నందువలన ప్రతిరోజు సాయంత్రము లైట్లు వుండడం లేదు. తెల్లవారుజామున 4 గంటల నుండి 8 గంటల వరకు లైట్లు వెలగడం లేదు, ఇప్పుడు అనగా 15 తేదీ నుండి ఎస్. ఎస్. సి. పరీక్షలు జరుగుతున్నాయి. ఈ లైట్లు సరిగా వెలగకపోవడం వలన పిల్లల చదువుకు ఆటంకం ఏర్పడుతున్నది. ఈ స్టీల్ రీ రోలింగు వాళ్లకు ఇచ్చే కరెంట్ కెపాసిటీ విషయంలో ఒక సబ్ స్టేషన్ వుంటే బాగుంటుందని కోరుకుంటే శాంక్షన్ చేసినారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం ఆ సబ్ స్టేషన్ను కట్టలేదు. అక్కడున్న ప్రజలను అంధకారం నుండి తొలగించడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయలేదు. ఇది కేవలం హైదరాబాదులో వున్న ప్రజలకు మాత్రమే కాదు. ఈ విధంగా వ్యాపారస్థులు హై వనర్ టెన్షన్ దొంగతనంగా వాడుకోవడం వలన సిటీలో ఎక్కడో ఒకచోట ప్రతిరోజూ ఎన్నో ట్రాన్స్ఫారమ్స్ కాలిపోతున్నాయి. అలాగే రైతులకుకూడా ఇబ్బంది కలుగుతున్నది. హైదరాబాద్ చుట్టుప్రక్కలవున్న పరిసర ప్రాంతాలు బాలానగర్కానీ, జీడిమెట్లకానీ, రంగారెడ్డి జిల్లాలో వున్న రీ రోలింగ్ స్టీల్ ప్లాంట్ వాళ్లు విపరీతంగా కరెంటును ఉపయోగించుకొంటున్నారు. మరి వాళ్లకు ముడి సరకు అనేది మన నుంచి వస్తుందా, లేక బయట నుంచి వస్తుందా? ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న స్టీలును ఇతర రాష్ట్రాలకు పంపుతున్నప్పుడు ఎంతయినా ఆక్షేపణ తెలుపవలసిన అవసరం ప్రభుత్వానికి వున్నది. ఇక్కడ నగరంలో విద్యార్థులకు పరీక్షల సమయంలో కరెంటు కోత, రైతులకు కరెంటు కోత విధించడం ప్రభుత్వానికి భావ్యంకాదు. మరి ఇండస్ట్రీ బెల్ట్లో గతంలో పవర్కట్తో సంబంధం వున్నప్పుడు ప్రతి వారంలో ఒకటిసారి సెలవు ప్రకటించకుండా వాళ్లకు వారంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క బెల్ట్లో సెలవు ప్రకటించే పద్ధతి వుండెను. అది లేబర్ డిపార్ట్మెంట్ వారు పాటించడం లేదు. దాని వలన మనకు ఇండస్ట్రీ బెల్ట్తో విద్యుత్ ఇబ్బంది కలుగుతున్నది. ఇప్పటికే మన దగ్గర పవర్ కట్తో రావలసిన ఇండస్ట్రీస్ రాకపోవడంచేత కేంద్ర ప్రభుత్వం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ సక్రమమైన పద్ధతిలో పర్మిషన్ తీసుకోకుండా ఎన్ని రీ రోలింగ్ స్టీల్ ప్లాంట్లు మొదలు పెట్టారో మనకు అర్థం కావడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులే ఈ రీ రోలింగ్ స్టీల్ ప్లాంటును గురించి

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

ప్రోత్సహిస్తున్నారు. వాళ్లకు ఇల్లీగల్‌గా పవర్ కట్ చేసినప్పటికి కూడా వాళ్లకున్న కోటా కంటే ఎక్కువ ఉపయోగించుకొంటూ వుంటే వాళ్లను అదుపు చేయలేక పోతున్నారు. ఈ ట్రాన్స్‌ఫారమ్స్‌ను మన బుచ్చయ్య చౌదరిగారు అన్నట్లుగా విద్యుత్ శాఖలో పెట్టడం కాదు. ప్రతిరోజు ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌కానీ, లేకపోతే అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కానీ, లేకపోతే డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కాని వాళ్లకున్న పరిధిలో ఎవరో ఒకరు ప్రతిరోజు వాళ్ల మీటర్‌ను చెక్ చేస్తే కాని వాళ్లు వాడుకొనే పద్ధతి మనకు కనపడదు. వాళ్లు ప్రతిరోజు ఒక యూనిట్ ఎంటే ఎక్కువ వాడుకోకుండా నిఘా వేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. ఈనాడు విద్యుచ్ఛక్తి సంస్థలో ఒక విజిలెన్స్ సెల్ వున్నది. ఈ విజిలెన్స్ సెల్ ఎక్కువగా సామాన్య ప్రజలు హౌస్ సర్వీస్ కనెక్షన్స్ తీసుకొంటారో వాళ్లను మాత్రం ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఇండస్ట్రీ బెల్ట్‌లో పవర్ దొంగతనం చేసే ఇండస్ట్రీల మీద మాత్రం ఈ విజిలెన్స్ సంస్థ సక్రమంగా పని చేయడం లేదు. కాబట్టి ఈనాడు మనకు విద్యుత్ కొరత ఏర్పడి ఎంతో మంది ఇబ్బందులకు గురి అవుతున్నారు. పట్టణ ప్రాంతాలలోవున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా గ్రామ ప్రాంతాలలో వున్న రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం ఈ విద్యుచ్ఛక్తి సంస్థ భాగా పనిచేసేటట్లు పగడ్బందీగా చేసేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. రాజయ్య :— అధ్యక్షా! ఇప్పుడు గౌరవ సభ్యులు రూలు 304 పైన రీ రోలింగ్ మిల్లులతో సహా అన్ని స్టీల్ ప్లాంట్‌లకు విద్యుత్ సప్లయి గురించి మాట్లాడుతూ సబ్సిడీ గురించి ఇప్పుడు మాట్లాడారు. విద్యుత్ దొంగతనం ఏ రకంగా జరుగుతున్నదో కూడా చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఇప్పుడు మనకు 52 మినీ స్టీల్ ప్లాంట్‌లు, అదే మాదిరిగా 33 రీ రోలింగ్ మిల్స్ వున్నాయి. ఈ స్టీల్ ప్లాంట్స్ రూ. 35 లక్షల కంటే తక్కువ ఇన్‌వెస్టిమెంట్‌తో చేసే దానిని స్మాల్‌స్కేల్ క్రింద తీసుకొని దానికి టారిఫ్‌లో 25 శాతం సబ్సిడీని మూడు సంవత్సరాల వరకు ఇవ్వడం జరుగుతుంది. మరి ఎలక్ట్రిసిటి దొంగతనం విషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో ఒక విజిలెన్స్ సెల్ వున్నది. అది పిరియాడికల్‌గా ఇన్‌స్పెక్షన్ చేస్తూనే వున్నది. ఎక్కడెక్కడయితే ఈ అవకతవకలు జరుగుతున్నాయని సభ్యులు ఆవేదన పడుతున్నారో దాని ప్రకారంగా పిరియాడికల్ ఇన్‌స్పెక్షన్ చేస్తూ, ఈ నేరాలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చి వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. పిరియాడికల్‌గా ఇన్‌స్పెక్షన్ చేస్తున్న దానిలో రెండు స్టీల్ ప్లాంట్‌లు మా దృష్టికి వచ్చాయి. ఒకటి పాయిజన్ కెమికల్స్, నందిగామ విలేజ్,

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

పొత్తూరు మండలం, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్. రెండవది మెస్సర్స్ శాంతి కాస్టింగ్స్, తూముకుంట, హిందూపూర్. ఈ రెండింటిని విజిలెన్స్ సెల్ డిటెక్ట్ చేయడం జరిగింది. దానిలో మొదటిదానికి 55 లక్షల రూపాయలు, రెండవ దానికి 1 కోటి 77 లక్షల రూపాయల విలువగల విద్యుత్ దుర్వినియోగం చేసినట్లు కనుగొనడం వలన వాళ్లకు నోటీసులు ఇవ్వడం జరిగింది. వెంటనే వారు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్‌లో వున్న స్టీల్ ప్లాంట్‌కు దాదాపు 55 లక్షలు పెండింగ్ కాగా హైకోర్టు యిచ్చిన డైరెక్షన్ ప్రకారంగా రెండు లక్షల రూపాయలను జమ చేసుకొని 5 లక్షల రూపాయల బ్యాంక్ గ్యారంటీతో వాళ్లకు సప్లయి చేయాలి. అదే ప్రకారంగా రీ కనెక్షన్ యివ్వడం జరిగింది. రెండవ దానికి 5 లక్షల రూపాయలు అక్కడే వసూలుచేసి 10 లక్షల రూపాయలకు బ్యాంక్ గ్యారంటీ తీసుకొని కనెక్షన్ యివ్వవలసిందిగా కోర్టు డైరెక్షన్ యివ్వడం వలన రీ కనెక్షన్ యివ్వడం జరిగింది. చాలా మంది సభ్యులు వేరియస్ స్థలాలలో, వేరియస్ ఫ్యాక్టరీలలో ఈ గొడవలు జరుగుతున్నవని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. 25 లక్షల రూపాయల లోపల వున్న మెషినరీలుగానీ, బిల్డింగ్స్ కానీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ క్రిందకు వస్తాయి. కానీ ఒక సింగల్ ఇండక్షన్ ఫర్నేస్‌తో స్టార్ట్ చేయవలసిన వాటిని మూడు, నాలుగు ఇండక్షన్ ఫర్నేస్‌లు పెట్టిన తరువాత కూడా ఏ విధంగా పారిశ్రామిక లైసెన్సు లేకుండా ఎలక్ట్రిసిటీ బోర్డు కనెక్షన్స్ యిస్తూ వున్నది. గోల్‌మాల్ అంతా ఇక్కడనే వున్నది. విస్తరణ లైసెన్స్ లేకుండా పవర్ కనెక్షన్ ఇచ్చినందువల్ల ఇతర రంగాలకు రావలసిన విద్యుచ్ఛక్తి అంతా వీళ్లకే తరలించడం వలన ఒక స్టీల్ రీ రోలింగ్ మిల్ మాత్రమే విజయవాడ నగరానికి సరిపోయేటంత విద్యుచ్ఛక్తిని ఈ మిల్ ఒక్కటే వాడుచున్నది. మనం అత్యంత విలువగా విద్యుచ్ఛక్తి రంగాన్ని చూస్తున్నాము. అలాంటప్పుడు ఈ యూనిట్స్‌కు ఏ విధంగా కనెక్షన్ యిచ్చారు? లైసెన్స్ లేని వాటికి ఎలా అనుమతి యిచ్చారు? వాళ్లు కనెక్షన్ యిచ్చిన తరువాత కోర్టుకు వెళ్లడం టాపిల్ చేయడం జరుగుతున్నది. 10, 15 రోజులు గనుక వాళ్లు ఈ కనెక్షన్‌ను దొంగతనంగా వాడుకొంటే 1500 మెట్రిక్ టన్నులు తయారుచేస్తే దాదాపుగా 9 లక్షల రూపాయలు పవర్ చార్జీల క్రింద, 6 లక్షల రూపాయలు ఎక్సైజ్ డ్యూటీ క్రింద, 4 లక్షల రూపాయలు అమ్మకం పన్ను మీద, అంటే దాదాపుగా 19, 20 లక్షల రూపాయలు వారు ప్రయోజనం పొందుతారు. ఏదయితే మిల్లు ఒక కోటి

(1) రాష్ట్రంలోని స్టీల్ రీరోలింగ్
మిల్లులు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల
అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి
విద్యుచ్ఛక్తిని అధికంగా
వినియోగించటాన్ని గురించి.

77 లక్షల రూపాయల విద్యుచ్ఛక్తి దొంగలించారని అన్నారో, దాని ఖరీదు 25 లక్షల రూపాయలు అంటున్నారు. 50 లక్షల రూపాయల పెట్టుబడి పెడుతున్నారు. వారుఎగవేసేది దాదాపుగా ఒకటిన్నర కోటి వుంటే చక్కగా ఒక నెలో, రెండు నెలలో త్రిప్పి వాడు ఫ్యాక్టరీ మూసుకొని వెళ్లిపోతాడు. ఈ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తారు. కనుక మీరు ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి పిరియాడికల్ చెకప్ చేస్తూ వుండాలని ఆదేశాలు ఇవ్వండి. ముఖ్యంగా విజిలెన్స్ సెల్ వారు దూరంగా వుండి హై టెన్షన్ లైన్స్‌ను చేస్తున్నారా, లేదా? పారిశ్రామిక విస్తరణకు లైసెన్సు లేకుండా ఎవరు పరిశ్రమలను విస్తరించారో వారిని కంట్రోలు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వీటికి సమాధానాలు చెప్పమనండి.

శ్రీ ఎమ్. రాజయ్య:— అధ్యక్షా! 25 లక్షల కంటె ఎక్కువ అభివృద్ధి చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుండి డి. జి. టి. డి. సర్టిఫికెట్ తీసుకోవలసి వుంటుంది. అది తీసుకోవానికి ఆలస్యం అయితే క్యారీ ఆన్ బిజినెస్ సర్టిఫికెట్ తీసుకొని రన్ చేయడం జరుగుతుంది. ఒక సబ్‌స్టేషన్ నుండి వేరియస్ లైన్స్ పోతూ వుంటాయి. ప్రతి లైన్‌కు సబ్ మీటర్ ఏర్పాటు చేయాలనేది ఆలోచనలో వుంది. విజిలెన్స్ సెల్ దృష్టికి వచ్చిన కేసులను బుక్ చేయడం జరుగుతున్నది. అవి గాక గౌరవ సభ్యులకు స్పెసిఫిక్ కేసులు ఎక్కడయినా తెలిస్తే మా దృష్టికి తీసుకు వస్తే తప్పక చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా! మహబూబ్‌నగర్, హిందుపూర్‌లలో రెండు కేసులు పట్టుకున్నాము. ఒకటి ఏభయి అయిదు లక్షలు, రెండవది కోటి డెబ్భయి అయిదు లక్షలు అని చెప్పారు. ఒకపైపు చిన్న చిన్న వ్యవసాయ దారులను పట్టుకొని కేసులు పెట్టి, కట్ చేసి, జరిమానాలు విధించి నానా ఇబ్బందులూ పెడుతున్నారు. కోట్ల రూపాయల విలువ గల విద్యుత్తును చౌర్యం చేస్తున్న వారిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? పెద్దపెద్ద పారిశ్రామికాధిపతులు దొంగతనంగా విద్యుత్తును వాడుకొంటూవుంటే పట్టుకోవానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ప్రతి నెలా, లేదా రెండు నెలలకు చెక్, కౌంటర్ చెక్ జరిపించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని అరికట్టగలరా? పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు దొంగతనంగా వాడుకోకుండా ఏ చర్యల ద్వారా అరికడతారు?

శ్రీ ఎమ్. రాజయ్య :—దొంగతనం చేసిన వారిపై చర్య తీసుకున్నందుకు హైకోర్టు ఏవిధంగా ఆర్డరు ఇచ్చిందో ఇంతకుముందే మనవి చేశాను. ఏవిధంగా డిటెక్ట్ చేయాలో గౌరవసభ్యులకు తెలుసు. వారు కూడా ఒక సిటిజన్‌గా బాధ్యత తీసుకుని మా దృష్టికి తీసుకురావచ్చు.

(1) రాష్ట్రంలో స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మీ అధికారులు వున్నారు. విజిలెన్స్ సెల్ వుంది, వారంతా ఏం చేస్తున్నారు ?

శ్రీ ఎమ్. రాజయ్య :—విజిలెన్స్ సెల్ వారు పట్టుకుంటున్నారు. లైన్ మీద ఎంత పవర్ ఎడుతున్నది, ఎంత ఎంత వాడుతున్నారు, ఎంత మిస్ యూజ్ అవుతున్నది అన్నవి తెలుసుకోటానికి స్పెషల్ మీటర్స్ పెట్టే పద్ధతి పాదన వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు పరిశ్రమలలో చెక్ ఏ విధంగా జరుగుతున్నది? ఏ విధంగా పట్టుకోటానికి ప్రయత్నిస్తున్నారు ? వున్న వ్యవస్థ ఏమిటి, ఆ ఏర్పాటు తెల్పండి. ప్రతి పరిశ్రమకు ప్రత్యేకంగా ఒక అధికారి వుంటాడు కదా, అతని పర్మిషన్ లేకుండా, అతనికి తెలియకుండా జరగదు. సీల్ సీల్ లాగానే వుంటుంది, కరెంట్ మాత్రం దొంగతనం జరుగుతూవుంటుంది. వీటిని అధిగమిస్తూ ఎలా చెక్ చేయాలని చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ ఎమ్. రాజయ్య :—స్టాండింగ్ కమిటి వుంది. అది వారం వారం సమావేశమై ఈ విషయాలను తర్కిస్తూవుంటుంది. దొంగతనాలు ఎలా జరుగుతాయో గౌరవసభ్యులకు తెలుసు. అటువంటి కేసులు మా దృష్టికి తీసుకువస్తే మేము చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి :—గౌరవ సభ్యులకు తెలిస్తే ఇక మంత్రిగారు ఎందుకు? వారు కూడా మొన్నటి వరకూ సభ్యులుగానే వున్నారు. వారికీ తెలిసే వుండాలి కదా. దొంగతనాన్ని అరికట్టటానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి. ఇందులో అధికారుల పాత్ర వున్నదా అని అడుగుతున్నాము, దానికి సూటిగా సమాధానం చెప్పాలి కాని అందరకూ తెలిసిందే కదా అనడం సమాధానం ఎలా అవుతుంది ?

శ్రీ ఎం. రాజయ్య :—విజిలెన్స్ దాడులు జరిగాయని, చెకప్ చేయడం జరిగిందని చెప్పాను. సెపరేట్ లైన్ పైన ఒక మీటరు పెట్టి ఆ లైనులో ఎన్ని కనెక్షన్స్ ఇచ్చారు, ఎంత పవర్ వాడుకుంటున్నారు, ఎంత పవర్ దొంగతనంగా వాడడం జరుగుతోందనేది విచారించి, తప్పకుండా చర్య తీసుకుంటామని చెప్పాను.

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :—వారు అనుమతి లేకుండా ఎక్స్‌పాండ్ చేసినప్పుడు ఎందుకు పవర్ కనెక్షన్ ఇస్తారు ? సింగిల్ ఇండక్షన్ ఫర్నేస్‌కి లైసెన్సు తీసుకుని అంతవరకే విద్యుత్ వాడుకునే బదులు 3, 4 ఫర్నేసులు

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటాన్ని గురించి.

పెట్టి ఎక్కువ విద్యుత్ వాడుతున్నారు. వాటి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారు? కాస్టింగ్స్ తయారు చేస్తామంటారు. కానీ చేయడం లేదు. చెయ్యకుండా, ఇండక్షన్ ఫర్నేస్‌నే పెట్టి ఎక్కువ విద్యుచ్ఛక్తి వాడుతున్నారు. ఈ రకంగా చాలా విద్యుచ్ఛక్తి దోపిడి జరుగుతోంది. ఇది మరచిపోరాదు. వీటి స్థాపిత శక్తి ఎక్కువ అయినందువల్ల రాష్ట్రానికి ఆదాయం రాకుండా చేస్తున్నారు. ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి పడ్డున్నారంటే ఇక్కడ చిన్న తరహా పరిశ్రమలకు 25 శాతం సబ్సిడీ ఉంది. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ క్రింద చెయ్యకుండా, మధ్య తరహా పరిశ్రమగా చేస్తూ, ఒకవైపు 25 శాతం సబ్సిడీ పొందుతున్నారు. రెండోవైపు విద్యుచ్ఛక్తి అధికంగా వాడుతున్నారు. మూడోవైపు రాష్ట్రానికి పన్నులు ఎగగొడుతున్నారు. కనుక విద్యుత్ బోర్డుకి ఏ విధమైన ఆదేశాలు జారీ చేస్తారు? శక్తికి మించి విద్యుచ్ఛక్తి వాడకుండా ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎమ్. రాజయ్య :—ఒకవేళ ఫ్యాక్టరీని పెంచుకుని వారు కాస్టింగ్ చేయాలి అనుకుంటే, క్యారీ-ఆన్-బిజినెస్ సర్టిఫికేటు తీసుకుని చేస్తున్నారు. అందుకు లోడ్ కోసం అప్లయి చేసినప్పుడు ఇన్స్‌పెక్షన్ వింగ్ వారు ఇన్స్‌పెక్ట్ చేసి సరైన మొత్తం ఫిక్స్ చేసి సప్లయి చేస్తున్నారు.

డా. ఎస్. చంద్రమౌళి :—కరెంటు కరువు వల్ల వీధి దీపాలు వెలగడం లేదు. గృహ సౌకర్యాలకు లేకుండా పోతోంది. హాస్పటల్స్‌లో కూడా ఇబ్బందిగా ఉంది. నేను నిన్న ఆపరేషన్ చెయ్యడానికి వెడితే జనరేటర్ ద్వారా చేయవలసి వచ్చింది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు సహకరించడం లేదు. మినీ స్టీల్ ప్లాంట్ యజమానులు అనేక రకాలుగా విద్యుచ్ఛక్తిని దోపిడి చేస్తున్నారు. కరెంటు చౌర్యం చేస్తున్నారు అని ప్రతి రోజు పత్రికలలో ఏదో ఒక ప్రాంతానికి సంబంధించి వార్తలు వస్తున్నాయి. హిందూపూర్ గురించి ఒక ప్రశ్న వేశాను. దాని మీద చర్చ జరిగింది. మనం గమనించవలసిన విషయం ఏమంటే 25 లక్షల కుటుంబాలకు సంబంధించిన కరెంటుని మూడవ వంతు మినీ స్టీలు ప్లాంట్స్ వారు 60 కోట్ల యూనిట్స్ కాజేస్తున్నారు. ఇదంతా ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రమేయం లేకుండా జరుగుతోందనడానికి వీలు లేదు. విజిలెన్స్ సెల్ పెట్టామన్నారు. వారు ఇంతవరకూ ఎన్ని కేసులు పట్టుకున్నారు. వాటి ఆధారంగా లేక బోర్డుకి వచ్చిన సమాచారం ఆధారంగా ఎంత మంది అధికారులను సస్పెండు చేశారు? చర్య తీసుకున్నారు? బోర్డు వారు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ అని గుర్తించి ఎలిజిబిలిటీ నిర్ణయించి, 25 శాతం సబ్సిడీ పవర్ సప్లయిలో

(1) రాష్ట్రంలోని స్టీల్ రీ రోలింగ్ మిల్లులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతి పొందకుండా తమ సామర్థ్యాన్ని పెంచి విద్యుచ్ఛక్తిని అధికంగా వినియోగించటం గురించి.

ఇస్తారు. అట్లా నిర్ణయించే అధికార వర్గం ఏది? ఆ ఎలిజిబిలిటీని నిర్ణయించే టప్పుడు 30 లక్షల లోపు వారికి మాత్రమే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ క్రింద గుర్తించాలి. అపైన ఉంటే కూడా గుర్తించడం పల్ల మోసాలు జరుగుతున్నాయి. ఆ రకంగా గుర్తించిన వారిపై ఏ చర్యలు తీసుకుంటారు? ఎన్ని లక్షల రూపాయలు బోర్డుకి రావలసిన డబ్బు నష్టమైంది ?

శ్రీ ఎమ్. రాజయ్య :—అధ్యక్షా! 25 శాతం సబ్సిడీ గురించి అడిగారు. ఇంతకు ముందే చెప్పాను. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ క్రింద మినీప్లాంటు ఎస్టాబ్లిష్ చేస్తే, ఎస్టాబ్లిష్ అయినప్పటి నుంచి మూడు సంవత్సరాలుగా టారిఫ్‌లో 25 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఆ తరువాత ఈ 25 శాతం సబ్సిడీ కూడా ఇవ్వడానికి వీలులేదని బోర్డు నిర్ణయం తీసుకుంటే, దానిపైన కోర్టుకి వెళ్ళి స్టే తెచ్చారు. ఈ రకంగా ఇండస్ట్రీని ఇంప్రూవ్ చేసేందుకు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ తెచ్చుకునే లోగా క్యారీ-ఆన్-సర్టిఫికేటు తెచ్చుకుని అప్లికేషన్ పెడితే ఈ ఇన్స్‌పెక్షన్‌పింగ్ ఇన్స్‌పెక్ట్ చేసి, పర్మిట్ చేస్తారు. ఈ వింగ్‌కి కొన్ని కండిషన్స్ ఉన్నాయి. వాటిని ఫుల్‌ఫిల్ చేస్తే ఇవ్వడం జరుగుతుంది. పరైన బిల్స్ కలెక్ట్ చెయ్యడం జరుగుతుంది. అగ్రిమెంట్ ఇవ్వాలి. డిపాజిట్ కట్టాలి. లైన్ ఛార్జి కట్టాలి. క్యారీ-ఆన్-లైసెన్సు పొందాలి. అప్పుడే కరెంటు సప్లయి చేయడం జరుగుతుంది. నష్టం అన్నారు. నష్టం లేదని మేము అంటున్నాము. స్పెసిఫిక్‌గా ఇస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

డా. ఎస్. చంద్రమౌళి :—రావలసిన ఆదాయం రాకుండా దోపిడీ చేశారు కనుక, ఎన్నో కోట్ల యూనిట్స్ దోపిడీ చేశారు కనుక వివరాలు ఇవ్వండి.

శ్రీ ఎమ్. రాజయ్య :—వేరే ప్రశ్న వేస్తే సమాధానం ఇస్తాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—అధ్యక్షా! రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు జిల్లాలోగల మినీ స్టీల్ ప్లాంట్స్ చాలా వరకూ పని చేయడం లేదు. ఈ మినీ స్టీల్ ప్లాంట్స్ నడిపినంత కాలం బాగా కరెంటు వాడుకొని కరెంటు బిల్స్ కట్టకుండా కొన్ని లక్షల రూపాయలు విద్యుత్ బోర్డుకి బాకీ పెట్టారు. ఇదివరకు మూతపడిన విషయం వాస్తవమా ? అట్లా మూతపడిన మినీ స్టీల్ ప్లాంట్స్ ఎన్ని ? వాటి ద్వారా రాబట్టవలసిన డబ్బెంత? నా నియోజకవర్గం కార్వాన్‌లో మినీ స్టీలు ప్లాంట్స్ చాలా ఉన్నాయి. లోవోల్టేజి ఉందని నాలుగు సంవత్సరాల క్రితం సబ్ స్టేషన్ శాంక్షన్ చేయించుకోవడం జరిగింది. ఇంత వరకూ అది పని చేయడం లేదు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

శ్రీ ఎమ్. రాజయ్య :—వారు చెప్పిన విషయాలను ఇప్పుడే ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులతో డిస్కస్ చేస్తున్నాను. వారు చెప్పిన షాటిని దృష్టిలో పెట్టుకుని, అటువంటివి మా దృష్టికి వస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—దృష్టికి తేవడం ఎందుకు? ఎన్ని మూతపడ్డాయి అనేది తెలియచేయాలి. రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలని స్పెసిఫిక్‌గా అడిగాను. అధికారులు ఇక్కడే ఉన్నారు కనుక సమాచారం తెప్పించుకోండి.

శ్రీ ఎమ్. రాజయ్య :—వేరే ప్రశ్న వేస్తే వివరాలిస్తాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—విద్యుత్ సంస్థకు కోట్ల రూపాయల నష్టం వస్తోంది. ఈ ప్రశ్న వేళాను సంబంధం గల ప్రశ్నే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వేరే ప్రశ్న వేయండి.

(ఓ) విజయనగరం జిల్లాలోని కురుపాం, జి. ఎల్. పురం, కొమరాడ, మండలాలలో మెనింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరణించుటను గూర్చి. 10-40

శ్రీ ఎస్. విజయరామరాజు :—అధ్యక్షా! రెండు మాసాల క్రిందట నా నియోజకవర్గంలోని ఏజన్సీ ప్రాంతాలైన కొమరాడ, జి.ఎల్. పురం, కురుపాం. మండలాలలోని ఒక వింత వ్యాధి వచ్చి 100 మంది ప్రాణాలను బలిగొన్నది. మొదట్లో డాక్టర్లు దీనిని నిర్ధారణ చేయలేకపోయారు. అది బ్రెయిన్ ఫీవర్ మెనింజైటిస్ అని తెలుసుకోలేకపోయారు. కలెక్టర్లు గవర్నమెంటుకు తెలియజేస్తే గవర్నమెంటు సకాలంలో చర్య తీసుకోకపోవడంవల్ల అమాయకులైన గిరిజనులు ఈ వ్యాధికి బలి అయ్యారు. ఈ గిరిజన ప్రాంతాలలో సరైన సదుపాయాలు లేవు. గిరిజనులకు కొన్ని సెంటిమెంట్సు వుంటాయి. గిరిజనులకు ఏమైనా రోగాలు వస్తే ఆ గ్రామం దాటి బయటికి తీసుకొనిపోరు. ప్రభుత్వానికి వారి ఆరోగ్యంపట్ల శ్రద్ధ లేదు. ప్రతి గ్రామానికి ఒక డాక్టరుని పోస్టు చేయాలి. వారి ఆరోగ్య పరిస్థితులపట్ల శ్రద్ధ వహించినట్లయితే వారికి అవి రావు. 100 మంది గిరిజనులు చనిపోయారు. 100 మందికి సంబంధించి చూతమే మా దృష్టికి వచ్చింది. ఆ మృతుల కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు ప్రభుత్వం 10 వేల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా యివ్వాలని కోరుతున్నాను. గిరిజనులలో మనుషులే సంపద. వారు కష్టపడి సంపాదించి కుటుంబాన్ని పోషించు

(2) విజయనగరం జిల్లాలోని కురుపాం, జి.ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెనింజైటిస్ వ్యాధి వల్ల గిరిజనులు మరణించుటను గురించి.

కుంటారు. కుటుంబ సభ్యులు పోయినప్పుడు వారి ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుంది కనుక కనీసం 10 వేల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖనాపూర్) :— గిరిజనులు సర్వసాధారణంగా ఇంటీరియర్ ప్లేసెస్‌లో వుంటారు. వారు ఫారెస్టు ఏరియాలో, గుట్టలలో నివశిస్తూ వుంటారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయింది. ఇప్పటికి కూడా గిరిజనులకు సరైన రోడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల వారు మెడికల్ ఎయిడ్ పొందలేకపోతున్నారు. శ్రీ విజయరామరాజు గారు చెప్పినట్లు వారికి ఎప్పుడు ఏ వ్యాధి వస్తుందో తెలియదు. వ్యాధి వచ్చిన తరువాత ఎవరికి చెప్పుకున్నా వెంటనే వైద్యం చేసే పరిస్థితులు లేవు. ఏ వ్యాధి అయినా వస్తే 50, 100 మంది చనిపోయేవరకు మెడికల్ ఎయిడ్ పొందలేకపోతున్నారు. అందువల్ల పేదలైన గిరిజనులను రక్షించాలని కోరుతున్నాను. గిరిజన ఏరియాలో-నేటివ్ డిస్ట్రిక్టులో డాక్టర్లు పనిచేసే జి.ఓ. ఇచ్చారు. కాని వారిని ఆ ఎరియాలకు తీసుకొనిపోలేని పరిస్థితులు ఉన్నాయి. వారు పనిచేస్తున్నచోట ఇంకా 3 సంవత్సరాలు కాలేదు, అందువల్ల వారిని ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం లేదని సూపరింటెండెంట్లు వారిని ట్రాన్స్‌ఫర్ చేయడం లేదు. జి.ఓ ఉన్నప్పటికి కాలికి వేస్తేమెడకు, మెడకు వేస్తే కాలికి వేస్తున్నారు. వారి నేటివ్ డిస్ట్రిక్టుకు పోవాలనుకునే డాక్టర్లును పోనీయడం లేదు. అందువల్ల ఆ మూడు సంవత్సరాలు పనిచేస్తున్నచోట ఉండాలనేది కూడా తీసివేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా! విజయనగరం జిల్లాలో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతంలో ఈ కొత్త వ్యాధి వ్యాపిస్తున్నది. ఇది ఎక్కడి నుంచి దిగుమతి అయిందో అర్థం కావడం లేదు. అక్కడికి ఒక డాక్టర్ల బృందాన్ని పంపించడం జరిగింది. అది ఏ రోగమో సరిగా నిర్ధారించలేక పోయారు. సుమారు 300 మందికి ఈ వ్యాధినోకింది. అందులో 100 మంది చనిపోయారని తెలిసింది. ఈ వ్యాధి ఏ విధంగా వచ్చిందనే విషయం తెలుసుకోవలసిన బాధ్యత నిపుణులమీద ఉంది. ఫలానా వ్యాధి అని నిర్ధారించిన తరువాత దానికి మందులు సప్లయి చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకొని ఉంటే ఇంతమంది చనిపోయి ఉండేవారుకాదు. శ్రీ విజయరామరాజుగారు ఇంతకుముందు చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆర్థికసహాయం చేయవలసిన అవసరం ఎంతైన ఉందని మనవిచేస్తున్నాను. దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. గిరిజన ప్రాంతాలలో కొత్తగా డాక్టర్లును అప్పాయింటు చేస్తున్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లను వేయడం లేదు. కొత్త డాక్టర్లు వ్యాధిని కనుగొనడంలో విఫలం అవుతున్నారు. అందువల్ల కొంతమంది అనుభవజ్ఞులైన డాక్టర్లను కూడా

(2) విజయనగరము జిల్లాలోని తుమ్మపాల, జి. ఎల్. పురం, కొమరాడ మండలాలలోని మెనింజైటిస్ వ్యాధి వల్ల గిరిజనులు మరణించుటను గురించి.

వేయాలి. 5, 6 పి హెచ్ సిలు ఉంటే ఒకటి రెండు పి హెచ్ సిలలో అయినా అనుభవజ్ఞులను వేయాలి. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఎంతైన ఉందని మనవిచేస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా! విజయనగరం జిల్లాలో సోకినటువంటి ఈ వ్యాధివల్ల దాదాపుగా 100 మంది చనిపోవడం జరిగింది. ఈ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు గిరిజన ప్రాంతాలలో అసలు తీసుకోవడంలేదు. బైట ఉన్న ప్రాంతాలలో లేని చర్య గిరిజన ప్రాంతాలలో జరుగుతున్నాయని అనుకోవడం అంత సమంజసంగా అనిపించడం లేదు. ఈ ప్రాంతంలో వచ్చినటువంటివ్యాధి ఏమిటో ప్రభుత్వం పంపించిన డాక్టర్ల బృందం నిర్ణయించలేదు. ఇటువంటి వాటిని అరికట్టడానికి ప్రభుత్వం సీరియస్‌గా ఏమి ఆలోచిస్తున్నదో మంత్రిగారు చెప్పాలి. గిరిజనులకు మెడికల్ ఎయిడ్ విషయంలో ఎలాంటి సౌకర్యాలు కలగడంలేదనేది నగ్నసత్యం. అది వాస్తవం. డాక్టరు వెంకటేశ్వరరావుగారు మెడికల్ అండ్ హెల్తు మినిష్టరుగా వున్నప్పుడు రూరల్ ఏరియాస్‌లో 700 మంది డాక్టర్సును అప్పాయింటుచేస్తే 250 మంది కూడా చేరలేదు. గిరిజన ప్రాంతాలకు డాక్టర్సు పోవడానికి సిద్ధంగా లేరు. అందువల్ల వారికి జీతాలు రెట్టింపు చేసి అయినా వారు ఆ ఏరియాస్‌కు వెళ్ళేటట్లు చూడవలసిన అవసరం వుంది. లేకపోతే డాక్టర్సు పోరు. గిరిజన ప్రాంతాలలో వుండే గిరిజనుల నుంచి ఎస్.ఎస్.సి. వరకు చదివిన విద్యార్థులను 10, 20 మందిని సెలక్టుచేసి రెండు సంవత్సరాలు హెల్తు ట్రెయినింగు కోర్సు ప్రవేశపెట్టి ట్రెయినింగు యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. వారికి ట్రెయినింగు యిచ్చి చిన్నచిన్న రోగాలకు ట్రీట్‌మెంటు ఇచ్చేటట్లు చూస్తే బాగుంటుంది. పట్టణ వసతులకు అలవాటు పడిన డాక్టర్సు ఆ ఏరియాలకు పోవడం లేదు. ఈ సూచన ప్రభుత్వం గమనించి, రెండేళ్ళ ట్రయినింగ్ 10-50 a.m పెట్టి వారికి ఒక సర్టిఫికెట్ యిచ్చి, వారిచేత సర్వీసు చేయించుకుంటేతప్ప, ఈ ఎమ్.బి.బి.యస్. డాక్టర్సు అక్కడకు వెళ్లే పరిస్థితిలేదు. కేంద్రం, రాష్ట్రం కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నదిగానీ వారికి ఏమీ సహాయం జరగడం లేదు. ఎక్స్‌గ్రేషియా వదివేల రూపాయల చొప్పున చచ్చిపోయినవారికి యిస్తామని ప్రకటించవలసిందిగా మంత్రిని కోరుతున్నాను.

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డాక్టర్ పి. సుబ్బయ్య) :— అధ్యక్షా! విజయనగరం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలంలో 1988 డిశంబరు చివరి వారంలో మెనింగో ఎన్‌కెఫలిటిస్ వ్యాధి ప్రారంభమయింది. ఈ వ్యాధిలో

(2) విజయనగరము జిల్లాలోని కురుపాం, జి. ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెనింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరణించుటను గురించి

జ్వరం, తలనొప్పి, వాంతులు, మెడపట్టేయడం, స్పృహ తప్పిపోవడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ అంటువ్యాధి మరో పది మండలాలలో ఉన్నట్లు ఇటీవలే సమాచారం అందింది. ఈ క్రింది 11 మండలాలలోని 103 గ్రామాలలో ఇంతవరకు 287 మందికి వ్యాధి సోకినట్లు సమాచారం అందింది—(1) గుమ్మలక్ష్మీపురం (2) కురుపాం (3) కొమరాడ (4) జియ్యంవలస (5) సాలూరు (6) పాచిపెంట (7) మక్కువ (8) రామభద్రాపురం (9) బొబ్బిలి (10) గరుగుబిల్లి (11) పార్వతీపురం. మొత్తం 287 మందిలో 81 మంది మృతి చెందారు.

ఈ వ్యాధి లక్షణాలు జపనీస్ ఎన్‌కెఫలిటీస్ వ్యాధి లక్షణాలు వలె ఉంటాయి. అయితే జపనీస్ ఎన్‌కెఫలిటిస్‌ను అదుపు చేయడానికి తీసుకున్న చర్యలు ఫలితాన్ని ఇవ్వలేదు. మెడిసిన్, న్యూరో మెడిసిన్ మైక్రోబయాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లకు చెందిన అసిస్టెంటు ప్రొఫెసర్ల బృందం ఒకటి అంటు వ్యాధి సోకడానికిగల కారణాలను అన్వేషించేందుకు అంటువ్యాధి ప్రబలిన ప్రాంతాన్ని సందర్శించింది.

ఈ బృందం ఇది వైరల్ మెనింగో ఎన్‌కెఫలిటీస్ అంటువ్యాధి అనే నిర్ణయానికి వచ్చింది. క్రిమి సంహారక స్ప్రే చేయడం, మందులు చల్లడం ద్వారా క్రిముల గ్రుడ్లు నాశనం చేసే చర్యలు, వ్యాధి వ్యాప్తిమీద నిరంతరం నిఘా వేయడం, వ్యాధినిబట్టి చికిత్స చేయడం వంటి వ్యాధి నివారణ చర్యలను కొనసాగించడం జరిగింది. ఈ కేసుల్లో చాలా మటుకు ఎక్కువ మోతాదుల్లో క్రిస్టలిన్ పెన్సిలిన్ బాగా పనిచేస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ అంటు వ్యాధికి వైరస్ గాక బాక్టీరియా కారణం అని ఈ అభిప్రాయంవల్ల తెలుస్తున్నందున, మెడిసిన్, న్యూరోమెడిసిన్, మైక్రోబయాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్‌కు చెందిన ప్రొఫెసర్లతో కూడిన మరో బృందాన్ని ఈ అంటువ్యాధి గురించి అధ్యయనం చేయడానికి పంపడం జరిగింది. ఆ బృందం అంటువ్యాధి మెనిన్‌గో కొక్కస్ వల్ల వస్తుందన్న నిర్ణయానికి వచ్చింది. అయితే అదే సమయంలో సి. ఎస్. ఎఫ్. సెరిలాజికల్ టెస్ట్ ఫలితాలు ఈ అంటువ్యాధి జపనీస్ ఎన్‌కెఫలిటిస్‌వల్ల కాదన్న విషయం తెలియవచ్చింది.

గుమ్మలక్ష్మీపురం మండలంలో మొదటి కేసును 27-12-1988 తేదీన చివరి కేసును 6-2-1989 తేదీన రామభద్రపురం మండలమందు నమోదు చేయడం జరిగింది.

(2) విజయనగరము జిల్లాలోని కురుపాం, జి. ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెసింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరణించుట గురించి.

తీసుకున్న చర్య:

ఈ అంటువ్యాధి నివారణా చర్యలను తీసుకోవడం కోసం 200 మంది అనుబంధ వైద్య సిబ్బంది, 20 మంది వైద్య అధికార్లు, ఇద్దరు సీనియరు జిల్లా స్థాయీ అధికార్లను పంపడం జరిగింది. విశాఖపట్టణం రీజినల్ డైరెక్టరు, విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నివారణా చర్యలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఆ జోనుకు చెందిన మూడు జిల్లాల నుండి 25 వాహనాలను కూడా తీసుకోవడం జరిగింది. అంటువ్యాధి సోకిన రోగులను గుర్తించడం కోసం 70 నిఘా బృందాలు పనిచేస్తున్నాయి. విజయనగరం, విశాఖపట్టణంలలో గల ఆసుపత్రులకు రోగులను చేరవేయడం, చికిత్స ఇప్పించే కార్యక్రమాన్ని అవి నిర్వహిస్తున్నాయి.

విజయనగరం కలెక్టరు ట్రెజరీ నియమం 27 క్రింద ఒక లక్ష రూపాయల మొత్తాన్ని మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని ఇదివరకే పూర్తిగా వినియోగించుకోవడం జరిగింది. తిరిగి కలెక్టరు రూ. 4.5 లక్షలు మరికొంత మొత్తాన్ని కూడా మంజూరు చేశారు.

బెంజాల్ పెన్సిలిన్, రిఫాంపిసిన్, సల్ఫాడిమిడిన్ మందులు సరిపడినన్ని నిల్వలు ఉన్నాయి జిల్లాలో ప్రస్తుతమున్న నిల్వలకు అదనంగా, డైరెక్టరేటు నుండి రిఫాంపిసిన్ 23,000 క్యాప్సిల్స్, సల్ఫాడిమిడిన్ 6 లక్షల టాబ్లెట్లను విజయనగరానికి పంపించడం జరిగింది.

మెనింగో కొక్కల్ వాక్సిన్ 50,000 మోతాదులను విమానం ద్వారా పంపవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను కోరుతూ టెలెక్స్ సందేశాన్ని ఇచ్చింది. ఈ స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత పచ్చిన సమాచారం మేరకు చెపుతున్నాను— గత మూడు రోజుల క్రితం వాక్సిన్ విమానంలో తెప్పించి పంపించడం జరిగింది.

ఇటువంటి అంటు వ్యాధి కేసుల సమాచారం శ్రీకాకుళం జిల్లా, సీతంపేట, వీరఘట్టం మండలాల నుండి కూడా అందింది. రెండు గ్రామాలలో 26-12-1988 నుండి 23-2-1988 వరకు 48 మందికి వ్యాధి సోకినట్లు ఆరుగురు మరణించినట్లు తెలియవచ్చింది. విజయనగరం జిల్లాలో తీసుకొన్నటువంటి చర్యలనే శ్రీకాకుళం జిల్లాలో కూడా తీసుకోవడం జరుగుతున్నది.

ఈ అంటువ్యాధి విస్తరించే అవకాశాల గురించి పొరుగు జిల్లాలవారిని అప్రమత్తం చేయడం జరిగింది. తగినంత ముందుగా కేసులను గుర్తించడం కోసం నిఘా బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

(2) విజయనగరం జిల్లాలోని కురుపాం, జి.ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెసింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరణించుట గురించి.

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో నివారణా చర్యలను తీసుకున్న తరువాత మృత్యువాతపడే కేసుల రేటు గణనీయంగా తగ్గింది. పరిస్థితి అదుపులో వుంది. పరిస్థితిని జాగ్రత్తగా గమనించడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. విజయరామరాజు :— అధ్యక్షా! మంత్రిగారు స్టేట్‌మెంట్ చదువుతూ— మొదట్లో డాక్టర్స్ సరిగ్గా వ్యాధి ఏమిటో గుర్తించలేక జపనీస్ ఎన్‌కెఫిలిటిస్ అనుకొని వైద్యం చేశారు, కాని ఆ వైద్యానికి రోగం లొంగక చచ్చిపోయారు అని అన్నారు. ఇది మామూలుగా వచ్చే జబ్బు కాదు— అందులోను వారు గిరిజనులు— చాలా పేదవారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వకూడదు? డాక్టర్సు రోగ నిర్ధారణ చేయలేక ఇంతమంది చచ్చిపోయారు. వారు ఆస్పత్రికి వెళ్లారు—ట్రీట్‌మెంట్ తీసుకొన్నారు— స్పెషల్ టీమ్‌ను పంపించడం ఆలస్యం జరగడంవల్ల అంతమంది గిరిజనులు చచ్చిపోయారు. అందువల్లనే గిరిజనులు నక్సలైట్స్‌గా మారిపోతున్నారు. చూస్తే మొత్తం తుడిచిపెట్టుకుపోయేట్లుగా ఉన్నారు. ఆ గిరిజనులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తారా, ఇవ్వరా?

డా. పి. సుబ్బయ్య :— ఈ విషయంలో ప్రభుత్వ ఆశ్రద్ధ ఏమీ లేదు. ఈ వ్యాధి మన రాష్ట్రంలో గత ఐదారు సంవత్సరాల లోపు లేదు. గత రెండు, మూడు సంవత్సరాలుగా ఎన్‌కెఫలిటిస్ మన రాష్ట్రంలో ఉన్నందువల్ల ఫస్ట్ ఫేజ్‌లో ఎన్‌కెఫలిటిస్ అని చర్య తీసుకోవడం జరిగింది. డాక్టర్స్ అశ్రద్ధలేదని చెప్పడానికి ఒక నిదర్శనం— వారు పూర్తి థెరపిటిక్ ట్రయల్స్ చేయడం, క్రిస్టలిన్ పెన్సిలిన్ ఉపయోగించడం జరిగింది, అందుపల్ల చావులు ఎక్కువ జరగకుండా నివారించడం జరిగింది. డాక్టర్సు, కలెక్టరు తొందరగా చర్యలు తీసుకోడంవల్ల డెత్స్ తగ్గించడం జరిగింది. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది కాబట్టి ఆలోచించకనే ఏమీ చెప్పలేను.

శ్రీ ఎన్. విజయరామరాజు :— డాక్టర్స్ రౌండ్ ది క్లాక్ పనిచేస్తున్నారు. మొట్టమొదట్లో రోగ నిర్ధారణ చేయకపోవడంవల్ల వారు చచ్చిపోయారు. డాక్టర్సు బాగానే పనిచేస్తున్నారు— కలెక్టరు కూడా వెళ్ళారు— పి. ఓ. కూడా వెళ్లారు. డాక్టర్సు ముందు ఏ రోగం అనేది గుర్తించలేక పోయారు—అందువల్ల చనిపోయారు దాదాపు 200 మంది. మంత్రిని కోరేది వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని—ఇవ్వకపోతే గిరిజనులు మీ ప్రభుత్వాన్ని క్షమించరు. గిరిజనుల ఆర్థిక పరిస్థితి మీ ప్రభుత్వం వచ్చాక తగ్గిపోయింది. దారిద్ర్య రేఖకు ఇంకా కిందికి పోయారు. ప్రతి గిరిజన గ్రామంలో ఇప్పటికైనా ఒక డాక్టరును పోస్టు చేస్తారా, చెయ్యరా?

(2) విజయనగరం జిల్లాలోని కురుపాం, జి.ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెసింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరడించుట గురించి.

డాక్టర్ పి. సుబ్బయ్య :— ఈ ప్రభుత్వానికి గిరిజనులపై శ్రద్ధ ఎక్కువగా ఉన్నదనే దానికి నిదర్శనము ఉంది. 5000 ప్రజలు ఉండే గ్రామానికి ఒక సబ్ సెంటరు ఉంటే గిరిజనులు 3000 జనాభా ఉండే చోట ఒక సబ్ సెంటరు ఏర్పాటు చేశాము. 30 వేల జనాభా ఉన్న గ్రామానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పని చేస్తున్నది. గిరిజనులపై మా ప్రభుత్వము ఎక్కువ శ్రద్ధ చూపుతున్నది. ఎక్స్‌గ్రేషియో యివ్వడం విషయంలో పై నాన్నియోలో విషయం ఇమిడి ఉంది కాబట్టి దీని విషయంలో ఆలోచించు తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్ :— డాక్టర్లు లేటుగా వెళ్లడం వలన చనిపోయినాడని మంత్రిగారు చెబుతున్నారు. నేటివ్ డిస్ట్రిక్ట్‌లో మూడు సంవత్సరాలు పని చేయాలని జీ. ఓ. ఉంది. కాని మూడు సంవత్సరాలు కాలేదని నేటివ్ డిస్ట్రిక్ట్ వెళ్లడానికి యింటరెస్ట్ ఉన్న డాక్టర్లను కూడా ఏజెన్సీ ఏరియాలకు పంపడం లేదు. ఇంటరెస్ట్ ఉన్న వారిని పంపడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా?

డాక్టరు పి. సుబ్బయ్య :— మూడు సంవత్సరాలు కాకపోయినా వెళ్లడానికి ఇంటరెస్ట్ ఉన్న డాక్టర్లు ఎవరైనా ఉంటే రెండు సంవత్సరాలైనా సరే వారిని పంపడానికి గవర్నమెంటుకు వస్తే వారిని రిలాక్సు చేసి పంపడం జరుగుతున్నది.

శ్రీ ఎ. గోవిందనాయక్ :— అటువంటిదేమీ జరగడం లేదు. మూడు సంవత్సరాలు కాలేదు అని పంపడం లేదు. నేటివ్ డిస్ట్రిక్ట్‌లో పని చేసేందుకు యిష్టపడేవారిని జీ. ఓ. రిలాక్సు చేసి పంపవచ్చు కదా?

డాక్టరు పి. సుబ్బయ్య :— అట్లాగ పోవడానికి యిష్టపడిన వారి విషయంలో గవర్నమెంటుకు రిఫరుచేస్తూ ఉంటే అటువంటి వారికి ప్రభుత్వం జీ. ఒ. రిలాక్సుచేసి పంపడం జరుగుతున్నది. కొంతమంది అట్లాగు వెళ్లిన వారు ఉన్నారు.

శ్రీ ఎన్. విజయరామరాజు :— మంత్రిగారు చనిపోయిన గిరిజనులకు ఎక్స్‌గ్రేషియో యివ్వడం లేదు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదంటున్నారు. ప్రజల డబ్బు అది. ప్రజల డబ్బు ప్రజలకు యివ్వడానికి బాధపడతారు ఏమిటి? అది ఎవరి బాబుగారి సొత్తుకాదు.... The Minister must give an assurance that ex-gratia would be given at least Rs. 10,000 per family

డాక్టరు పి. సుబ్బయ్య :— ఇదివరకే ఏక్స్‌గ్రేషియో విషయంలో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియచేశాను.

(2) విజయనగరం జిల్లాలోని కురుపాం, జి.ఎల్. పురం, కొమరాడ మండలాలలో మెసింజైటిస్ వ్యాధివల్ల గిరిజనులు మరణించుట గురించి.

శ్రీ ఎన్. విజయరామరాజు :— మీ గవర్నమెంటు పాపర్ గవర్నమెంటా? మీ తెలుగుదేశం ప్రభుత్వము పాపర్ అయినదా? గిరిజనులు కోసమయి ఎక్స్‌గ్రేషియో అడుగుతూ ఉంటే డబ్బులు లేవని, నిధులు లేవని చెబుతారా? డబ్బులు లేవని చెబితే ఎట్లాగు?

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— మీరు గిరిజనులకు ఎక్స్‌గ్రేషియో పేమెంటు చేయలేమంటే అంతకంటే బేడ్ లక్ లేదు. తప్పనిసరిగా వారికి ఎక్స్‌గ్రేషియో యివ్వాలని కోరుతున్నాము. Otherwise, we may have to walk out because it is a very serious thing

శ్రీ మహ్మద్ జానీ :— నేమరల్ కేలామిటీస్ వచ్చినప్పుడు యిటువంటి ఎక్స్‌గ్రేషియో చెల్లించడం యిదివరలో సాంప్రదాయం ఉంది. దీనికి మంత్రిగారు చెప్పలేకపోతే—ముఖ్యమంత్రిగారితో సంప్రదించి చెప్పమనండి.

Sri K. Bapi Raju:— Otherwise, as a protest we may have to walk out. If you are not prepared, we are going to walk out.

డాక్టరు పి. సుబ్బయ్య :— ప్రభుత్వము పరిశీలనచేసి ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. సభ్యులు యిప్పటికిప్పుడే చెప్పాలంటే అది సాధ్యము కాదు.

శ్రీ ఎన్. విజయరామరాజు :— రంగాగారు చనిపోయినప్పుడు ఆస్తులు నష్టపోయిన వారికి ముఖ్యమంత్రిగారు.... బంధువులకు ఎక్స్‌గ్రేషియో యిచ్చారు. అంతకంటె తీసిపోయినదా ఈ ఇస్యూ ..

Sri K. Bapi Raju :— Are you prepared or not? If you are not prepared, as a protest against this Minister, we are walking out, Sir.

(కాంగ్రెసు-ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ బి. బాల్‌రెడ్డి :— గిరిజనులపట్ల ప్రభుత్వానికి చాలా శ్రద్ధ ఉన్నదని మంత్రిగారు చెప్పుకుంటున్నారు. గిరిజనులు అక్కడ మృగాల లాగ చనిపోతున్నారు. అక్కడ 287 మంది గిరిజనులు ఉంటే అందులో 81 మంది గిరిజనులు చనిపోయారని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు గిరిజనులపట్ల ఎక్కువ శ్రద్ధ ఉన్నదని చెబుతున్నారు. మీరు గిరిజనుల గురించి ఎక్స్‌గ్రేషియో పేమెంటు చేసే విషయంలో మంత్రిగారు చొరవ తీసుకుని చెప్పలేకపోతున్నారు. ఇక్కడే ముఖ్యమంత్రిగారు వారు రూములో ఉంటారు కాబట్టి వారితో డిస్కస్ చేసి మీరు సభలో ప్రకటించండి. వారికి ఈ రోగము రాకుండా ప్రివెంటివ్ మెజర్సు ఏమీ తీసుకోలేదు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోలేదు. కాబట్టి దీని విషయంలో ముఖ్యమంత్రిగారితో చర్చించి ఎక్స్‌గ్రేషియో గురించి ఎనౌన్సు చేయమనండి.

సభా సమక్షంలో పెట్టిన
పత్రము

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— దీనికి మంత్రిగారు యిదివరకే సమాధానం చెప్పారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— కాంగ్రెసు పార్టీవారు వాకౌట్ చేశారు. మిత్ర పక్షాలము మేము కోరుతున్నాము. దయచేసి గిరిజనులకు 10,000 రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించమనండి మంత్రిగారిని.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— మంత్రిగారు యిందాకనే సమాధానం చెప్పారు.

శ్రీ వి. శ్రీరాములు :— మీకు వారికి 10,000 రూపాయలు యివ్వడానికి యిబ్బంది అయితే ఎంతో కొంత ఎనౌన్సు చేయండి. వారు హరిజనులుకన్నా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నారని తమ ద్వారా మంత్రిగారికి తెలియ చేస్తున్నాను.

Mr. Deputy Speaker :— The Calling Attentions are postponed for tomorrow.

సభా సమక్షములో పెట్టిన పత్రము.

Mr. Deputy Speaker :— The Papers to be placed on the Table are deemed to have been placed.

The following paper was placed on the Table :

Copy of the Statement of Transport Contractors for transport of Edible Oils from State Trading Corporation, Vishakhapatnam to various places in the Districts of Andhra Pradesh for the year 1986-87, whose contracts have been cancelled in pursuance of an Assurance given while answering L. A. Q. No. 5503 (Starred) on 20-7-1987.

[Statement

1986-87 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో వివిధ ప్రాంతాలకు విశాఖపట్నం ఎస్. టి. సి. నుండి భార్య్తెలాలను రవాణా చేయుటకొరకు కాంట్రాక్టును రద్దుచేసినట్టి రవాణా కాంట్రాక్టర్ల పట్టిక

Sl. No.	Name of the District	Name of the transport contractor with postal Address	Name of the Proprietor/ Managing Partner/Partner
1.	Warangal	Sri L. Mukund Das, 5-2-64, Papapalli Street, Siddipet, Medak District.	L. Mukund Das
2.	Medak	Ajay Arjun & Company, 1-2-135, Old Bazar, Karimnagar.	K. Ramesh
3.	Rangareddy	Harsha Transports, 16-2-705/A, Malakpet, Hyderabad.	Vijay Kumar
4.	Karimnagar	M/s. Vijaya Vijetha Transports, 2-5-77, Prakasham Gunj, Karimnagar.	Ch Venkatesh
5.	Srikakulam	M/s. Gemini Transports, 9-1-45, Resapuvanipalem, Visakhapatnam.	V. Vasantha Kumar, K. V. Reddy
6.	Visakhapatnam	M/s. Gemini Transports, 9-1-45, Resapuvanipalem, Visakhapatnam.	V. Vasantha Kamar, K. V. Reddy.

పట్టా పదుకమ్ములో పెట్టిన ప్రశ్నలు.

Mr. Deputy Speaker :— The Hous is adjourned to meet again at 11-30 a.m. today.

(The House then adjourned at 11-06 a m.)

సభ తిరిగి ఉదయం 11-30 గంటలకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రభుత్వ బిల్లులు :

(1) 1989, ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ (నవరణ) బిల్లు

Sri D. Veeraiah Chowdary :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1989."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1989."

The motion was adopted and the Bill was introduced.

(2) 1987, ఆంధ్రప్రదేశ్ అధికార భాష (నవరణ) బిల్లు (1987 సంవత్సరపు 67 వెం. ఎల్. వీ. బిల్లు).

Sri C. Ananda Rao :—Sir, on behalf of the Chief Minister I beg to move :

"That leave be granted for continuance of the Andhra Pradesh Official Language (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

The question is :

"That leave be granted for continuance of the Andhra Pradesh Official Language (Amendment) Bill, 1987."

The motion was adopted and the Bill was continued.

(3) 1987, ఆంధ్రప్రదేశ్ మతపరమైన భవనముల మరియు స్థలముల బిల్లు (1987 సంవత్సరపు 72 వెం. ఎల్. ఎ. బిల్లు)

Sri K. Appala Naidu :—Sir, I beg to move :

"That leave be granted for continuance of the Andhra Pradesh Religious Buildings and places, Bill, 1987."

Mr. Deputy Sperker :—Motion moved.

The question is :

"That leave be granted for continuance of the Andhra Pradesh Religious Buildings and Places Bill, 1987."

The motion was adopted the bill was continued.

1989-90 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XXXVII—సాగునీటిశాఖ
అభ్యర్థన నెం. XLV —శాస్త్ర సాంకేతిక విజ్ఞానం
అభ్యర్థన నెం. XXXVIII —చిన్నతరహా సాగునీరు
అభ్యర్థన నెం. XXXIX—విద్యుచ్ఛక్తి అభివృద్ధి

1989-90 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

Sri C. Ananda Rao :—Sir, on behalf of the Chief Minister I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 746,49,98,000 under Demand No. XXXVII — Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 2,10,23,000 under Demand No. XLV — Science, Technology and Environment."

శ్రీ ఎన్. రాఘవరెడ్డి —రూ. 746 కోట్లు ఎక్కడ నుంచి వచ్చింది. ఇరిగేషన్‌కి ఇంత ఎక్కడ యిచ్చారు. ఇది బడ్జెట్‌లో లేదు. కొంచెం క్లారిఫై చేయండి.

శ్రీ సి. ఆనందరావు :—ప్రింట్ అయిన ప్రకారం యిది చదవడం జరిగింది. ఇపుడు మనం డిమాండ్సు గ్రాంటు చేయడంలేదు. గ్రాంటు చేసినపుడు ఏమైనా వుంటే సరిచేసుకోవచ్చును.

శ్రీ ఎం. ఓంకార్ :—చార్జిడ్, వోటెడ్ రెండూ కలిసి మంత్రిగారు చదివి ఉండవచ్చును.

శ్రీ సి. ఆనందరావు :—ప్లాను, నాన్ ప్లాను కలిపి మోషన్ మూవ్ చేసారు.

Sri G. Nagi Reddy :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 61,28,34,000 under Demand No. XXXVIII—Minor Irrigation."

Sri M. Rajaiah :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 175,54,25,000 under Demand No. XXXIX — Power Development."

Mr. Deputy Speaker :—Demands moved. All the cut-motion are deemed to have been moved.

DEMAND No. XXXVII - IRRIGATION - Rs. 746,49, 98,000

Sri M. Bega Reddy :—To reduce the allotment of Rs. 746,49, 98,000 for Irrigation by Rs. 100

Non-payment of compensation and providing rehabilitation to the ryots whose lands have been submerged under Singur Project on part with other such irrigation projects.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

Failure of the Government in bringing 40 thousand acres for irrigation under Singur Project

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

Less allotment of Budget for irrigation compared to the Previous (1988–89) year.

Dr. R. Ravinadranath Reddy :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నెట్టెంపాడు ప్రాజెక్టు నిర్మాణము చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

ఆలంపూర్ నియోజక వర్గములో నుంకేశుల బ్యారేజి నుంచి లెఫ్ట్‌కెనాల్ ప్రవ్వటానికి ఎస్టిమేట్‌లో చూపించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

భీమా ప్రాజెక్టు నిధులు కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

జూరాల ప్రాజెక్టుకు తగిననిన్ని నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

పెబ్బేరు మండలములో గుమ్మడం దగ్గర కృష్ణనది మీద లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్ శాంక్షన్ యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

ఆర్. డి. యస్. ప్రాజెక్టు క్రింద ఆయకట్ మరియు 'కాడా' రోడ్లకు నిధులు కేటాయించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

ఆర్. డి. మస్ ప్రాజెక్టులో ఆక్రమ రంధ్రాలు మూయనందులకు నిరసనగా.

Sri A. Dharma Rao :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

Not providing lift Irrigation scheme under Srisailam Left Bank Canal.

Sri M. V. Mysura Reddy :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

For not allocating assured water to the Projects taken up in drought prone areas of Telangana and Rayalaseema areas.

Sri J. Venkaiah :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నెల్లూరు జిల్లా కనిగిరి రిజర్వాయరు నుండి పారుతున్న దగదర్తి-రాచర్ల పాడు కాలువ శిధిలమైపోయి నీరు పారనందున రైతుల పొలాలకు నీరు పారించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నెల్లూరు జిల్లా పెన్నానదిలో దొన్నవాడ వద్ద భూగర్భజలాలు సముద్రంలో కలిసిపోకుండా నివారించుటకు గాను, అంతర్గత చెక్‌డాంను నిర్మించుటకు అవసరమైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

తెలుగు గంగలో భాగంగా, ఉదయగిరి, సీతారాంపురం, పామూరు, నందిపాడు, వింజమూరు, మండలాలలోని మెట్టప్రాంతాల భూములకు నీరందించుటకు గాను, శీతారాంపురం రిజర్వాయర్ నిర్మాణం చేపట్ట నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

దగదర్తి - మంగమూరు కాలువను మరమ్మతు చేసి నీరు పారించుటలో (నెల్లూరు జిల్లా, కనిగిరి రిజర్వాయరు క్రింద) విఫలమైనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నెల్లూరు జిల్లా పెన్నాడెల్టాలోని కనుపూరు కాలువ పూడిపోయి దాని క్రింద చెరువులకు నీరు సరిగా పారనందున, అవసరమైన నిధులను కేటాయించుటలో విఫలమైనందులకు నిరసనగా.

Sri A. Dharma Rao :—To reduce the allotment of Rs. 746,49 98,000, for Irrigation by Rs. 100

For not providing lift irrigation scheme under Nagarjuna sagar Left Canal.

Sri R. Damodara Reddy :—To reduce the allotment of Rs 746,49,98,000 for Irrigation by Rs. 100

For not providing sufficient funds to Srisailam Left Bank.

Sri M. V. Mysura Reddy :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs.100

For not providing sufficient funds for Telugu Ganga.

Sri R Damodar Reddy :—To reduce the allotment of Rs. 766,49,98,000 for Irrigation by Rs. 100

For not providing sufficient funds to Sriram Sagar project.

Sri Alapati Dharma Rao :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs 100

కేంద్రిప్రభుత్వము అనుమతినిచ్చిన శ్రీశైలము కుడిగట్టు కాలువ, శ్రీరాంసాగర్ కాలువలు, జూరాల ప్రాజెక్టు నిర్మాణములో జరుగుచున్న జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

పోతార్లంక, దివిలోని లంక గ్రామముల నీటిపారుదల పథకమును చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 746,49,98,000 for Irrigation by Rs. 100

డెల్టాప్రాంతములలో నీటిపారుదల నిర్వహణ గ్రాంటును పెంచనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

రేవల్లె కాలువపై వల్లభాపురం, చిలుమూరు వంతెనలు నిర్మాణము చేపట్టుటలో విఫలమైనందులకు నిరసనగా

Sri Putumbaka Venkatapathi :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నాగార్జునసాగర్ కుడికాల్వ ఏరియాలో నక్కవాగుపై డైవర్షన్ స్కీము పూర్తిచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746, 49, 98, 000 for Irrigation by Rs. 100

గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కాల్వ చివరభూములకు ఉద్దేశించిన ప్రత్యామ్నాయ స్కీములు మూడేండ్లు గడిచిపోయినా, ఇప్పటివరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

1984 వ సంవత్సరం ఆగష్టు నెలలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు 11 వ కిలోమీటరు వద్ద సొరంగం పడిన విషయంలో విచారణ నివేదికను ఇంతవరకు సభముందు వుంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs 100

నాగార్జునసాగర్ కుడికాల్వ నుండి చీలు గుంటూరు బ్రాంచి కాల్వ, తక్కెళ్ళపాడు - ఎర్రగుండ్లపాడు మధ్య సిమెంట్ లైనింగ్ అవకతవకలను గురించి నివేదిక ప్రకటించనందుకు నిరసనగా.

Sri K. Venkateswara Rao :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

For meagre allotment to Jurala Project and slow progress of the work.

To reduce the allotmens of Rs. 746,48,98,000 for Irrigation by Rs. 100

Failure of the Government to include the Bheema Lift Irrigation scheme I and Bheema Lift II in Annual Plan of 1989-90.

Sri V. Sreeramulu :— To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

To allot funds to complete the non-world Bank works at SRSP for 267 KM to 284 KM to provide field channels and bridges.

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

To provide funds to start the 2nd phase of Pochampad for 284 KM to 349 (65 KM) upto Musi river to provide water to 4.00 lakhs acres of Backward districts of Warangal, Karimnagar, Nalgonda and Khammam.

To reduce the allotment of Rs. 7-6,49,98,000 for Irrigation by Rs. 100

To provide proper budget to High Level Canal of SRSP at Jangoan of Warangal District, which was promised by late Prime Minister Smt. Indira Gandhi in the year 1983 and also Honourable C. M. Sri N.T. Ramarao in the year 1983 promised to take up, to provide same irrigation facilities to permanent drought hit areas of Karimnagar, Nalgonda and Warangal Districts.

Sri B. Venkateswara Rao :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

జూలెమూడి లిఫ్టు ఇరిగేషన్‌కు మరొక ట్రాన్స్‌ఫారం కొనుగోలు చేసి ఆయకట్టుకు నీరు అందించుటకు, 4 సంవత్సరముల నుండి జాప్యం చేస్తున్నందుకు నిరసనగా

Sri A. Chittaranjan :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

పశ్చిమ గోదావరిజిల్లాలో గల నక్కలడ్రైన్ వల్ల ప్రధానంగా ఆచంట, నర్సాపురం, పాలకొల్లు, పెనుగొండ నియోజకవర్గాలలో కొద్దిపాటి వర్షాలు వస్తే వేలాది ఎకరాలు ప్రతి సంవత్సరం ముంపుకు గురియగుతున్నప్పటికి, 1986 లో వచ్చిన వరదలలో పూర్తిగా పూడిపోయినప్పటికి యింతవరకు పూడికలుగాని, మరమ్మత్తులుగాని చేసి, మిత్రాకమిటీ సూచనలు ప్రకారం సదరు డ్రైన్ సముద్రంలోకి కలుపుటకు తగు చర్యలు తీసుకోకుండా రైతులను యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

పశ్చిమ గోదావరి జిల్లా నక్కల డ్రైన్‌పై లక్ష్మీపాలెం వద్దగల అవుట్‌ఫాల్ స్లూయిస్ 3 షట్టర్లు పాడయి మొత్తం కూలిపోవడానికి అవకాశం యున్నప్పటికి ఇంతవరకు సదరు అవుట్‌ఫాల్ స్లూయిస్ పునర్‌నిర్మాణం చేపట్ట నందులకు నిరసనగా

Sri M. Ramkishan Rao :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద ఖమ్మం జిల్లాలో సేద్యం అవుతున్న భూములను రీలోకలైజ్ చేయాల్సిన అవసరాన్ని గుర్తించుటలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా

Sri A. Narasimha Reddi :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs 100

వరంగల్లు జిల్లాలో తరచుగా కరువు కాటకాలకు గురౌతున్న జనగామ ప్రాంతానికి ఉద్దేశించబడిన శ్రీరాంసాగర్, ఎత్తిపోతల పథకాన్ని (ఫ్లడ్‌ఫ్లో కెనాల్) జనగామకు రాకుండా ప్రత్యామ్నాయంగా రూపొందించినందులకు నిరసనగా

Sri D. China Mallaiah :—To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

ఇచ్చంపల్లి, జూరాల, శ్రీశైలం ఎడమ కాల్వ శ్రీరాంసాగర్ రెండవ దఫా కాల్వల లాంటివి మిగతా మొత్తం ప్రాజెక్టులు కనీసం శివ ప్రణాళికా కాలములోనైనా పూర్తి చేసుకోగల ఆలోచన దృష్ట్యా ప్రణాళికా, ప్రణాళికేతర కేటాయింపులు లేనందుకు నిరసనగా....

Sri Kumja Bojji :— To reduce the allotment of Rs. 746,49,98,000 for Irrigation by Rs. 100

నియోజకవర్గంలోని గోదావరి, శబరి, సుంక్లేరు నదులపై లిప్టుల ఇరిగేషన్ ఎస్. సి. కార్పొరేషనువారు సర్వే చేసినారు. కాని ఇంతవరకు మొదలు పెట్టనందుకు నిరసనగా

(ప్రాంతములు శబరిలోయకునూరు, గుండుగూడెం, గోదావరి, కోయరిసాని గుండుగూడెం)

DEMAND No. XXXVIII
MINOR IRRIGATION— Rs 61,28,34,000/-

Dr. R. Ravindranatha Reddy :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

ఆలంపూర్ నియోజకవర్గములో కృష్ణ మరియు తుంగభద్ర నదులపై ఎత్తిపోతల పథకాలు (ఎల్. ఐ. స్కీమ్స్) నిర్మాణము చేపట్టనందులకు నిరసనగా

Sri R.S. VasuReddy, Dr. R Ravindranath Reddy, Sri Baddam Balreddy :— To reduce the allotment of Rs. 61,28,34,000/- for Minor Irrigation by Rs. 100

మెదక్ మండలములోని కోంటూరు చెరువు కట్టుకొల్వ సర్వేఅయి చాలా రోజులు అయినను కట్టుకొల్వ నిర్మాణమునకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

మెదక్ జిల్లాలోని వెల్దుర్తిమండలములోని హల్దీప్రాజెక్టు క్రింద హకీంపేట, అచ్చంపేట, కొప్పులపల్లి, ధరిపల్లి గ్రామాల్లో రెండపంటకై తైబందీచేయగా, అక్రమంగా ప్రాజెక్టులో వంపులుపెట్టి పైపులైన్లువేసి వందల ఎకరాల అక్రమ సాగు చేస్తున్నవారిని నిరోధించలేక తైబందీ అయిన ఆయకట్టుదారులు నష్టపోతున్నందుకు నిరసనగా

Dr. R. Ravindranatha Reddy :—To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

రాష్ట్రములోని ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఇంజనీర్లకు 6 పాయింట్ ఫార్ములా ప్రకారము సిటీజోన్‌లో తెలంగాణా ఇంజనీర్లకు ప్రమోషనులో అవకతవకలు న్యాయంగా యివ్వనందుకు నిరసన తెలుపుతున్నాము.

Sri Jakka Venkaiah :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

నెల్లూరు జిల్లాలో 1987 సంవత్సరం, నవంబరులో సంభవించిన తుఫానులో తెగినచెరువులను గండ్లుపూడ్చడంలో విఫలమైనందులకు నిరసనగా

Sri V. Sreeramulu :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs 100

To provide "Dwamsa Cheruvu" as a reservoir at Akeru Project-Wardhannapet, a survey was made and sufficient funds to be provided to provide irrigation to 20 villages up to 4000 acres.

Sri K. Venkateswara Rao :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

For marginal allotment to Minor Irrigation sources under the control of Panchayat Raj Department.

Sri Alapati Dharma Rao :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

విదేశాలు అందించుచున్న సహాయం పూర్తిగా వినియోగించుకోలేనందుకు నిరసనగా

Sri Putumbaka Venkatapathi :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

గుంటూరు జిల్లాలో వజ్రాలంపాడు జలాశయం పేరుతో నిర్మాణమైన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకలకు కారకులైనవారిపై చర్య తీసుకోనందులకు నిరసనగా

Sri M. Ramkishn Rao :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

చిత్తూరు జిల్లా, నర్సిగాడెం మండలం సెగభోవిలెం చెరువు అలుగుకు షట్టర్స్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఎన్ని సంవత్సరాలయినా నెరవేర్చనందులకు నిరసనగా

Sri Baji Hanumanthu :— To reduce the allotment of Rs. 61,28,34,000 for Minor Irrigation by Rs. 100

ముదిగొండ మండలంలోని గంధశిరి గ్రామ హరిజనులకు "లిఫ్ట్ ఇరిగేషన్" పూర్తి చేయనందులకు నిరసనగా

DEMAND No. XXXIX—POWER DEVELOPMENT
Rs. 175,54,25,000

Sri Kudipudi prabhakara Rao :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

For the past 6 years, the Telugudesam Government has not added a simple unit of energy under Thermal Power Schemes.

Sri R. Damodar Reddy :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

For not supplying continuous power to the Agricultural Pumpsets.

To reduce the allotment of Rs. 175,54,25,000/- for Power Development by Rs. 100

For not appointing the Staff in 33 Kv Power Sub-Stations.

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

Failure of maintenance of Transformers.

Sri M. V. Mysoora Reddy :— To reduce the allotment of Rs 175,54,25,000 for Power Development by Rs. 100

For not providing Sufficient funds to the Muddanoor Thermal Station

Sri Baddam Balreddy :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

కార్వాన్ నియోజకవర్గములో రామ్‌సింగ్ కాలనీ, అన్నపూర్ణ దేవాలయం వద్ద 33 కె.వి. సబ్-స్టేషన్ నిర్మాణం గత మూడు సంవత్సరాల నుండి పనిని ప్రారంభించనందులకు నిరసన తెల్పుతున్నాము.

Sri Jakka Venkaiah :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

నెల్లూరు జిల్లా, కృష్ణపట్నం రేవువద్ద తీర ప్రాంత థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 8వ ప్రణాళికలో నెలకొల్పుటకుగాను అవసరమైన ప్రతిపాదనలు చేయనందులకు నిరసనగా

Sri Alapati Dharma Rao :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

విద్యుత్ సరఫరాలో 1988 నవంబరు నుండి కోత విధి చినందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54.25,000/- for Power Development by Rs. 100

థర్మల్ విద్యుత్ ఉత్పాదన పెంచడములో విఫలమైనందులకు నిరసనగా

Sri B. Venkateswara Rao :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

పైరా, బోనకల్లు మండల కేంద్రాలలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ నిమిత్తం తీర్మానం చేసినప్పటికీ, అందుకవసరమైన స్థలాన్ని ఇవ్వడానికి సిద్ధపడినప్పటికీ, సబ్-స్టేషన్స్ నిర్మాణం చేపట్టనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,35,000/- for Power Development by Rs. 100

ప్రతి సంవత్సరం శాసనసభ్యులు ఒక్కొక్క మండల కేంద్రంలో ఒక హరిజన ఒక బి. సి. కాలనీల విద్యుత్ సౌకర్యం కల్పించే అవకాశం ఉన్నప్పటికి 1988-89 సంవత్సరములో ఆ హరిజన కాలనీల విద్యుద్దీకరణ గురించి, నిరాకరణకు నిరసనగా

Sri A. Narsinha Reddy :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 20

వరంగల్ జిల్లాలో, నాగపురి, మస్సానుపల్లి, గురుసన్నపేట మరియు

రఘునాధపల్లి గ్రామాలలో డీఫారెస్టుచేయబడిన మాసూర భూములవల్ల ప్రభుత్వానికి ఆదాయంలేని కారణంగా ప్రజల ఉమ్మడి అవసరాలకు కేటాయించ నందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 50

జనగామ సబ్-స్టేషన్ డివిజనులో కరెంటు వివిధ సబ్-స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో ప్రపోజ్‌డ్ ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫారమ్స్ వేయకపోవడంవల్ల లోవర్‌లోడ్ వుండి రైతుల కరెంటు మోటార్లు తరచుగా కాలిపోతున్నవి. రైతులకు రక్షణ కల్పించలేకపోతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

వరంగల్లు జిల్లాలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌లో ఎస్.ఎమ్.ఆర్స్ కొంత మందినే పర్మినెంట్ చేయడం, అందరినీ పర్మినెంట్ చేయకపోవడానికి నిరసనగా

Sri Desini Chinnam Naiah :— To reduce the allotment of Rs. 175,54,25,000 Power Development by Rs. 100

వ్యవసాయానికి, కుటీరపరిశ్రమలకు కరెంటుకోత విధించినందులకునిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs 100

హుస్నాబాదులో 132 కె.వి.లైను ప్రారంభం చేయలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

సర్వీసుకనెక్షన్‌లు పెంచుతూ, సరిపడేవిద్యుత్‌ను పెంచలేకపోయినందులకు, అందువల్ల పంటలు ఎండిపోవడానికి, పరిశ్రమలు మూతపడడానికి, రాష్ట్రము దివాళా తీయడానికి దారితీసిన చర్యకు నిరసనగా

To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

కరెంటు కోతవలన వేలాది కుటీర పరిశ్రమలు మూతపడినందులకు నిరసనగా

Sri K. Venkateswara Rao :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

For miserable failure of the Board to ensure un-interupted supply to Agriculture consumers in Mahaboobnagar District

Sri Putumbak Venkatapathi :—To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం 113-తాళ్లూరు హరిజనవాడకు అప్లయిచేసి మూడేండ్లయినా యింతవరకు కరెంట్ సప్లయి చేయనందులకు నిరసనగా

Sri Baji Hanumanthu :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

నాపాలేరునియోజకవర్గములోహరిజనులకు ప్రభుత్వమువారుసామూహిక బావులు యిచ్చినారు. ఇట్టి బావులకు ఎలక్ట్రిసిటీవారు కరెంటు యివ్వడం లేదు. ఉదా: చిరుమర్రి, కమలాపురం, బాబాపురం మొదలగు గ్రామాలకు కరెంటు సప్లయి చేయునందులకు నిరసనగా

Sri Kumja Bujji :— To reduce the allotment of Rs 175,54,25,000 for Power Development by Rs. 100

భద్రాచలం నియోజకవర్గములోని మారుమూల గ్రామాలకు కరెంటు స్థంభములు వేసినను, కరెంటు సప్లయి చేయునందులకు నిరసనగా

Sri V. Sreeramulu :— To reduce the allotment of Rs. 175,54,25,000 for Power Development by Rs. 100

To provide sufficient funds to ryots if their Agriculture metres will burn due to Low voltage problems in the villages.

1989-90 సంవత్సరమునకు బడ్జెట్ : గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

1.	అభ్యర్థన నెం. XVI	సర్వే గణాంక వివరములు
2.	అభ్యర్థన నెం. VIII	వాణిజ్య పన్నుల నిర్వహణ
3.	అభ్యర్థన నెం. XXX	దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణ
4.	అభ్యర్థన నెం. VII	అబ్కారీశాఖ నిర్వహణ
5.	అభ్యర్థన నెం. XLIX	స్థానిక సంస్థలు, పంచాయతీ రాజ్ సంస్థలకు నష్టపరిహారాలు మరియు కేటాయింపులు
6.	అభ్యర్థన నెం. V	రెవిన్యూ శాఖ మరియు జిల్లా నిర్వహణ
7.	అభ్యర్థన నెం. VI	స్టాంపులు, రిజిస్ట్రేషను
8.	అభ్యర్థన నెం. XXVIII	సహాయ, పునరావాస కార్యక్రమాలు
9.	అభ్యర్థన నెం. XXIX	ప్రకృతి వై పరీత్యాలు సంభవించినపుడు సహాయం

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా! ఈ రెవెన్యూ డిమాండు మీద చర్చ జరుగుతున్న సందర్భంలో చాలామంది ప్రతిపక్షంలో ఉన్నవారు మాట్లాడం జరిగింది, ఇపుడు యీ రెవెన్యూ డిపార్టుమెంటు మీద మాట్లాడవలసి వచ్చినపుడు అసలు యీ ఎన్. టి. రామారావుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత భూసంస్కరణల గురించి వారి పార్టీ అభిప్రాయాలు ఏమిటో తెలియడం లేదు. ఈ తెలుగుదేశం పార్టీవారు పేద, బడుగుపర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామంటున్నారు, కాని పెద్ద పెద్ద భూస్వాములకు అనుగుణంగా వారు ప్రవర్తిస్తున్నారు. ఇపుడు నేషనల్ ఫ్రంటు చైర్మెన్ ఎన్. టి. ఆర్.గారు. వారు భారతదేశంలో భూసంస్కరణలు అమలు పరచడానికి కార్యక్రమం తీసుకున్నారు. కాని అక్కడ నేషనల్ ఫ్రంటుకు చైర్మెన్‌గా ఉంటూ, యిక్కడ రాష్ట్ర ప్రభుత్వమునకు ముఖ్యమంత్రిగా ఉండి తమ బాధ్యతను నెరవేర్చడం లేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు భూసంస్కరణల అమలు విషయంలో క్లియర్ చేయాలి. ఇపుడు భూసంస్కరణల విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. కాబట్టి భూసంస్కరణల విషయంలో యీ ప్రభుత్వం పాలసీ ఏమిటో వివరించాలని కోరుతున్నాను. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత పటేల్, పట్వారీలు పదవులు రద్దుచేసారు. చాలా మంచి పనిచేసారు. వారిని తీసివేసినందుకు ముఖ్యమంత్రిగారిని చాలా ఎఫిషియేట్ చేసాము. కాని వారి ప్లేసులో రైతులకు ఉన్న భూముల విషయంలో రికార్డులు మైన్‌టైన్ చేయడంలేదు. రైతులకు పాస్ బుక్కులు యిస్తామన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం వారు యిచ్చినా రికార్డులను వారు సరిగా మైన్‌టైన్ చేయలేదు. అసెంబ్లీలో, పార్లమెంటులో ఎక్కడ చూచినా రైతు ప్రతినిధులు ఉన్నారు. కాని రైతులకు మాత్రము చేసినది శూన్యము. రైతుల విషయంలో ఈనాడు పనిచేయకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. రైతులకు సరైనటువంటి న్యాయం జరిపించవలసిన అవసరం ఉంది. ఈనాడు నీటితీరువ మీద బలవంతముగా రైతుల వద్ద నుంచి వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తే వారు హైకోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు. మేము ముఖ్యమంత్రిగారికి యిదివరకే చెప్పాము. అయినా ప్రభుత్వం తన మొండి వైఖరితో దానిని విధించారు. దాని మీద స్టే వచ్చింది. ప్రభుత్వం వారు దీని మీద ఏమి చర్య తీసుకుంటున్నారు. రైతులకు ఏ విధమైన అన్యాయం జరుగకుండా చూడాలని కోరుతున్నాను. రైతులకు యీనాడు తాను పండించిన పంటకు గిట్టుబాటుధరలేదు, రైతులు పండించే ధాన్యముపై రేట్లు పార్లమెంటు నుంచి, ఢిల్లీనుంచి ఫోనులు చేసి రేట్లు నిర్ణయిస్తున్నారు. అందువల్ల యీనాడు రైతు చాలా బెంగపడి పోతున్నాడు. ఇపుడు రైతులకు జీవనాధారము లేక గ్రామాలన్ని నిర్మానుష్యము అవుతున్నాయి. గ్రామాల నుంచి రైతులు పట్టణాలకు పనులకొరకు పోయే పరిస్థితి వచ్చింది. అందువల్ల పట్టణాలు కూడా రద్దీగా ఉండి యిబ్బందులు పడుతున్నాము. కాబట్టి రైతులకు వారు కష్టపడి పండించే పంటకు గిట్టుబాటు ధర యివ్వాలి. వారు పండించడానికి కావలసిన ముడిసరుకులు సబ్సిడీ

రూపంలో యివ్వాలి. వారికి నీటిపారుదల, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు అంద జేయాలి. ఇక రికార్డ్స్ ఆఫ్ రైట్స్, పాస్ బుక్కుల విషయంలో యీ మధ్యనే ముఖ్యమంత్రిగారు దానికి సంబంధించిన చట్టం ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా నుంచి సంతకం అయి పర్మిషన్ వచ్చిందన్నారు. రైతులు బాగుపడే విధంగా ఆ పాస్ బుక్స్ తయారు చేసి వెంటనే వాటిని పంపిణీ చేయించాలని కోరుతున్నాను. ఇక యీ భూమిని రీ సర్వే చేసేందుకు ప్రభుత్వం ఆలోచించాలి. ఆ విధంగా రైతులకు న్యాయం చేసేదానికి ఆలోచన చేయాలి. అదే విధంగా వేలాది ఎకరాల భూమి మన రాష్ట్రంలో సాగుకావడానికి అనుకూలంగా ఉంది.

(శ్రీ కె. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానములో వున్నారు)

కొన్ని సంవత్సరాలనుంచి వేకెంటు లాండ్సుగా ఉన్నవాటికి నీరు అందించే ప్రయత్నం యీ ప్రభుత్వం చేస్తే రాష్ట్రంలో ఎంతో మంది బీదవారికి పని కల్పించవచ్చును. పనిలేని బీదవారు దేశంలో చాలా మంది ఉన్నారు. తరువాత బీదవారి దగ్గర కొందరు భూములను బలవంతంగా తీసుకుంటున్నారు. ఇపుడు ఎసైన్‌మెంటు కమిటీలు అనేవి లేవు. మీకు డెమొక్రసీమీద నమ్మకం ఉంటే అన్ని పార్టీలవారితో కమిటీలు వేయాలి. ఈ ఎసైన్‌మెంటు కమిటీలు మండల స్థాయివరకు నియమించి సక్రమంగా అవి పనిచేసేట్లు చూడాలి.

11-50 ఈనాడు దేవాలయాల భూములలో సాగుచేసుకుంటున్న వారిని తొలగిస్తున్నారు. భూముల పై ఖర్చా ఉన్న చిన్నకారు, సన్నకారు రైతులను తొలగించకుండా వాళ్లకే భూములను ఇచ్చివేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక ఈనాడు దేవాలయాలలో కమిటీల విషయానికివస్తే ట్రస్ట్‌బోర్డులలో తెలుగుదేశం పార్టీకి చెందినవారినే వేయడం చాలా దురదృష్టకరం. ట్రస్ట్‌బోర్డు మెంబర్లను నియమించేటప్పుడు స్థానిక ఎం.ఎల్.ఏ.లను కన్సల్ట్ చేయడంలేదు, వారు చెప్పినవారిని వేయకుండా తెలుగుదేశం వారినే బోర్డు మెంబర్సుగా వేస్తున్నారు. అట్లా కాకుండా బస్తీలలోవున్న ముఖ్యమైన మనుషులను, దేవాలయాల అభివృద్ధికోసం పాటుపడేవారినే ట్రస్టీలుగా నియమించాలని కోరుతున్నాను. పరిస్థితి ఎలా ఉందో ఒక ఉదాహరణ చెపుతాను. నా నియోజకవర్గం అయిన ముషీరాబాదులో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. దానికి శప్పటివరకు కమిటీలేదు. ఆ దేవాలయం ఇదివరకు ఒకవ్యక్తి చేతిలో వుంటే స్థానిక ప్రజలు పోరాటం చేసి ఎండోమెంటుకు అప్పజెప్పాం. కాని ఆయన తాను పర్మినెంట్ హెరిడిటరీ ట్రస్టీనని చెప్పుకుంటూ దేవాలయంలో చాలా అవకతవకలు చేస్తున్నారు. ఇమిడియట్‌గా ఆ దేవాలయానికి ట్రస్ట్‌బోర్డును ఏర్పాటుచేసి సక్రమముగా నడిచేటట్టు చూడాలని కోరుతున్నాను.

ఇక ఎక్సయిజ్ విషయానికివస్తే ఎక్సయిజ్ వల్లనే ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ సారా ఎపరు త్రాగుతున్నారంటే పేదవాడు. పెద్దవారు బీర్, బ్రాందీ త్రాగుతారు. కాని కష్టపడి పనిచేసే లేబర్ సారా త్రాగుతారు.

ఒకవైపు పేదవాళ్ళకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తూ, రెండవ వైపు సారా అమ్మకం ద్వారా వారినుంచి డబ్బును రాబట్టడం జరుగుతున్నది. ఇంతకుముందు సారా కాంట్రాక్టును పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ఇచ్చేవారు. ఇపుడు ఆ పద్ధతిని మానివేసి షాప్‌వైజుగా చిన్న చిన్న వారికి ఇవ్వడంవల్ల ఈ సంవత్సరం ప్రభుత్వానికి ఆదాయంలో చాలా లోటు రాబోతున్నది. నష్టం రాబోతున్నది కాబట్టి ఈ సిస్టాన్ని ధద్దుచేసి మళ్ళీ పాతసిస్టాన్నే ప్రవేశ పెట్టాలని మనవిచేస్తున్నాను. పెద్ద కాంట్రాక్టర్లకు ఇవ్వడంవల్ల పెద్దపెద్ద వ్యాపారస్థులే లాభపడుతున్నారని తెలుగుదేశం వాళ్లు అనుకొంటున్నారు. ఆ పద్ధతిని ధద్దుచేసి షాప్‌వైజ్ ఇవ్వడంవల్ల తెలుగుదేశం వారే అన్ని ఆరక్ షాప్స్‌ను కంట్రోల్ చేయవచ్చు. ఆరక్ షాప్స్‌ను కంట్రోలు చేసుకొని గూండాయిజం ద్వారా ఎన్నికలలో గెలవచ్చు అనే అభిప్రాయం ఉంటే అది పొరపాటు, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు అన్ని అధికారాలు వాళ్ళచేతిలో ఉండినవి. అయినప్పటికీ జిల్లా పరిషత్‌లలోగాని, మండలాలలో గానీ వాళ్ల చేతుల్లోంచి మీ చేతులలోకి అధికారం వచ్చింది. అందువల్ల ఆరక్ షాప్స్‌ను కంట్రోలులో పెట్టుకోవడంవల్ల అధికారం రాదు, ఇకపోతే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈనాడు గల్లీగల్లీలో సారా అమ్ముతున్నారు. నా నియోజకవర్గం సిటీకి సెంటర్‌లో ఉంది. అక్కడ నందు నందులో సారా అమ్ముతున్నారు. గుడంబా ఆమ్ముతున్నారు. ఈ రకంగా చేయడం వల్ల పేదవాడు కొల్లగొట్టబడుతున్నాడు. ప్రభుత్వం పేదవాడికి సహాయం చేస్తానంటున్నది. కాని ఈ విషయంలో మాత్రం ఏమీ చేయడంలేదు. కాబట్టి ఈ విషయమై తగిన ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈనాడు షాప్‌వైజ్ కాంట్రాక్టుకు ఇవ్వడంవల్ల ప్రభుత్వానికి నష్టం వచ్చే పరిస్థితి ఉంది కాబట్టి దీని విషయంలో తగువిధంగా ఆలోచన చేయాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను. ఇకపోతే కల్తీసారా అమ్మేవారిపై కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంచని మనవిచేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో గాని, ఇతర రాష్ట్రాలలోగాని కల్తీసారా త్రాగడంవల్ల వేలాదిమంది చనిపోవడం మనం చూస్తున్నాం. అందువల్ల కల్తీసారా అమ్మకాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది. కల్తీని అరికట్టడానికి సారాను బాటిల్స్‌లో సప్లయ్ చేస్తామన్నారు. కాని అది మటుమాయమైంది. బాట్లింగ్ ప్రవక్తి లేకుండా పోయింది. సాకెట్స్‌లోనే సప్లయి చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వానికి నష్టం రాకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒక పద్ధతిని ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే ఈనాడు కోస్తా ప్రాంతంలో తరచు తుఫానులవల్ల రైతాంగం విపరీతంగా నష్టపోతున్నారు. ఈ విధంగా మన రాష్ట్రంలో తరచు అతివృష్టి లేదా అనావృష్టి వంటి ప్రకృతి వై పరీత్యాల మూలంగా రైతులు పంటలను కోల్పోయి వివరీతమైన నష్టాలకు గురి అవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వాటిని ఆదుకోవలసిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం ప్రకృతి

వైపరీత్యాలకై కొంత ఫండ్‌ను జమ చేసి ప్రకృతి వైపరీత్యాలు వచ్చి రైతులు నష్టపోయినపుడు వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే ఈనాడు పునరావాసం విషయానికొస్తే బగ్గా కొండిశీకుల పునరావాసం కొరకు కొన్ని పరిశ్రమలు ఏర్పాటుచేయడం జరిగింది. కాని ఆ పరిశ్రమలు మూతపడ్డాయి, వారికి ఉపాధి లేకుండాపోయి రోడ్డుమీద పడ్డారు. కాబట్టి పరిశ్రమలను తిరిగి ప్రారంభించి వారికి ఉపాధి కల్పించి న్యాయం చేకూర్చాలని మనవి చేస్తున్నాను.

ఇక భూమిశిస్తు విషయానికి వస్తే ఈనాడు మెట్టవన్ను తీసివేశారు రైతులకు ఇబ్బంది లేకుండా వుండడానికి పట్టాదారు పాస్‌బుక్స్ తప్పనిసరిగా ఇవ్వాలని కోరుతున్నాను. నిజంగా రైతే రాజు అన్న నినాదానికి మీరు విలువ ఇవ్వదలచుకొంటే రైతుకు కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను. రైతులు పంట వేసేటప్పుడు ఏ ధర వుంటుందో పంట చేతికి వచ్చి అమ్మే సమయంలో కూడా అదే ధర ఉండేటట్టు-అంటే ఆ మధ్య కాలంలో ధర నిలకడగా ఉండేటట్టు చూడవలసిన అవసరం ఉంది. పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలుచేసి రైతులకు ధాన్యం అవసరమైనప్పుడు మళ్లీ ఆ డిపోలద్వారా ప్రభుత్వమే అమ్మే విధంగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఇది ఎందుకు చెపుతున్నానంటే బాగా డబ్బున్నవారు పంటలు పండగానే ధాన్యాన్ని కొనుగోలుచేసి తమ దగ్గర నిలువ ఉంచుకొని రైతులకు అవసరమైనప్పుడు ఎక్కువ ధరకు అమ్మడంవల్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువల్ల ఈ విషయంలో తగువిధంగా రైతులకు సహాయం చేయాలని కోరుతున్నాను. ఇకపోతే ఈనాడు కోఆపరేటివ్ బ్యాంక్స్‌ద్వారా రైతులకు లోన్స్ ఇచ్చే పద్ధతి చాలా లోపభూయిష్టంగా ఉండి అనేక కుంభకోణాలు జరుగుతున్నాయి. రైతులకు ఋణాలు లభించాలంటే లంచం ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనిని అరికట్టి రైతులకు సక్రమంగా ఋణాలు లభించేట్టు చూడాలని కోరుతున్నాను. ఇకపోతే ముఖ్యమంత్రి రామారావుగారు పరిపాలనను పేదవాడి ముంగిలికి తీసుకుపోతామని చెప్పి మండల వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాని మండల వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. మండల కార్యాలయాలకు తగిన బిల్డింగ్స్ లేవు, ఫర్నిచర్ లేదు, సిబ్బంది లేదు. మేము మండల వ్యవస్థకు వ్యతిరేకం కాదు. కాని ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా లేనిదే పరిపాలనా వికేంద్రీకరణ పేరిట మండల వ్యవస్థను ఏర్పాటుచేయడం వల్ల, అది సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగే పరిస్థితికి దారితీసిందని మనవి చేస్తున్నాను. కాబట్టి దీన్ని గురించి ప్రభుత్వం ఆలోచించి ఈ వ్యవస్థను పటిష్టం చేయడానికి, ప్రజలకు అనుకూల పద్ధతిలో వుండే విధంగా చేయాలని కోరుతున్నాను. మండల ఆఫీసుకు వెళ్లి సరిఫికేట్ తానివ్వండి, పట్టాతానివ్వండి, ఏదైనా కావాలన్నప్పుడు డబ్బు యిప్పించే పని

జరుగదు. డబ్బే ప్రధానం. లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయింది. వీటన్నింటి విషయంలో కట్టుదిట్టాలు చేసి, మండల వ్యవస్థను సక్రమంగా పని చేసే విధంగా చేసి, రైతులను ఆదుకునే విధానాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుతూ, శలవు తీసుకుంటున్నాను

శ్రీ యం. ఓంకార్:—అధ్యక్షా, ఇప్పుడు మనం ఆమోదించబోయే డిమాండ్స్ చాలా ప్రాముఖ్యం కలిగినటువంటివి. ఈ సందర్భంలో కొన్ని ముఖ్యమైన సూచనలను నేను ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. మొదటి విషయం, జిల్లా పరిపాలన అనేది చాలా కీలకమైనటువంటిది. అది సమర్థవంతంగా వుంటే ప్రజలకు మేలు కలుగుతుంది. మనం చూస్తున్నాము. జిల్లా కలెక్టరు జిల్లాకు సర్వాధికారి. వారి కిందనే అన్ని డిపార్ట్‌మెంట్స్ కూడా వుంటాయి. కానీ ఇది రానురాను ఎలా పరిణమిస్తున్నదంటే, జిల్లా కలెక్టర్‌గారి ఆజ్ఞలను మిగతా డిపార్ట్‌మెంట్స్ యొక్క హెడ్స్ పాటించే స్థితిలో లేరు. వారి మీద జిల్లా కలెక్టరుగారికి సరి అయిన సుపర్‌విజన్ గాని, అధికారం గాని లేనటువంటి దుస్థితి ఏర్పడిందని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. కలెక్టర్ యొక్క అధికారాలను తగ్గించాలని మాత్రంకాదు. కానీ మారినటువంటి పరిస్థితులలో జిల్లా పరిపాలన ఎలా సమర్థవంతం చేయాలనేది కీలకమైన విషయం. జిల్లా కలెక్టర్లను ఎంపిక చేసుకుని పంపేటప్పుడే కాస్త సమర్థవంతమైన వారిని కమిడెడ్ ఆఫీసర్లను పంపితే వారు చక్కగా పని చేస్తారు. లేకపోతే ఉప యోగం ఏమీ లేదు. ఈ పరిస్థితులలో నా యొక్క ముఖ్యమైన సూచనలు ఏమంటే, జిల్లా స్థాయిలో యిప్పటివరకు ప్రజా ప్రతినిధులకు ఉన్నటువంటి అవకాశం, జిల్లా ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశాలు కానివ్వండి, లేక జిల్లా అభివృద్ధి సమీక్షామండలి సమావేశములు కానివ్వండి, అక్కడ మాత్రమే అధికారుల పనులు, కార్యకలాపాలను సమీక్షించడం జరుగుతుంది. దీనివల్ల ప్రజల సమస్యలు ఏమి పరిష్కారం కావడంలేదు. మాండలిక వ్యవస్థవల్ల పరిపాలన గ్రామ స్థాయికి పోయింది. అది చాలా మంచిదే. హర్షించ దగిందే కాని, దాన్ని కూడా సమర్థవంతంగా పని చేయించడానికి కొన్ని మార్పులు కావాలి. నా ప్రతిపాదన ఏమంటే, యిప్పుడున్న రెవిన్యూ డివిజన్స్, వున్న వాటిని పెంచవలసిన అవసరము వున్నది. కనీసం ఒక ఆర్.డి.వో. కిందన 8 మండలాలకన్నా ఎక్కువ లేకుండా వుంటేనే ఆయన వీటిని సరిగా చెకప్ చేయడానికి, కంట్రోలు చేయడానికి వీలుంటుంది. ఇది వరకు రెండు తాలుకాలను ఒక ఆర్.డి.వో కంట్రోలు చేయడం వల్ల రెండు తాలుకా లలోని యిద్దరు ఆఫీసర్లతోనే ఆయన వ్యవహరించే వాడు. ఈనాడు ఒక ఆర్.డి.వో. కిందన 16 నుండి 18 మండలాల దాకా వుండడం వల్ల సరియగు సూపర్‌విజన్ లేకుండా పోతున్నది. కనుక 8 మండలాలకు ఒక ఆర్.డి.వో. వుండే విధంగా రెవిన్యూ డివిజన్స్‌ను తిరిగి మార్చవలసిన అవసరం వున్నది. ఈ యొక్క ఆర్‌డివోగారు కానివ్వండి, జిల్లా కలెక్టర్‌గారు

కానివ్వండి, మూడు నెలలకు ఒకసారి నాలుగైదు మండలాలకు కలిపి ప్రజా సదస్సు, ఆ విధంగా నిర్వహించవలసిన అవసరాలు చాలా వున్నాయి ఆ విధంగా జరిగినప్పుడు, ఆ ప్రజా సదస్సులకు యిక్కడి నుండి మంత్రుల పోవలసిన అవసరం లేదు. జిల్లా కలెక్టరు, ఆర్‌డివో సరిపోతారు. వారే తత్సంబంధమైన, జిల్లా స్థాయిలో వున్న డిపార్ట్‌మెంట్స్ యొక్క అధిపతులను పిల్చుకుంటారు. అందుకు సంబంధించిన ఆర్‌డివోలు హాజరు అవుతారు ప్రశ్నలు నేరుగా యిబ్బందులను చెప్పుకునేటట్లయితే, వాటిని పరిష్కరించడానికి వీలవుతుంది. 3 నెలలకు ఒకసారి ఈ ప్రజా సదస్సులను పెట్టండి ఒక్కొక్క వ్యక్తి ఆఫీసుల చుట్టూ తిరిగి, తిరిగి వేసారిపోతున్నాడు. పనులు మాత్రం జరగడం లేదు. ఈ మార్పు చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే రకంగా లంచగొండితనం అనేది అంతులేకుండా పెరిగిపోయింది. మండల స్థాయిలో తీసుకుంటే, పటేల్, పట్వారీలకు బదులు రెవిన్యూ అసిస్టెంట్ వచ్చాడు. ఆయన మునుపటి కంటే ఎక్కువే అయ్యాడు. "గొర్రెలు తినేవాడు పోయాడు అనుకుంటే, గొర్రెలు తినేవాడు వచ్చాడు" అన్నట్లుగా అయ్యాడు. లంచగొండితనం వల్ల సామాన్య ప్రజల సమస్యలేవీ పరిష్కారం కావడంలేదు. సరియగు అజమాయిషీ ఆర్‌డివోకు లేకపోవడం వల్ల మండల పరిధిలో హద్దూ వద్దూ లేకుండా వ్యవహరిస్తున్నారు. కొంత మంది నిజాయితీ గలిగిన అధికారులు వున్నమాట నిజం. వారిని ఉద్దేశించి మాట్లాడడం కాదు. సర్వసాధారణంగా ఏమి జరుగుతున్నది అన్నప్పుడు ఈ సూత్రీకరణ చేయక తప్పడం లేదు. ఈ యొక్క లంచగొండితనాన్ని అరికట్టాలి అన్నప్పుడు, ప్రజలకు ఈనాడు పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలన్నప్పుడు, రోజువారి లిటిగేషన్స్‌ను తప్పించాలన్నప్పుడు కంబర్‌సమ్‌సెస్ రెడ్‌టేపిజం పోవాలంటే ప్రజాసదస్సులను మూడు నెలలకు ఒకసారి అమలుచేయండి. ఈ విషయం చూడవలసిందిగా కోరుతున్నాను.

భూముల విషయానికి వచ్చేటప్పటికి, మండలవ్యవస్థలో కనీసం ఒక టైపిస్టు కూడా లేడు. కొన్ని చోట్ల క్లర్కులు లేరు. ఆ విధంగా సిబ్బంది కొరత వున్నది. దాన్ని వెంటనే తీర్చవలసిందిగా కోరుతున్నాను. మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన తరువాత ప్రభుత్వం కొత్తగా ఒక ఆర్డర్ చేసింది. రెండు కిలోమీటర్ల లోపల వున్న ప్రభుత్వ భూములను ఆ మండల హెడ్ క్వార్టర్సులో ఎవరికి పట్టాలు యివ్వడానికి వీలు లేదనేది ఆ ఆర్డర్. ఇక్కడ ఒక విషయం గమనించాలి. మండల వ్యవస్థను గురించి యిదివరకు ఎవరూ అనుకొలేదు. మండల వ్యవస్థను ఊహించడానికి పూర్వమే, దశబ్దాల తరబడిగా ప్రభుత్వ భూములను పేదవారు సాగుచేసుకుంటూ వున్నారు. పటేలు, పట్వారీలు, వీరికి ఇది కామధేనువు, కల్పతరువు. ఒకేసారి పట్టాలు చేస్తే ఏటావచ్చే ఆదాయం దెబ్బతింటుదనీ, తడవకు కొంత మందికి పట్టాలు చేసుకుంటూ, అనేక మందికి పట్టాలు యివ్వకుండా వుంచుతూ వచ్చారు. మండల వ్యవస్థ రాగనే పట్టాలను ఆపివేస్తామని

అంటున్నారు. ఇది మంచిది కాదు, న్యాయం కాదు. దయచేసి ప్రాత కబ్జాదారులకు, అందులో అర్హులైన వారికి పట్టాలు యిచ్చే నిర్ణయం చేయండి. ప్రభుత్వ అవసరాలకు ఎవరి కబ్జాలోను లేనటువంటి భూములు తీసుకోండి. లేదా ప్రైవేటు భూములను యక్వయిర్ చేయండి. అంతే తప్ప పేదవారి నోరు కొట్టే విధానం మంచిది కాదు.

చెరువు లోతట్టు భూములను యిప్పుడే కాదు, నైజాం ప్రభుత్వం వున్న ప్పటి నుండి సాగు చేసుకుంటున్నారు. ఇక్కడ ఒక ఆచారం వుంది. చెరువు లోతట్టు భూములను హరిజనులు, గిరిజనులు, ఇతర పేద కులాల వారు సాగు చేసుకొని బ్రతుకుతున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఒక్కొక్కసారి అనుమతి యిస్తున్నది. ఒక్కొక్కసారి అనుమతి యివ్వడం లేదు. చెరువు దున్ని నంత మాత్రాన చెరువు పూడుతుందనేది యదార్థం కాదు. చెరువు లోతట్టు మట్టి తీసుకొని రైతులు లోతు చేస్తూ వుంటారు. చెరువు లోతట్టు దున్ని నంత మాత్రాన చెరువు పూడే సమస్యే లేదు. ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేసేది ఏమంటే: హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన కులాలలో వున్నా భూమి లేని పేదలకు ఏక్‌సాల్ కౌలుకు యివ్వండి. దానివల్ల పేదలకు కొంత అయినా ఉపాధి కలుగుతుంది. రెవిన్యూ భూములలో ఎఫార్‌స్టేషన్ కిందపెద్ద ఎత్తున అడవులలో కలపండి అని అన్నారు. తీరా అది ఎలా జరిగిదంటే, 'దున్నపోతు ఈనింది అంటే, దొడ్లో కట్టేయండి' అన్నట్లు తయారు యింది. దున్నపోతు ఏమిటి: ఈనడం ఏమిటి అన్న సంగతి చూడలేదు. ప్రభుత్వ భూములు మీద వున్న కబ్జాదార్ల గతి ఏమిటి అనేది ఆలోచించాలి. నేను కోరేది ఏమంటే, ఎవరయితే గిరిజనులు కానివ్వండి, పేదవారు కానివ్వండి ప్రభుత్వ భూముల మీద, ఆనాడు పోరంబోకు, గట్టు నెంబరు, ఖారీజు ఖాతాలో వున్నటువంటి, లేక బిలా మెంబర్సుగా వున్నటువంటి వాటి మీద, సాగుచేసుకుంటూ బ్రతుకుతున్న వారిని బేదఖలు చేయకండి. అంతే కాదు మన అవసరాల దృష్ట్యా కూడా మనవి చేయవలసిన అవసరం వుంది. ఇదివరకు ఫారెస్టు కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో వుండేది. ఇప్పుడు అది కాంకరెంట్ లిస్టులోకి చేరి రాష్ట్ర ప్రభుత్వానికి దాని మీద ఏమీ హక్కు లేకుండా పోయింది. ఆ దృష్ట్యా సెక్షన్ 12 కింది డిక్లేర్ చేయబడని యొక్క ప్రపోజ్డ్ రిజర్వ్ ఫారెస్టు భూములను తిరిగి మన రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు తీసుకోవాలి. అటువంటి చర్య తీసుకుంటేనే మన ట్రైబల్ ఏరియాస్‌లో వున్న పేదలకు లాభం అవుతుంది. విశాఖపట్టణం జిల్లా, పాడేరు డివిజన్‌లోని అంకు మండలము లోని 20 గ్రామాలలో సుమారుగా 3 వేల ఎకరాలు గిరిజనుల కింద ఉన్న భూముల నుంచి వారిని బేదఖలు చేసి ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు మొక్కలు నాటేస్తున్నారు. అలాంటి పని చేయకుండా వారికి రక్షణ కల్పించండి. భద్రాచలం ఏరియాలో అదే విధంగా దున్నుకున్న భూములనుంచిబలవంతముగా వెళ్ళగొడుతున్నారు.

మ. 12-10

అటువంటివి జరగకుండా చూడండి. నా నియోజకవర్గంలో పరంగల్లు జిల్లాలో కూడా అదే రకంగా జరుగుతున్నది. దీని గురించి ప్రభుత్వం సరయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

నీటి తీరువ విషయం వచ్చేప్పటికి ఈనాడు పెరిగిన ధరల వల్ల రైతాంగము పంటలకు కొద్దిగా పెరిగిన ధరలను అన్నిటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు నీటితీరువ పెంచడం తప్ప అనడంలో మా పార్టీ అలా భావించడం లేదు కాని పేదవారి మీద అదే భారం వేయడం మంచిది కాదు. ఒక ఎకరం లోపు, ఒక ఎకరం వారికి మాఫీ చేయండని మాత్రమే మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము భూసంస్కరణ విషయములో అనేకసార్లు మేము చెపుతూ వచ్చాము. అందులో ముఖ్యంగా జరగవలసింది ఏమిటంటే సుప్రీం కోర్టు తీర్పులు ఒక్కటే కాదు. సుప్రీం కోర్టు తీర్పులో ఉన్న దానిని మనము అమలుపరచాలి. అమ్మబడ్డ భూములను భూస్వాముల యొక్క స్వంత కమతం క్రింద పరిగణించి అదే కమతములో ఉన్న వాటిని మనము తీసుకోవాలి. దీనితోపాటు మన లాండ్ ట్రిబ్యునల్స్ చేసిన అనేక అక్రమాలు, లాండ్ ట్రిబ్యునల్స్ కూడా వచ్చి లంచగొండు సంస్థలుగా తయారై భూస్వాములకే మేలు చేశాయి. ప్రభుత్వానికి మిగులు భూములు రాకుండా చేశాయి. ఏమీ భూములులేని దివాళా తీసినటువంటి వారి గురించి మాత్రము ఇప్పుడు మిగులు భూమి అని చెపుతూ ఉంటారు. నా నియోజకవర్గములో మహేశ్వరం ఉంది. అక్కడ భూస్వామిని చూస్తే అతనికి బిచ్చపు పెంకు తప్ప ఏమీ లేదు. ఉన్న భూమిని అంతా రైతులకు అమ్ముకున్నారు. వారు కబ్జాలు చేసుకున్నారు. అయిపోయింది. అది ఒక మిగులు భూమి అని రైతుల కబ్జాలో ఉన్న భూములను చూపెడుతున్నారు ఇప్పుడు. ఇదీ మన లాండ్ ట్రిబ్యునల్స్ యొక్క ఘనత. అబ్లాగే అడవి మల్లంపల్లి ఉన్నది. అక్కడ భూస్వాములు ఒకసారి కాదు, నాలుగైదు సార్లు అమ్ముకున్నారు. మన భూసంస్కరణల చట్టం రాకముందు అనేక కేసులుఉన్నాయి. అటువంటివి మిగులు భూములు అని చెపుతారు. అంటే నిజమైన భూస్వాముల దగ్గర భూములు మిగులు భూములు. అది ఆచరణలో సాధ్యం కానటువంటి చోట మాత్రమే మిగులు భూములు చూపెట్టాయి మన లాండ్ ట్రిబ్యునల్స్. ఇది మనకి లాండ్ ట్రిబ్యునల్స్ చేసినది. లాండ్ ట్రిబ్యునల్స్ తీర్పులను తిరగతోడే విధంగా చూడడానికి కలక్టర్స్‌కి అవకాశం ఇవ్వండి, బిల్లులో ప్రొవిజన్ ఇవ్వండని కోరాను. అదేరకంగా బినామీ భూములను అనేక పద్ధతులతో తీసుకున్నారు. వాటిని అన్నిటికి పైపైకి తీయాలి. ఆ అధికారం కూడా ఇవ్వండి. సూ మోటోగా కాని లేకపోతే కోరినప్పుడు మనము కలక్టర్లకు ఆ పని చేయాలి అన్నారు. వాటి అన్నిటితోపాటు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అఖిల పక్ష కమిటీలను వేయండి. ఈ అఖిలపక్ష కమిటీలు ఎక్కడెక్కడ ఎన్ని రకాలుగా భూస్వాములు ఏవీ పద్ధతులలో తీసుకున్నారు, ఆ భూస్వాముల

మిగులు భూములను బయట పెడుతుంది అని ప్రభుత్వానికి చెపుతున్నాను. అప్పుడు అర్హులైన వారికి పంచే బాధ్యతను తీసుకోండి. వీటికి స్టాట్యుటరీ పవర్స్ ఇవ్వండి, రికార్డులు అడగడానికి, తీసుకోడానికి, పరిశీలించడానికి అని చెప్పి అన్నాము. ఈ అంశాలు పొందుపరుస్తూ బిల్లును సవరించాలని అన్నాము. నానఫీషియల్ బిల్లు నా తరఫు నుంచి నేను ఇదివరకు పెట్టాను. వాగ్దానము చేశారు. వారి వాగ్దానం ప్రకారం ఉపసంహరించుకొన్నాను కాని ఈరోజు వరకు ఎటువంటి ప్రతిపాదన చేయడం జరగలేదు. ఈ భూసంస్కరణల విషయములో ప్రభుత్వ వైఖరి పూర్తిగా మారవలసిన అవసరం ఉంది. జమాబందీలు జరుగుతూ ఉన్నాయి. ఈ జమాబందీలు ఏ పద్ధతిలో ఉంటున్నాయి అంటే రైతులకు న్యాయం జరగడానికి బదులు కొత్త చిక్కులు కల్పిస్తూ వస్తున్నారు అన్న మాట. నేను మనవి చేస్తున్నాను. జమాబందీ అప్పుడు ప్రజలందరిని పిలిచే విధంగా ప్రజలందరు మాట్లాడే విధంగా నిజాం జమాబందీ కాని నాయర్ నిజాం జమాబందీలాగ కాని అధికారాలకు కొంత అవకాశం కల్పించాలి. లేకపోతే అనేక భూముల ట్రాన్స్‌ఫర్స్, మ్యుటేషన్స్ ఎక్కడివి అక్కడ ఆగిపోతున్నాయి. ఇబ్బంది కలుగుతోంది. ఆ మార్పు తీసుకురావాలని మనవి చేస్తున్నాను. లాండ్ రికార్డ్స్ విషయం వచ్చేటప్పటికి గౌరవ సభ్యులు ఇదివరకు అనేకమంది మాట్లాడారు. ఎంత కాలంలో లాండ్ రికార్డ్స్ విషయమై రైట్ ఆఫ్ రికార్డ్స్ తయారు చేస్తాము అన్నారు. ఇంతవరకు పూర్తి కాలేదు. ఇప్పటికైనా మీరు రైతులకు పాస్ బుక్స్ ఇస్తూ రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టబద్ధం చేసి పారేయండి. వాటికి కావలసినటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు మీరు తీసుకోండి. ఎమ్.ఆర్.ఓ. అయినా తీసుకొని లేకపోతే ఆర్. డి. వో. అయినా తీసుకొని. లేకపోతే రిజిస్ట్రేషన్ ఆఫీసులో అయినా తీసుకొని ఏదో విధంగా మొత్తం మీద వాటిని అన్నిటిని చట్టప్రకారంగా లీగలైజ్ చేయండి. రెగ్యులరైజ్ చేయండని నేను మీకు మనవి చేస్తున్నాను.

ఆదాయం విషయంలోకి వచ్చేటప్పటికల్లా మీరు ప్రకృతి వైపరీత్యాలకు లోనైన బాధితులకు సహాయం చేశాము అన్నారు. రిహాబిలిటేషన్ చేస్తున్నది చూశాము. అది అంతా ఏ మూలకూ సరిపోయేటట్లుగా లేదు. అలాంటి పరిస్థితులలో మీరు మాకు ఆదాయం లేదు అంటున్నారు. నేను మీకు ఆదాయం మార్గం చూపెడుతున్నాను. గ్రామసీమలలోను, పట్టణాలలోను వ్యవసాయ భూములు, ఇళ్ళస్థలాలు పెద్దఎత్తున అమ్ముకుంటూ ఉన్నారు కొనుక్కుంటూ ఉన్నారు. పట్టా వ్యాపారస్థులు అందులో కోట్ల రూపాయల లాభాలు గడిస్తూ ఉన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రము మనము తీసుకుంటున్నాము. రిజిస్ట్రేషన్ ఫీజు ఉండవలసినదే. దానితోపాటు భూములు అమ్మినప్పుడల్లా మాటికి .రూ 10 లేక రూ. 5 ఫీజు ఎక్కువగా వసూలు చేయండి. భూములు అమ్మకాలు, ఇళ్ళస్థలాల అమ్మకాలు గ్రామ పంచాయతీలలో కాని, మున్సిపాలిటీలలో కాని కొనితాల ద్వారా ఏర్పాటు

చేయండి. ఆ వచ్చిన మొత్తములో కొంత భాగం స్థానిక సంస్థలకు ఇవ్వండి మిగతా భాగం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోండి. మా అంచనా ప్రకారం సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలకు తగ్గకుండా మనకు ఆదాయం వస్తుంది. ఈ ఆదాయాన్ని పూర్తిగా ప్రకృతి విపత్తులు నివారించడానికి అవసరమైన భారీ ఇరిగేషన్ ప్రాజక్టులకు, మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజక్టులకు, విద్యుచ్ఛక్తి, జల విద్యుచ్ఛక్తి ప్రాజక్టులకు ఉపయోగించండి. ఆ విధంగా రాష్ట్రాన్ని కరువుల నుంచి, వరదల నుంచి రక్షించండి. దీనితో పాటు ప్రకృతి విపత్తు పన్ను వేయండి. రూ. 5 లక్షల అంతకన్న ఆదాయం ఉన్న వారి మీద వేసి డబ్బును రాబడితే సంవత్సరానికి ఒక వెయ్యి కోట్ల రూపాయలో, పది హేనువందల కోట్ల రూపాయలో వచ్చేటట్లుగా స్కీమును రూపొందించండి. వాటిని ఈ భారీ, మధ్య తరహా నీటి వనరుల ప్రాజక్టుల మీద, విద్యుచ్ఛక్తి ప్రాజక్టుల మీద ఉపయోగిస్తే కనీసం రానున్న 15 సంవత్సరాలలో లేక 20 సంవత్సరాలలో ఈ రాష్ట్రం కరువుల నుంచి వరదల నుంచి విముక్తి చెందేటట్లుగా ఉంటుంది. ఇది మీరు చేయాలని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

కల్లు గీత విషయానికి వచ్చేటప్పటికి నేను ముఖ్యముగా మనవి చేసేది ఏమిటంటే మీరు మళ్లీ ప్రైవేటు హరిజనులు పునరుద్ధరించారు. వారు పాటలకు రావడం లేదు సొసైటీలు ఏవయితే ఉన్నాయో తమ ప్రభుత్వానికి చెల్లించవలసినటువంటి రెంటల్ తక్కువ వస్తున్నాయి కాబట్టి మేము ఇది పెడుతున్నాము అంటున్నారు. నేను మీకు మనవిచేసేది ఏమిటంటే రెంటల్స్ వసూలు చేసే వద్ధతి మానివేసి, పైగా వారికి నానా రకాల పన్నులు, చెట్ల పన్ను వేరు, మొదలు పన్ను వేరు, రెంటల్స్ వేరు అనే వద్ధతి కాకుండా ఏదో ఒక సిస్టమ్ నిర్ణయం చేసి ఆ నిర్ధారణ ప్రకారంగా శాశ్వతంగా గీత కార్మికులకు, గీసే వానికే చెట్టు ప్రాతిపదిక గాని లేక సహకార సంఘాలు ప్రాతిపదిక మీద గాని దీనిని ఇస్తూ పోవాలని నేను మీకు మనవి చేస్తున్నాను. వారికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియా సరిపోదు. వారు చనిపోతే రూ. 20 వేలు, పూర్తిగా అంగవైకల్యం పొందితే రూ. 10 వేలు, పాక్షికంగా అంగవైకల్యం పొందితే రూ. 5 వేలు ఇమ్మంటున్నారు. ఇది న్యాయం. వారు చెట్లు పెంచుకోడానికి అవసరమైన స్కీములు, మీరు డి. ఆర్.డి.ఎ. క్రింద ఫారెస్టేషన్ క్రింద పెట్టండి. దీనిని ప్రోత్సహించండి. ఇది వారు కోరుతున్నారు. కొన్ని ప్రభుత్వ భూములలో, అట్లాగే భూస్వాముల భూములు ఉన్నాయి. వాటిల్లో పెద్ద ఎత్తున తాటి వనాలు, ఈత వనాలు ఉన్నాయి. అటువంటి వాటిని గీత సహకార సంఘాలకు అప్పగించడానికి కూడా చర్యలు తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. సారా విషయం వచ్చేసరికి నా సోదరుడు నరసింహారెడ్డిగారు దీనిని వెనుకటి పద్ధతిలో, ప్రైవేటు కంట్రాక్టర్స్ వద్ధతి, సిండికేట్‌కు పోవాలని సూచించారు. నేను వారి అభిప్రాయముతో పూర్తిగా భేదిస్తున్నాను. సిండికేట్ పద్ధతి రద్దు చేసి చిన్న చిన్న వారికి లైసెన్సులు ఇచ్చే పద్ధతి సమంజసమైనది, మంచిది. కాని చేసేవని ఉపయోగంగా వద్ధతి ప్రకారంగా

జరగవలసిందే. అంతా హడావిడిమయం చేసి అసలు స్కీము దెబ్బతినే పద్ధతిలో మీరు చేశారు. కాస్త దానిని సవరించుకొమ్మని నేను కోరుతున్నాను. అనుభవజ్ఞులు చాలా మంది ఉన్నారు. ఎక్సయిజ్ కమిషనర్స్‌గా పనిచేసిన వారు, సెక్రటరీలుగా అనుభవం కలిగినవారు ఎంతో మంది ఉన్నారు. వారందరిని ఒకచోట కూర్చోపెట్టుకొని వారి అనుభవాలను తీసుకోండి. ఈ వ్యక్తిగతంగా లైసెన్సులు పచ్చేటట్టుగా ఒకొక్కరికి ఒకటి రెండు దుకాణాలు ఇచ్చే పద్ధతి మంచిది. కాని వెనుకటి సిండికేట్ పద్ధతి రావడానికి వీలులేదు. అయితే ఇక్కడ ఇంకోటి జరుగుతూ ఉంది. సిండికేట్ ఉన్నప్పుడు 100 ఎమ్. ఎల్. సారా సంచిని 80 ఎమ్. ఎల్ చేసి మీరు అమ్మించారు. అప్పుడు వారికి 10 ఎమ్.ఎల్. లాభమయింది. ఇప్పుడు మీ బ్రివరేజెస్ కార్పొరేషన్ 80 ఎమ్. ఎల్ చేసేసారు. ఆ విధంగా సారాయొక్క క్వాంటిటీ తగ్గింది, డబ్బులు పెరిగాయి. ఇది మాత్రం జరగకుండా చూసుకోవాలని మీకు మనవి చేస్తున్నాను. సేల్స్ టాక్స్ విషయానికి మ. 12-20 వచ్చేసరికి మొన్న మంత్రిగారు అంగీకరించారు, ముఖ్యమంత్రి గారు కూడ అంగీకరించారు మనకు పస్తున్నది తక్కువ. సంవత్సరానికి సగటున 24 వందల కోట్ల రూపాయలు ఎగవేయడం జరుగుతుంది. ఈ ఎగవేతను అరికట్టడానికి ప్రభుత్వానికి సూచనలు యివ్వడానికి హౌస్ కమిటీని వేయాలని అంగీకరించారు. ఆ మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాము. అది ఒక్కటే ఎంతో ఆదాయం వస్తుంది.

ఇకపోతే దేవాదాయ ధర్మాదాయ భూముల విషయం. ఆ భూములకు సంబంధించి, పేదవారి నోళ్లు కొట్టే విధంగా చేయకండి. పేదవారి ఖజ్జాలో వున్న వాటిని వారికి యివ్వండి. కొన్ని చోట్ల — ముఖ్యంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు అనే గ్రామములో దేవాదాయ భూములను ప్రైవేటు వ్యక్తులు అమ్ముకుంటున్నారు. ఎన్నిసార్లు కంప్లేంటు చేసినా ఎవరూ చూడడం లేదు. మీ ఆస్థులను మీరు దక్కించుకోండి. ప్రజలు వాటిని ఎవరి చేతిలోకి పోకుండా వుంచారు. ఇక సర్వే సెటిల్‌మెంటు విషయం ఒకటి చెప్పాలి. ఈ సర్వే సెటిల్‌మెంటు వ్యవహారం ఎట్లా తయారు అయిందంటే, ప్రభుత్వ భూములను, భూస్వాములకు ధనవంతులకు, లంచాలు యిచ్చిన వారికి అప్పజెప్పే విధంగా తయారు అయింది. నిజంగా పేదవారి, ప్రభుత్వ ప్రయోజనాలు కాపాడే విధంగా లేకుండా పోయింది. దానిలో ఎన్ని అనర్థాలు వుండాలో అన్ని వున్నాయి. ఆఫీసర్సు సంవత్సరానికి ఇద్దరు మారుతూ వుంటారు. ఎవరికి దాని మీద కంట్రోలు వుండదు. క్రింద వున్న సర్వేయర్సు, అసిస్టెంటు డైరక్టర్సు యిష్టా రాజ్యం తప్ప అక్కడ మరేమి లేదు. దానిని మొత్తంగా ప్రక్షాళన చేయండి. మండల సర్వే చేయడానికి ఒక్కొక్క స్థాయిలో సర్వేయరును పెట్టండి. ఆ సర్వేయర్సు నిజాయితీగా పని చేసేటట్లు చూడండి. ల్యాండు రికార్డ్సును అప్ టు డేట్‌గా తయారు చేయండి. రి సర్వే చేయండి. పాత సర్వేయర్సు సర్వే అండ్ సెటిల్‌మెంటులో చేసిన తప్పులను

రెక్టిఫై చేయండి, రివిజన్ చేయండి. పందల కేసులు మీ వద్ద పడి వున్నవి, పది ఏండ్ల నుండి వున్నప్పటికీ పరిష్కారం కావడం లేదు. నాబోటి వారు సర్వే అండ్ సెటిల్‌మెంటు ఆఫీసుకు పోతే మాట్లాడే దిక్కు లేదు. అసిస్టెంటు డైరక్టర్ను పూర్వపు నైజాం నవాబు వ్యవహరించిన పద్ధతిలో వ్యవహరిస్తూ వుంటారు. ఇక మామూలు జనంపోతే లంచాలు తినడం తప్ప ఏమీ లేదు. రాజకీయ పెన్షన్స్ పొందే స్వాతంత్ర్య సమర యోధుల కార్యాలయం ఎంత అధ్వాన్నంగా, అంచగొండితనముతో నిండి వుందో, దాని కన్నా తక్కువ గాకుండా అనేకరెట్లు నిండి వున్నాయి యీ సర్వే అండ్ సెటిల్‌మెంటు ఆఫీసులు. ఏవిధంగా వాటిని చక్కబరచుకుంటారో అది మీ బాధ్యత. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. నారాయణ రెడ్డి (మదనపల్లి) :— అధ్యక్షా: ప్రభుత్వం యీ రోజు పెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయాలని అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా ఒక తాలూకాలో నాలుగు నుండి ఆరు, ఏడు మండలాలను ఏర్పాటు చేశారు గాని ఆ మండలాల యాక్చువల్‌గా వర్కు ఏమీ జరగడం లేదని పర్సనల్ ఎక్స్‌పీరియన్స్‌తో చెబుతున్నాను. రికార్డు ఆఫ్ రైట్స్, పాసు బుక్స్ విషయం ఆలోచించండి. ఒక మండల ఆఫీసులో అయిదారుగురు వుంటారు. విలేజ్ అసిస్టెంట్స్, రెవిన్యూ యినస్పెక్టర్స్, సర్వేయర్స్ అని వుంటారు. ఒక మండలం క్రింద సుమారు పది రెవిన్యూ గ్రామాలు వుంటాయి. దండోరా వేసి ప్రతి రెండు నెలలకు ఒక రెవిన్యూ గ్రామానికి వెళ్లి వాటి విషయం చూడవచ్చు. మా ఇలాఖాలో డి. కె. టి. పట్టా భూములు వున్నవి. రికార్డు ఆఫ్ రైట్స్ - కరణాలు లంచాలు తీసుకొని పెద్ద భూస్వాముల పేర్లు యిచ్చి, ఎప్పుడో ఒకప్పుడు రైతుల భూములు ఆక్రమించుకొని వున్నారు. కోర్టులకు, పోలీసు స్టేషన్స్‌కు పోయిన కేసులు ఎన్నో వున్నవి. దున్నేవారు ఒకరు అయితే రికార్డ్స్‌లో మరొకరు వుంటారు. కాబట్టి పాస్ బుక్స్ యిచ్చే విషయములో మండలాలలో ఎంత త్వరగా రికార్డ్స్ తయారు చేస్తే అంత బీదలకు మేలు చేసినవారు అవుతారు. ఇకపోతే విలేజ్ ఆఫీసర్స్‌ను ఎబాలిష్ చేసినప్పుడు, వారు చాలా రికార్డ్స్ అందచేయ లేదు. మండలాలలో సరిగా డిస్ట్రిబ్యూట్ గాకుండా వుంది. నా విషయమే చెబుతాను. 1980—81 వ సంవత్సరానికి సంబంధించిన ఐ.ఎం.ఎఫ్. లోన్స్ అని మొన్న నావద్ద రెండు వేల రూపాయలు వసూలు చేశారు, చాలా గ్రామాలలో యిదే కంప్లైంటు చేస్తున్నారు. డబ్బు కట్టినా, బాకి వున్నారని రైతులను పీడిస్తూ, సరైన రికార్డ్స్ మేంటేన్ చేయకుండా లోన్స్‌ను రికవర్ చేసే ప్రయత్నములో ప్రజలను బాధ పెడుతున్నారు. ఇక వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రాముకు సంబంధించి, చాలామంది కోర్టు నుండి స్టే ఆర్డర్స్ తెచ్చుకున్నారు. సుమారు ఆరు నుండి ఎనిమిది సంవత్సరాల వరకు అట్లాగే వున్నవి. గవర్నమెంట్ ప్లీడర్స్ ఆ స్టేలను ఎత్తడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారో

ఆ భగవంతుడికే తెలియాలి. ఇక గ్రామాల్లో ఫైర్ యాక్సిడెంట్సు జరిగితే ఎప్పుడో తాతలనాటి కాలము రేట్స్‌నే ఇస్తున్నారు. నా నియోజకవర్గములో యిటీవల ఒక గ్రామములో 200 గొర్రెలు మాడి చనిపోయినవి. గడ్డివాములు, పశువులు, యితర ధాన్యాలు పోయి లక్షల రూపాయల నష్టం వస్తే ఒక్కొక్కరికి 5000 రూపాయలు మండల ఆఫీసు నుండి యిచ్చారు. ప్రభుత్వం దీనిని గమనించి గ్రామాల్లో ఫైర్ యాక్సిడెంట్సు అయినప్పుడు ఎక్కువ కాంపన్సేషను ఇచ్చేట్లు రూల్సు మారిస్తే బాగుంటుందని ఆ విధంగా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక ఎసైన్‌మెంటు కమిటీలు అని వున్నవి. వాటిల్లో శాసనసభ్యులు మెంబర్సుగా వున్నారు. వారు ఏమి చేస్తున్నారంటే — రేపు మీటింగు పెట్టి యీ రోజు సాయంత్రం మాకు నోటీసు యిస్తున్నారు. ల్యాండు కొరకు దరఖాస్తులు పెట్టుకున్నవారు ఎలిజిబుల్ అవునా కాదా అనేది పరీక్ష చేసే దానికి మాకు టైము యివ్వకుండా ఫలానా వారికి ఇన్ని ఎకరాలు అని యిస్తున్నారు. యం. ఆర్. ఓ. లు అంచాలు తీసుకొని భోగస్ ప్రొసీడింగ్సు చేస్తున్నారు. మాకు మండల ఎసైన్‌మెంటు కమిటీ మీటింగ్ విషయము వారం పది రోజులు ముందు తెలిపితే మా ద్వారా గాని యితరుల ద్వారా గాని పరీక్ష చేసి ఎవరు అర్హులు ఎవరు కారు అనే విషయము తెలుసుకోడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం, కలక్టర్సుకు ఆ విధంగా ఆర్డర్సు యిస్తూ సవరించాలని కోరుతున్నాను.

పోతే పెద్ద మునిసపల్ ఏరియాస్‌లో ఎండోమెంటు ల్యాండ్సు వున్నవి. వాటికి ఇప్పుడు హౌస్ సైట్సు వ్యాల్యూ వచ్చింది వాటిని వేలం వేస్తే లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. దానిని బ్యాంకులలో వేస్తే వచ్చే యింటరెస్టు ద్వారా ఆ టెంపుల్స్‌ను అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. అది కూడ ప్రభుత్వం గమనించి తదనుగుణంగా రూల్సును సవరిస్తే బాగుంటుందని చెబుతున్నాను. ఇక ప్రతి జిల్లాలో మోడల్ మండల్స్ అని ఏర్పాటు చేశారు. నా నియోజకవర్గములో బి. కొత్తకోట అనే చోట మోడల్ మండల్‌ను ఏర్పాటు చేశారు. అటువంటి మోడల్ మండల్‌లో రిజిస్ట్రేషను ఆఫీసు, ట్రెజరీ ఆఫీసు, మిగతా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు వనికి వచ్చే ఆఫీసులను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇంతవరకు ప్రభుత్వం ఏమీ చేసినట్లు కనబడడం లేదు. అందుకని మోడల్ మండల్స్‌కు ప్రాముఖ్యత యివ్వాలని కోరుతున్నాను. ఇటీవల ప్రొపెసిడెంటుగారు పాసు బుక్స్‌కు సంబంధించి స్టాట్యూటరీ రైట్సు యిచ్చినట్లు చెప్పడం జరిగింది. అయితే మాకు కొన్ని గ్రామాలలో యిదివరకే పాసు బుక్స్ యిచ్చారు. ఆ పాసు బుక్స్‌కు యిది అన్వయిస్తుందా లేదా అనేది ప్రభుత్వం ప్రజలకు తెలిపితే బాగుంటుంది. కొన్ని పంచాయతీ గ్రామాలలో భోగస్ ఫిషరీస్ సొసైటీలు పెట్టి చెరువులను వేలం వేయడానికి అవకాశము లేకుండా చేశారు. కాబట్టి ఆ పంచాయతీలకు చేపలు పట్టే చెరువులను వదిలి పెడితే ఆ చిన్న గ్రామాలకు కూడ అయిదారు వేల రూపాయల యిన్కం వచ్చే అవకాశం వుంటుంది. వాటిని పంచాయతీలకు వదిలివేయాలని కోరుతున్నాను. ఇకపోతే ఎక్సయిజ్

పాలసీ గురించి ముఖ్యంగా చెప్పదలచుకున్నది — మొనాపలీ కాంట్రాక్టర్సును ఎలిమినేట్ చేయాలనే పద్ధతిలో ప్రభుత్వం చేసింది గాని చిన్న సిండికేట్స్ ఫార్మ్ అయి షాప్స్‌ను తీసుకొనే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వం కొంతవరకు పొరపాటు చేసిందేమోననుకుంటున్నాను. ఎందుకంటే, యింతకు ముందు సంవత్సరాలలో బ్యాంకు గ్యారంటీ అని సెక్యూరిటీ డిపాజిట్స్ అని యిన్‌సిస్ట్ చేసేవారు. ఎందుకంటే ఇప్పుడు అవి తీసేసి నందువల్ల ఈ చిన్న సిండికేట్ దారులు వాళ్ళ జీతగాళ్ళ పేర్లతో, నౌకర్ల పేర్లతో అంగళ్ళు తీసి, సిండికేట్ ఫారమ్ చేసి వాళ్ళ మోనోపలీ తీసుకొన్నారు. గ్రామాలలో పాటపాడేదానికి ఎవరయినా పాటీదారులు వస్తే ప్రివిలేజ్ ఫైన్స్ ఎక్కువ చేసి, అంగళ్ళు తీసుకోవడం వల్ల ఏదయినా నష్టం వస్తే, రీ ఆక్షన్ కూడ వచ్చే అవకాశాలు వున్నాయి. స్టాటిస్టిక్స్ తీయగలిగితే ఇటువంటివి ఇప్పటికే మన రాష్ట్రంలో కొన్ని లక్షల నష్టం మన ప్రభుత్వానికి కలిగింది. కాబట్టి మీరు బ్యాంకింగ్ గ్యారంటీస్, సెక్యూరిటీ డిపాజిట్స్ తప్ప కుండా ఇన్‌సిస్ట్ చేస్తే రెవిన్యూకు సెక్యూరిటీ ఉంటుంది కాబట్టి దానిని గమనించాలని కోరుతున్నాను. దీనిలో డిఫరెంట్ షాప్స్ ఇండిపెండెంట్‌గా ఇచ్చినందువల్ల మేజర్ టౌన్స్‌లో సేల్స్‌కు చాలా ఇబ్బంది ఏర్పడుతోంది. ఎందుకంటే ఈ గ్రామాలలో ప్రివిలేజ్ ఫైన్స్ తక్కువగా ఉంది. సాచెట్ ఫైన్స్ కూడా తక్కువ ఉంది కాబట్టి చిన్న పాకెట్లు తీసుకువచ్చి మేజర్ టౌన్స్‌లో, మునిసిపాలిటీలలో అమ్ముడానికి అవకాశం ఉంది. కనుక వారు చాలా దెబ్బ తింటున్నారు. రెవిన్యూ కూడా కట్టలేకపోతున్నారు. రీ ఆక్షన్స్‌కు పాజిబిలిటీ ఉంది. నేను ముఖ్యంగా కోరేది వచ్చే సంవత్సరం అయినా మండల్ వైజ్‌గా చేసేదానికి ఎక్సయిజ్ పాలసీ మార్చి మునిసిపాలిటీస్‌లోనూ, టౌన్స్‌లోనూ కాకుండా మండల్ వైజ్‌గా పెడితే ఎక్సయిజు డిపార్టుమెంట్‌కు సూపర్‌విజన్‌కు అనుకూలంగా ఉంటుంది. మెయిన్‌టెయిన్ చేసే కాంట్రాక్టరుకు, లైసెన్సుదారుకు, పాటదారుకు అనుకూలంగా ఉంటుంది. దొంగ సారాయిని అమ్మేదానిని నివారించడం చాలా అవసరం. కాబట్టి మండల్ వైజ్ చేయాలని మరొకసారి కోరుతున్నాను. ఇకపోతే ఈ సారాయి సప్లయి చేసేదానిలో లైసెన్సుదారులు ఎదయినా తక్కువ వస్తే నేరుగా ఎక్సయిజు సూపరింటెండెంట్ దగ్గరకు పోయివాళ్ళు చెప్పుకొంటారు. అయితే ఈ ఎక్సయిజు సూపరింటెండెంటుకు, డిస్టిలరీ ఆఫీసరుకు కోఆర్డినేషన్ లేనందువల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి లైసెన్సుదారులకు. ఇప్పుడే దీనికి సంబంధించి ఏదో సర్క్యులర్ ఇచ్చారు. ఇంకా నేను దానిని చూడలేదు. పవర్స్ ఏవో ఇచ్చామన్నారు. జిల్లాలో ఉండే బాటిలింగ్ యూనిట్ ఎక్సయిజు సూపరింటెండెంట్‌కు, రెగ్యులర్ సూపరింటెండెంట్ హోదాను పెంచుతూ అతనికి రెస్పాన్సిబిలిటీ ఉంటే, లైసెన్సుదారులను సాటిస్‌పై చేస్తారు కాబట్టి అది కూడ ప్రభుత్వానికి విన్న వించుకొంటున్నాను. వాకు ఈ అవకాశం కలుగజేసినందుకు ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను.

మ. 12-30

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—అధ్యక్షా! ఈ రెవిన్యూ పద్దుకు మంత్రులేమో చాలా మంది ఉన్నారు. కానీ ఇది పన్ను మాత్రం ఎక్కువ పనూలు చేస్తున్నది. పని మాత్రం చేయడం లేదని చెప్పేదానికి విచారిస్తున్నాను. ఎందుకంటే శాసనసభ అంచనాల కమిటీయే లోగడ దీనిపైన ఒక రిపోర్టు పెట్టింది ఈ సభ ముందు. ఆ రిపోర్టులో ఒక మాట అన్నది. ఆ మాట ఇప్పటికీ నాకు ఆశ్చర్యంగా ఉంది. అది మాత్రం ఎవరికీ పట్టినట్లు లేదు. రెవిన్యూ వారు రెవిన్యూ పని తప్ప మిగతా పనులు అన్నీ చేస్తున్నారని ఉంది. అంటే అసలు పని చేయడం లేదని. ఇందులో ప్రధానంగా వీరయ్య చౌదరి మంత్రిగారిది ప్రధానమైన శాఖ. అది అప్రధానమైన శాఖగా మారింది. భూమి రికార్డులు ప్రాసేదిగా మారింది. ఆపనయినా సక్రమంగా చేస్తున్నదా అంటే అదీ లేదని, కొంతమంది సభ్యులు చెప్పారు. నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నది ఒక్కటే. మండల వ్యవస్థను ఏర్పాటు చేసి సామాన్యుని ఇంటికి తీసుకుపోతామన్నారు. సామాన్యుని ఇంటికి తీసుకుపోయే సంగతి ఏమో గానీ, ఇప్పటికి మీరు చెప్పిన దానిలో ఏమి నెరవేర్చారు మండలులకు? మండల వ్యవస్థ ద్వారా మీ రెవిన్యూకు సంబంధించిన విభాగంలోనైనా ఏమయినా నెరవేర్చారా? వీటికి సంబంధించిన ట్రెజరీని నెలకొల్పారా? సబ్ ట్రెజరీ ఆఫీసు గానీ, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కానీ ఉన్నదా? లేదు. మొత్తం 4 లేక 5 మండలాలకు ఒక్కటయినా ఉన్నదా? అది కూడా లేదు. ఇంకా ఏమిటి మీరు చేసింది? మండలం పెట్టామన్నారు. దానిలో ఒక క్లర్క్, యు.డి.సి.ని, ఎం ఆర్.ఓ ని పెడితే ఆ ఎం.ఆర్.ఓ కు ఏది ఎలా ప్రాయాలో తెలియని పరిస్థితిలో ఈనాడు గ్రామీణ రికార్డు ఉంది. సౌకర్యం ఏరూపంలో కల్పించారు? ఆలోచించుకోండి మండలానికి ఆఫీసు లేదు. అదీ చక్కగా లేని పరిస్థితి ఉంది. అందుకని ఈ మండల వ్యవస్థను మీరు పరిపుష్టం చేయడానికి ఇంతవరకూ చర్యలు తీసుకున్నారా? లేదు. రెండు, మూడు సంవత్సరాలు గడిచిపోయింది. ఇంకా ఎప్పుడు చేస్తారు? ప్రధానంగా భూమి సమస్య. ఈశాఖ చాలా ముఖ్యమయినది. ప్రభుత్వ భూమి ఎంత ఉన్నది? ఆభూమిని ఎంత పంపకం చేసారు? ఆ పంపకం చేసినది నిజంగా చేయబడ్డదా? అది వారి చేతిలోకి పోయిందా, లేదా అనేది ప్రభుత్వానికి తెలియదు. ఎందుకంటే మహబూబ్‌నగర్‌లో కొన్ని వేల ఎకరాల భూమి పట్టాలేమో పేద చేతికి, కబ్జాలేమో భూస్వాముల చేతిలో ఉన్నట్లు ప్రభుత్వ భూముల వివరాలు చెబితే, గత సంవత్సరం నుంచి ప్రభుత్వం ఆదేశిస్తే, కలక్టర్లు వెంటబడి చేస్తే కొద్దో గొప్పో ఇప్పటికి అయింది. ఇప్పటికీ ఎక్కువ భాగం భూస్వాముల చేతిలో ఉంది. అన్ని జిల్లాలలోనూ ఈ సమస్య అధికంగా ఉంది. ఈ సమస్య ఎట్లా పరిష్కరించదలచుకొన్నారు? మీరు ఒకసారి రెవ్యూ చేయండి. నిజంగా మీరు చేయదలచుకొంటే ఇన్ని సంవత్సరాల నుంచీ అసైన్ చేసిన భూమి ఎవరి చేతిలో ఉంది, ఎవరి స్వాధీనంలో ఉంది, ఎవరు అనుభవిస్తున్నారు అనేది బయటికు వస్తుంది, మీరు లెక్కలు తీయగలిగితే అసలు విషయం

తెలుస్తుంది. కేవలం అధికారుల ద్వారా రిపోర్టు సేకరిస్తే సరిపోదు. దయచేసి ఆల్ పార్టీస్ కమిటీ — మండల లెవల్లో, జిల్లా లెవల్లో, డివిజన్ లెవెల్లో వేసినట్లయితే ఈ సమస్య పరిష్కరించబడుతుంది. అది ఇప్పటికయినా రెవ్యూ చేసి అది స్వాధీనం అయిందా, కాదా అనేది అధికారులతో కూర్చొని మొత్తం బయటకు తీసి, ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిని అన్నిటినీ కూడా తిరిగి అర్హులైన పేదలకు స్వాధీనపరచడానికి అవకాశం ఉంటుంది. ఒక విచిత్రమయిన కానూన్ ఉంది. ఇటీవల ఒక జీ. ఓ. ఇస్యూ చేసారు. ఎందుకు ఇస్యూ చేసారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. దానికి జవాబు ఇవ్వవలసి ఉంది. తెలంగాణా ప్రాంతంలో ఎక్కడయితే 'చాకిరీ ఈనాములు' 'బల్వతా ఈనాములు' అని చెప్పబడుతున్నాయో వీటికి ఈనామ్ అబాలిషన్ యాక్ట్ అని ఒకటి తీసుకు వచ్చారు. ఆ యాక్ట్ తీసుకువచ్చి పట్టాలు ఇవ్వం అన్నారు. ఎప్పుడో కొంతమంది అమ్ముకొన్న భూములను ప్రభుత్వం వాపసు తీసుకోవడంలో అర్థం లేదు. వాపసు తీసుకోవడానికి ప్రభుత్వం జీ. ఓ. ఇస్యూ చేసింది. 20, 30 సంవత్సరాల నుంచీ వాళ్లు చేస్తున్న భూములను ఎట్లా తీసుకొంటారు? కొంతమంది 40 సంవత్సరాల నుంచీ చేసుకొంటున్నారు. వాటిని ఎలా స్వాధీనం చేసుకొంటారు? ఏ విధంగా స్వాధీనం అవుతుంది? ఆర్డర్ వేసేటప్పుడు, ఆ ఆర్డరు అమలు జరుగుతుందా? లేదా అన్నది ఆలోచించాలి. ఆర్డరు దారి ఆర్డరుదేనా? అమలు దారి అమలుదే అన్న పద్ధతిలో ఏమయినా చేస్తున్నారా? అధికారులు చేస్తున్నారా? లేక రాజకీయ నిర్ణయమా? ఏవిధంగా చేస్తున్నారనేది అర్థం కావడం లేదు. ట్యాంకు బెడ్ మీద దున్నడం నిషేధం అన్నారు. ట్యాంక్‌బెడ్ దున్నడం అనేది ఇదివరకు ఎప్పుడో తెలంగాణా ప్రాంతంలో ఉండేది. దానివల్ల చెరువు పూడిపోదు. చెరువులో ఉన్న మేరకు రైతులు పండ్ల భూములలో తోలుకుంటారు. చెరువులో పండ్ల లేకుండా చేసుకొంటున్నారు. అందుకని అలాంటి సమస్య రావడం లేదు. పేదలు ఆ చెరువులో నీళ్ళు నిండిపోయాక శనగపంట వేసుకొని ఆ గ్రామంలో ఉన్న వ్యవసాయ కూలీలు, పేద గ్రామ ప్రజలు శనగ పంట వేసుకొని వాళ్ళు రెండు, మూడు నెలలకు సరిపోయే గ్రాసం సంపాదించుకొంటున్నారు. ఆ రకంగా మీరు ఏక్‌సాల్ పట్టా పేద ప్రజలకు మీరు ఇచ్చే పద్ధతిని అమలు జరపండి. అందులో తప్పు లేదు. దయచేసి ఇప్పటికయినా ఆ జీ. ఓ ను ఉపసంహరించుకోండి. మండలానికి రెండు, మూడు కిలోమీటర్ల లోపల ప్రభుత్వ భూములకు పట్టా ఇవ్వవద్దని ఇచ్చిన జీ. ఓను మీరు ఉపసంహరించండి. మూడు సంవత్సరాలు అయినా జీ. ఓ ఇచ్చి ఇంతవరకూ మీకు అవసరమయిన భూములు సెలక్టు చేసుకోలేదు ప్రభుత్వం — మండల ఆఫీసులకు కావలసిన భూమిని. ఆ జీ. ఓ అలాగే పెట్టి పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా పెట్టడం సరయిన పద్ధతి కాదు. అందుకొరకు అవసరమయిన భూమి ఏదయినా ఉంటే

పట్టణాలలో గానీ, లేక ఆయా మండల కేంద్రాలలో గానీ ఉన్నది తప్ప మిగిలిన సాగు భూమికి ఇది వర్తించదు అన్న పద్ధతిలో క్లారిఫి మా 12.4
కేషన్ ఇచ్చి దానిని రద్దు చేయవలసిన అవసరం ఉంది. ఒంటరు భూముల యాక్టే కాదు, సీలింగ్‌కు మించిన భూములు కూడా రెండు రకాలు వున్నవి. సీలింగ్‌లోకి రాకుండా దాచుకున్న భూములను బయటకు తీసి సీలింగ్ చట్టాన్ని సవరించండని పదే, పదే చెప్పినా కూడా ఏదో చేస్తామని చెప్పి నానబెడుతున్నారు తప్ప చేయడానికి సిద్ధంగా లేరు. అలాగే సీలింగ్‌లో మిగిలివున్న భూములను పంచడం లేదు. ఆ మిగిలిన భూములను పంచడానికి ఏమి ఇబ్బంది వచ్చింది? అది పంచాలని ఖచ్చితంగా ఆదేశాలు యివ్వండి. ప్రభుత్వ భూములు సాగులో వున్న వారందరికీ పట్టాలు యివ్వండి. ఈ రెండు రకాల భూములను వెంటనే పేపవారికి పంపిణీ చేయించడానికి పూనుకోవాలి.

సర్వే సెటిల్‌మెంట్ సంగతి మరీ ఘోరంగా వున్నది. ఇప్పటికీ గ్రామీణ మ్యాపులు సక్రమంగా లేవు. అసలు రైతు సర్వే ఆఫీసుకు పోయి సర్వేనెంబరు చెప్పాలంటే టీపన్ లేదని వెనక్కు త్రిప్పి పంపుతున్నారు. అందుకొరకు సర్వే రికార్డును కూడా సక్రమంగా చేయవలసిన అవసరం వున్నది. ఇకపోతే పాస్ పుస్తకాలు, పాస్ పుస్తకాలని ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచీ చెబితే ఇప్పటికి ఇంకొక ఏడాది అయితే ఈ ప్రభుత్వం గడువే ముగిసిపోతున్న సమయంలో ఈ సంవత్సరం అయినా పాస్ బుక్కులు ఇస్తారా అంటే వెనకటి నుంచీ చెప్పిన విధంగానే ఇస్తామని కాగితాల మీద వున్నది తప్ప ఎంత కాలం లోపల ఇస్తామన్నది లేదు. రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టమును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇంక అడ్డము ఏమి లేనప్పుడు ఎన్ని రోజుల లోపల ఇది తయారు చేసి ఇస్తారు? ఏదైనా డెడ్ లైన్ మంత్రిగారు చెప్పగలరా? అలాగే పాసు బుక్కులు తయారు చేయడానికి ఇప్పటివరకు వాస్తవ స్వాధీన అనుభవం తెలిపే విధంగా అడంగల్ తయారు చేయించారా? అది లేకుండా రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టాన్ని ఎలా సవరిస్తారు? అసలు స్వాధీన అనుభవమే వారికి తెలియకపోతే రికార్డ్ ఆఫ్ రైట్స్‌ను ఏ పద్ధతిగా చేసి పాస్ బుక్‌లు ఇస్తారు? అందుకొరకే రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టాన్ని చేయమని ఆదేశాలు ఇచ్చారు. కానీ అవి ఆదేశాల తీరుగనే వున్నాయి. ఎస్టిమేట్స్ కమిటి జిల్లాలకు వెళ్ళిచూస్తే 10 శాతం కూడా అమలుజరగలేదని శాసనసభ ముందు కమిటీ రిపోర్టు పెట్టింది. మన కమిటీయే సభ ముందు ఈ విధంగా రిపోర్టు పెట్టినప్పుడు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? ప్రభుత్వం ఇచ్చే పాసు బుక్కులకు వుండే విలువ ఎంతో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.

ఇక ఎక్సైజ్ విషయానికి వస్తే ప్రభుత్వం దిన, దినం గీత కార్మికులకు వ్యతిరేకమైన నిర్ణయం తీసుకొంటున్నది. ఎందుకంటే ఈ సంవత్సరం చెట్టు ఒక్కింటికి రెండున్నర శాతం పన్ను పెంచవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కాలేదు. ఆఖరుకు ఆ కార్మికుడి నుంచి రెండున్నర శాతం పన్ను

తీసుకొని ప్రభుత్వం సాధించింది తక్కువ, పెంచామనే పేరొకటి తెచ్చుకొన్నది. అలాగే పట్టణాలకు 8 కిలో మీటర్ల లోపల వున్న సొసైటీల మీద పన్ను రద్దు చేయడమో లేకపోతే 15 శాతం పన్ను పెంచడమో చేశారా చెప్పండి. అదే విధంగా పట్టణాలలో గీత కార్మికులు వుండేచోట, చెట్టువున్నచోట సొసైటీలు యివ్వకుండా అనలు ఒకటవ, రెండవ తరగతి, స్పెషల్ గ్రేడ్ అని ఇలాంటి మునిసిపాలిటీలను ఇవ్వమని చెప్పే పద్ధతి ఏమిటి? అందుకని ఈ పద్ధతులతో నిమిత్తం లేకుండా కార్మికుడికి చెట్టువున్న ప్రతిచోట కూడా సొసైటీ ఇవ్వడమో లేకపోతే టి.ఎస్.టి. పద్ధతినో అమలు జరిపి గీత కార్మికులకు తోడ్పడే విధంగా ఈ పాలసీ వుండవలసిన అవసరం వున్నది. అలాగే చెట్లు నరకడం కానీ, గెలలు, ఆకులు ఇవన్నీ నరకి వాళ్లను ఇబ్బంది పెడుతున్న దానిని అరికట్టడానికి చట్టం తీసుకువస్తామని మాకు ఎన్నిసార్లో వాగ్దానం చేసినారు. ఆ వాగ్దానం ఈ నాటికి నెరవేరలేదు. కారణం ఏమిటి? గీత కార్మికులకు ఆదాయం వచ్చే దానిలో నుంచి 10 శాతం సంక్షేమానికి కేటాయించమంటే ఒక శాతం కేటాయించామన్నారు. ఆ ఒక శాతం ఎవరు తిన్నారో ఎక్కడకు పోయిందో ఇంతవరకు ఎవరికీ తెలియదు? గీత కార్మికుల కొరకు కనీసం వాడు పొగ్గిద్దునే లేచి పొగ్గిద్దుగూకే వరకు చెట్టుకిగించికి, మీదకు మూడుసార్లు బింగీలు తీసి కష్టపడి సంపాదిస్తే కానీ తిండికి గడవదు. మరి ఆ కష్టజీవి దురదృష్టవశాత్తు చెట్టుమీద నుంచి క్రిందపడి చనిపోతే ఆ కుటుంబం నిరాధారం అవుతుందని చెబితే 10 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. ఆ 10 వేల రూపాయలతో ఒక కుటుంబం బాగుపడే పరిస్థితి వున్నదా? ఈవాళ డబ్బుకు వున్న విలువ ఎంత? అందుకని ఆ ఎక్స్‌గ్రేషియాను 20వేల రూపాయలకు పెంచమని కోరాము. కానీ ఈ నాటికి ప్రభుత్వం దానిని పాటించలేదు. అలాగే 50 యేళ్ళ తరువాత చెట్టు ఎక్కడం గీత కార్మికుడికి సాధ్యం కాదు గనుక 50 యేళ్లు దాటిన కార్మికుడికి సంక్షేమ నిధి నుంచి అయినా పింఛను ఇవ్వాలి. అదే విధంగా తాడి పరిశ్రమ, గీత పరిశ్రమ నుంచి ఎన్నో అల్లికలు, తాటి ఈనెలతోటి కొన్ని పనిముట్లు తయారు చేయవచ్చు. కేరళలో కొబ్బరినారతోటి, పీచుతోటి ఎన్నో రకాల పరిశ్రమలు వున్నాయో చూచిరమ్మని మంత్రిగారిని అడిగాము. ఎప్పటికప్పుడు క్రొత్త మంత్రి వస్తున్నారు. వచ్చిన మంత్రి కేరళకు వెళ్ళి చూచి వస్తున్నారు. అది ఇక్కడ అమలుపరచకముందే ఆ మంత్రిగారు పదవినుంచి వెళ్ళిపోవడం జరుగుతున్నది. నేను దగ్గర, దగ్గర 10, 14 సంవత్సరాలనుంచి ఇదే విషయం శాసన సభలో చెబుతున్నాను. ప్రతి మంత్రి పరే చూచివస్తామని అంటున్నారు. చూచి వస్తున్నారు. చూచి రావడమే కానీ చేసింది ఏమీ లేదు. ఇది చాలా విచిత్రంగా వున్నది. అందుకని దయచేసి ఈ మంత్రిగారు అయినా ఈ సంవత్సరంలో అమలు జరుపుతారా?

సారా విషయం చూస్తే ఈ సంవత్సరం ప్రభుత్వానికి పెద్ద ఆదాయం తెస్తామన్నారు. అయిదు షాపులకన్నా ఎక్కువ ఇవ్వమని చెప్పినారు. చాలా మంది అనామకుల పేర్లుపెట్టి ఎక్కువకుపాడి షాపులను తీసుకున్న తరువాత అధికారులతో కొల్యూడ్ అయి ఆ షాపులను తిరిగి వేలం వేయించి ఇదివరకు

10 వేల రూపాయలు వున్నదానిని 1000 రూపాయలకు కొట్టివేసి, ఇంకొకరి పేరుమీద మరల తక్కువ పాటకు తీసుకొని ఎప్పటిలాగా లాభం పొందే పని చేస్తున్నారు. మొదటి వాడి దగ్గరకుపోయి మరల వసూలు చేస్తామనంటే డబ్బులు లేవు. ఇలా నల్గొండ జిల్లాలో జరిగింది. మిగతాచోట్ల కూడా ఇలా జరగడానికి స్థానిక రెవిన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు దీనిలో కుమ్మక్కై చేసారని చెప్పడానికి ఆధారాలు వున్నవి. మేము రెండు, మూడు విషయాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వారు అరికట్టారు. అయినా ఇలాంటివి ఎన్నో జరిగాయి. ఈ సంవత్సరం పాడిన మొత్తంలో జిల్లాల వారిగా ఎన్ని మరల తిరిగి వేలం అయినాయి ? మొదటి దానికి, రెండవ దానికి ఎంత నష్టపోయినారు ? అవి ఎవరు పాడినారు ? వాళ్లకు, వీళ్లకు వున్న సంబంధాన్ని కూడా దయచేసి విచారణ జరిపిస్తే దానిలోవున్న వాస్తవాలు బయటకు వస్తాయి. ఇలాంటి తతంగం జరుగుతున్నది. మంత్రి గారు ఇక్కడ కూర్చుని మాకు బ్రహ్మాండంగా ఆదాయం పెరిగిందంటే పెరిగిన ఆదాయం కాస్తా పందికొక్కులు తినివేసినాయి. అందుకని ఇలాంటి పద్ధతి అమలు జరుపకుండా ఇప్పటికైనా కనీస పనులు చేయవలసిన అవసరం వున్నది. ఈ భూముల విషయంలో మాత్రం తక్షణం ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి. ఆల్ పార్టీ కమిటీ అసైన్‌మెంట్ చేయడంతోపాటు ఈ భూముల వివరాలు తెలుసుకొనే అధికారులను ఆ కమిటీలో వేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Shri M. Narasimha Reddy (Shyampet) :— Sir, with regard to Revenue Administration, earlier, the land records on the basis of the correct possession on land were being maintained very regularly and they have been maintained by the Officers who use to inspect the fields and write the correct records. But unfortunately now the administration has become such that it is not possible There were Chakmadirs and Hashmadirs and other things. The Village Officers or Girdwaris used to go to the field and they use to see which crop was growing on which field and in which survey number. They use to write the correct cropping pattern also. They survey numbers in the fields in which those crops were grown were being recorded. But unfortunately now the records are not being maintained.

Earlier there were Tahsils-there were Mahasil Dephthers and records were maintained in a very nise manner. The system was since మ॥ 12.50
that even earlier records about 50 years back also we could trace them out. But now the position of records is such-we have made mandals. In those mandals most of the mandal offices are in rented houses and the records are being eaten away by ants. There is no protection for the records and from the last 7 to 8 years what we are seeing is that from the time these village officers have been removed there is no person to write the records properly. All these possession columns are being kept blank and a person if he wants to temper with those records, he can easily pay something to the village assistants and get his name registered as against that of an original cultivater. So, these things are being carried out in the villages and most of the records are

being tampered and now it has become a very very easy thing for a person to tamper with the records. So, with this state of affairs, I would like to suggest that unless the records, after seeing the survey numbers of each village are not rectified, disputes will arise and a civil war will start in the villages. I am of that opinion.

Sir, I would like to tell you regarding the lands. Earlier in Nizam's Government in Telangana areas, out of the total area of land, 10% was reserved as Banjarees. Those Banjarees were meant for those people who were land-less in the villages. If this land-less man or a poor farmer wanted to maintain Buffalo or a cow, he could have maintained them by grasing the cattle in that Government land. But now the position is-every cent of land has been distributed. Now, even for community purposes, we are again acquiring lands by spending huge amounts- huge Government amounts. Now the mandals are coming into being and for each mandals headquarters we need our mandal offices and there should be Revenue Mandal office and/or Panchayat mandal office. For this purpose we are spending lakhs and lakhs of rupees towards the purchase of land. I am sorry to say - once we have assigned the lands - and we have not kept even a cent of land for community purposes. Now again we are purchasing the land on paying abnormal prices.

Sir, now I am told that the Planning Commission is again rethinking in the terms that some Government land should be there in the villages. Where from they will bring the land again? And the old theory - they wanted to revive it again. So, this is the system now we are adopting. I tell you Sir, that after this mandal revenue administration has come into existence, if a needy person wants a certificate or a certified copy of the pahani, he has to roam about for 15 to 20 days. Sir, as a M. L. A., for obtaining certified copies of pahani I myself had to roam about mandal revenue office for about a month, I am telling you Sir, the facts and it was my personal experience. Neither the mandal revenue officer stays there! Nor the U.D.C. stays there!. And even the L.D.C., is not staying there. No person is staying in the mandal office. Sir, I am telling you that the village administration has become . it is stinking I should say.

The village Officers are meant for four to five villages. He never goes to any village They never stay in the mandal headquarters and moreover these village servants, I am sorry to tell you - they are being asked to watch the mandal offices.

Every village servant either he is a neeredi or a sunkari he goes to the mandal office in the evenings to watch the mandal offices in the nights. He is incharge. If somebody dies and if something happens in the village, at that time, there is no person even to report to the Police Station or to the Revenue Officer.

Another thing I wanted to tell you is, Sir, these neeredies village servants/or sunkaries have been assigned to a particular family. Some siquidars were there originally and used to be in one person's name. These siquidars used to work every year in their turn. Now that system of siquidars has

been abolished and most of the village servants are grumbling or grudging. Earlier they had these Sunkaress/Neeredies and they were having inam lands but they have been deprived of.

I would like to tell you regarding Excise Administration. The Government instead of encouraging the Government Distilleries. Surprising thing I have found is that the Government Distillery of Kamareddy, which was functioning from the last 50 years-has been closed. The private distilleries are being encouraged. I do not know for what reason it has been closed I am told that due to scarsity of water this distillery has been closed. But, Sir, it is surprising that a distrillery which was functioning for the last 50 years-this year we had heavy rains-it is yet to be understood as to why this distillery has been closed. I am given to understand that some interested parties or some interested people who can influence the Government very well and who are in the top position-for their own needs, the Kamareddy Distillery has been closed and the molassess are being supplied to them. Earlier, there molassess which was being supplied to Kamareddy distilleries, now they have been diverted and being supplied to private disrilleries and several hundreds of workers have now become unemployed.

Regarding the arrack, especially auction of arrack shops in Warangal district - what I am seeing is-that a person who could sell the maximum amount of arrack-such shops were assigned to them and some privilege fee is fixed Now Radicals problem is there and every shop is being attacked. And inspite of that, they could have some profits if they could have sold at the rate of four to five rupees. Now instead of that, they are selling at the rate of Rs. 2/- Then, I do not know-how they will maintain the shop and I am told by the Excise Officers that most of the rantals are not coming forward and they are not at all paying the rental value. How this administration will go into recovery amount which they have been provided in the excise budjet?

Sir, I am thankful to you for giving me this opportunity

శ్రీ డి. చినమల్లయ్య :— అధ్యక్షా! ఈ రోజు మనం చర్చిస్తున్న డిమాండ్స్ చాలా ప్రధానమైనవి, కీలకమైనవి. దీనిపై శాసన సభ్యులు చేసే సూచనలు, ప్రతిపాదనలు ప్రజల వాణిగా ప్రభుత్వం గుర్తించాలి కాని విమర్శకోసం విమర్శిస్తున్నారని భావించకూడదని, చెవిటివాని ముందు శంఖం ఊదినట్లుగా వుండకూడదని నేను వ్యక్తం చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరించాలి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి అనే మహదాశయం పెట్టుకుని భూస్వామ్య విధానం, మధ్య దళారీ విధానం, అవినీతి అంతం చేస్తామనే నినాదం ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం. కాని రానురానూ వాటికి భిన్నంగా ఈ ప్రభుత్వం వెడుతున్నట్లుగా అనుమానము, బాధ వ్యక్తం చేయవలసివస్తున్నది. ఇప్పుడు ఎక్సైజ్ పద్దు చూస్తే దాదాపుగా 60 నుండి 80 లక్షల మంది వున్న కల్లుగీత కార్మికుల నుండి 1988-89 నాటికి 637 కోట్ల రూపాయల వరకూ ఆదాయం వస్తుందని

అంచనా వున్నప్పుడు ఆ కార్మికులకు ఈ బడ్జెటులోవున్న
మ॥ 1-00 కేటాయింపులు, వారికి వేస్తున్న పన్నుల గురించి ఒకటి రెండు మాటలు చెప్పక తప్పదు. ఎట్లా భూస్వామ్య విధానము చోటు చేసుకుంటుందనేది చెప్పాలి. భూస్వామ్య విధానము అంటే నేను పట్టాదారులకు డబ్బు యివ్వాలనే దానికి ప్రతిరేకినీ కాను, మా పార్టీ వుద్దేశం కూడా కాదు. ఎందుకంటే రైతు భూమి నష్టపోతున్నాడు. ఆయనకు యిచ్చే రూపాయలు యివ్వాలి. కాని అట్లా గాకుండా వారి చేతిలో వీరి జుట్టు పెట్టి భూస్వామ్య విధానానికి పాబల్యం కలిగించే పద్ధతులలో రిజర్వేషను పద్ధతి వారి చేతిలోపెట్టి చెట్లు కొట్టివేసే పద్ధతి పెట్టి గీత కార్మికులను అనేక యిబ్బందుల పాలుచేస్తున్న ఘటనలు అనేకము కనపడుతున్నాయి. పది రూపాయలు నీవు తీసుకోవాలని చట్టం చేస్తే, 20, 50, 100 రూపాయలు లేదా సగము కల్లు పోస్తే తప్ప చెట్లు ఎక్కనివ్వమని, చెట్లు ఎక్కకుండా బంద్ చేస్తున్న ఘటనలు అనేకము వున్నవి. అంతే గాకుండా భూస్వామికి వ్యతిరేకంగా పోటీచేస్తే, నాకు వ్యతిరేకంగా పోటీ చేస్తావా అని వనాలకు వనాలనే రిజర్వుచేసి కల్లు గీత కార్మికులను అధోగతి పాలుచేసే భూస్వామ్య విధానము కొనసాగడానికి ప్రోత్సహిస్తున్నారు. దానికి ఏ మాత్రము ఫుల్‌స్టాప్ పెట్టే పద్ధతి లేదు. ఈ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్య తీసుకోవడం లేదు. మేము పది సంవత్సరాల నుండి అసెంబ్లీలో చెప్పుకున్నా దానిని ప్రోత్సహిస్తున్నారు తప్ప మరేమి చేయడం లేదు. తెలుగుదేశము ప్రభుత్వం అయినా నివారిస్తుందనుకుంటే అది కూడా యింకా ప్రోత్సహిస్తున్నది. దానిని నివారించే చర్య తీసుకోవడం లేదు. మధ్య దళారీలను మట్టు పెడుతామన్నారు. నిజంగా రామారావుగారు మట్టుపెడుతారని ఆశించిన వారిలో మేము ఒకరము. కాంగ్రెస్ కాలములో మూడు సంవత్సరాలలో మొత్తం సొసైటీలకు యిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఈ కాలములో ఆందోళన జరుగుతున్నప్పటికి, మునిసిపాలిటీలలో కల్లు గీత కార్మికులు వుండి, గీసుకునే వనం వుంటే కూడ వాటిని రద్దుచేస్తే ఎట్లా? గోదావరి ఖనివద్ద ఆలూరు గ్రామం వుంది. 150 మంది గీత కార్మికులు వుండి, వనం వుండి గీసుకుని బ్రతికే సొసైటీలను రద్దుచేసి మధ్యదళారీలను పెట్టుకొని నాలుగు లక్షల రూపాయల మునాఫాకు తీసుకొని వారి గోళ్ళూడగొట్టి వసూలు చేస్తున్నారు. ఇది మధ్యదళారి విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లా లేకపోతే నిరోధిస్తున్నట్లా యీ తెలుగుదేశం ప్రభుత్వం, ఆలోచించండి. మేము చెప్పేది విమర్శగా స్వీకరించండి. కార్మికులవైపు నుండి మాట్లాడుతున్నాము. కార్మికులను పొట్టగొట్టే పద్ధతిని రూపుమాపాలని అడుగుతున్నాము. రూపు మాపకపోతే, వారు ఆలోచిస్తున్నారు, చూస్తున్నారు, రేపు దానికి ప్రత్యామ్నాయ ఫలితాన్ని సాధించి తీరుతారని చెప్పవలసి వస్తుంది. ఇదివరలో మొత్తం సొసైటీలకు మూడు సంవత్సరాలలో యిస్తామంటే యిప్పుడు మొత్తం సొసైటీలను మూడు సంవత్సరాలలో రద్దుచేసే ప్రోగ్రాం పెట్టుకొని వెంటాడుతున్నారు. అటువంటిది న్యాయం కాదని చెబుతున్నాను. నిన్న మిత్రులు కల్లులో కల్తీ జరుగుతుందని చెప్పారు. కల్లులో కల్తీ

జరుగుతుంది, కాని ఎందుకు జరుగుతుంది: ఎవరివల్ల జరుగుతుంది: ఎవరిది నేరం: ప్రభుత్వానిదే ఈ నేరం అని చెప్పదలచుకున్నాను. ఎందుకంటే కావలసింది డబ్బు తప్ప వాస్తవంగా కల్లు యివ్వాలనే వుద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. డబ్బు ఎక్కువ కావాలి. 1987 బడ్జెటు, 1988 బడ్జెటు చూడండి. 1987 నుండి 1989-90 బడ్జెటు వచ్చేసరికి రు. 150 కోట్లు కావాలంటే వాడు కల్లులో కల్తీ కలపకుంటే ఏమి కలుపుతాడు: చెట్ల మీద ధరలు పెరుగుతూ వుంటే ఏమి కలుపుతాడు: భూస్వాములు అడ్డంపడుతూ వుంటే ఏమి చేస్తాడు: వారి బ్రతుకుదెరువు కొరకు ఏమి చేయాలి: ఏమి చేసి వాడిని డబ్బు యివ్వమంటారు. దానికి బాధ్యులు ఎవరు: ప్రభుత్వానిది నేరం కాదా: ఈ ప్రభుత్వమే నేరాన్ని ప్రోత్సహిస్తున్నది. కార్మికుల యొక్క బ్రతుకుతెరువు గురించి ఆలోచించడం లేదు. వాడు చచ్చిపోతే మీరు యిచ్చేది పది వేల రూపాయలు. వారి వృత్తికి రక్షణ లేదు. ఆ పది వేల రూపాయలు యీనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేదు. 25 వేల రూపాయలు యివ్వమని పోరాడిన ఉత్సాహంగా అంగీకరించే విధానం లేదు. కల్లులో కల్తీ చేసినప్పుడు చేసిన వాడి మీద నేరం వేయకుండా సొసైటీని రద్దు చేస్తున్నారు. ఎందుకంటే సొసైటీని రద్దు చేస్తే హక్రాజ్ పెట్టుకోవచ్చు, డబ్బు ఎక్కువ వస్తుంది. కార్మికుల బ్రతుకుతెరువు గురించిన ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. ఏ విధంగా అయినా హక్రాజ్ చేస్తే డబ్బు ఎక్కువ వస్తుందనే ఆలోచనతో పోతున్నారు. అది సమంజసం కాదు, న్యాయం కాదు. న్యాయానికి చాలా దూరంగా పోతున్నారు. దానికి ప్రత్యామ్నాయ ఫలితం చెల్లించవలసిన పరిస్థితి వస్తుంది. రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా కాపలసిన పద్ధతులను అన్వేషించి, దాదాపు 80 లక్షల కార్మికుల పొట్టను కొట్టకుండా ఒకే ఒక పద్ధతి వుంది, అది వేలం పాటలను రద్దుచేసి గీసుకునే వారికి తప్పకుండా అవకాశం కల్పించండి. మధ్యదళారీ విధానము లేకుండా చేసి పారిశ్రామికంగా వారి కొరకు పరిశ్రమలు అభివృద్ధి చేసే అవకాశం వుంది, కేరళకు వెళ్లి చూచి వచ్చాము, యిక్కడ ప్రవేశ పెడతామని చెప్పిన మంత్రిగారు వెళ్లిపోయారు. ఈ మంత్రిగారు అయినా దానిని పునరాలోచించి పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి కనీసం ఒక కార్పోరేషనును పెట్టవచ్చుగదా. తెలుగుదేశము ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో కార్పోరేషన్సును వేసింది. ఇంత డబ్బు ఇస్తున్న కల్లు గీత పారిశ్రామికులకు కార్పోరేషను లేదు. కార్పోరేషనును పెట్టి వది వర్సంటు డబ్బును కేటాయిస్తే, పరిశ్రమలు డెవలప్ చేయడానికి వీలుంటుంది. వారి చదువుకున్న బిడ్డలకు వుద్యోగాలు కల్పించి లక్షల సంపదను అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. వేల మందికి వుద్యోగాలు కల్పించే అవకాశం వుంది. ఎంతో ముడి సరుకు వుంది. దానిని వుపయోగించే ఆలోచన లేకుండా, ఏమైనా సరే డబ్బు కావాలనే కాంట్రాక్టరు మన స్తత్వముతో ప్రభుత్వం ఆలోచిస్తే, యిది ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎలా అవుతుంది?

అందుకని ఈ విధానాన్ని వెంటనే మానుకోండి. ఇకనైనా మానుకోకపోతే ప్రజలు మీనుండి దూరం అవుతారు. రేపు దానికి తగిన ప్రతిఫలం చెల్లించవలసి వస్తుంది.

ఇక రిహాబిలిటేషను గురించి ఒకటి రెండు మాటలు చెబుతాను. ఈనాడు వున్న నివాసం లేకుండా పోయే ప్రమాదం కనబడుతున్నది. మావద్ద ఖర్మాకాండిశీకులకు పునరావాసం కొరకు ఏర్పాటు చేసిన అంతర్గాం మిల్లు మూతపడిపోయింది. చాలా మంది నిరుద్యోగులై ఆకలి మంటలతో చనిపోయే పరిస్థితి వచ్చింది. ఎన్నో రాయబారాలు చేశాము, జిల్లా పరిషత్తు మీటింగ్సులో చెప్పాము. చెవిటి వాడి ముందు శంఖం వూదినట్లుగా వుంది తప్ప ఏమి పరిష్కారం లేదు. అది పరిష్కారం కావలసిన అవసరం వుంది. పోతే శ్రీరాంసాగర్ క్రింద అనేక భూములు మునిగిపోయినవారు వున్నారు. 1926 కాంటూరు లైను వరకు పెట్టి భూములు స్వాధీనము చేసుకొని, వారికి 1910 వరకు యిచ్చి, 10ని పునరుద్ధరించి పునరాలోచన చేయమంటున్నారు. 28 కాంటూర్ లైన్ వరకు తీసుకున్న భూములకు వస్తాయనే వుద్దేశముతో యితర గ్రామాలకు వెళ్లి బయానా యిచ్చి భూములు కొనుక్కోవడంవల్ల, యిక్కడున్న ఆస్తులు పోగొట్టుకొని, ఎక్కడ ఏమీలేని నిర్వాసులు అయిపోయే భయాందోళనలో వున్నారు. ఎన్నోసార్లు చెప్పాను. తప్పుచేసే వారు వున్నారు. వారిని పట్టుకొని శిక్షించండి. ఆ విషయంలో సరియగు విధానం అవలంభించండి, అభ్యంతరం లేదు. కానీ వాస్తవమైనవారికి పునరావాసం తప్పకుండా కల్పించాలి. అంతే కాకుండా, ఈ విషయంలో నష్టపడ్డవారి కుటుంబాలకు ఉద్యోగాలు యిస్తామని అన్నారు. అనేకమంది పైరవీకార్లకు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. డబ్బు ఖర్చుచేసిన వారికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి. అసలువారికి దొరకడంలేదు. ముంపు గ్రామాల విషయంలో ఈ అవకతవకలు చూస్తున్నాము. విశాఖ ఉక్కుప్లాంటు వల్ల అనేకమంది నష్టపడ్డారు. గవర్నమెంటు పట్టాలు అయినవారికి పట్టాల క్రింద యిచ్చిన డబ్బు తప్ప కోర్టు అదనపు డబ్బు యివ్వవలసిందిగా ఆదేశాలు యిచ్చినా యివ్వడంలేదు. పునరావాసం విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. సక్రమంగా సరిదిద్ది వీరిని కాపాడే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

-10 p.m

రెవిన్యూ పరిపాలన విషయంలో రెండు మాటలు చెప్పి ముగించదలచుకున్నాను. ఫలానా ఆఫీసరు లంచం తింటున్నాడని పై ఆఫీసర్‌కు చెప్పినా ఆ ఆఫీసర్‌మీద చర్య తీసుకునే పరిస్థితిలేదు. యం.ఆర్.ఓ. మీద ఆర్.డి.ఓ. కు చెప్పినా చర్య తీసుకునే పరిస్థితిలేదు. సిబ్బంది లేరు. సిబ్బందితో బాటుగా కావలసిన ఏ యితర ఏర్పాట్లుకూడా లేవు. ఇక్కడినుండి జి.ఓ.లు జారీ చేస్తున్నారు. గీత కార్మికుల విషయంలో 5 ఎకరాలకు పట్టా యివ్వవలసిందిగా జి.ఓ. జారీచేశారు. జి.ఓ. జారీ అయిన తరువాత అప్లికేషన్స్ పెట్టుకుంటే వాటిని విచారించి పట్టాలు, వేలాది రూపాయలు కాజేసి కూడా పట్టాలు

యివ్వడం లేదు. ఏ విధంగా యివన్నీ విఫలం అవుతున్నాయి అనేది ఆలోచించాలి. గీత కార్మికుల పట్టాల విషయంలోనే కాకుండా, శ్రీరంగాపూర్ కాల్వ క్రింద పోయిన భూముల విషయంలో కాల్వలు పూర్తి అయ్యేవరకు గవర్న్‌మెంట్ భూములకు పట్టా యివ్వకూడదనే నిషేధం వుంది. కాల్వలు అయిపోయాయి. ఖమ్మం, వరంగల్ జిల్లాలలో కాల్వలు పడ్డాయి. నిషేధపు ఉత్తర్వులను తీసివేయండని ప్రాధేయపడినా, ఆలోచించడం లేదు. ఇది పేదలకు సంబంధించిన కార్యక్రమం. ఈ విషయంలో ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. హరిజనులు, భూములులేని పేదవాళ్ళకి భూములను కొని ఇచ్చే ప్రోగ్రామ్, కేంద్ర ప్రభుత్వం డబ్బుతో భూమిని కొనాలి అనేది యున్. సి. ప్లాన్ క్రింద భూమిని చదును చేయడం, ఒక ప్రోగ్రాం ఇచ్చారు దాని విషయంలో మండల రెవిన్యూ ఆఫీసుకు పోయిన ఫైలు ఆరు మాసాలు, సంవత్సరం గడిచినా ఇవతలకు రాలేదు. మా జిల్లాలో, ముఖ్యంగా నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఒక్కరికి కూడా భూమి యిచ్చిన పాపాన పోలేదు. భూమిని ఇవ్వడంలో, భూస్వాములు వ్రాసి యిచ్చారు. రూ. 5000కే యిస్తామని వ్రాసి ఇచ్చారు. తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. డబ్బు వుంది. కానీ రెవిన్యూ ఆఫీసర్లు చేసే వ్యవహారాలవల్ల భూములు పేదవారికి దక్కే పరిస్థితి లేకుండా పోయింది. వీటిని అరికట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. పోరంబోకు, బంచరాయి భూములను సర్వే చేసి పేదలకు అప్పగించండంటే, ఏళ్లు గడుస్తున్నాయి. డబ్బు తింటున్నారు. సర్వే అయిపోయాక భూమిని అప్పగించిన పాపాన పోవడం లేదు. ఇటువంటి వాటిలో ప్రభుత్వం విఫలత చెందుతున్నది. వాటిని వెంటనే అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

భూసంస్కరణలను గురించి, నీటి తీరువాను గురించి శ్రీ విఠల్ రెడ్డి గారు మాట్లాడారు. కనుక ఆ సమస్యలలోనికి పోకుండా, ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా! 6 డిమాండ్లు వున్నాయి మన ముందు. మొత్తం మీద.....

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా! మా పార్టీ తరఫున ఒకరికి మాట్లాడటానికి టైము ఇవ్వండి. 5 నిమిషాలు మాత్రమే మాట్లాడతాను.

మిస్టర్ చైర్మన్ :—శ్రీరాములు గారూ, మీరు కూర్చోండి. తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ ఎ. భానుమతి :—అధ్యక్షా, రెవిన్యూ, ఎండోమెంట్స్, ఎక్సైజు మంత్రి వర్యులకు, రెండే నిమిషాలు తీసుకుని రెండే పాయింట్స్ చెప్పాలని అనుకుంటున్నాను. ముఖ్యంగా రెవిన్యూ, ఎండోమెంట్ భూములు విశాఖ పట్నంలో సింహాచలం దేవస్థానానికి సంబంధించి వేలాది ఎకరాల భూములను చాలా అక్రమంగా ఆక్రమించుకొన్న పరిస్థితులు వున్నాయి. కానీ ఈ మధ్య

కాలంలో ఎండోమెంట్స్ వారితో ఒక అగ్రిమెంటుకు వచ్చి, కొన్ని సొసైటీల వారు డబ్బు పే చేసినప్పటికీ వారికి రిజిస్ట్రేషన్ కాలేని పరిస్థితులు వున్నాయి. ఎందుపల్ల నంటే మన గవర్నమెంటు పరంగా ఇచ్చిన జీ. వో. అడ్డంకి వల్ల ఇన్నాళ్లూ వారికి రిజిస్ట్రేషన్ కాలేదు. ఏ డిపార్ట్‌మెంట్‌లోవున్న ఆఫీసర్లు, ఆ డిపార్ట్‌మెంట్ తమదే అనుకొని, రెండవ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు కూడా మాదే అనుకొని కంపార్ట్‌మెంటల్‌గా పనిచేయడం వల్ల చాలా హర్డిల్స్ వస్తున్నాయి. కనుక రెవిన్యూ, ఎండోమెంట్స్ మినిస్టర్స్ పూనుకొని, విశాఖ పట్టణానికి సంబంధించిన సింహాచల దేవస్థానం భూముల డిస్‌ప్యూట్‌ను సెటిల్ చేయనట్లయితే, అక్కడవున్న వేలాది కుటుంబాలు ఈనాడు ఇళ్ళు కట్టుకునే పరిస్థితి లేకుండా పోతుంది. ఎందుకు చెపుతున్నానంటే, ఏ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి అయినా ఇళ్లు కట్టుకోవడానికి కొంత లోన్ యిస్తారు. పోర్ట్ కానివ్వండి, హిందూస్తాన్ షిప్ యార్డు కానివ్వండి, అక్కడి ఎంప్లాయీస్ యూనియన్‌గా ఏర్పడి ఎండోమెంట్స్‌కు డబ్బు పే చేస్తారు, ఇప్పటికీ పోర్ట్ కానివ్వండి, హిందుస్తాన్ షిప్ యార్డు కానివ్వండి, సంబంధిత డిపార్ట్‌మెంట్ ద్వారా లోన్ తీసుకోలేని పరిస్థితి వుంది. ఇంతకుముందు రూ. 60 వేల లోన్‌తో ఇల్లు కట్టుకునే పరిస్థితి వుండేది. 10 సంవత్సరాల తరువాత, ఇప్పుడు ఆ డబ్బుతో ఇల్లు కట్టుకోలేని పరిస్థితి వుంది. ఇక్కడ వున్న ఎండోమెంట్స్ కమీషనర్ బాపిరాజుగారు, కలెక్టరుగారు ఒక అడుగు ముందుకువేసి, ఈ డిస్‌ప్యూట్‌ను సామరస్యంగా సెటిల్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఏదో ఒక రేటుకు కలిసికట్టుగా ఒక డేట్ పెట్టుకొని, ఎండోమెంట్స్‌లో నిర్ణయం ఏర్పడిన డేట్ లేదా ఒక కామన్ డేట్ ఫిక్స్ చేసుకొని వాళ్ళకు పే చేయడానికి పర్మిషన్ ఇద్దామనే కన్‌క్లూజన్‌కు వచ్చారు. అది ఆనందకరం. ఇప్పుడు గవర్నమెంట్ పరంగా, ఇళ్లు కట్టుకోవడానికి వారి వారి డిపార్ట్‌మెంట్స్ నుండి వచ్చే లోన్సుకు అవకాశం కల్పించాలంటే, రెవిన్యూ, ఎండోమెంట్స్ మినిస్టర్లు ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఉత్తర్వులను ఇవ్వవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను.

ఎక్సయిజ్ డిపార్టుమెంటులో వేలం పాటలు, అటువంటివి జరిగినప్పుడు ఈనాడు చిల్లర వర్తకులు కూడా కొన్ని షాప్స్ పాడుకున్నారు. పాడుకున్నప్పటికీ, ఇంతకు ముందు సిండికేట్ పెద్దలు ఎవరయితే వున్నారో వారు వేలం పాటలో కొన్నదానికంటే తక్కువ ధరకు తెచ్చి, చిల్లర వర్తకులు ఏ ఏరియాస్‌లో అయితే అమ్ముకుంటున్నారో, అంతకంటే తక్కువ ధరకు అమ్ముతున్న పరిస్థితుల్లో ఈ చిల్లర వర్తకులు అంత తక్కువ ధరలకు అమ్మలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. మీద్వారా ఎక్సైజు మంత్రిగారిని కోరేది ఏమంటే, అటువంటి వ్యవహారాల్లో ఎవరి ఏరియాకు వారు పరిమితం అయ్యే విధంగా పరిస్థితులు కల్పించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలను తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ యొక్క పద్దుల పైన వివరంగా అనేకమంది చెప్పడం జరిగింది. నేను మనవి చేస్తున్నాను, కమర్షియల్ ట్యాక్సెస్ విషయంలో ఏనుగును వదలిపెట్టి చీమను పట్టుకుంటోంది ఈ ప్రభుత్వం. కమర్షియల్ టాక్సెస్ విషయంలో చిన్న అగర్ బత్తీలవారి విషయంలో 3, 4 సంవత్సరాలుగా శ్రీ కళా వెంకట్రావు గారి దృష్టికి తీసుకు వచ్చాను. మాఫీ చేస్తామని అన్నారు. నాలుగైదు లక్షల రూపాయలకంటే వుండదు. వారిని పట్టుకొని రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో కట్టాలని అన్న సమస్య, ఈ విషయంలో ఇంతవరకు చేయకపోవడం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం చిన్నవారిని వేధించకుండా కోట్లాది రూపాయల టాక్సెస్ ఎగ్గొట్టే వారిని పట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా మీరు వారికి రిలీఫ్ ఇచ్చే ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. కృష్ణా, గుంటూరు జిల్లాలలోని అగర్ బత్తీ మాన్యుఫాక్చరర్స్‌కు ఈ మాత్రం రిలీఫ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

ఒకవైపు చేనేత రంగంలో ఆకలి చావులు, ఆత్మ హత్యలు జరుగుతున్న తరుణంలో, వున్న వారికే పని చెప్పలేని పరిస్థితుల్లో, నూలు ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మంగళగిరి ప్రాంతంలో మాస్టర్ వీవర్స్ క్రింద పది వేల మంది దాకా చేనేత కార్మికులు పని చేస్తున్నారు. వారి అసోసియేషన్ తరఫున బొంబాయికి వెళ్ళి రంగులు, కెమికల్స్ మొదలైనవి తలా రూ. 500 చొప్పున వేసుకొని తెచ్చి, మగ్గాలకు డిస్ట్రిబ్యూట్ చేసుకుంటారు. ఇది వ్యాపార సంస్థ కాదు. మంగళగిరి అసోసియేషన్ తరఫున డిస్ట్రిబ్యూట్ చేసుకుంటూ వుంటే, వారు వ్యాపారం చేస్తున్నారని చెప్పి లక్షలాది రూపాయలు టాక్స్ వేస్తే, మంగళగిరిలో మగ్గాలు మూతపడి, మాస్టర్ వీవర్స్ పని చూపలేకపోతున్నారు. దీని కొరకు నేను వ్రాసాను. అగర్ బత్తీల విషయంలోను, మంగళగిరి వీవర్స్ అసోసియేషన్ విషయంలోను, నేను వ్రాసాను. ఇంత చిన్నవారి మీద టాక్స్ వేయడం మంచి పద్ధతి కాదు. ఇది వ్యాపారం కాదు. అసోసియేషన్ తరఫున బొంబాయి నుండి కొనుక్కొని డిస్ట్రిబ్యూట్ చేసుకుంటున్నారని చెబితే, ఇంతవరకు చర్య తీసుకోకపోవడం శోచనీయం అని మనవి చేస్తున్నాను. వారు కోర్టుకి వెళ్ళి 3 సంవత్సరాలు అయింది. ప్రభుత్వానికి, సంబంధిత మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి విన్నవించడం జరిగింది. ఇప్పటికైనా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంగళగిరిలో మొన్ననే ప్రభుత్వం 3 వేల మందికి ఒక్కొకరికి రూ. 2 వేల చొప్పున ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. టాక్స్ మూలంగా మాస్టర్ వీవర్స్ మూతపడ్డారు. దీన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఎండోమెంట్స్ విషయంలో, గోపనపల్లి అనే గొల్ల వారి గ్రామంలో చిన్న టెంపుల్ స్టార్ట్ చేయడానికి ఒక కమిటీని వేయండని అన్నారు. ఒక అసిస్టెంటు కమీషనర్, గొల్ల వారి ఒక ఆడ, మగ వ్యక్తులు రికమెండ్

చేసినప్పటికీ,మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంతవరకు అనుమతి రాలేదు మంత్రి సత్యనారాయణ గారిని కలిస్తే, గండిపేటకు లిస్టు పంపాలి అని అన్నారు. కొత్త దేవాలయం విషయంలో మంత్రిగారు ఆ విధంగా అనడం సబబు కాదు. అది పద్ధతి కాదు అని మనవి చేస్తున్నాను.

పునరావాసం విషయంలో ఏ విధంగా చేస్తున్నారు అనేది మనమందరం చూస్తున్నాము. ఉన్న వాడికి ఆవాసం కలిగించే పరిస్థితి అయినా ప్రభుత్వం చూడాలి. ఈనాడు కుంటల క్రింద వున్న భూములు దున్నుకోవడానికి హరిజనులకు ఏక్ సాలీ పట్టా ఇచ్చే పరిస్థితి, గతంలో వున్న దాన్ని తిరిగి ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను. కుంటలు ఎబాన్‌డన్ అయినాయి. 30 సంవత్సరాలుగా ఇళ్లు వేసుకుని వుంటున్న హరిజనులకు పట్టాలు ఇవ్వవలసిందిగా కలెక్టర్, ముఖ్య మంత్రికి రికమెండ్ చేసినా, పట్టాలు యివ్వడం లేదు. కలెక్టర్ పరీక్ష చేసి పంపిన వాటికి అయినా ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. కుంటలు
1-20 p.m. ఎబండన్ అయ్యాయి - అక్కడ ఉన్న హరిజనులకు పట్టాలు ఇవ్వాలంటే - కలెక్టర్ పంపించినా ఇవ్వడం లేదు. కలెక్టర్స్ చూసి, ఎగ్జామిన్ చేసిన వాటికైనా ఇవ్వాలి. ఎబండెన్ చేసిన కుంటల శిఖంలో సేద్యం చేసుకుంటున్న వారికి ఇరవై, ముప్పై ఏళ్ల నుంచి అతీగతీ లేదు - వాటికి పట్టాలు ఇవ్వాలి. ఈరాష్ట్ర ప్రభుత్వం ఎక్సైయిజ్ క్రింద 620 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేసారు. పెద్ద పెద్ద వారిని తీసేసి, చిన్న వారికి ఇవ్వడం సంతోషకరమైన విషయం . ఇవాళ రిటర్న్స్ రాకపోవడంవల్ల రీ ఆక్షన్ పెడుతున్నారు. మీ అధికారులు డీలర్స్‌తో కుమ్మక్కు అవుతున్నారు. ఉదాహరణకు వరంగలులో 40 షాపులు అవిధంగా రీ ఆక్షన్ చేయడం జరిగింది. క్రిందటి సంవత్సరం నుంచి రీ ఆక్షన్ చేసి, వారితో కొల్యూడయి ఒక్కొక్క షాపుకు ఇరవై వేల రూపాయలు తీసుకోవడం జరుగుతున్నది. దీనివల్ల ప్రభుత్వానికి రెండు కోట్ల రూపాయిలు నష్టం వచ్చింది. తాటిచెట్టు ఎక్కే గీత పారిశ్రామికుల కష్టాలు గమనించాలి. గీత కార్మికులు వారు బ్రతుకుతూ ప్రభుత్వానికి 40 కోట్ల రూపాయిలు పన్ను చెల్లిస్తున్నారు. 7,750 సొసైటీలు ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో ఒక మీటింగ్ పెట్టి - చేనేత వారికి ఆప్కో పెట్టినట్లు ఫిషర్‌మెన్‌కు పెట్టినట్లు ఈ 7750 గీత కార్మికుల సహకార సంఘాలకు, ఒక అపెక్స్ బాడి పెట్టి, దానికి ఒక బోర్డు పెట్టి అభివృద్ధి చేయాలి. ఇది చాలా జినైన్ డిమాండు. చనిపోయిన వారికి 25 వేల రూపాయిలు, కాళ్లు చేతులు పోయిన వారికి 12వేల రూపాయిలు ఇవ్వాలి. చెట్టు పన్ను వేస్తున్నారు, యజమాని పన్ను వేస్తున్నారు - అడ్డ పన్ను వేస్తున్నారు - గీత కార్మికులను అవిధంగా అన్ని రకాల పన్నులు వేసి హింసిస్తున్నారు. ఒకే పన్ను వేయాలి. పన్ను తగ్గించండి - 10 రూపాయిల నుంచి 15 రూపాయలకు పెంచిన పన్నును తగ్గించి గీత కార్మికులను ఆదుకోవాలి. 28 శాతం అడ్డ పన్ను పెంచారు - అది కూడా తగ్గించాలి.

శ్రీ ఎమ్. బాలకృష్ణారావు (గన్నవరం): — అధ్యక్షా, నేను ఈ డిమాండ్సును బలపరుస్తూ ప్రస్తుతం జరుగుతున్నటువంటి పరిపాలనలో కలుగుతున్న ఇబ్బందులు కొన్ని సాధక బాధకాలు మీ దృష్టికి తీసుకురావలచుకున్నాను. ముఖ్యంగా రెవిన్యూ కలక్షన్ విషయంలో-గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసిన తరువాత-విలేజి అసిస్టెంట్స్‌ను మూడు నాలుగు గ్రామాలకు కలిపి ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఏ గ్రామంలో ఉంటారో, హెడ్‌క్వార్టర్స్ ఎక్కడో తెలియదు. ఏసర్టిఫికేటు కావాల్సి వెళ్లినా వారు ఎక్కడా కనిపించరు. ప్రతి సంవత్సరం రెవెన్యూ కలెక్షన్ ద్వారా సుమారు 50 కోట్ల రూపాయలు వస్తున్నది. గ్రామాలలో ఉన్న గ్రామ నౌకర్లు ఏమి పని చేస్తున్నారో తెలియదు. వీరందర్నీ కూర్చోపెట్టి జీతాలు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. గ్రామాలలో ఏ రెవిన్యూ ఇన్‌స్పెక్టరో, రెవిన్యూ ఆఫీసరో వచ్చినప్పుడు ఆరోజు శిస్తులు వసూలు చేయడం తప్ప - ఈగ్రామ నౌకర్లు మీరు ఇంత శిస్తు కట్టాలని ఉత్తర్వులు అందచెయ్యరు. ఈ రెవిన్యూ శిస్తు అనేది ఎప్పటి నుంచో బ్రిటిష్ వారు పెట్టిన పద్ధతి కొనసాగుతూవే ఉంది. పాస్ బుక్స్ కొంతవరకు ఇచ్చాము. అందులో సమగ్రంగా వివరాలు పొందుపర్చ లేదు - ఇప్పటివరకు. ఎలక్ట్రిసిటీ బిల్స్, ఇంటిపన్ను డిమాండ్సు, పంచాయతీ పన్నులు వేటికి గాని ఎంత కట్టాలి అనే డిమాండు నోటీసులు సర్వ్ చేయడం జరుగుతున్నది. శిస్తు కట్టాల్సిన రైతుకు ఏతరం క్రింద ఎంత కట్టాలి, ఏ ఫసలిలో ఎంత కట్టాలి డిమాండు నోటీసులు ఈ రోజు వరకు ఇవ్వలేదు. రైతులు తమ భూముల వద్ద సరిహద్దులు కొలిచి నిర్ధారణ చేసే నిమిత్తం సర్వే చార్జెస్ కడుతున్నారు - సంత్సరానికి కూడా సర్వేయర్ వచ్చి కొలతలు చేయడం లేదు. పోరంబోకుల విషయంలో పంచాయతీలకు రెవిన్యూ శాఖకు డ్యూయల్ పాలసీ ఉంది. గ్రామాలలో రెవిన్యూ వారికి కొన్ని కమ్యూనల్ పోరంబోకులు ఉన్నాయి. ఎసెన్షల్ వేస్ట్ ల్యాండ్స్, అన్ ఎసెన్షల్ వేస్ట్ ల్యాండ్స్, కమ్యూనిటీ పోరంబోకులు, డ్రయినేజి పోరంబోకులు రైతాంగానికి సామూహికంగా ఉపయోగపడేవి ఉన్నాయి. డ్రయినేజి పోరంబోకులు అధిక వర్షాలు వచ్చినప్పుడు, వాటిని కూడా ఆక్రమించుకొనడం, వారికి తాత్కాలికమైన లీజ్ పట్టాలు ఇవ్వడం జరుగుతున్నది. ఒక ఎక్స్ మిలటరీ అతనికి ఎకరం 30 సెంట్లు 1982లో గవర్నర్ వచ్చినప్పుడు సామూహికంగా పట్టాలు ఇచ్చిన సందర్భంలో ఒక ఆసామి - సీలింగ్‌లో పోయిన సర్‌ప్లస్ ల్యాండ్ ఇస్తే - లబ్ధిదారుకు స్వాధీనపర్చుటకు ఆసామికి - నోటిను ఇస్తే కోర్టుకు వెళ్లడం జరిగింది. అతన్ని లబ్ధిదారును స్కేప్‌గోటును చేసి ప్రాసిక్యూట్‌చేసారు. రెవిన్యూ అధికారుల లోపాలు ఇలా జరుగుతున్నాయి. ఎండోమెంటు ల్యాండ్స్‌కు పట్టాలు ఇవ్వడానికి అంగీకరించి, చల్లా కొండయ్య కమీషన్ రిపోర్టు వచ్చాక ఇవ్వడానికి వీలులేదంటే లబ్ధిదారులు నివ్వెరపోతున్నారు.

మండల్స్ ఫార్మేషన్ తరువాత మండల్ కాంప్లెక్సెస్ కట్టడం జరగడం లేదు. ప్రతి సంవత్సరం మండలాలకు కొంత డబ్బు కేటయించినా వాటిని ఎగ్జాస్ట్ చేసే పరిస్థితి కూడా లేదు. ఎబండన్డ్ టెంక్స్ విషయంలో జి.ఓ. ఇచ్చారు - ఎక్కడా స్థలం దొరకని చోట టెంక్ బెడ్స్ వినియోగించుకునే విషయంలో బాపులపాడు మండలంలో మండల్ కాంప్లెక్స్ కట్టడం జరుగుతున్నది. అక్కడ ఉన్న వ్యవసాయాభ్యుదయ సంఘం వారు 150 కుటుంబాలు ఉంటే వారందర్ని వెకేట్ చేయించడం జరిగింది. మండల్ కాంప్లెక్స్ కడుతున్నారు, ఎబండెన్డ్ టెంక్ బెడ్ లీజుకు ఇవ్వడానికి వీలులేదని జి. ఓ. ఇచ్చారు. కాని మండల్ కాంప్లెక్స్ తయారు అయ్యాక వారిని తొలగిస్తామని చెప్పి ముందే లబ్ధిదారులను తొలగిస్తే వారు ఏమి చేస్తారు - దీని పై సత్వరం ఏక్షను తీసుకోవాలని కోరుతున్నాను. వారికి వెంటనే వేరొక చోట యిండ్ల స్థలాలు
1-30 p.m. యివ్వాలి. ఎక్సైజ్ ఉంది. ఇది వరలో దీని విషయములో కామందులు అందరూ కలిసి సిండికేట్‌లాగ ఫారము అయి పాట పాడేవారు. కమర్షియల్ టాక్సెస్, ఎక్సైజ్ మన రాష్ట్రానికి ఎక్కువగా ఆదాయం వచ్చే రిసోర్సెస్. ఇప్పుడు బైఫర్‌కేట్ చేసి విలేజ్ ను ఒక యూనిట్‌గా చేసి వేలము వేస్తున్నందులకు చాలా సంతోషంగా ఉంది. ఇది చాలా సంతోషించ దగ్గ విషయం. హనుమాన్ జంక్షనులో శ్రీ హనుమత్ కాలావరప్రసాద్ కెమికల్ ఫ్యాక్టరీ ఉంది. ఆ చుట్టుప్రక్కల గ్రామాలు ఆ ఫ్యాక్టరీ నుండి వచ్చు దుర్గంధము భరించలేని స్థితిలో వున్నారు. నెలకు 700 మెట్రిక్ టన్నులు తయారు అవుతుంది. అక్కడ ఇల్లీగల్‌గా డిస్టిలేషను 10 వేల లీటర్ల వరకూ బయటకు పోతున్నది. అక్కడ 20 వేల లీటర్లు వరకు ఎన్యుమరేట్ అయ్యే పరిస్థితి ఉంది. 20 వేల వరకు బయటకు పోతున్నది. ఇల్లీగల్ డిస్టిబ్యూషను వలన గవర్నమెంటుకు రావలసినది రాకుండా పోతున్నది. కాబట్టి ఎక్సైజ్ డిపార్టుమెంటు గవర్నమెంటుకు రావలసినది సరిగా రాబట్టడానికి చర్యలు తీసుకొని దాని కలుషం నివారించాలని కోరుతున్నాను. సభాధ్యక్షులు ఈ అవకాశం యిచ్చినందులకు వారికి నా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Chairman :—Discussion will continue on Demands in the evening after the Bills. Now, the House is adjourned to meet again at 4. 30 p. m today.

(The House then adjourned at 1. 32 p. m. to meet again at 4. 30 p. m.)

1. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) జిల్లా మండలుల (సవరణ) బిల్లు. (1989 సం॥పు 1 నెం. ఎల్. ఎ. బిల్లు).

సభ తిరిగి సాయంత్రం 4-30 గం. లకు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

ప్రభుత్వ బిల్లులు

(1) 1989 సం. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) జిల్లా మండలుల (సవరణ) బిల్లు.

(1989 సం. పు 1 నెం. ఎల్. ఎ. బిల్లు)

Sri P. Chandrasekhar :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) District Boards (Amendment) Bill, 1989 be t. ken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా! ఈ తెలంగాణా ఏరియా డెవలప్ మెంటు బోర్డును ఆర్డినెన్సును చట్టముగా తీసుకురావడం కోసం ఈ బిల్లు ప్రవేశ పెట్టడం, తెలంగాణా ఏరియాలో ఇదివరకు భూమి శిస్తుతో ఇది ఉన్నది. దాని పైన హైకోర్టుకి వెడితే ఆంధ్ర ఏరియాలో అయితే వసూలు చేసుకోడానికి అస్కారం ఉంది, కనుక ఒకవేళ ప్రభుత్వం ఈ చట్టాన్ని సవరించుకోవడం జరిగితే హై కోర్టుకి అభ్యంతరం లేదని చెప్పడం వల్ల ఈ రాయల్టీ సినరేజి ఫీజు ప్రభుత్వం నిర్ణయించి ఆర్డినెన్సు ఇవ్వడం జరిగింది. దానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. దీనివల్ల వ్యవసాయదారులకు ఎలాంటి ఇబ్బంది జరగదు. ఎవరైతే మినరల్సు తీసే దానికి కౌలు తీసుకుంటారో అటువంటి వారిపైన తీసుకోవడం జరుగుతుంది గాని వ్యవసాయదారులకుగాని కార్మికులకుగాని నష్టము ఏమీ జరగదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— అధ్యక్షా! ఈ బిల్లు ప్రస్తుతం రాష్ట్ర గవర్నరు ఆర్డినెన్సు జారీ చేసిన తరువాత ఆర్డినెన్సును ఎనాక్టు మెంటుగా మార్చడానికి ఉద్దేశించి ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతకు పూర్వం తెలంగాణా ఏరియాలో ఆచరణలో ఉండిన రూలు ఏక్టు, ఆంధ్ర ప్రాంతానికి వర్తిస్తున్నటువంటి ఏక్టుకి వరస్పర సమన్వయం లేని కారణం చేత రాయల్టీ సినరేజి బిల్లుతో మైన్ లీజుకితీసుకున్న మైన్ ఓనర్సు దగ్గరకూడ కలెక్టు చేస్తున్నటువంటి లోకల్ సెస్సు మీద అభ్యంతరం లేవతీయబడి హైకోర్టులో చివరికి, ఇన్‌కన్‌సిస్టెన్సీని హై కోర్టు పాయింటౌట్ చేసినప్పుడు గాని రాష్ట్ర ప్రభుత్వానికి బోధపడలేదు. అంటే ఈ బిల్లు ప్రవేశ పెట్టడానికి ముందు ఈ రాష్ట్రంలో ఉన్న వరస్పర విరుద్ధమైన లీగల్ ప్రొవిజన్సు క్రమబద్ధం చేసుకోడానికి ఆదేశాలు ఇచ్చిన తరువాత గాని మనం మూవ్

1. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) జిల్లా మండలాల (సవరణ) బిల్లు (1989 సం॥పు 1 నెం. ఎల్. ఎ. బిల్లు).

కాపడంలేదు. అయితే ఇన్ని సంవత్సరాలుగా ఈ ఇన్‌కన్‌సిస్టెన్సీస్ ఎందుకు ప్రివేల్ అయింది, ఈ లీగల్ ఇన్‌కన్‌సిస్టెన్సీస్ మూలంగా మనం ఇంతకు పూర్వం కలెక్టు చేసిన సెస్సు ఈ రాయల్టీ సినరేజు మీద కలెక్టు చేసినటువంటి సెస్సు అంతా కూడ చట్ట విరుద్ధమని తేలిపోయినప్పుడు ఇరకాటంలో పడవలసి వచ్చింది. ఇప్పుడు ఈ పరిస్థితిని అధిగమించడానికి ఈ బిల్లు ద్వారా చట్ట బద్ధము చేసుకుంటున్నాము. దీంట్లో లీగల్ కాంప్లికేషన్సు ఉండి చర్చ నీయాంశాలు దీంట్లో ఉన్నాయని నేను అనుకోవడం లేదు. అయితే మనం ఇంత పెద్ద యంత్రాంగం ఉండి మనకు లీగల్ ఎక్సపర్టయిజు ఉన్నటువంటి ఆఫీసర్సు కూడ మనకు అందుబాటులో ఉండి సక్రమంగా మన ప్రభుత్వానికి గైడెన్సు ఇవ్వని కారణం చేత మన ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఎవరైనా కోర్టుకి వెళ్ళి ఛాలంజి చేసేది ఇది ఒక ప్రహసనంగా మారుతున్నాయి. ఇలాంటి పొరబాట్లు, తప్పిదాలు మన రాష్ట్రానికి జరగడం పుంచి సాంప్రదాయం కాదు. ఇది రైతుల మీద గాని ఇతర సెక్షన్సు ఆఫ్ సొసైటి మీద గాని పెద్దగా మనం బర్డెన్ వేయడం లేదు. లీజు హోల్డర్సు దగ్గర సర్వసాధారణంగా మనం రాయల్టీ అండ్ సినరేజి కలెక్టు చేస్తూనే ఉన్నాము. దానిలో కొంత భాగం లోకల్ బాడీస్ యొక్క ఆర్థిక స్థోమత పెంచడానికి మనం సహాయం చేయడంలో తప్పు లేదు. నేను ఈ బిల్లును మర్డిస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :—సభ్యులందరూ ఈ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) District Boards (Amendment) bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 4

Mr. Deputy Speaker :—There are no amendments to Clauses 2 to 4. Schedule, Clause 1, Enacting Formula and Long Title.

Now, the question is :

"That Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting formula and Long Title were added to the Bill.

Sri P. Chandrasekhar :—Sir, I beg to move :

2 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (1989 సం॥పు 2 నెం. ఎల్.ఎ.బిల్లు)

"That the Andhra Pradesh (Telangana Area) District Boards (Amendment) Bill, 1989 be passed."

Mr. Deputy Speaker :— Motion moved.

Now the question is:

"That the Andhra Pradesh (Telangana Area) District Boards (Amendment) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1989 సం. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం. పు 2 నెం. ఎల్. ఎ. బిల్లు)

Sri G. Surya Rao :—Sir I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1989 be taken into consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ జి. సూర్యారావు :—అధ్యక్షా! గౌరవ ప్రతిపక్ష సభ్యులు, మిత్రపక్ష సభ్యులు, తమరు నా పట్ల కనపరచిన ఆప్యాయతకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలుపుకుంటున్నాను. ఈనాడు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాలైన వృత్తులను చేపట్టినవారు వున్నారు. గ్రామ స్థాయిలో వారు ఏ రకమైన జీవనభృతిని కొనసాగిస్తున్నారు? ఏ రకమైన యిబ్బందుల్లో వున్నారు? ప్రభుత్వపరంగా ఏ విధంగా ఆదుకోవాలి అనే విషయం మీద ప్రభుత్వం, ప్రభుత్వంలోని గౌరవసభ్యులు అందరూ యిచ్చిన సూచనల మేరకు అనేక రకాలైన విధానాలను తీసుకురావడమే కాకుండా గ్రామీణ వాతావరణంలో వున్నటువంటి చేనేత సహకార సంఘాల పనితీరు పట్ల కూడా ఆలోచించి, వారి జీవన భృతి కోసం ప్రభుత్వం ఏ రకమైన కార్యక్రమాలను చేపట్టాలి, వాటిని ఏ రకంగా అందరికీ అందుబాటులో వుండే విధంగా చూడాలి? మధ్య దళారీలు కానివ్వండి, యిటువంటి వారు ఏ విధంగా అరికట్టాలి అని ఆలోచించడం జరిగింది. గ్రామీణ ప్రజలు గౌరవప్రదమైన జీవితం గడపడానికి అవసరమైన వసతులు వారికి కలిగేటట్లు చూడడానికి, గ్రామ స్థాయిలో కొందరు మధ్య దళారీల ప్రమేయం వుంది అనే ఆలోచనతో, చాలామంది సభ్యులు, ప్రజానీకం, ముఖ్యంగా చేనేత కార్మికులకు యిచ్చిన రిప్రజెంటేషన్స్‌ను దృష్టిలో పెట్టుకొని మేము ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఇందులో ముఖ్యంగా చేనేత పనిపై ఆధారపడి వుంటున్న కుటుంబములోని ప్రతి సభ్యునికి కుటుంబంలో ఎంతమంది అయితే ఈ వృత్తి మీద ఆధారపడి వుంటారో, వారియొక్క ఆలోచనతో వారు యిచ్చిన ఆప్షన్ మేరకు ఒకే సభ్యుని, సభ్యునిగా తీసుకొని ఆ రకంగా గ్రామ సొసైటీలో

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం॥పు 2 నెం॥ ఎల్.ఎ.బిల్లు)

వున్న చేనేత కార్మికుల యొక్క సొసైటీలను ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. చేనేత సహకార సంఘాల పనితీరు సంతృప్తికరంగా లేదని, చేనేత సభ్యులకు ఈ సంఘాల ద్వారా అందవలసిన మేరకు వనతులు కలుగడం లేదని గుర్తించడం జరిగింది. నేత నేయని వారు, నేత వని మీద ఆధారపడని వారు, సభ్యులై మేనేజ్‌మెంట్‌ను కైవసం చేసుకొని ఆధిపత్యం చెలాయిస్తున్నారని, ఎక్కువ సంఘాలు కుటుంబ సంస్థలుగా నడుపబడుతున్నాయని తరచు ఫిర్యాదులు రావడం జరిగింది. అదే విధంగా వ్యాపార విస్తరణ ప్రాంతాలలో లేని వారు, మగ్గాలు లేని వారు, సభ్యులు కావడానికి అనర్హులు అయిన వారు ఈ సంఘాలలో కొనసాగడం వీటి పని తీరులో లోపాలకు కారణమని గుర్తించడం జరిగింది. చేనేత సహకార సంఘాల సభ్యుల ద్వారా వస్త్రోత్పత్తి కార్యక్రమాలు చేస్తూ, వారికి ఉపాధి అవకాశాలను కల్పించవలసి వున్నది. కాని ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఉత్పత్తులను సంఘ సభ్యుల ద్వారా చేస్తున్నట్లు కొన్ని సంఘాలు డొంక లెక్కలు వ్రాస్తూ, చాలా అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడం, వాటిని గమనించడం జరిగింది. ఈలాంటి అవకతవకలకు పాల్పడిన వ్యక్తులను శిక్షించడానికి తగిన నిబంధనలు సహకార చట్టంలో లేని విషయం కూడ గమనించడం జరిగింది. సహకార సంఘాల చట్టంలోని ఇటువంటి లోపాలను పరిదిద్దడానికి తీసుకోవలసిన చర్యలను గుర్తించి, అందులో భాగంగా సహకార సంఘాల చట్టానికి సవరణ చేయాలని డిసెంబర్ 1987 లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. పై నిర్ణయాన్ని అమలుపరచుటకు 1964, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టాన్ని సవరించడం జరిగింది. చేనేత సహకార సంఘాల సభ్యత్వానికి నియమ నిబంధనలను పొందుపరుస్తూ, ఒకే కుటుంబం నుండి ఒకే వ్యక్తిని సంఘంలో సభ్యునిగా చేర్చుటకు మరియు కొనసాగుటకు .....

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా! వారు చదువుతున్నారు. దయచేసి చదవకండి. మీకు ఎంత అర్థం అవుతే అంతే చెప్పండి. ఆ విధంగా నోట్సు చదవవద్దు. శాలియంట్ ఫీచర్స్ చెబితే సరిపోతుంది.

శ్రీ జి. సూర్యారావు :—అధ్యక్షా! ఈ విధంగా ఆనాడు వున్నటువంటి లోపభూయిష్టమైన చట్టానికి కొన్ని సవరణలు చేసి, సంఘాలను పటిష్టం చేసి తద్వారా, సంఘాలు ఏ విధంగా పటిష్టంగా వుంటే తద్వారా ఆ పృత్తి వారు లాభం పొందగలరు అనే ఆలోచనతో, ప్రభుత్వపరంగా ఈ చట్టం తీసుకు రావడం జరిగింది. దయచేసి సభ్యులందరూ ఈ బిల్లును బలపరచాలని, ఆమోదించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

2: 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
(1989 సం॥పు 2 నెం. ఎల్.ఎ.బిల్లు)

శ్రీ ఎ. [illegible]రావు :—అధ్యక్షా! కో ఆపరేటివ్ మినిష్టర్ గారు అయితే చాలా క్లీన్‌గా వున్నారు,కాని కో ఆపరేటివ్ సొసైటీస్ మాత్రం చాలా డర్టీగా తయారు అయినాయి. గవర్న్‌మెంట్ అవసరం వున్నదానికి, అవసరం లేని దానికి ఆర్డినెన్స్ తీసుకురావడం అనేది అతి సాధారణం అయిపోయింది. ఈ ప్రొవిజన్‌ను మిస్‌యూజ్ చేస్తూన్నారని లోగడ యిచ్చట చర్చ జరిగినప్పుడు అత్యంత ప్రధానమైన ప్రాముఖ్యత గల విషయానికి తప్ప, ఆర్డినెన్స్ తీసుకు రాము అని ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఎస్యూరెన్సు యిచ్చారు. ఆ సంవత్సరం 9 ఆర్డినెన్సులను తీసుకురావడం జరిగిందని విమర్శించగా, ముఖ్యమంత్రిగారు ఆ విధంగా ఎస్యూరెన్సు యిచ్చారు. ఇది 1988 సంవత్సరంలో 14 వ ఆర్డినెన్స్ అధ్యక్షా. ఇచ్చిన ఎస్యూరెన్సు పోయింది, దాని ప్రాముఖ్యత పోయింది. రాజ్యాంగంలో దానికి నిర్ణయించిన ఉద్దేశాలు పోయాయి. ఆర్డినెన్స్ అంటే జీవోల మాదిరిగా తీసుకు వస్తున్నారు. ఈ విధంగా రేర్‌గా స్పేరింగ్‌గా వాడవలసిన ప్రొవిజన్‌ను అతి సులభంగా, సాధారణంగా వాడేసి వాటి విలువను పోగొట్టకూడదని మనవి చేస్తున్నాను. ఏమంత ప్రాణం మీదకు వచ్చిందని, ప్రళయం ముంచుకు వచ్చిందని, ఈ సింపుల్ ప్రొవిజన్ కోసం ఆర్డినెన్స్ జారీ చేయవలసి వచ్చింది? అంత మాత్రం గమనించి క్రిందటి సెషన్‌లోనే పెట్టకపోయారా? ఆ మాత్రం ముందు చూపు లేకుండా నిదానంగా, లోతుగా ఆలోచించకుండా ఎప్పటికి ఏది తోస్తే దాన్ని పెట్టి వేయడం, విపరీతమైన సవరణలే కాకుండా ఆర్డినెన్స్‌లు కూడ తీసుకురావడం మంచిది కాదు అని నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రొవిజన్స్‌కు సంబంధించి ఫ్యామిలీకి ఒక మెంబర్ వుండాలనేది కాంపిక్లేటెడ్‌గా వున్నది. గతంలోనే దీన్ని అపోజ్ చేయడం జరిగింది. ఎందుచేతనంటే ఫ్యామిలీ డెఫినిషన్స్ విషయంలో చాలా కాంప్లికేషన్స్ వున్నాయి. జాయింట్ ఫ్యామిలీ అంటే ఏమిటి? డివైడెడ్ ఫ్యామిలీ అంటే ఏమిటి? అసలు ఆస్థి లేకుండా చేతి వృత్తులతో బ్రతికేవారికి, జాయింట్, డివైడెడ్ ఫ్యామిలీ ఏమిటి? ఇంటర్ పెర్సనల్ రిలేషన్స్ యివ్వడంలో గల్లంతు వస్తుంది అధ్యక్షా. ఏదో కాస్త అందరూ వృత్తి చేసుకు బ్రతుకుతూ వుంటే, ఫ్యామిలీకి ఒక మెంబర్ అని పెడితే చాలా మందిని ఆపర్‌ట్యూనిటీ నుండి డిప్రైవ్ చేసినట్లు అవుతుంది. గవర్న్‌మెంట్‌కు యింత త్వరగా ఈ ఐడియాస్ ఎట్లా వస్తాయో, మరలా ఈఐడియాస్ తప్పు అంత త్వరగా ఎట్లా గమనిస్తారో వాకు అర్థం కాదు. గత సంవత్సరం కో ఆపరేటివ్ ఎలక్షన్స్ పెట్టినప్పుడు దారిన పోయే బిచ్చగాళ్ళు కూడా రూ. 10 కట్టి కో ఆపరేటివ్ సొసైటీలలో మెంబర్స్‌గా చేరవచ్చును అని అన్నారు. ఆ ఊరిలో మకాం వేసిన బిచ్చగాళ్ళు, ఎలక్షన్స్‌లో డబ్బు వస్తుందని రెండు, మూడు ఊళ్లల్లో కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలలో మెంబర్స్‌గా చేరారు. ఇప్పుడు యాక్చువల్‌గా వృత్తి చేసుకునేవారు, గ్రామాలలో నివసించే వారు అందరూ చేరడానికి వీలు లేదట. ఫ్యామిలీకి ఒకరే చేరాలట. దానికి

1. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం॥ష 2 సెం.ఎల్.ఎ.బిల్లు)

సెక్యూర్సిటీ వచ్చింది. అతివృష్టి, అనావృష్టి మాదిరిగా అక్కడ అందరు చేరవచ్చును అని ఒక వరస, ఇక్కడ వృత్తి చేసేవారు కూడా చేరకూడదు అని మరో వరస పెడతారు. దీనివల్ల ప్రయోజనం, అర్థం కనబడడం లేదు యాక్చువల్‌గా వృత్తిలో యిన్‌వాల్వ్ అయినవారు, మేంబర్స్ అయినవారు కాంట్రిక్చువల్ అప్లికేషన్‌కు ఎలిజిబిలిటీ వున్న 18 సంవత్సరాలు దాటిన వారందరికీ కూడా ఇందులో మెంబర్‌షిప్ యిస్తే తప్ప ఏమిటో అర్థం కాదు. ఇది ఎక్స్‌ట్రా ఎందుకు పెట్టారు? గవర్నమెంట్ యిచ్చే అంతోటి లాభాలు వృధా అవుతాయనా? చేరిన వాడికి ఒరిగి వచ్చింది ఏముంది? చేరని వారికి ఒరిగిపోయింది ఏముంది? అనవసరంగా పేదవారిని డిప్రైవ్ చేయడం తప్ప ఒరిగేది ఏముంది? పైగా దీన్ని ఇతర వెరైటీస్ ఆఫ్ సొసైటీస్‌కు కూడా పెట్టబోతున్నారట. దీనివల్ల అనవసరమైన చిక్కులు తేవడం తప్ప కో ఆపరేటివ్ మూమెంట్‌కు, ఇప్పుడున్న అవకతవకలను సరి చేయడానికి గాని, మెంబర్స్‌కు ఉపయోగం కలగడానికి గాని, మూమెంట్‌కు ఉపయోగం కలగడానికి గాని ఇది మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఫ్యామిలీకి ఒక మెంబర్ అనేది మంచిది కాదు. దాన్ని మరలా సరిస్తూ తెచ్చిన ఎమెండ్‌మెంట్‌ను వదులుకొని, ఫ్యామిలీకి ఒక మెంబర్ అనేది వదులుకుంటే మంచిదని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య !—అధ్యక్షా! తీవ్రమైన పరిస్థితి లేనప్పుడు ఆర్డినెన్సులు తేకూడదని గతంలో మేము చెప్పాము, అందుకు ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకొన్నారు. ఆర్డినెన్సులు తేవడం, తరువాత అసెంబ్లీలో ఇలాంటి బిల్లులు తెచ్చి అసెంబ్లీలో మామూలు పెట్టి మేము ఒప్పుకొన్నా, ఒప్పుకోకపోయినా మీకు మెజారిటీ ఉంది కాబట్టి పాస్ చేసుకోవడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ఏదో కొంతమంది బోగస్ సభ్యులను చేర్పించి అన్యాయం చేస్తున్నారనే భావం ఉంటే ఉండవచ్చు. కాని ఈ రకంగా ముగ్గురు, నలుగురు వున్న కుటుంబంలో వారంతా మేంబర్లు అయినప్పటికి ఒక్కరికే సంఘంలో సభ్యత్వం కల్పించడం పరిమాదకర పరిస్థితులకు దారి తీస్తుంది, కార్మికులకు నష్టం కల్పిస్తుంది. అంతేకాకుండా ఈ వృత్తిపై ఆధార పడిన వారు చాలా మంది మగ్గాలు లేనివారు కూడా ఉన్నారు. సభా సంఘంలో నేను సభ్యుడిగా వుండి మా జిల్లాలోని సిరిసిల్ల ప్రాంతానికి ఆ సంఘం వెళ్ళి పరిస్థితిని చూడడం జరిగింది. కార్మికులకు మగ్గాలు లేక కిరాయ మగ్గాలు తీసుకొని గుడ్డలు నేస్తున్నారు. వారికి జరిగే అన్యాయం ఇంతా అంతా అని చెప్పడానికి వీలులేదు. వారికి చేసే మేలు ఏమీ లేకపోగా సొసైటీలో సభ్యులుగా వుండే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారు. వారు సొసైటీలో సభ్యులుగా ఉంటే కిరాయి మగ్గాలపై నేసినప్పటికి సొసైటీనుంచి రుణాలు తీసుకొని నూలు, మొదలైనవి కొనుక్కొని గుడ్డలు నేసి జీవించే అవకాశం ఉంటుంది. కాని ఆ అవకాశం కూడా లేకుండా చేస్తున్నారు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు సింగిల్ విండోలో దారినపోయేవాళ్ళను

తీసుకువచ్చి చేర్చుకొంటున్నారు, కాని ఒక్కడ ఆ వృత్తిపై జీవించేవారికి మగ్గం లేకపోతే సభ్యుడిగా చేర్చుకోనంటున్నారు. ఈ వృత్తిపై ఆధారపడి జీవించేవారికి మగ్గాలు లేకపోతే వారికి మగ్గాలు ఇప్పించి సొసైటీలో సభ్యుడిగా చేర్చుకోవాలేగాని వారు సభ్యులుగా ఉండడానికి వీలులేదు అనడం సబబు కాదు. అంతేకాక 18 సంవత్సరాల పైబడి వయసు కలిగి వుండి పని చేయగలిగేవాడికి తప్పనిసరిగా సభ్యత్వం కల్పించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేయాలి తప్ప అసలే ఆకలి చావులు చస్తుంటే మరొకవైపు సొసైటీలలో కూడా సభ్యత్వం లేకుండా చేసే పరిమాదకర పరిస్థితిని తేవడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. హనుమంతు :—అధ్యక్షా! ఈనాడు ఒకే మగ్గంపై ముగ్గురు, నలుగురు నేతపనిచేసి జీవించేవారు వున్నారు. అలాంటప్పుడు వారిలో ఒక్కరికే చేనేత సహకార సంఘంలో సభ్యత్వం కల్పిస్తే మిగతావారు ఎట్లా బ్రతుకుతారని అడుగుతున్నాను. అలాకాకుండా వృత్తిపై ఆధారపడి జీవించేవారందరికీ సంఘంలో సభ్యత్వం కల్పించాలనీ, వారికి సభ్యత్వం కల్పించి నూలు, రంగులు మొదలైనవి సరఫరా చేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఒక ఇంటిలో 4, 5 మంది ఉంటే, వారందరూ మగ్గాలపై పనిచేసి, ఈ వృత్తిపై ఆధారపడి జీవించేవారయితే వారందరికీ కూడా సభ్యత్వం కల్పించాలని మనవి చేస్తున్నాను. అంతేకాని ఇంటికి ఒక సభ్యత్వం అని అనడం మంచిది కాదు. మా పార్టీ తరపున దీనిని ఒప్పుకోవడం లేదు. ఇకపోతే ఈనాడు రాష్ట్రంలో వ్యవసాయం తరువాత ప్రధాన వృత్తి చేనేత. ప్రధాన రంగాలైన వ్యవసాయ, చేనేత రంగాలలో జీవిస్తున్నవారిలో అనేక మంది ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అలాంటి పరిస్థితిలో సహకార సంఘాలలో సభ్యత్వాన్ని కుదించడం మంచిది కాదు. అదే విధంగా ఈనాడు మిల్లులవల్ల చేనేత పరిశ్రమ కుంటు పడిందన్న విషయం కూడా గమనించాలి. అలాంటి పరిస్థితులలో చేనేత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడం, వారి పిల్లలకు స్కాలర్‌షిప్స్ మొదలైనవి ఇప్పించి, వారికి చదువుకొనే అవకాశం కల్పించి, వారికి పరిశ్రమలలో ఉద్యోగావకాశలు కల్పించడంపోయి అసలు చేనేత సహకార సంఘాలలో సభ్యత్వాన్నే కుదించడం, ఇంటికి ఒకరికి మాత్రం సభ్యత్వాన్ని కల్పిస్తామనడం సమంజసంగా లేదు. మేము హౌజ్ కమిటీ వెంట అనేక చోట్ల తిరిగి చేనేత కార్మికుల స్థితిగతులు తెలుసుకొన్నాము, వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వారు ఈ వృత్తిని వదలిపెట్టి వేరే వృత్తికి పోలేరు. అలాంటివారు విధిలేక చాలీచాలని కూలీతో కూలీవని చేస్తున్నారు. అనంతపురం, కర్నూలు కడప మొదలైన జిల్లాలలో చేనేత కార్మికులు 2, 3 రూపాయల కూలీతో కలుపు తీయడానికి పోతున్నారు. అలాంటి పరిస్థితులలో వారి వృత్తిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. బోగస్ సొసైటీలు ఉండడంవల్ల ఈ విధంగా చేయడం జరిగిందని చెపుతున్నారు. బోగస్ సొసైటీలు ఉంటే తగిన చర్య

2. (1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (1989 సం॥పు 2 నెం ఎల్.ఎ బిల్లు)

తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉంది. బోగస్ సభ్యులపై చర్య తీసుకోలేక అసలు సభ్యులను తుడిచివేయడం మంచిదికాదు. బోగస్ సొసైటీలను అధికారులు చెకప్‌చేసి తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా సభ్యత్వాన్ని పరిమితం చేయకూడదని మా పార్టీ తరఫున మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, గతంలో దీనిని ఇంట్రడ్యూస్ చేస్తే ఈ పద్ధతి బాగాలేదని మేము బాయ్‌కాట్ చేశాము. ఒక కుటుంబంలో వున్న పదిమంది కలిసి సొసైటీని ఏర్పాటుచేసుకొని డబ్బు తింటున్నారని ప్రభుత్వం యొక్క ఉద్దేశం. దానిని అరికట్టండి, మేము కాదనడం లేదు. కాని ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటిని కాలపెట్టుకునే చందాన వీళ్ళ ఆలోచన ఉంది. ఎలుకల్ని పోగొట్టే విధానం కనుక్కోవాలి తప్ప ఇలా చేయడం సబబుకాదు. ఇంట్లో తండ్రి, ఇద్దరు మేజర్ కుమారులు ఉంటే వారికి సభ్యత్వము ఇవ్వక పోవడం విడ్డూరమైన విషయం. ఎందుకంటే 18 ఎళ్ళు నిండినవారికి ఓటు హక్కు ఇస్తున్నారు. వారు ఎన్నికలలో ఓటు వేయవచ్చు. పెండ్లి చేసుకోవచ్చు, మేజర్‌గా అన్నిటికీ అర్హత ఉంది. కాని ఇక్కడ సహకార సంఘంలో మాత్రం సభ్యత్వం ఇవ్వకపోవడం అనేది హాస్యాస్పదంగా ఉంది. దీనిని గురించి చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాము. ఇంకొకటి ఎమిటంటే మగ్గము నేసేవారికే సభ్యత్వము అన్నారు. ఇది ఎక్కడ న్యాయం? మగ్గము నేసినా, నేయకున్నా, ఆ చేనేత వృత్తిలో ఉన్నవారికి సొసైటీలో సభ్యత్వము యివ్వాలి. కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లా, ప్రకాశం జిల్లాలోని చీరాల మొదలయిన ప్రాంతాలలో మగ్గము నేయరు. కేవలం కొంతమంది నూలు సరిచేసి, కొంతమంది కండెలు చుట్టి బ్రతుకుతారు. ఈ వృత్తిలో ఉన్న సమస్యలు తెలియకుండా కేవలం మగ్గము ఉన్నవారికి సభ్యత్వము యిస్తామంటే ఇట్ యీజ్ వెరీ బాడ్ ఆఫ్ ది పార్ట్ ఆఫ్ ది గవర్నమెంట్. ఇపుడు రంగులు అద్దేవారు ఉన్నారంటే వారు అదే చేస్తారు. నూలు సరిచేసేవారు అదే చేస్తారు. పోగులు అతికేవారు కేవలం అదే చేస్తారు. మగ్గము నేయరు. అటుపంటపుడు సొసైటీలో వారు మెంబర్సుగా ఉండడానికి అర్హులుకారా? మగ్గము ఉన్నా లేకపోయినా ఫొటో కార్డు వద్ధతి పెట్టండి. వారు యీ వృత్తిమీద బ్రతుకుతున్నాడా లేదా అనేది చూడడానికి మీకు లేబరు డిపార్టుమెంటు ఉంది. అసిస్టెంటు డైరెక్టరు ఉన్నారు. చేనేత కార్మికులను ఎన్యూమరేషన్ చేస్తామని చెబుతున్నారు. వారికి ఫొటో కార్డు వద్ధతి పెట్టి చేయాలి. అట్లాకాకుండా రాజ్యాంగబద్ధమైన 18 సంవత్సరాలకు వోటుహక్కును యివ్వకుండా మెంబర్‌షిప్ యివ్వని పద్ధతి మంచిదికాదు. అసలు యీ దేశంలో 40 లక్షల మగ్గాలు ఉన్నాయని చెప్పాను. ఇపుడు ఉన్న వ్యవస్థ ఎలాగ ఉందంటే 8వ పంచవర్ష ప్రణాళిక వరకూ కేంద్రప్రభుత్వంవారు చెబుతున్న దానినిబట్టి 40 లక్షల మగ్గాలలో 60 శాతం మగ్గాలవారిని యీ కో-ఆపరేటివ్ సెక్టారులోకి తెస్తామన్నారు. కాని

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
(1989 సం॥పు 2 సెం. ఎల్.ఎ.బిల్లు)

యీ రోజు 12 లక్షల మగ్గాలు మాత్రమే కో-ఆపరేటివ్ సెక్టారులో ఉన్నాయి. అంటే అది మొత్తం మగ్గాలలో 25 నుంచి 30 శాతం మాత్రమే ఉంది. మనము యిపుడు 8వ పంచవర్ష ప్రణాళికలో ఉన్నాము. 8వ పంచవర్ష ప్రణాళిక అయి దాదాపు 9 సంవత్సరాలు అయిపోయింది. ఈ రోజు రాష్ట్రంలోకూడా అదే పరిస్థితి ఉంది. నేను యీ చేనేత పనివారి విషయమై వేసిన కమిటీలో సభ్యుడను, ఆప్కో డైరెక్టరును. నాకు యిందులో విషయాలు అన్నీ తెలుసు. ఇపుడు 2.25 లక్షల మెంబర్‌షిప్ ఉంది. కాని యీ సొసైటీలలో మెంబర్సుకు అందరికీ పని కనపడడంలేదు. ప్రకాశంజిల్లాలో ఈత ముక్కల సొసైటీ ఉంది. దాని టోటల్ మెంబర్‌షిప్ 1500 అయితే అందులో 150 మందికి మాత్రమే పని కల్పించబడింది. మంగళగిరిలో సొసైటీలో 1400 మంది మెంబర్‌షిప్ ఉంటే 300 మందికి పని కల్పిస్తున్నారు. ఈ విధంగా 1000 మంది మెంబర్లు ఉండే సొసైటీలలో కేవలం 100, 200 మందికి మాత్రమే పనిఉంది. ఇట్లాగు ఎందుకు జరుగుతున్నదంటే 5000 రూపాయలకు యీక్విటీ షేరు చొప్పున కేష్ క్రెడిట్ ప్రభుత్వం యివ్వడంలేదు. అదే విధంగా కేంద్రప్రభుత్వం నాపాడ్‌నుంచి నేతవనివారికి సౌకర్యాలు యివ్వడం లేదు. ఈ రోజు యీ కో-ఆపరేటివ్ వ్యవస్థలో ఉన్నవారికి ఎంతో చేస్తామంటున్నారు కాని ఏమీ చేయడంలేదు. రాష్ట్రంలో 2340 సొసైటీలు ఉంటే యీప్రభుత్వం ఇచ్చిన తరువాత అవి దొంగ సొసైటీలని సరిగా పనిచేయడంలేదని వాటిని వసూలుగా చేస్తామన్నారు. అది చేయండి మేము ఎప్రిషియేట్ చేస్తాము. ఆ విధంగా డిఫంక్ట్ సొసైటీలను రద్దుచేసి 824 సొసైటీలుగా చేసారు. అయినా అందులో పనిచేసే 50,000 మంది చేనేత కార్మికులకు పని దొరకడంలేదు. వాటికి కేష్ క్రెడిట్ యివ్వనందువల్ల అవి ఫంక్షన్ చేయడంలేదు. మా వరంగల్ జిల్లాలో 80 సొసైటీలు ఉన్నాయి. అవి దినదినం దివాళాలోనికి వస్తున్నాయి. సహకార రంగం యీ విధంగా ఉన్నదనేది యదార్థము. ఇది మంత్రిగారు, ప్రభుత్వ అధికారులు, పెద్దలు అందరూ గ్రహించాలి. చేనేత కార్మికులు ఆకలి చావులుచస్తూవుంటే ఉన్న సొసైటీలలోని పరిస్థితులను కూడా చక్కదిద్దకపోవడం మంచిదికాదు. ఇపుడు యీ 820 సొసైటీలు కాష్ క్రెడిట్ లేక బాధపడుతూ ఉంటే పాత సొసైటీలు 2340 డిఫంక్ట్ అయినాయో వాటి 60, 70 లక్షల రూపాయల బాకీలు కూడా వీరిమీద వేసారు. ఇది ఎక్కడ న్యాయం. సొసైటీలను 824గా తగ్గించి పాత సొసైటీల బాకీలు కొత్తవాటిని కట్టమంటే ఎట్లాగు? ఈ విధంగా చేనేత పనివారి రక్తాన్ని పీల్చేవిధంగా చేస్తున్నారు. అసలే యీ చేనేత రంగం చాలా యిబ్బందులలో ఉంది. పాత బాకీలు 60, 70 లక్షలు పాత సొసైటీలవి కొత్తగా వచ్చిన సొసైటీలు కట్టమనడం భావ్యంగా లేదు. కాబట్టి ఆ బాకీలను రద్దుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇపుడు ఈ సహకార రంగంలో ఉన్నవారి యాతిబాధలు గ్రహించాలి. ఈ మధ్య ప్రభుత్వం చేనేతవనివారి

2. 1989 నం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు, (1989 నం॥పు 2 సెం. ఎల్.ఎ.బిల్లు)

మెంబర్‌షిప్ విషయంలో కొత్త జి.ఓ. తీసారు. దాని ప్రకారం ఒక ఏరియాలో రెండు సొసైటీలు ఉంటే వేరే సొసైటీలో అతను మెంబరు కావడానికి లేదు. కాని ఎన్ని సొసైటీలు ఉన్నా అతను అందులో మెంబరు కావచ్చును. తప్పు ఏమీలేదు. మీరు ఏరియా ఆఫ్ ఆపరేషన్ విలేజ్ క్రింద తీసుకోండి, టౌన్‌కు తీసుకోండి. ఎన్ని సొసైటీలు ఉన్నా అట్లాగు తీసుకోవాలి. ఇపుడు చేనేత కార్మికులకు 100లో 50మందికి పర్మనెంట్‌హౌస్ లేదు. వారు కిరాయి యిళ్ళలో ఉంటున్నారు. వారు యింకొక చోటికి పోతే సొసైటీలో మెంబర్‌షిప్ ఉండ కూడదా ? ఇపుడు తెచ్చిన జి.ఓ. ప్రకారంగా చేనేత కార్మికులు వేరొక గ్రామం పోతే అక్కడ మెంబర్‌షిప్ యివ్వరు. నేను హౌవుస్ కమిటీ మెంబర్‌గానూ, ఆప్కో డైరెక్టరుగాను అనుభవంమీద చెబుతున్నాను. ఇపుడు సొసైటీలు కృష్ణా జిల్లాలో మంత్రి రంగారావుగారి ఏరియాలోనే కప్పలదొడ్డిలో అనేక మంది చేనేతవారు మెంబర్‌షిప్‌కు పెట్టుకుంటే వారికి మెంబర్‌షిప్ యిచ్చే గతి లేదు. ఇపుడు వున్నవారికి పనిలేదు. కొత్తవారికి మెంబర్‌షిప్ రాదు. కాబట్టి ఈ ఏరియా ఆఫ్ ఆపరేషన్ జి.ఓ.ను రద్దుచేయాలని కోరుతున్నాను. దీనిప్రకారంగా పోలవరంలో చేనేత కార్మికులు చాలా యిబ్బందులు పడుతూ నాకు టెలిగ్రాములు యిచ్చారు. అక్కడ ఏరియా ఆఫ్ ఆపరేషన్‌ను విలేజ్‌గా తీసుకోండి. వారు ఎక్కడ వున్నా సొసైటీలో మెంబర్‌షిప్ యివ్వండి. ఈ బిల్లునల్ల చచ్చే యిబ్బందులు కొత్తగా వచ్చిన ఈ మంత్రి గారికి తెలియదు. ఈ బిల్లు చిన్నది అయినా రాజ్యాంగ చట్టాలకు వ్యతిరేకంగా వుంది కాబట్టి దీనిమీద సెలెక్టు కమిటీకి రిఫర్ చేసి మరల ప్రవేశపెడితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వాస్తవంగా రుజువు చేయాలంటే ఈ రోజు ఆప్కోకు ఎన్నికలు జరిగిన తరువాత ఎవరైతే డైరెక్టర్లు అయినారో వారు డైరెక్టరు రామచంద్రయ్య లాంటివారు మగ్గం నేయరు. అక్కడ డైరెక్టర్లకు, చైర్మెన్‌కు మగ్గాలు లేవు. వారు వేరే వృత్తులు వ్యాపారాలు చేసుకుంటున్నారు. అందువల్ల ఈ బిల్లు మీరు తెచ్చినా నడవదు. ఇది అసమంజసమైన బిల్లు అని దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

సా॥ 5-10

శ్రీ సి. నర్శిరెడ్డి :—అధ్యక్షా! ఈ ఆర్డినెన్స్ జారీ చేయడం మరి అనివార్య పరిస్థితులలో, అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వం వని నడిపించడానికి చేయవలసిన అవసరం వస్తే చేయడములో తప్పు లేదు. కాని ముఖ్యమైనటువంటి మూలమైనటువంటి విధానాలను గురించి సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉన్నప్పుడు దానిని వక్కకు పెట్టి ఆర్డినెన్సు జారీ చేయడం అనేది మాత్రం సమంజసమైనది కాదు. అది ఎప్పుడూ కూడా చేయవలసిన పని కాదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఈ సందర్భములో ఒక కుటుంబములో ఒక సభ్యుని మాత్రమే

2. 1989 సం॥ ఆంధ్ర దేశ
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
(1989 సం॥పు 2 సెం. ఎల్.ఎ.బిల్లు)

కోపరేటివ్ సొసైటీ మెంబరుగా ఉండవలసిన నియమాన్ని మనము కఠినబద్ధం చేయాలనే ఉద్దేశముతోఈ ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. ఇది సమంజసమైనటువంటి విధానం కాదని నేను తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈరోజు దేశంలో కాని రాష్ట్రంలో కాని ఉండే దానిని అంతా కూడా కోపరేటివ్ ఫోల్డ్‌లోకి తీసుకురావాలని ఈ కోపరేటివ్స్ ద్వారానే అన్ని రంగాలలో అభివృద్ధి చెందించాలి అనేటటువంటి విధానం ఏదయితే ఉందో దానికి విరుద్ధంగా కనపడుతోందన్నది ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఎంతయినా ఉంది. మరి దీనిలో ఉండేటటువంటి ముఖ్యోద్దేశం ఒకవేళ ఒక కుటుంబములో ఉండే సభ్యులు అంతా కూడా ఈ సంఘములో ప్రవేశించినట్లయితే ఆ సంఘాన్ని ఆ సభ్యులు మాత్రమే ఆధీనం చేసుకొనే అవకాశం ఉంది కాబట్టి ఒక సభ్యున్ని మాత్రమే ఈ సంఘములో చేర్చుకోవాలన్న ఉద్దేశం కనపడుతోంది. అది ఏమాత్రం నిజం కాదు. ఈ రోజు కోపరేటివ్ సంఘం ఏమిటి, ప్రభుత్వాలనే కుటుంబాలు ఆక్రమించుకుంటున్నాయి. అటు ఢిల్లీలో చూస్తే నెహ్రూ గారు, ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీ గారు తరాలుగా ఈ ప్రభుత్వాలను ఆక్రమించుకొని వారు ప్రభుత్వాన్ని సాగిస్తూ వస్తున్నారు. మరి అదే విధంగా రాష్ట్రాలలో కూడా అటువంటి అవకాశాలు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ కూడా మనస్సులో ఒక విషయాన్ని ఉంచుకొని మరి ఇది జరుగుతుంది అనే ఉద్దేశముతో ఈలాంటి బిల్లును రూపొందిస్తే అది సమంజసమైన పద్ధతి కాదు. అర్హులైన వారికి ఎప్పకుండా అవకాశం కల్పించాలి. ఇప్పుడు ముఖ్యమైన విషయం వ్యక్తి, వ్యక్తి కాదు. ఆ వృత్తి పైన ఆధారపడి ఉంటే వారు ఎందరైనా కాని ఒక కుటుంబములో వారు కాని ఈ రంగములో ప్రవేశించి దీని ద్వారా అభివృద్ధి చెందే అవకాశం కల్పించాలి. ఇది ఏమైనా ఆ కుటుంబములో వారికి ఉద్యోగం కల్పిస్తున్నామా, నిరుద్యోగాన్ని తొలగిస్తున్నామా, ఒక కుటుంబములో ఒకరికి ఇస్తే సరిపోతుందని అనుకుందామా అంటే అది కాదు. ఆ వృత్తిని అభివృద్ధి పరచడానికి, ఆవృత్తిని మెరుగుపరచడానికి ఒక మనిషికి అవకాశం కల్పించాలి అనేటటువంటి ఉద్దేశం మనకు ఉన్నప్పుడు దేశములో కాని కుటుంబములో ఎందరయినా కాని ఆ సంఘములో చేరి వారు ఆ సంఘాన్ని అభివృద్ధిపరచి తద్వారా దేశాన్ని అభివృద్ధి పరిచే అవకాశం కల్పించాలి కాని ఈ విధమైన నిబంధనలు ఏర్పాటు చేయడం చాలా తప్పు అవుతుంది. మన ప్రాథమిక హక్కులకు - ఫండమెంటల్ రైట్‌కు - కానిస్టిట్యూషన్‌లో ఉన్న రైట్‌ను అతిక్రమించినట్లుగా కనపడుతోంది. ఇది ఏమీ బాగాలేదు. దీనిని ప్రభుత్వం విత్‌డ్రా చేసుకుంటే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్ష! ఈ బిల్లు ప్రభుత్వం ఉపసంహరించుకుంటే మంచిదని నా అభిప్రాయం. ఎందుకంటే లీడర్స్ అంచరిని

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (1989 సం॥పు 2 నెం. ఎల్.ఎ.బిల్లు)

పిలిచారు, వాస్తవమే. అన్ని పార్టీల వారిని పిలిచి కన్సల్ట్ చేశారు. మరి అప్పుడు చెప్పినది ఒకటి ఇప్పుడు ఇది ఇంకొకటి. మేము అనాడే అడిగాము. ఒక కుటుంబములో నలుగురైదుగురు అన్నదమ్ములుంటారు, నలుగురైదుగురు కొడుకులు ఉంటారు వారు ఏమి కావాలని అడిగాము. ఒక కుటుంబములో నాలుగు పడ్గాలు ఉంటే వారికి కూడా సభ్యత్వము ఇస్తామని కారపోతే వోటింగ్ హక్కు మాత్రము ఒక్కరికే ఇస్తామని అన్నారు. అది ఈ బిల్లులో ఎక్కడా లేదు. మాకు చెప్పినది అది. ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. ఇప్పటికే చేనేత రంగాన్ని మనము రాష్ట్రములో ఉన్న చేనేత కార్మికులలో నూటికి 60 శాతం మందిని కోపరేటివ్ రంగములోకి తెచ్చినాము అన్నారు. ఆ 60 శాతములో 12 శాతానికి పని చూపిస్తున్నాము అన్నారు, 12 శాతానికి మీరు ఇచ్చిన పని వారి కెపాసిటీకి ఆరు మాసాల పనిఅంటే వారికి మూడు నెలలకే పని సరిపోతుంది సంవత్సరానికి మీరు ఇచ్చే ప్రోగ్రాము. ఆ 12 శాతానికి కూడా మూడు మాసాలకే సరిపోతుంది ఆ విధంగా. అందుచేత వాడు ఏమి చేస్తున్నాడు. దానికో రండము పెట్టి అవతలికి ఒరుగుతున్నాడు. సభ్యత్వము ఉంటే ఉన్నది నీ దగ్గర ఉండను పొమ్మని వెనకటికి తెనాలి రామకృష్ణుడు పిల్లికి పాలు పట్టించినట్లుగా ఉంది. అందుకని ఈ బిల్లు పెడితే ఈ గొడవ లేకుండా పోతుందని మాకు మెంబర్స్ చాలు ఇచ్చే బాధ్యత తప్పుతుంది అని ప్రభుత్వం అనుకుందేమో! ఇది వరకు సొసైటీలు తగ్గించారు ఇప్పుడు మెంబర్‌షిప్ తగ్గిస్తున్నారు. మరి ఈ పద్ధతిలో మనము చేసేది ఏమిటి! అసలు వారికి మేలు చేయకపోగా ఉన్నది తీసేసే కార్యక్రమం పెట్టాము. అందువల్ల ఈ బిల్లువల్ల ఉపయోగం జరగదని మనవి చేస్తున్నాను, అసలు మొన్ననే రూలు 304 సందర్భములో చాలా వివరంగా చెప్పాము. మంత్రిగారు కొన్ని హామీలు ఇచ్చారు. ఈ మంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లు ఇది. ఆ మంత్రిగారు చెప్పిన దానికి దీనికి ఏమీ పొంతన కనిపించడం లేదు. వారందరికి ఏదో ఒక రకంగా పని చూపించాలి అని ప్రభుత్వం మొత్తం ఊడబీకాలనే లైన్ తీసుకున్నారు. దీనిని ఏవిధంగాను సమర్థించడానికి అనువుగా లేదు. దీనికి ఏమి చెపుతారు అంటే ఒక్కటే కారణం. ఆ కుటుంబములో అందరు మెంబర్స్‌గా ఉంటే మొత్తం సొసైటీని ఆక్రమించుకుంటారని మీరు చెప్పే ఒక్క కారణం అందరికి ఎటూ ఇవ్వలేము కాబట్టి అంటే డైరెక్టర్‌గా ఒక కుటుంబములో ఒకరినే చేయండి. అసలు కుటుంబానికి నిర్వచనం ఏమిచ్చారు ? ఉమ్మడి కుటుంబమా! అసలు నిర్వచనం స్పష్టంగా లేదు. ఒక కుటుంబములో నలుగురు అన్నదమ్ములుంటారు లేకపోతే ఒక తల్లికి నలుగురు కొడుకులు ఉన్నారు. ఒకాయన వేరు పడతాడు. వేరుపడ్డాక ఏమవుతాడు ? వేరు పడ్డాక సభ్యత్వము ఇవ్వరా! చక్కగా లేని పరిస్థితి ఉంది. అందుకని మీరు చాలాపరిమితం చేస్తున్నారు ఈ సభ్యత్వాన్ని. ఇదివరకు 2300 సొసైటీలు ఉంటే వాటిని 760 కి తీసుకువచ్చారు. ఇప్పుడు

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
(1989 సం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

దానిని కూడాఇంకా పరిమితం చేసి సభ్యత్వం తగ్గించి అందులో 12శాతం అని చెప్పి,ఆ 12శాతాన్ని జీరోగా తెచ్చి మీ అంతట మీరు ప్రవర్తించినట్లయితే మీ ప్రభుత్వాన్ని ఆడగవలసిన అవసరం లేదనేటటువంటి వ్యవహారంగా నిన్న హాస్పిటల్స్ విషయం వస్తే అదే అన్నారు, ఈవేళ బడి వ్యవహారం వచ్చినప్పుడు అలాగే చెప్పారు. ఇవ్వాళ చేనేత వారి విషయం వచ్చినప్పుడు ప్రభుత్వం దగ్గరకు రాకండని చెప్పే ప్రయత్నం తప్ప ఇది ఇంకోటి కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :—అధ్యక్షా! ఈ బిల్లును నేత వనివారికి అని వారు ఇచ్చిన ఉద్దేశములో చెప్పబడ్డ దానికి వ్యతిరేకముగా ఉందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. ఒక విధంగా చూస్తే మనము ఇది అక్రమ బద్ధంగా క్రమబద్ధంగా లేని దిక్కున మెంబర్‌షిప్ ఉన్న వారిని తీసి వేయమని క్రమబద్ధం చేయాలంటే చెప్పకని వెడితే పట్టుకొని తన్నినట్లు ఉంది. ఉన్న వారిలో మెంబర్‌షిప్ తప్పక ఉన్నది అంటే వీవర్స్ ఎంతమంది ఉన్నా కూడా నేత పని వచ్చిన వారందరికి కూడా మెంబర్‌షిప్ తీసుకోకుండా మరి ఇది - అయ్యా మాకు బోగస్ ఉంటేనే మంచిగా ఉండు, ఉన్న వీవర్స్ లేకుండా పక్కిన వారిని తీసుకుంటాము అని దీనిని కర్టయిల్ చేసినట్లు బిల్లు కనపడుతోంది. ఒక విధంగా మంత్రివర్యులు కూడా విచారించాలి. ఒక కుటుంబములో మరి నేత పని రాని వారు ఎవరైనా తల్లిదండ్రులు ఉన్న దిక్కున పని ఒకసారి 18 సంవత్సరాలు రాగానే రావాలని లేదు. మైనర్స్ ఉన్నారు. పని నేర్చుకుంటూ ఉంటారు. వారికి 18 సంవత్సరాలు తరువాతనే మెంబర్‌షిప్ ఇస్తారా? లేదూ తల్లిదండ్రులకు పని రాదు, మగ్గము లేదని వీరిని మెంబర్‌షిప్ తీసుకోకుండా చేస్తారా? మరి ఏ పద్ధతిలో చేస్తారు, చేయరా? కనుక నేత పని వచ్చిన వారంటే డిక్లరేషన్ మీనింగ్ తీసుకున్నా, ప్రభుత్వానికి గల సంఘాలు పెంచాలనే ఉద్దేశం తీసుకున్నా, పని వచ్చిన వారికంటే, వారివెనుక అసోసియేట్స్‌గా గల వారిని కూడా మెంబర్‌షిప్‌గా తీసుకునే ఉద్దేశం ఉండాలి. ఆ ఉద్దేశం లేకుండా బిల్లు ప్రవేశపెడుతున్నారు. ఈ విధంగా పెట్టడం చాలా అన్యాయం అని తెలియచేస్తున్నాను. రెండు పదాలను తీసేయాలి. ఒకటి మగ్గం ఉన్న వారికి —'లూం ఓన్డ్ బై' అనేది తీసేసి నేత పని వచ్చిన వారందరిని కూడా మెంబర్‌షిప్‌లో తీసుకోవాలి. అట్లా తీసుకుంటేనే బిల్లు ఉద్దేశము, ప్రభుత్వానికి గల ఉద్దేశము పూర్తయినట్లుంటుంది. లేకపోతే ఉద్దేశపూర్వకంగా కొంతమందిని నష్టపరిచేటట్లుగా ప్రవేశపెడుతున్నారు కనుక ఈ బిల్లు విత్‌డ్రా చేసుకోవాలి. లేకపోతే నేను చెప్పిన రెండు పదాలు తీసేయాలి.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :— అధ్యక్షా! సహకారశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఇ

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (1989 సం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

ఆప్రజాస్వామికంగా, స్వార్థపూరితంగా ఉందని చెప్పటానికి చింతిస్తున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం ఏమి చేసినా, ఏదయినా స్వార్థం ఉంటే తప్ప ఇటువంటి అనవసరమైన నిర్ణయాలు తీసుకోరు అని అనుభవం చెబుతుంది. ఎందుకంటే ఈ శాసనసభ ముందు ఈ చట్టానికి సవరణ తేకుండా, 1988 నవంబరులో ఆర్డినెన్స్ ద్వారా తెచ్చారంటే, అప్పటికి ఎన్నికలు కాబలసిన సహకార సంఘాలు ఏమయినా ఉంటే, ఒక ఫామిలీలో పెద్దమంది మెంబర్స్ ఉన్నప్పుడు, ఆ మెంబర్స్ వలన తెలుగుదేశం పార్టీ మెంబర్స్‌కి అవజయం ఉంటుందనే దురుద్దేశంతో ఆర్డినెన్స్ తెచ్చి ఉంటారు అనడంలో అనుమానం లేదు, "ఫామిలీ" అనేదానికి నిర్వచనం లేదు. చేనేత పారిశ్రామిక కుటుంబాలలో 10 మంది 12 మంది కలసి జీవిస్తూ ఉంటారు. వీరిలో ఒకే ఒకరిని సభ్యుడిగా గుర్తిస్తే ఆ కుటుంబానికి రావలసిన క్రెడిట్ ఫెసిలిటీ, నూలు ఇవ్వడం వంటివి జరగవు. కనుక మొత్తం చేనేత వ్యవస్థలో 10 మందికి రావలసిన వరపతి సౌకర్యం కేవలం ఒకరికే వస్తుంది. అయితే ప్రభుత్వానికి గల ఆర్థిక క్లిష్ట పరిస్థితులలో వ్యయాన్ని తగ్గించే కార్యక్రమంగా చాలా వరకూ ఇది ఉపయోగపడుతుంది. 10 మందికి రూ. 1000 చొప్పున రూ. 10 వేలు ఇవ్వవలసి వచ్చేది ఒక మెంబర్ అంటే రూ. 1000 తో సరిపోతుంది. ఆర్థిక కిష్టపరిస్థితిని తీర్చడానికి ఇది దోహదపడుతుంది. ప్రభుత్వం ఏ వ్యవహారం చేసినా స్వార్థపరంగా చేస్తుంది కనుక ఈ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సూర్యారావు :— అధ్యక్షా! ధర్మారావుగారు, చిన్న మల్లయ్య గారు హనుమంతుగారు, శ్రీరాములుగారు, నర్సిరెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, శ్రీపాదరావుగారు, నారాయణరావుగారు అందరూ కూడా ఒకే భావం ఈ బిల్లు పట్ల వెలిబుచ్చారు. పెద్దలు ధర్మారావుగారికి రెండు సంవత్సరాలనుంచి ఎన్నో ఆర్డినెన్సులు సహకార రంగాలకు సంబంధించి పెట్టడం జరిగిందో తెలిసినదే. ఒకేసారి ఆర్డినెన్సులు పెట్టరాదనే విషయంలో ఇదే సభలో జరిగిన చర్చల ఫలితంగా తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చాలావరకూ ప్రభుత్వం ఆర్డినెన్సులు తగ్గించింది. కొంతమంది గౌరవ సభ్యులతో చర్చించిన తరువాత అత్యవసరం అనుకుంటేనే ఆర్డినెన్సులు పెట్టడం జరుగుతోంది. అట్లాగే ఈ ఆర్డినెన్సు కూడా పెట్టడం జరిగింది. గతంలో కూడా చాలామంది గౌరవసభ్యులు చేనేత కార్మికులు దళారీల వల్ల మోసపోతున్నారని, సభ్యత్వం లేని వారు, నేత పని అంటే ఏమిటో తెలియని వారుకూడా సభ్యులుగా ఉండి తద్వారా ఈ సంఘాలను వారి ఆధిపత్యంలోకి తీసుకుని, ప్రభుత్వం నుంచి వచ్చే అనేక రకాల రాయితీలు కానీ మంచి కార్యక్రమాలు కానీ పొందుతూ, పలుకుబడి గల వారి లాభాలు పొందుతున్నారని గౌరవ సభ్యుల నుంచి అభియోగాలు వచ్చాయి కనుకనే ఈ ఆర్డినెన్సు పెట్టాము. ఒక కుటుంబంలో గల తండ్రి కానీ

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
(1989 సం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

పిల్లలు కానీ వృత్తి చేస్తుంటే, వారిలో ఒకరికి ప్రధానంగా అధికారిత్వా ఓటు హక్కు ఉండేట్లు, తతిమా వారందరినీ సహాయ సభ్యులుగా చేర్చడం జరుగుతుంది. వారు కూడా.... ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎక్కడ ఉంది అట్లాగని ?

శ్రీ జి. సూర్యారావు :— సెక్షను 19లో ఉంది. ఈ సవరణ చట్టంద్వారా 6, 18, 21, 48, 78 సెక్షన్స్‌ను సవరించాము. సవరణ చట్టం 18 ప్రకారం సంఘ సభ్యుడు మేజర్ అయి, సంఘ నిబంధనల మేరకు అర్హత కలిగి ఉండాలి. కుటుంబంలోని మగ్గాల సంఖ్యతో, కుంబుంబంలోని నేతవనివారి సంఖ్యతో నిమిత్తం లేకుండా ఒక కుటుంబానికి ఒక నేత పనివాడు సభ్యుడిగా చేరడానికి ఆసక్తి కలిగి, అర్హుడై ఉండాలి. ఇతరులు సహకార సభ్యులుగా ఉండాలి. మగ్గం లేని పని వారు అద్దె మగ్గం మీద పనిచేస్తున్నా, వారుకూడా సహాయ పనివారుగా పరిగణించబడతారు.

శ్రీ జి. చిన్నమల్లయ్య :— సహాయ సభ్యులకు గల అవకాశాలేమిటి ? నూలు ఇస్తారా ? మగ్గం ఇస్తారా ? సభ్యుడు కాకుండా లోన్ ఎట్లా ఇస్తారు ? ఇవ్వరు కదా ?

శ్రీ జి. సూర్యారావు :—ఎంతమంది సభ్యులుంటే అందరికీ ఇస్తాము, ఓటింగ్ సమయంలో మాత్రం ఎవరి పేరు నామినేట్‌చేసి సంబంధిత అధికారికి చూపుతారో ఆ ఒక్కరికే ఓటుచేసే హక్కు ఉంటుంది. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి అభివృద్ధి కార్యక్రమం కూడా ప్రతి వ్యక్తికీ పొందే అవకాశం ఉంటుంది. మొత్తం 5 సెక్షన్స్‌కి సవరణ చేశాము.

శ్రీ వి. శ్రీరాములు :— ఆ బిల్లులో అప్పుడు కూడా 'బి'ఫారం ఇస్తాము, పని కల్పిస్తాము అన్నారు. 18 సంవత్సరాలు వచ్చిన ప్రతి వ్యక్తికీ పంచాయతీ ఎన్నికలలో, సహకార సంస్థల ఎన్నికలలో, ఎం.ఎల్.ఎ., ఎం.పి. ఎన్నికలలో ఓటు చేసే హక్కుంది. అటుపంటప్పుడు ఓటు హక్కు ఒక్కరికే అంటే ఎట్లా ? కుటుంబం అన్నారు. నలుగురు పిల్లలుంటారు. మేజర్ అయి వుండచ్చు. నాలుగు గదులలో నలుగురూ ఉండచ్చు, ఒక ఇంట్లో. 'కుటుంబం' అన్నదానికి అసలు నిర్వచనం చెబుతారా?

శ్రీ జి. సూర్యారావు :— భర్త, భార్య, అవివాహిత కుమారుడు, కుమార్తె, వారిమీద ఆధారపడిన ఇతరులు కలిసి కుటుంబంగా పరిగణించ బడతారు. కంబైన్డ్ ఫామిలీస్ ఉండవచ్చు. ఉంటే కూడా పెళ్లయిన పిల్లలుంటే వారు విడిగా కుటుంబం క్రింద గుర్తించాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మేజర్ కొడుకులు ఉంటారు. పెళ్ళవుతుంది. అవిభక్త కుటుంబంగా ఉంటారు. ఒకే ఇంట్లో నాలుగు మగ్గాలుంటాయి. వారు ఏమవుతారు?

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు

శ్రీ జి. సూర్యారావు :— పెళ్ళి కాకపోతే తల్లి దండ్రుల సమక్షములో ఉన్నట్లు. పెళ్ళి అయితే ప్రత్యేక మగ్గం ఉన్నా, లేక తండ్రి మగ్గం మీద పనిచేస్తున్నా, ప్రత్యేక కుటుంబంగానే గుర్తించడం జరుగుతుంది. ఇది చట్టంలో ఉంది.

శ్రీ వి. శ్రీరాములు :—ఇది ఆల్‌రెడీ హైకోర్టులో పేశారు.రాజ్యాంగానికి వ్యతిరేకం. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలలో కొంత మంది గుంజిపెట్టి సరిచేసి రోజుకు నాలుగు పెట్టి, ఈ వృత్తిమీదే ఆధారపడి ఉన్నారు. కొందరు పోగులు అతుకుతారు. అచ్చులు కొందరు అతుకుతారు
సా॥ 5.30 వారి వృత్తి ఇదే. హోండ్లూమ్స్‌కి సంబంధించినది. ఇటీజ్ ఏ కూశ్చియల్ పాయింట్. మీరు అర్థం చేసుకోవాలి. అసలు చేనేతరంగం గురించి అవగాహన లేని వాళ్లు ఆఫీసులో అధికారులుగా ఉన్నారు. కండె అన్నా, పోగు అన్నా, సరి అన్నా, అచ్చు అన్నా, నూలు దారం అన్నా, నాడి అన్నా తెలియని అధికారులు కొంతమంది ఈ బిల్లును అనవసరంగా ప్రవేశపెట్టి చిక్కులు తెస్తున్నారు. అవగాహన లేకుండా చేస్తున్నారు. మగ్గం ఉన్నవాడు అన్న నిర్వచనం పొరపాటు. ఈ వృత్తిలో మగ్గం ఉన్నా, లేకపోయినా వాళ్లు అనేక పనులు నిర్వహిస్తున్నారు. కనీసం ఈ నిర్వచనం అయినా తొలగించాలి. 18 సంపత్సరాలు వచ్చేసరికి సభ్యత్వం ఇస్తాం అనాలి. Now, are you going to curb the right of the voter? Are you going to act against the Constitution? కాబట్టి మీరు.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— శ్రీరాములుగారు మాట్లాడేది నేను అర్థం చేసుకోలేకపోతున్నాను. ఎందుకంటే మగ్గం ఉన్నవాడు అనేది తీసివేయ మంటున్నారు. అప్పుడు ఎవరైనా సంఘంలో చేరవచ్చు. అసలు నేత పని ఎక్కడ మిగులుతుంది? వాళ్లు ఎక్కడ ఉంటారు ?

శ్రీ వి. శ్రీరాములు :—అదే నేను మనవిచేసేది. అర్థంకాకనే ఈ బిల్లు పెట్టారు. రాఘవరెడ్డిగారికి కూడా అర్థం కాలేదంటే చాలా విచారం. నేను చెప్పేది మీరు వినకుండా ఎట్లా? నేను అన్నది 'మగ్గం ఉన్నవాళ్లే కాకుండా' అన్నాను. మిగతా వాళ్లుకూడా ఈ వృత్తికి కనెక్టు అయి ఇండివిడ్యుయల్‌గా ఫలానా పని చేస్తున్నారని చెప్పాము. వాళ్లకు రైట్ ఇవ్వాలి. ఓటు హక్కు ఇవ్వాలి. వాళ్లకు మెంబర్‌షిప్ ఇవ్వాలి. మగ్గం లేకున్నా వీళ్ల తోబాటు వాళ్లకు ఇవ్వాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మొదటికే మోక్షం లేదు అంటే కొడుకు పేరు సోమలింగం అన్నట్లు ఉంది వారు చెప్పేది. మగ్గం ఉన్నవాళ్లకే దిక్కు లేదంటున్నారు. ఉన్నా లేకున్నా ఇవ్వమని వారు చెబుతున్నారు. అందుకని

సమస్య ఇది కాదు. కనీసం మగ్గం ఉన్నవాళ్లను అందులో చేర్చుకొనే పద్ధతి మీదే సమస్య. లేనివాళ్లను కూడా చేర్చుకొనే పద్ధతి బాగానే ఉంటుంది. కానీ మగ్గం ఉన్నవాడిని కూడా బయటకు వెళ్ళగొడతామంటే అర్థం లేదు.

శ్రీ జి. సూర్యారావు :— గౌరవ సభ్యులు శ్రీరాములు చెప్పే విషయం అర్థం చేసుకొన్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి—: ఒకే కుటుంబం ఆధిపత్యం సభ్యుడిగా ఉన్నందు వల్ల ఆ ఒక్క కుటుంబానికే లాభం పోతుంది కనుక ఆ ఒక్కడే ఉంటే చాలు అన్న ఆలోచన బయటపడుతోంది. అట్లా కాకుండా ఒకవేళ ఒకే కుటుంబం సభ్యత్వం కలిగిఉంటే సొసైటీ చేసిన దానిని రద్దుచేయండి. అంతేగాని అసలు సభ్యులుగా ఉండేటువంటి అర్హత లేకుండా తీసివేయడం పొరపాటయిన విషయం. ఒకే కుటుంబానికి సొసైటీ చేస్తే దానిని రద్దుచేయండి. దానిని బోగస్‌గా గుర్తించండి. సభ్యత్వముకు అర్హత ఉన్నవాళ్లు, 18 సంవత్సరాలు ఉన్నవాళ్లు, నేసేవాడు కానీ, రంగు పూసేవాడు కానీ దానికి అంకితమయి పనిచేసేవాడు, దానిమీద ఆధారపడి బ్రతికే వాడిని సభ్యుడిగా చేయకుండా ఉండడం రాజ్యాంగ పరంగా చాలా అన్యాయం.

శ్రీ జక్కా వెంకయ్య :— సర్. పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. 18 సంవత్సరాలు దాటిన వాడిని సభ్యుడిగా చేర్చుకొనే అవకాశం ఉంటే, అతనిని ఓటు లేని సభ్యుడిగా సొసైటీలో పెట్టుకొంటే కాన్‌స్టిట్యూషన్ ప్రకారం చెల్లుతుందా? లా మినిష్టరు గారిని క్లారిఫై చేయమనండి.

శ్రీ జి. సూర్యారావు :— ఏదయితే గతంలో ఈ సంఘాలలో బోగస్‌గా నమోదు అయి, ఆ వృత్తిమీద ఆధారపడకుండా, ఎవరయితే బినామీ పేర్లతో వ్యవహరిస్తుంటారో, సంఘంలో ఆధిపత్యం సంపాదించుకొని తద్వారా అనేక రకాలైన ఇబ్బందులకు ఈ వృత్తిమీద ఆధారపడిన వాళ్లు ఇండైరెక్టుగా అవలంభిస్తున్నారు అన్న ఆలోచనతో ఆనాడు కూడా చాలా మంది గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ చేనేత సహకార సంఘాలలో అనేక రకాలైన బోగస్ సంఘాలు ఉంటున్నాయని, వాటిపైన యాక్షన్ తీసుకోవాలనీ కూడా గతంలో చెప్పడం జరిగింది. అవన్నీ దృష్టిలో పెట్టుకొని, వాటిని బయటకు తీయాలనే ఆలోచనతో ఒకే కుటుంబంలో ఉన్నటువంటి ముగ్గురు కావచ్చు, నలుగురు సభ్యులు కావచ్చు కానీ ఒక్క సభ్యుడికి మాత్రమే ఓటు హక్కునిచ్చి మిగతా ఆ కుటుంబంలోని వారందరూ సంఘంలో సభ్యులుగా వ్యవహరిస్తారు. ఒక గ్రామంలో సభ్యుడిగా ఉండి కూడా మరలా మిగతా గ్రామాలకు వెళ్ళి అక్కడ కూడా సభ్యులుగా చేరిన సంఘటనలు గతంలో ఎన్నో ఉన్నాయి. ఏ గ్రామంలో అయితే ఈ వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారో, ఆ గ్రామం లోనే వారికి కావలసిన గౌరవ మర్యాదలు ఇవ్వడమే కాకుండా ఆ సంఘాన్ని

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం॥పు నెం. 2 ఎల్.ఏ.బిల్లు)

కూడా పటిష్టం చేసుకొని కావలసిన అవసరాలు తీర్చుకోవడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుంది. ఏదయినా దీనివల్ల చిన్న చిన్న సాధకబాధకాలు ఆ సంఘాలలో, గ్రామ స్థాయిలో ఉంటే మరలా మనం చక్కదిద్దుకోవడానికి అధికారం మన చేతిలో ఉంది. అవసరమయినప్పుడు దానికి కావలసిన మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. దయచేసి సహకరించి ఈబిల్లును పాస్‌చేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య :— లా మినిస్టరు గారిని క్లారిఫై చేయమనండి.

శ్రీ కె. వెంకటరావు(మల్లేశ్వరం) :— మంత్రిగారు చెప్పిన దానిమీద గతంలో కూడా ఒక హౌస్ కమిటీవేసి దానిమీద కొంత ఇన్వెస్టిగేషన్ తీసుకొనడం జరిగింది. లోకలైజేషన్ విషయంలో కొంత అవకతవకలు జరిగాయని నిర్ధారణ చేయడం జరిగింది. మరి ఇప్పుడు మంత్రిగారు దానిమీద పరిశీలన చేద్దామని చెబుతున్నారు. మా ఏరియాలో కూడా గతంలో కొన్ని లోకలైజేషన్ విషయంలో అవకతవకలు జరిగాయి. పోలవరం, మచిలీపట్నం, పెడనలో ఇప్పటికి కూడా కొంత సభ్యత్వం ఇవ్వని పరిస్థితులున్నాయి. దానిని కూడా పరిశీలించి వెంటనే చర్యతీసుకోవాలి.

శ్రీ జి. సూర్యారావు :— గౌరవ సభ్యులందరూ చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంఘాలు పటిష్టంగా ఉండాలని, బోగస్ సభ్యత్వం ఉండకూడదనీ, ఒక గ్రామంలో ఉన్న సంఘ సభ్యుడు మరొక గ్రామంలో సంఘ సభ్యుడిగా ఉండకూడదనేది ఇక్కడి ఆలోచన. రాష్ట్రం మొత్తంమీద కొన్ని వేల మందిని బోగస్ సభ్యులుగా మేము గుర్తించడం వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందుచేత చక్కటి నిర్దుష్ట మయిన బిల్లును తీసుకురావడం జరిగింది. దీనివల్ల చేనేత రంగం మీద ఆధారపడిన సభ్యులకు లాభం వస్తుంది. వారి యొక్క సంక్షేమానికి ఈ బిల్లు ఉపయోగపడుతుందని ప్రభుత్వ ఉద్దేశ్యం.

శ్రీ వి. శ్రీరాములు :— మేము కాదనడం లేదు. మీ ఉద్దేశ్యం మేము విన్నాము. దీనిలో మౌలికంగా రెండు విషయాలున్నాయి. ఒక కుటుంబానికి ఒక మెంబర్‌షిప్ అన్నారు. వారికే ఓటు హక్కు అన్నారు. రెండవ విషయం మగ్గం వున్న వాడికే మెంబర్‌షిప్ అన్నారు. అధ్యక్షా, ఈ రెండు పాయింట్లు మీరు విని ఆలోచించండి. మీరు కన్విన్స్ అయితే మేము కూడా ఓ. కె. చేస్తాము.

శ్రీ జి. సూర్యారావు :— మగ్గం ఉన్నవాడికే కాదు. మగ్గం మీద అద్దెకు పనిచేస్తున్న వాళ్ళు కూడా అందులో సహాయ సభ్యులుగా ఉంటారు.

శ్రీ వి. శ్రీరాములు :— ఓటింగ్ హక్కు లేకుండా 18 సంవత్సరాలు ఉన్నవాళ్లకు కాన్‌స్టిట్యూషన్ వర్మిట్ చేస్తుందా ? లా మినిస్టరు గారిని చెప్పమనండి.

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు
(1989 సం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

శ్రీ జి. సూర్యారావు :— లా మినిష్టరు గారు చెప్పేదేమీ లేదు. సహాయ సభ్యులుగా ఉన్నవాళ్ళు-రంగులు పూయడం కాని, మగ్గం మీద నేయడం కాని, క్లీనింగ్ విషయంలో కాని అనేక రకాలైన పనులు దానిమీద చేసి మెటీరియల్ తీయడంలో గాని ఈ రకంగా అనుభవం కలిగిన వారు ఆ కుటుంబంలో ఎంత మంది ఉంటారో అంతమందికి-అవసరం అయితే మగ్గాలు పెట్టుకొంటామని ప్రభుత్వాన్ని కోరితే, వివాహం చేసుకొని, తండ్రి నుంచి బయటకు వెళ్ళిపోయి మగ్గం పెట్టుకొంటామంటే, సహకార సంఘ పరిధి ద్వారా మగ్గం భవ్వడానికి అవకాశం ఉందని తమద్వారా మనవి చేస్తున్నాను. అయన ఎప్పుడయితే ప్రత్యేకంగా ఒక కుటుంబీకుడుగా ఉంటాడో ఆయనకు ఓటింగ్ హక్కు ఇచ్చే దానికి అవకాశం ఉంటుంది. ఈ బిల్లు పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— మేము ఎన్ని చెప్పినా మీ బలంతో మీరు పాస్ చేసుకొంటారన్న విషయం మాకు తెలుసు. కానీ చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది కాబట్టి మంత్రిగారిని అడుగుతున్నాను. సభ్యులంటే ఏమిటి ? సహాయ సభ్యులంటే ఏమిటి ? దానివల్ల వీరి చేసే పరిశోధనకు వచ్చే రిజల్ట్స్ ఎమిటో నాకు అర్థం కావడం లేదు. ఆయనకు అర్థం అయితే చెప్పమనండి. ఎందుకంటే ప్రతిపక్ష సభ్యులందరూ కూడా చాలా వివరంగా చెబుతున్నారు. ఎందుకు ఈ కార్యక్రమం చేస్తున్నారు ? గంతలో కూడా కో ఆపరేటివ్ సొసైటీస్ క్రింద ఎంతమంది ఫ్లడ్ గేట్స్ తెరిచారు ? దానిముందు ఎంతమంది ఉండేవారో, ఎన్ని లక్షల మంది ఉండేవారో మీకు తెలియనిది కాదు. వారిని కంట్రోలు చేయడం జరిగింది. బోగస్ సొసైటీలు రద్దుచేస్తామంటున్నారు. ఆ కుటుంబం ఏదో ఆక్రమణ చేస్తోందని దీని భావం. కాని దీనివల్ల అటువంటివి జరగవేమో అనుకొంటున్నాను. సహాయ సభ్యుల గురించి మీరు ఎప్పుడో ఒప్పుకొన్నారు. కనీసం ఇవ్వాళ 18 సంవత్సరాలు వచ్చిన వారికి ఓటింగ్ హక్కు ఇచ్చే అవకాశం చేసినప్పుడు న్యాయం జరుగుతుంది కానీ దానిని రెస్ట్రిక్ట్ చేయడం వల్ల ఇన్‌పల్ట్ చేస్తున్నారేమో మంత్రిగారు ఫాల్స్ ప్రిస్టీజ్‌కు పోకుండా ఒక్కసారి ఆలోచించండి. సహాయ సభ్యులను సంపన్నమయిన, బలమయిన సభ్యులుగా చేసి గౌరవం దక్కించుకోమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు :— అధ్యక్షా, ఈ సహకార సంఘాల ద్వారా పోటి వ్యవస్థను ఏర్పాటుచేసి తద్వారా సమాజంలో ఉన్న అనేక రకాల బాధాకర పరిస్థితులలోకి వాళ్ళను తీసుకువెళ్ళే ఉద్దేశం మాది కాదు. చక్కటి సమైక్యతా భావంతో చక్కటి ఆలోచనతో ఈ రకమయిన చిన్న .....

శ్రీ కె. బాపిరాజు :— అదేపాట పాడకండి. రికార్డు డాన్స్‌లాగా ఉంది.

శ్రీ జి. సూర్యారావు :— దినిలో మెంబర్‌షిప్ అనేది అక్కడున్నటు వంటి తల్లి తండ్రి సమక్షంలో వివాహం కాకుండా మైనారిటీ తీరకుండా

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1988 పం॥పు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

ఉన్నవాళ్ళు సహాయ సభ్యులుగా ఉండరు. మైనారిటీ తీరి, మేజర్ అయినప్పుడు తరువాత వివాహం చేసుకుంటే ఆటున కావాలంటే ముగ్గం ఇచ్చి ఆటున గౌరవ సభ్యుడిగా అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

5-40 పా॥ శ్రీ వి. శ్రీరాములు :—ఈ బిల్లు పాస్‌చేసే వుద్దేశం ఏమిటో కానీ ఇది రాష్ట్రంలో వున్న 40 లక్షల మంది చేనేత కార్మికులకు సంబంధించిన సమస్య ఇది, ఈ బిల్లును ఉపసంహరించుకొంటే బాగుంటుందని నేను ముందే చెప్పాను. కానీ ఇప్పటికి కూడ ఇన్‌సిస్ట్ చేసి ఈ బిల్లును ప్రవేశపెట్టడం అనేది అన్ కాన్‌స్టిట్యూషనల్. ఆల్‌రెడీ హైకోర్టులో వున్నది. ఈ బిల్లు నిలవదు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఒకసారి ఓటు హక్కు 18 సంవత్సరాలకు కల్పించిన తరువాత ఒకరికే ఓటు హక్కు ఇస్తాము. ఒకరికి ఓటు హక్కు యివ్వమని అనే పద్ధతి సరైనది కాదు. ఇలా అయితే ఆప్‌కో ఛైర్మనేగాక 29 మంది డైరెక్టర్లు కూడా నిబంధనల ప్రకారము రాజీనామా చేసి యింటికి పోవాలి. వాళ్లు ఎవరు ఎలిజబుల్‌కాదు. వృత్తికి సంబంధించిన వారు ఎవరయినా ఇవాళ మెంబర్స్‌గా వుండేందుకు అవకాశం వుండాలి. ఇది అన్ కాన్‌స్టిట్యూషనల్. అనేక రకాల లీగల్ ఇంప్లికేషన్స్ కానీ, లీగల్ ఇంటర్ ప్రెటేషన్స్ కానీ, అనేక వృత్తిపరమైన సమస్యలతో చెబుతున్న నగ్న సత్యం. ప్రభుత్వం దీని మీద సరైన అవగాహన లేని విధంగా వారు ఏదో తప్పు చేశారని మరి వీరు తప్పు చేసిన సొసైటీలను ఇప్పుడే రెడ్యూజ్ చేయలేదా: 2340 సొసైటీలు వుంటే 824 సొసైటీలు చేశారు. అలాగే చేయండి. తప్పు చేసిన వాటిని శిక్షించండి, వారిని వట్టుకోండి, దానికి అనేక అధికారాలు మీ దగ్గర వున్నవి. అనేక రకాల యాక్ట్‌లు వున్నాయి. డబ్బుతిన్న వాళ్లను కోర్టుకు లాగండి. తప్పు చేసిన వారిని కంట్రోల్ చేయలేని అశక్తతను ప్రభుత్వం వెలిబుచ్చుతూ ఈ బిల్లును ప్రవేశ పెట్టడం మంచి పద్ధతి కాదు. చేనేత రంగం మీద ఇది పెద్ద గొడ్డలిపెట్టు. చేనేత కార్మికులకు తీపని నష్టం కలిగించే బిల్లు. దీనిని మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఈ బిల్లు ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి వచ్చినందుకు శోచనీయంగా భావిస్తూ మేము దీనిని వ్యతిరేకిస్తూ, నేను బాయ్‌కాట్ చేస్తూ బయటకు పోతున్నాను.

(శ్రీ వి. శ్రీరాములు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. ప్రతాపరెడ్డి(ఆళ్ళగడ్డ):— మంత్రి వర్యులు ఒకటి గమనించాలి. ఏమాట చెప్పినా అడపడుచులు, అడపడుచులని, చెబుతూ మరి ఈ విధంగా చట్టం చేస్తే అసలు అడపడుచులకు ఓటు హక్కు లేని పరిస్థితి వచ్చే ప్రమాదం ఇందులో వున్నది. అదే విధంగా యివాళ ఇంకా ఇతర రంగాలలోను, కో ఆపరేటివ్ సెక్టార్‌లో వుండే ఈ చేనేత రంగంలో మార్పు తీసుకురావలసిన ఆవసరం వుంటుంది కాబట్టి ఇది చాలా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వున్నది. మరొకసారి పునఃపరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు
(1989 సం॥వు నెం. 2 ఎల్.ఎ.బిల్లు)

శ్రీ జి. సూర్యారావు :—అర్ధగంట నుంచీ ఈ బిల్లు మీద చర్చించుతున్నాము. నేను ఆడవడుచులనే పదం వాడలేదు. ఇందులో వారికి గౌరవం వున్నది.

శ్రీ జి. పర్వితాపరెడ్డి :—అది కాదండి. వారు ఆ పదం వాడలేదు. కుటుంబంలో ఒక వ్యక్తికే వోటు హక్కుని అంటే దానిని పురుషులే సద్వినియోగం చేసుకొనే అవకాశం వున్నది. స్త్రీలకు ఆ అవకాశం పోగొడుతున్నారని చెబుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు :—కుటుంబంలో ఎప్పుడయితే సభ్యులుగా వుంటారో అప్పుడు ఆ కుటుంబ యాజమానికి, యజమానురాలికి ఈ బిల్లు ద్వారా గౌరవం పెరుగుతుందని మనవిచేస్తున్నాను. రాయితీల అభివృద్ధి కార్యక్రమాలు కుటుంబంలోని ప్రతి సభ్యుడికి అందుతాయి. అయితే ఓటు హక్కు మాత్రం ఆ కుటుంబ యజమానికే—తల్లి, బిడ్డ, తండ్రి ఎవరయితే వారి కుటుంబానికి ఒక వ్యక్తిని నామినేట్‌చేసి, వారికి వోటు హక్కు మా కుటుంబం తరఫున ఇస్తున్నామని ఆ కుటుంబంలోని వ్యక్తిని చూపించారో ఆ వ్యక్తికే ఓటు హక్కు వుంటుంది. తతిమ్మా సభ్యులందరికీ కూడా అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నామనేది బిల్లు యొక్క సారాంశమని సభ్యులు గ్రహించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా! మంత్రిగారు కోరేది మొత్తంగా ఈ బిల్లు రూపొందించడంలో చాలా తప్పులు చేశారు. ఇది పూర్తిగా అప్రజాస్వామ్యంగా కనపడుతున్నది. ఇప్పుడయినా సరే దీనిని మరొకసారి పునరాలోచన చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద వున్నది. అవసరం వస్తే దీనిని సెలెక్టు కమిటీకి పంపించి దీనిలో వున్న అనామలీస్‌ను తొలగించిన తరువాత ఈ సవరణ బిల్లును ప్రవేశ పెట్టండి. కోర్టుకు వెళ్లితే ఇది నిలబడే పరిస్థితులు కనబడడం లేదు. కాబట్టి దయచేసి ప్రభుత్వం దీనిని ఔపవరీగా ఉపసంహరించుకోపడమో లేకపోతే సెలెక్ట్ కమిటీకి అయినా పంపించి సమగ్రంగా ఆలోచన చేసిన తరువాత సవరణ బిల్లు పెట్టుకొంటే మంచిదని నా సలహా. దానిని కాస్తా పాటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. భాగారెడ్డి:—ఇంతకు పూర్వం మన శాసన సభలో బైకెమరల్ సిస్టమ్ వుండినది. కౌన్సిల్ వుండినది. ప్రతి బిల్లు ఇక్కడ స్క్రూటినీ అయిన తరువాత కౌన్సిల్‌లో చర్చించుకొనే అవకాశం వుండెను. ఏమయినా తప్పులు వున్నా వాళ్లు అమెండ్ చేసి పంపిస్తే మనం ఒప్పుకొంటే అది సరిపోయేది. ఇంతకు పూర్వం, ఎన్నో సంవత్సరాల నుంచి బిల్లుకు అమెండ్‌మెంట్ వచ్చినా కూడా సెలెక్ట్ కమిటీకి పంపే ఆచారం వుండెను. ఈ మధ్యనే మనం చాలా తొందరపాటుగా ఏదో చేసుకోవాలనే సదుద్దేశం మంచిది కాదు. దీనిలో ఏన్నో

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (1989 సం॥పు నెం 2. ఎల్.ఎ.బిల్లు)

లోపాలు వున్నాయి, ఈ బిల్లు విషయంలో హైకోర్టుకు వెళ్లితే కొట్టి వేయడం జరుగుతుంది. అది మన శాసనసభ హుందాతనానికి మంచిది కాదు. గౌరవ మంత్రిగారికి మనవిచేసేది ఏమటంటే ఈ నెల 30 వ తేది వరకు మన అసెంబ్లీ జరుగుతుంది. అందుకని దీనిని సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేసి అందులో వున్న లోపాలను తొలగించేటందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

Sri P. Ramachandra Reddy (Sangareddy) :—I fully endorse the views expressed by the Leader of the Opposition. It would not stand to judical Scrutiny. If they want, let 8 or 10 days be given and let then refer it to the Select Committee. Otherwise, for every legislation which we are passing in the House, we have to come in Next Session with full of amendments to our Legislations made or issue Ordinances to that effect. Extra precautions are necessary and so let it be referred to the Select Committee and let a time be fixed by 8 or 10 days.

శ్రీ జి. సూర్యారావు:—రాష్ట్రంలో వున్న చేనేత పని వారి సంక్షేమం గురించి, వాళ్ల అభ్యున్నతి గురించి ఆలోచించి ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లును మనందరం పాస్ చేసిన తరువాత కోర్టు వారు తృణీకరిస్తారన్న భావం మొదలే మనం వ్యక్తం చేసుకోవడంలో మనకు వున్న గౌరవతనాన్ని, హుందాతనాన్ని మనకు మనమే ప్రశ్నించుకున్న వాళ్లము అవుతాము. సెలెక్ట్ కమిటీకి పంపిచే అవకాశం లేదనుకొంటున్నాను. దయచేసి గౌరవ సభ్యులందరు ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:—ఇది కోర్టు ముందు నిలవదు. ఎవరు కోర్టుకు పోయినా కొట్టివేస్తారు. అలాంటి పరిస్థితులో లా మినిష్టరుగారు హౌజ్‌లో వున్నారు కాబట్టి వారు కాస్తా మేము ఇచ్చిన సలహా ఏ మేరకు వుపయోగ పడుతుందో ఆలోచన చేయాలి. మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అంటే ఏలాగ.

Sri P. Ramachandra Reddy :—Let the Law Minister clarify. When once the fundamental rights are infringed, writs will be filed in the Civil Courts, There will be lot of writs on this Act and it will not be implemented. In view of our experience, we are asking the Law Minister to advise Properly. If this is well intended one there are ways and means. what is harm in waiting for 8 or 10 days? Let this Bill be referred to the Select Committee.

శ్రీ ఎ. ధర్మారావు :—ప్రాక్టికల్‌గా రెండు ఎలక్షన్ ప్రపోజల్స్ చేస్తున్నారు.ఒకటి ఫ్యామిలీఎలక్షన్, ముందు ఫ్యామిలీ రిప్రజెంటేటివ్స్‌నుఎన్నుకోవడం తరువాత సొసైటీ ఎలక్షన్. అనవసరంగా ఎలక్షన్స్ ఎందుకు పెట్టినట్లు. It is being questioned in the Court. It is under Consideration of the Court. గౌరవ మంత్రిగారు మనం మనమే డౌట్ చేసుకోవద్దు. చిన్న బుచ్చుకోవద్దు. ప్రజలలో మనం చిన్నబడిపోతున్నాము. ఇలా పోకుండా వుండడం

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్
సహకార సంఘాల (సవరణ) బిల్లు.
1989 సం॥ నెం. 2 ఎల్. ఎ. బిల్లు.)

కోసం మ...ం నిలబెట్టుకోవడం కోసం కనీసం ఈచట్టాన్ని కొట్టివేయించకుండా నిలుపుకోవాలి. మినిష్టర్‌గారు పరిశీలించారో లేదో కానీ లా మినిష్టర్ గారు ఇంతకు ముందే పరిశీలించారు. ఇక్కడ 'ఫ్యామిలీ'అని డెఫినిషన్ ఎలా ఇచ్చారు? పెండ్లి చేసుకొన్న వారు అయితే సపరేట్ ఫ్యామిలీ. వివాహము కాని వారు అయితే ఒకటే ఫ్యామిలీనా? ఫ్యామిలీ అంటే ఒకటే ఫ్యామిలీయా, డిఫరెండ్ ఫ్యామిలీయా అనడానికి క్లైరిటీయా వెదర్ డివైడెడ్ ఆర్ అన్ డివైడెడ్. డివైడెడ్ అన్ డెవైడెడ్ అందులో లేదు. వివాహము అయితే సపరేట్ ఫ్యామిలీ అట. ఇది మనం మ్యారేజ్‌ను ఎంకరేజ్ చేసినట్లుగా కనపడుతున్నది తప్ప ఇది లీగల్‌గా వ్యాలీడ్ కాదు. వివాహము అయినా కూడా జాయింట్‌గా వుండవచ్చు. వివాహము కాకపోయినా కూడా సపరేట్ కావచ్చు.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— ల్యాండ్ రిఫార్మ్స్‌కు సంబంధించిన దానిలో ఫ్యామిలీ డెఫినిషన్ చూడండి. ఇక్కడ తమ ఇష్టం వచ్చినట్లు డివైన్ చేయడానికి వీలులేదు. కాన్‌స్టిట్యూషన్ షెడ్యూల్‌లో వున్నదానిని ఎవరూ ఏమీ చేయలేరు. స్లో 5-50

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— ఫ్యామిలి డెఫినిషన్ చెప్పాలి కదా, మంత్రి గారిని డెఫినిషన్ చెప్పమనండి.

శ్రీ జి. సూర్యారావు :—భర్త భార్య, పెళ్లి కాని కుమార్తె, పెళ్లి కాని కుమారుడు, వీరంతా ఒక కుటుంబం అని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు :—28 సంవత్సరాల వయస్సు గల కొడుకు పెళ్లి చేసుకోకుండా విడిగా వుంటాడు.

శ్రీ జి. సూర్యారావు :— కుటుంబ సహ సభ్యుడుగా వుంటాడు.

Sri M. Baga Reddy :—So far as our party is concerned, we do not want to be a party for this defective Bill. రేపు ఇది హైకోర్టుకు పోతుంది కనుక మేము ఇందులో భాగంగా వుండదలచు కోలేదు. మంత్రిగారి సమాధానం కన్విన్సింగ్‌గా లేదు కనుక మా పార్టీ వారందరం వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్-ఐ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ డి. చిన మల్లయ్య :—18, 21 సంవత్సరాలు చేసి అర్హత కలవారికి సభ్యత్వం ఇవ్వాలని కోరాము. దానికి మంత్రిగారు అంగీకరించలేదు కనుక మాపార్టీ కూడా వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ జి. సూర్యారావు :— 18 సంవత్సరాలు మగ్గం మీద పని చేస్తున్న వారు సహాయసభ్యులుగా వుంటారు.

2. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (1989 సం॥పు నెం. 2 ఎల్.ఏ.బిల్లు)

శ్రీ ఎన్.రాఘవ రెడ్డి :— సహాయ సభ్యులకు కూడా హక్కులన్నీ ఇస్తామనిచెప్పండి.

శ్రీ జి. సూర్యారావు :— ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు అన్నీ వుంటాయి. ఓటుహక్కు మాత్రం ఒక్క షూజ్ చేసుకొన్న వ్యక్తికి వుంటుంది.

శ్రీ సి.నర్సిరెడ్డి :— మేము మిత్రపక్షం వారం కాబట్టి బయటకు పోకూడదనుకున్నాము. దీనిలోని లోటుపాట్లను గమనించి ముందు ముందు ఎమెండ్ చేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ జి. సూర్యారావు :—ఇబ్బంది కల్గితే, నష్టం కలిగితే తప్పకుండా పరిశీలించటానికి అభ్యంతరంలేదు.

శ్రీ పి. వెంకటపతి:—మిత్రపక్షంవేరు. మిత్రపక్షం అయినంతమాత్రాన అన్నిటిని బలవర్చాలని లేదు. వున్నదివున్నట్లు ఒప్పుకోండి అని మంత్రి గారు చెబుతున్నా మేము బిల్లును వ్యతిరేకిస్తున్నాము.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.

Mr. Deputy Speakar :—There are no amendments to Clause 2 to 4, Clause 1 and Enacting Formula and Long Title.

The question is that—

"Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 to 4, Clause 1, Enacting) Formula and Long Title were added to the Bill.

Sri G. Surya Rao :— Sri, I beg to move—

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment Bill, 1989 be passed."

(Pause)

Mr. Deputy Speaker:- Motion moved.

The question is :

3. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ వేతనములు మరియు పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు. (1989 సం॥పు నెం. 3 ఎల్. ఎ. బిల్లు.)

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1989 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was passed

(3) 1989 సం, ఆంధ్రప్రదేశ్ వేతనములు మరియు పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, (1989వ సంవత్సరపు నెం. 3 ఎల్.ఎ. బిల్లు)

Sri C. Ananda Rao (Minister for Law and Commercial Taxes) :— Sir, I beg to move—

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1989 be taken in to consideration."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ సి. ఆనందరావు :— ఈ యాక్టు 1953లో వచ్చింది. అప్పుడు డిప్యూటీ మినిష్టర్స్ లేరు కనుక ఆ పదం లేదు, కనుక డిప్యూటీ మినిష్టర్స్ అని చేర్చాలనేది ఒకటి. మంత్రికాని సభాపతి కాని ఉపసభాపతి కాని తమ స్వంత కారు ఉపయోగించుకుంటే మోటారుకారు బత్తెము క్రింద వేయి రూపాయలు ఇచ్చే ప్రొవిజన్ వుండేది. ఇప్పుడు ఇంతకాలం జరిగిన తరువాత ఫ్యూయల్ ధర పెరగడం వల్ల 1000 రూపాయలకు బదులు దానిని 3000 రూపాయలకు పెంచడం జరిగింది. 1953 యాక్టు ప్రకారం స్వంతకారు కొనుక్కోటానికి 20 వేల రూపాయలు అప్పు ఇచ్చే వీలు వుండేది. ఇప్పుడు కార్ల ధర పెరిగింది కనుక 20 వేలకు బదులు 60 వేలు అప్పు ఇవ్వడానికి ప్రొవిజన్ ఏర్పాటు చేయబడింది. నవంబరులో ఎసెంబ్లీ సమావేశాలు లేవు కనుక 19-11-1988న గవర్నరుగారు ఆర్డినెన్స్ ఇస్సూ చేశారు. దీనిని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—శాసనసభ్యులకు కూడ ఇటువంటి సదుపాయాలు ఇచ్చే బిల్లు తెస్తామని బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో చెప్పారు. మరి ఆ బిల్లు సంగతి....

శ్రీ సి. ఆనందరావు :—అది కన్సిడరేషన్‌లోవుంది. రేపో, ఎల్లుండో వస్తుంది.

Mr. Deputy Speaker :— The question is :

3. 1989 సం॥ ఆంధ్రప్రదేశ్ వేతనములు మరియు పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు. (1989 సం॥పు నెం. 3 ఎల్. ఎ. బిల్లు.)

"That the Andhr . Pradesh Payment of S laries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 4, CLAUSE 1 ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker :— There are no amenements to Cl uses 2 to 4, Clauses 1 Enacting Formula and Long Title.

The question is —

"That Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

సాం॥ 2-00

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈబిల్లును కాంగ్రెస్ వారు అపోజ్ చేయటం లేదు. వారు వచ్చినప్పుడు వుపయోగపడుతుందనా?

శ్రీ యం. భాగారెడ్డి:— మాకు వస్తుందని వారికి నమ్మకం ఏర్పడింది.

శ్రీ మహమ్మద్ జానీ:— మాకు వస్తుందని వారు గట్టిగా నమ్ముతున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, వారు పోతే మేమే వస్తాము గాని వీరు మాత్రం రారు.

శ్రీసి. ఆనందరావు:—ఎవరు పున్నా ఈ బిల్లు అందరికీ వర్తిస్తుంది.

శ్రీ కె. భాపిరాజు :—అధ్యక్షా, మంత్రిగారిని నవ్విన తరువాత దానా మాట్లాడుమనండి, లేకపోతే మాట్లాడిన తరువాత అయినా నవ్వమనండి.

శ్రీ సి.ఆనందరావు :— అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Sir, I beg to move—

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) BiII, 1989 be passed."

(Pause)

Mr. Deputy Speaker :—Motion moved.

The question is—

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఎ. బిల్లు.)

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

(4) 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ యం. రాజయ్య :—అధ్యక్షా, 1987 సం. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ బిల్లును ప్రతిపాదిస్తున్నాను. దీనిని సభ వారు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ యం. బాగారెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. బి ఎ. సి. లో డిసిషన్ ఏమంటే - కేవలం ఏవైతే ఆర్డినెన్సులు ఎక్స్‌పైర్ అవుతాయో— డేట్ - వాటిని పెట్టాలి గాని వేటికి అయితే టైము కాలేదో వాటిని గాని, కొత్త బిల్లులను గాని, అమెండ్‌మెంట్సును గాని పెట్టడానికి లేదు. ఈ బిల్లు ఏ ఆర్డినెన్సును రీప్లేస్ చేస్తుంది? అది ఎప్పుడు ఎక్స్‌పైర్ అవుతుంది?

శ్రీ యం. రాజయ్య:—ఈ ఆర్డినెన్సును 6-1-1989 నాడు ప్రమల్‌గేట్ చేయడం జరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి :— దానిని ఎప్పుడు యిస్యూ చేశారు? ఎప్పుడు ఎక్స్‌పైర్ అవుతుంది?

శ్రీ యం. రాజయ్య :— ఈ ఆర్డినెన్సు ప్రమల్‌గేట్ చేసింది 6-1-1989.....

శ్రీ కె.బాపిరాజు :— ఆరు నెలలు కాలేదు, టైము వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ బిల్లు వుద్దేశాలు చెప్పమనండి.

శ్రీ యం. బాగారెడ్డి :— ఇది బి.ఎ.సి. డిసిషనుకు ఎగైనెస్ట్‌గా వుంది.

శ్రీ సి. ఆనందరావు :— ఆరు నెలల్లోగా మళ్ళీ అసెంబ్లీ సెషన్ రాదు. అసెంబ్లీ వచ్చినతరువాత సిక్స్ వీక్స్‌లో పెట్టాలి. ఇదేమో 30 మార్చితో అయిపోతుంది. అందుకని దానిని యిప్పుడు పెట్టడం ఒరిగింది.

శ్రీ యం. బాగారెడ్డి :— తరువాత అసెంబ్లీ పిలిచేది లేదా?

శ్రీ సి. ఆనంద రావు :— జూన్‌లో పిలిచేదిలేదు.

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఎ. బిల్లు.)

శ్రీ కె. బాపిరాజు :— మంత్రిగారు ఆర్డినెన్సు డేట్ మార్చితో ఎక్స్‌పైర్ అయిపోతుంది అన్నారు.

శ్రీ యం. రాజయ్య :— అన లేదు. పోతే, అధ్యక్షా, ఇంతకుముందు మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు లోకల్ ఫండు అథారిటీవారు ఆడిటు చేసేది– వాటి ఫండ్సుకు సంబంధించి –ఇప్పుడు వేరుగా డి.ఆర్. డి. ఎ. గాని లేకపోతే యితర పబ్లిక్ మనీ గాని వాటిల్లో యిన్‌వాల్వ్‌మెంటు వుంటున్నది. వాటిని కూడ ఆడిటు చేయడానికి అని యిది తీసుకురావడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, మంత్రి గారి బిల్లు యొక్క వుద్దేశాలను సరిగా చెప్ప లేదు.

శ్రీ సి. ఆనందరావు : — వారు సరిగానే చెప్పారు. క్లుప్తంగా చెప్ప మంటే చెబుతాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, ఇది 20 పేజీలు వుంది, నిమిషములలో ఈ బిల్లును యిచ్చి పాను చేసుకోవాలనుకోవడం మంచి సాంప్రదాయం కాదు. ఈ సభకు ఔన్నత్యం చేకూరదు.

శ్రీ యం. రాజయ్య :— అధ్యక్షా, దీని వుద్దేశాలను చెబుతాను. స్థానిక స్వయం పరిపాలన విషయములోను, ఇతర అభివృద్ధి పనుల రంగములోను ప్రభుత్వ కార్యకలాపములు విస్తృతము అగుచున్నందువల్ల, రాజ్య రాబడులలో చాలా భాగం స్థానిక ప్రాధికార సంస్థలకును ఇతర అభివృద్ధి పనుల కేటాయించడం జరుగుతున్నది. వన్నులు, సెస్సులు, ఫీజు మరియు ప్రజల నుండి పొందే ఇతర వనరుల ద్వారా స్థానిక ప్రాధికార సంస్థలకు ఆదాయం లభించు చున్నది..... ....

మహమ్మద్ జానీ :— అధ్యక్షా, వారు బిల్లులో పొందుపరచిన వుద్దేశాలను చదువుచున్నారు. ఎక్స్‌ప్లేన్ చేయడం లేదు.

Sri K. B. pi Raju : — Sir, he was a good lawyer. what happened to his knowledge, we could not understand. He has no knowledge about the Bill. Are you convinced Sir?

శ్రీ యం. రాజయ్య :— నేను ఇంగ్లీషులో ప్రిపేర్ అయ్యాను. ఇంగ్లీషులోచెబుతాను, దయచేసి వినండి. దీని మెయిన్ ఆబ్జెక్ట్స్ చెబుతాను.

The Andhra Pradesh State Audit Bill was introduced in the Legislative Assembly on 5-8-1987.Since this Bill could not be passed by the Assembly, an Ordinance was promolgated on 6–1–1989. The Bill, originally introduced, was revised from time to time. Finally, the Minister for Finance has requested for continuance of the Andhra Pradesh State Audit Bill, 1987. Certain amendmentes to the Original Bill have also been.....

(Interruption)

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఎ. బిల్లు.)

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా, మంత్రిగారు చదివి చెబుతున్నారు. సా॥ 6-10

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :—మీరు దేనికి అమెండుమెంటు తీసుకొని వచ్చారో దానిని గురించి చెప్పండి.

Sri M. Rajaiah :—The Proposed Bill is intended to replace the Ordinance No. 89 promulgated on 6-1-1989. The main objects of this Bill are.....

(Interruption)

శ్రీ మహమ్మద్ జానీ :—అసలు మీరు తీసుకొని వచ్చిన ఆర్డినెన్సు ఏమిటో చెప్పండి.

శ్రీ ఎమ్. రాజయ్య :—అధ్యక్షా, కొన్ని సంస్థలను ఆడిట్ చేయడానికి డైరెక్టర్ ఆఫ్ స్టేట్ ఆడిట్‌కు అధికారం ఇవ్వడం కోసం దీనిని తీసుకొని వచ్చాము. లోకల్ సంస్థలలో పబ్లిక్ మనీ ఇన్‌వాల్వ్ అయి వుంటుంది కనుక వాటిని కూడా ఆడిట్‌చేసి హౌసు టేబులు మీద పెట్టవలసిన సందర్భంలో ఆ లోకల్ సంస్థలు ఏమిటో దీనిలో చేరుస్తూ అమెండుమెంటు తీసుకొని రావడం జరిగింది. దీనిని దయచేసి సభవారు పాస్ చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The Questiou is :

"That the Andhra Pradesh State Audit Bill, 1987 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE-2

Sri M. Rajaiah :—Sir, I beg to move :

1) In Sub-clause (b) of clause 2 for "Any other person on whom allot "substitute" any other person on whom all or."

2) In Sub-clause (c) of clause 2 for "particular account of, of a specified period" substitute "particular account of a specified period."

3) In Sub-clause (i) (f) for "1987" substitute "1988"

4) After Sub-clause (1), insert the following:—

"(m) prescribed means prescribed by rules made under this Act" and re-letter the existing Sub-clauses (m) to (p) as (n) to (q) respectively.

Mr. Deputy Speaker :—Amendments moved.

(Pause)

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఏ. బిల్లు.)

The question is :

1) In Sub-clause (b) of clause 2 for "any other person on whom allot "substitute" any other person on whom all or."

2) In Sub-clause (c) of clause 2 for "particular account of, of a specified period" substitute "particular account of a specified period."

3) In Sub-clause (i) (f) for "1987" substitute "1988".

4) After Sub-clause (l), insert the following :—

" (m) Prescribed means prescribed by rules made under this Act" and re-letter the existing Sub-clauses (m) to (p) as (n) to (l) respectively.

The amendments were carried.

Mr. Deputy Speaker :—The question is—

"That clause 2, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-2, as amended, was added to the Bill.

శ్రీ మహమ్మద్ జానీ :—అఫీషియల్ అమెండుమెంట్సు సర్క్యులేట్ చేయాలి.

మిస్టరు డెప్యూటీ స్పీకరు :—సర్క్యులేట్ చేశారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఇంత అబ్రప్ట్‌గా అమెండుమెంట్సు సర్క్యులేట్ చేయకుండా, అవి మా నోటీసుకు రాకుండా ఈ విధంగా చదువుకొంటూ పోవడం అన్యాయం కాదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— ముందుగా సర్క్యులేట్ చేసారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— లేదు. ఇప్పుడు ఇస్తున్నారు.

CLAUSE-3

Mr. Deputy Speaker :—There are no amendments to clause 3,

The question is:

"That Clause-3 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-3 was added to the Bill.

CLAUSE-4

SriM. Rajaiah :—Sir, I beg to move :

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 సెం. ఎల్. ఎ. బిల్లు.)

"That for clause 4 the following shall be substituted namely :—

Audit of Accounts :—4. Notwithstanding anything in any other law for the time being in force but without prejudice to the powers and functions of the Comptroller and Auditor General (Duties, powers and conditions of Service) Act, 1971, it shall be lawful for the Director to conduct an audit in respect of any local authority or any other authority specified in the schedule in the manner provided by or under this Act and to recover the cost of audit in respect of such authorities as may be specified by the Government, by order subject to such rules as may be made in this behalf". Central Act 56 of 1971

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That for clause 4 the following shall be substituted namely".

Audit of Accounts :—4.Notwithstanding anything in any other law for the time being in force but without prejudice to the powers and functions of the Comptroller and auditor General (Duties, Powers and Conditions of Service) Act, 1971, it shall be lawful for the Director to conduct an audit in respect of any local authority or any other authority specified in the Schedule in the manner provided by or under this Act and to recover the cost of audit in respect of such authorities as may be specified by the Government, by order subject to such rules as may be made in this behalf". Central Act 56 o 1971

(Pause)

The amendment was carried.

Mr. Deputy Speaker :—The question is.....

"That Clause-4, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-4, as amended, was added to the Bill.

CLAUSE-5

Sri M. Rajaiah :—Sir, I beg to move :

"That in clause 5 for "he is administering" substitute "he administers".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That in clause 5 for "he is administering" substitute "he administers".

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. ఎ. బిల్లు.)

The amendment was carried.

Mr. Deputy Speaker :—The question is:

"That Clause-5, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Clause-5, as amended, was added to the Bill.

CLAUSE-6

Sri M. Rajaiah :—Sir, I beg to move .....

"That in Sub-clause (1) of clause 6 for "as auditor may" substitute "an auditor may".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is:

"That in Sub-clause (1) of clause 6 for "as auditor may" substitute "an auditor may"

(Pause)

The amendment was carried.

Sri M. Rajaiah :—Sir, I beg to move:

"That in item (a) of Sub-clause (1) of Clause 6 for "such vouchers, statements, returns, correspondence", substitute "such receipts, vouchers, statements' returns' correspondence".

In item (b) (i) of Sub-clause (1) of clause-6 for "such vouchers' statements, returns, correspondence," substitute "such receipts' vouchers. statements, returns, correspondence".

Mr. Deputy Speaker :—Amendments moved. The question is...

"That in item (a) of Sub-clause (1) of clause-6 for "such vouchers, statements, returns, correspondence", substitute "such rceipts, vouchers, statements, returns, correspondence".

"That in item (b) (i) of Sub-clause (1) of clause-6 for "such vouchers, statements, returns, correspondence," substitute "such receipts, vouchers. statements, returns, correspondence".

The amendments were carried.

Mr. Deputy Speaker :—The question is:

"That Clause 6, as amendment, do stand part of the Bill".

(Pause)

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు. (1987 సం॥పు 44 వెం ఎల్. ఎ. బిల్లు.)

The motion was adopted and Clause-6, as amended, was added to the Bill.

CLAUSE-7

Mr. Deputy Speaker :—The question is :

"That Clause-7 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-7 was added to the Bill.

CLAUSE-8

Sri M. Rajaiah :—Sir, I beg to move :

"That in Sub-clause (c) of clause 8 for "ought to have been but is not brought into account" substitute "out to have been accounted but is not brought into account".

Mr Deputy Speaker :—Amendment moved.

(Pause)

The question is :

"That in Sub-clause (c) of clause 8 for "ought to have been but is not brought into account" substitute "ought to have been accounted but is not brought into account".

(Pause)

The amendment was carried.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause-8, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-8, as amended, was added to the Bill.

CLAUSE-9

Sri M. Rajaiah :—Sir, I beg to move.

1. "That in Sub-clause (1) of clause-9 for "send to the Director" substitute "send to the Director a report".

2. "That in Sub-clause (2) of clause-9 for "receipt" substitute "respect"

3. "That in Sub-clause (3) of clause 9 for "as may consider necessary "substitute" as he may consider necessary".

Mr. Deputy Speaker:—Amendments moved. The question is :

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు. (1987 సం॥వ 44 నెం ఎల్. ఎ. బిల్లు.)

1. "That in sub-clause (1) of clause-9 for "send to the Director" substitute "send to the Director a report".

2. "That in sub-clause (2)of clause-9 for "receipt" substitute respect".

3. "That in sub-clause (3) of clause 9 for "as may consider necessary" substitute "as he may consider necessary".

The motion was adopted and the amendments were carried.

Mr. Deputy Speaker:—The question is.....

"That Clause-9, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause-9, as amended, was added to the Bill.

CLAUSE-10

Sri M. Rajaiah:—Sir, I beg to move :

(Pause)

1. "That in sub-clause (1) of clause 10 for "ought to have been but is not" substitute "ought to have been accounted but is not"

2. "That in the explanation to sub-clause (1) of clause 10 for "deficiency of loss" substitute "deficiency or loss".

3. "That in sub-clause (4) of clause 10 for "under clause (a), sub-section (3) "substitute "under clause (a) of Sub-section (3)".

Mr. Deputy Speaker:—Amendments moved.

The question is :

1. "That in sub-clause (1) of Clause 10 for "ought to have been but is not" substitute "ought to have been accounted but is not".

2. That in the explanation to Sub-clause (1) of clause 10 for "deficiency of loss" substitute "deficiency or loss".

3. "That in Sub-clause (4) of clause 10 for "under clause (a) Sub-Section (3), "substitute" under clause (a) of Sub-Section (3)".

(Pause)

The motion was adopted and the amendments were carried.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 10, as amended, do stand part of the Bill".

(Pause)

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిట్ బిల్లు (1987 సంవత్సరపు 44 వెం. ఎల్. ఎ. బిల్లు.)

The motion was adopted and Clause-10, as amended,was added to the Bill.

CLAUSE - 11

Sri M. Rajaiah :— Sri, I beg to move:

"That in clause 11, in the marginal heading for "Director to submit audit review" substitute "Director to submit Audit and Review Report."

Mr. Deputy Speaker :— Amendment moved.

(Pause)

The question is:

"That in clause 11, in the marginal heading for "Director to submit audit review" substitute "Director to submit Audit and Review Report."

The amendment was carried.

Mr. Deputy Speaker :— The question is:

"That Clause 11, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-11, as amended, was added to the Bill.

CLAUSE—12

Mr. Deputy Speaker :— There is no amendment to Clause-12.

The question is :

"That Clause-12 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-12 was added to the Bill.

CLAUSE - 13

Sri M. Rajaiah :— Sir, I beg to move:

"That in Clause - 13, in the marginal heading for "Local fund audit Department" substitute "Sate Audit Department- "

Mr. Deputy Speaker :— Amendment moved.

(Pause)

The question is:

"That in Clause 13 in the marginal heading for "Local fund audit Department" substitute ',Sate Audit Department.".

(Pause)

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు. (1987 సం॥ప 44 సెం. ఎల్. ఎ. బిల్లు.)

The amendment was carried.

Mr. Deputy Speaker :— The question is:

"That Clause - 13, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause - 13, as amended, was added to the Bill.

CLAUSES 14 to 16.

Mr. Deputy Speaker :— There are no amendments to Clause 14 to 16. The question is

"Clauses 14 to 16 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 14 to 16 were added to the Bill.

NEW CLAUSE - 17

Sri M. Rajaiah :— Sir, I beg to move:

"That after Clause 16 add the following :-

17. The Andhra pradesh State Audit Ordinance, 1989 is hereby repealed."

Mr Deputy Speaker :— Amendment moved.

(Pause)

The question is:

"That after clause 16 add the following :-

Repal of Ordinance of 1989

17 The Andhra Pradesh State Audit ordinance, 1989 is hereby repealed. "

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker :— The question is:

"That new Clause - 17, as amended, do stand part of the Bill,"

(Pause)

The motion was adopted and the new Clause - 17 as amended was added to the Bill.

SCHEDULE

Sir, M. Rajaiah :— Sir, I beg to move:

4. 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ బిల్లు (1987 సం॥ 44 వెం. ఎల్. ఎ. బిల్లు.)

1. "That in the Schedule for "see Section 2 (n)" read "see Section 2 (o)"."

2. "That in Schedule for item 33 substitute the following :— "33. Andhra Pradesh State Council of Higher Education". "

Mr. Deputy Speaker :— Amendments moved :

(Pause)

The question is :

1. "That in the Schedule for "see Section 2 (n)" read "see Section 2 (o)"."

2. "That in Schedule for item 33 substitute the following :- " 33. Andhra Pradesh State Council of Higher Education"."

The amendments were carried.

Mr. Speaker :— The question is :

"That the Schedule, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Schedule, as amended, was added to the Bill.

CLAUSE - 1

Mr Deputy Spaker :— There are to amendments to clause-2.

Sri M. Rajaiah :— Sir, I big to move :

1. "That in sub-clause (I) of clause I for "1987" substitute "1989"."

2. "That for sub clause (3) of clause 1 substitute "(3) it shal be deemed to have come into force on the 7th January 1989."."

Mr Deputy Speaker :— Amendments moved.

(Pause)

The question is :

1 "That in sub-clause (1) of clause 1 for "1987" substitute "1989' "

2. "That for sub-clause (3) of clause 1 substitute "(3) it shall be deemed to have come into force on the 7th January, 1989""

(Pause)

The amendments were carried.

4, 1987 సం॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిటు బిల్లు (1987 సం॥పు 44 నెం. ఎల్. వీ. బిల్లు.)

Mr. Deputy Speaker :— The question is :

"That Clause-1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1, as amended, was added to the Bill.

ENACTING FORMULA

Sri M. Rajaiah :— Sir, I beg to move:

"That in the enacting formula for "Thirty eighth year" substitute "fortieth year"."

Mr. Deputy Speaker :— Amendment moved,

(Pause)

The quetion is :

"That in the enacting Formula for "Thirty eighth year" Substitute"fortyeigth year"."

(Pause)

The amendment was carried.

Mr. Deputy Speaker :— The question is :

"That the enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

Mr. Deputy Speaker :— The motion was adopted and the enacting Formula, as amended, was added to the Bill.

Sri M. Rajaiah :— Sir, I beg to move:

"That The Andhra Pradesh State Audit bill, 1987 be passed."

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— పంచాయతీ రాజ్ సంస్థలు, లోకల్ బాడీస్ పదేళ్ల నుంచి ఆడిట్ రిపోర్ట్సు లేకుండా ఉన్నాయి. ఇప్పుడు ఇందులో చాలా ఏడ్ చేశారు. ఆడిట్ రెండు సంవత్సరాలలో జరిగి, ఈ హౌస్‌కు ఆడిట్ రిపోర్ట్స్ సమర్పించే అవకాశం ఉందా? ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం ఉందా? థ్రెమ్మీద ఆడిట్ జరిగేటట్లు చూస్తారా?

శ్రీ ఎమ్. రాజయ్య :— చూస్తాము.

Mr. Deputy Speaker :— The question is :

"That the Andhra Pradesh State Audit Bill, 1987 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

1988-90 సంవత్సరమునకు బడ్జెట్
గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1)	అభ్యర్థన నెం. XVI	సర్వే గణాంక వివరములు
(2)	అభ్యర్థన నెం. VIII	వాణిజ్య పన్నుల నిర్వహణ
(3)	అభ్యర్థన నెం. XXX	దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణ
(4)	అభ్యర్థన నెం. VII	ఆబ్కారీ శాఖ నిర్వహణ
(5)	అభ్యర్థన నెం. XLIX	స్థానిక సంస్థలు, పంచాయితీ రాజ్ సంస్థలకు నష్టపరిహారాలు మరియు కేటాయింపులు.
(6)	అభ్యర్థన నెం. V	రెవెన్యూ శాఖ మరియు జిల్లా నిర్వహణ
(7)	అభ్యర్థన నెం. VI	స్టాంపులు, రిజిస్ట్రేషను
(8)	అభ్యర్థన నెం. XXVIII	సహాయ, పునరావాస కార్యక్రమాలు
(9)	అభ్యర్థన నెం. XXIX	ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయం.

శ్రీ ఎ. ధర్మారావు:— అధ్యక్షా, మన ముందు వున్న డిమాండ్సులో పా. 8-26
మీ అనుమతితో ముందు కమర్షియల్ టేక్సెస్ గురించి మనవి చేస్తాను. ఈ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో ఈనాడు ప్రధానమైనదిగా ఉన్న ఈ కమర్షియల్ టేక్స్ క్రింద 14 వందల కోట్ల రూపాయల చిల్లర ఆదాయం వస్తుందని అంచనా వేశారు. 1982-83లో కేవలం 300 కోట్ల రూపాయలు ఉన్న కమర్షియల్ టేక్సెస్ ఆదాయం అనేక కొత్త వస్తువుల మీద టేక్స్ వేయడం, ఉన్న టెక్సులు పెంచడం వల్ల 1400 కోట్ల రూపాయల చిల్లరకు చేరింది. ప్రభుత్వం ఆదాయం పెరిగింది అనుకొంటున్నారు గానీ ఈ మేరకు వినియోగదారుల మీద భారం వేస్తున్నారు- పేదవారు నలిగి పోతున్నారు అనే అవగాహన ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు.

(శ్రీ కె. సి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ వేసిన టేక్సులో సంవత్సరానికి 300 కోట్ల రూపాయలు వసూలు కాకుండా ఉండిపోతున్నది. వలకుబడి గలవారు, పెద్దవారు బకాయిలు కట్టడం లేదు. 1987 ఆడిట్ రిపోర్టులో ఈ విషయం స్పష్టంగా చెప్పారు- At the end of March 1987, the uncollected revenue in respect of excise duties amounted to Rs. 300 Crores as against Rs. 316 crorse at the end of March, 1986. ఏ సంవత్సరంలో చూసినా 300 కోట్ల రూపాయల పైన బకాయి ఉంటూ ఉంది. మన ప్రభుత్వ పరిస్థితి ఎట్లా ఉంది- ఎంత వచ్చినా సరిపోదు. ఇంత ఆదాయం వస్తున్నప్పటికీ రెవిన్యూ సైడ్ డెఫిసిట్ ఆనవాయితీగా వస్తున్నది. ఈ సంవత్సరం కూడా 140 కోట్ల రూపాయలు లోటు చూపించారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. రెవిన్యూ

డెఫిసిట్ క్రానిక్‌గా ఉన్న తరువాత, ఆ ప్రభుత్వం కోలుకోదు- క్యాన్సర్ లాగా తయారు అవుతుంది- ఆర్థిక పరిస్థితి బాగుపడదు- నేను దీనికి విచారం వెలిబుచ్చుతున్నాను. కన్‌సైన్‌మెంట్ టేక్స్‌కు ఇంతవరకు అవకాశం ఇవ్వలేదు-ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. 40 కోట్ల రూపాయలు దాని మూలంగా వస్తుందని ఆశిస్తున్నారు- మంచిదే. ఎంట్రీ టేక్స్ మాత్రం అత్యంత ఘోరమైందని ప్రజానీకం, వర్తకులు బాధపడుతున్నారు. అన్యాయమైన టేక్స్ అని ఆందోళన చెందుతున్నారు. బట్టల వర్తకులు, షుగర్ వర్తకులు షుగర్ మీద 4 శాతం వేశారు- అన్ని రకాల వర్తకులు మూకుమ్మడిగా ఆందోళన చేస్తున్నారు. ఈ ఎంట్రీ టేక్స్ మీద ప్రభుత్వానికి వచ్చే డబ్బు కంటే అధికారులవలన వర్తకులకు బాధ ఎక్కువ ఉంది. ఆఖరికి ఇదంతా వినియోగదారుల మీద పడుతుంది కాబట్టి ఎంట్రీ టేక్స్ ఈ సంవత్సరం తీసివేస్తే బాగుంటుంది. ఇవ్వడున్న కమర్షియల్ టేక్స్‌లో ధాన్యం మీద వేస్తున్నది ప్రధానమైనది. ఈ సంవత్సరం పంటకూడా బాగానే ఉంది. ధాన్యం మీద కమర్షియల్ టేక్స్ వసూలు చేస్తున్నందువల్ల ప్రభుత్వం ఎక్కువ ఆదాయాన్ని ఆశిస్తున్నా-ధాన్యం పరిస్థితిని, బియ్యం పరిస్థితిని అస్థవ్యస్థం చేసే పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం ధాన్యం ధర పెంచేసిందని అంటున్నారు. అయినప్పటికీ ధాన్యం ధర క్వింటాలుకు రు. 160 మాత్రమే ఉంది. పారిశ్రామిక వస్తువుల ధరలు ఏవిధంగా పెరిగిపోతున్నది గమనించినప్పుడు- ఈ రు. 160 గిట్టుబాటు ధర కానేకాదు. ఈ 160 రూపాయల ధర రైతులకు, గిట్టుబాటు కాకపోయినా, వినియోగదారులకు ఏమైనా ఉపయోగపడుతోందా అంటే- క్వింటాలు ధాన్యం 160 రూపాయలు ఉంటే- బియ్యం కిలో రు. 2-40 కి లేదా రు. 3 కు ఇవ్వవచ్చు. కానీ ఓపెన్ మార్కెట్‌లో అయిదు రూపాయలు ఉంది. అమ్మబోతే రైతుకు అడవి కొనబోతే వినియోగదారుడికి కొరవిగాను ఉంది. కిలో రెండు రూపాయల బియ్యం పథకం క్రింద 300 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు పెట్టవలసి వస్తున్నది. ఫ్రీ మార్కెట్‌లో బియ్యం అమ్ముకోవచ్చు- ఏ ప్రాంతంలో అయినా అమ్ముకోవచ్చు, లైసెన్సు లేదు, కంట్రోలు లేదు అని చెపితే రైతులకు గిట్టుబాటు ధర వస్తుంది- ఓపెన్ మార్కెట్‌లో బియ్యం కిలో మూడు రూపాయలకు అందరికీ దొరికే అవకాశం ఉంది. ఈ ప్రభుత్వం ఇలాంటి అనర్థాలు తెచ్చిపెట్టింది. ఎంటర్‌టైన్‌మెంట్ టేక్స్ లోకల్ బాడీస్‌కు ఇచ్చేది అయినా- పాత పిక్చర్సుకు కన్సెషన్ ఇచ్చారు- దానివల్ల ప్రభుత్వ ఆదాయం కాదు నష్టపోయేది- మున్సిపాలిటీలు నష్టపోతున్నాయి. ప్రభుత్వం ఏదో ఉద్దేశ్యం లోపల పెట్టుకుని ఇలా చేయడం మంచిది కాదు. 24 కోట్ల రూపాయలు దీని మూలంగా లోకల్ బాడీస్ నష్టపోతున్నాయి, మునిసిపాలిటీస్ నష్టపోతున్నాయని మనవి చేస్తున్నాను. కన్‌సెషన్సు విత్‌డ్రా చేయడం న్యాయమని మనవి చేస్తున్నాను. స్టేట్ సేల్స్ టాక్సు సంబంధించి సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించి టర్నోవరు చూస్తే ఎంట్రీ టేక్స్, సేల్స్ టేక్స్, కమర్షియల్ టేక్స్ మొదలైన టేక్‌లు వేయడం వలన

పా. 6-30

ఆఫీసర్సు బాగుపడుతున్నారు తప్ప ట్రాడ్యూసర్సుకు, కన్స్యూమర్సుకు ఏమీ లాభము ఉండడము లేదు. వారు నష్టపడుతున్నారు. వర్తకులను ఎక్కువ ఎరాస్ చేయడానికి ఉపయోగపడుతున్నది. It is not a wise taxation. ఇన్ని వెరైటీస్ టాక్సెస్ తగ్గించాలి. ఎట్‌లీస్టు ఎంట్రీ టాక్సునైనా తీసివేయాలి. ముఖ్యంగా కమర్షియల్ టాక్సెస్ మినిష్టరుగారికి నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. అది ఏమిటంటే ఈ మధ్యన టెరమిరిక్ మీద గత 10 సంవత్సరాల నుంచి ఎసెస్‌మెంటు రివైజు చేయాలని అధికారులు పూనుకుంటున్నారు. దీని వలన రాష్ట్రములో ప్రధానమైన దుగ్గిరాల మార్కెట్ యార్డు గత నాలుగు రోజులుగా క్లోజ్ అయినది. నేను దీని విషయంలో రూలు 304 క్రింద నోటీసు కూడా యిచ్చి ఉన్నాను. అది ఎడ్మిట్ అయినదో లేదో తెలియదు. కడపలో కూడా మార్కెట్ యార్డు క్లోజ్ చేస్తున్నారు. నిజామాబాదులో కూడా మార్కెట్ యార్డు క్లోజ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఈ మూడు పసుపునకు పెద్ద మార్కెట్ యార్డులు. పసుపు మీద గత 10 సంవత్సరాలుగా ఉన్నటువంటి ఎసెస్‌మెంటు రివైవ్ చేయడానికి పూనుకున్నారు. దీని వలన పసుపు రైతులు యిబ్బంది పడతారు. పసుపు వర్తకులు ముండ్రు కొనడానికి, లైసెన్సు ఉన్న పసుపు వర్తకులే కొనాలి రైతులు దగ్గర. వేరే వారు ఎవరూ కొనరాదు దీని వలన రైతులు యిబ్బంది పడుతున్నారు. ఏదైనా ఉంటే గవర్నమెంటు; వర్తకులు కూర్చుని పరిష్కారం చేసుకోవాలి. లైసెన్సు ఉన్న వర్తకులు కొనకపోవడం రాష్ట్రంలో ఉన్న ఈ మూడు మార్కెట్ యార్డులు క్లోజ్ చేయడం జరిగింది. రైతులు ఈ పసుపును అమ్ముకోవడానికి వీలు లేకుండా అధికారులు ఈ విధంగా దిగ్బంధము చేశారు. ఒక పసుపు మీద గత 10 సంవత్సరాల ఎసెస్‌మెంటు ఎందుకు రివైవ్ చేయాలని అధికారులు పూనుకున్నారు? వేరే దేని మీద లేనిది దిని మీద ఎందుకు? నాకు తెలిసినంతవరకూ వేరే కారణాల వలన ఈ పని చేశారేమోనని అర్థము అవుతున్నది. ఒక పసుపు గురించి అడగడం దేనికి? కాబట్టి మంత్రిగారు దీని మీద శ్రద్ధ వహించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎక్సైజు డిమాండు చూసినట్లయితే కమర్షియల్ టాక్సెస్ తర్వాత ప్రభుత్వ మనుగడకు అవసరమైన 687 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది. యిది గాంధీగారి సూత్రాలకు తిరోగమనం. బాలగంగాధర తిలక్ గారు చెప్పేవారు. బ్రిటీష్ వారి హయాములో ట్రాన్సుఫర్డు, రిజర్వుడ్ అనే సబ్జక్టు ఉంటే అందులో ప్రొహిబిషను ద్వారా వచ్చే ఆదాయంతో మీ స్కూల్సు పెట్టుకోండి అని బ్రిటీష్ వారు చెప్పినప్పుడు బాలగంగాధర్ తిలక్ గారు మా గ్రామస్తులు చేత త్రాగించి ఆ డబ్బుతో మా స్కూల్సు నిర్మించుకోమంటారా? అని అడిగారు. అదే విధానాన్ని ఈ తెలుగుదేశం ప్రభుత్వము వడుపుతున్నది. అర్బన్ డెవలప్‌మెంటు కోసము, రూరల్ డెవలప్‌మెంటు కోసము వారినే ఎక్కువగా త్రాగించి ఆ వచ్చే ఆదాయంతో మీ ఏర్పాట్లు మీరు చేసుకోండి అని చెప్పే విధానము ఏదైతే ఉందో అది గవర్నమెంటు వారి

పబ్బము గడుపుకుని పోతున్నట్లుగా ఉంది. తెలుగుదేశం ప్రభుత్వము వారు సమాజానికి ఉత్తరోత్రా చాలా ద్రోహము చేస్తున్నారని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. శాశ్వతంగా ఈ వద్ధతిని అట్టే పెడుతూ ఈ ఆదాయాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో ఎక్సైజు ట్రైనింగు కాలేజీలు పెడుతున్నారు. 26 యకరాల భూమి బోడబండ దగ్గర స్థలము తీసుకుని ఒక కోటి 56 లక్షల రూపాయిలతో ఒక పెద్ద బిల్డింగు కట్టి ట్రైయినింగు పెడుతున్నారు అక్కడనే బ్లాటింగు, సాచెట్స్ మొదలైనవి తయారు చేసి దీనిని ఒక జాతీయ ప్రధాన పరిశ్రమగా డెవలప్ చేస్తున్నది. యిది చాలా విచారకరమైన పరిస్థితి. గత సంవత్సరము ప్రవేశ పెట్టిన సారా పాట విధానము చాలా విచారకరమైనది. చాలా బాధాకరమైనది. పాట పాడే సిస్టములో ఎవరు ఎక్కువ సారా వ్యాపారం చేయంలిగితే వారు పాటదారు అవుతారు. వారికే వ్యాపారం దక్కుతుంది. వారు ఎక్కువ సారాయి అమ్మాలి. అటువంటి వారికి సారాయి అమ్ముకునేందుకు లైసెన్సు యిస్తారు. ఎక్కువ త్రాగడం అనే విధానాన్ని ఎంకరేజ్ చేయడం అనేది సరియైన విధాన కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగా చేయడం అనేది సమాజం పట్ల క్రైమ్ అవుతున్నది. సోషల్ అస్ రెస్ట్ క్రైమ్ జరుగుతున్నది. టాపర్ను విషయం తీసుకుంటే వారి వలన రాష్ట్రానికి 40 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది. వారు భుక్తి గడుపుకునేందుకు వారు ట్రీల మీద కల్లు తీసుకుని జీవిస్తూ ఉంటారు. వారి మీద పన్ను వేస్తున్నారు. వారు భుక్తి కోసము జీవనోపాధి చేసుకుంటూ ఉంటే వారి ఆదాయం నుంచి రాష్ట్ర ప్రభుత్వము పన్ను రూపములో పనూలు చేయడం న్యాయం కాదని తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ 1983 సంవత్సరములో వారి మేనిఫెస్టోలో ఒక సెంటెన్సు పెట్టారు. Excise system will be amended to benefit the toddy tappers. తాడి టాపర్ను విషయంలో ఎక్సైజుకు సంబంధించి సవరణ అయితే చేసారు, కాని ఆ సవరణవల్ల యిదివరకటి కంటే వారి మీద అధికమైన భారము వేసి అధికమైన ఆదాయం రాబట్టేట్లు చూస్తున్నారు. ఇట్లాగు రాబట్టడానికి ఒక ఎమెండుమెంటు చేసారు, యిది చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. సవరణవల్ల 1988-89 సంవత్సరములో ఆబ్కారీ విధానంలో ప్రభుత్వం కనీసం 25 శాతం సభ్యులు వాస్తవంగా గీతవనివారు ఉన్న సంఘాలకు తప్ప, ఇతర వాటికి రాయితీ అద్దె ప్రాతిపదిక మీద కల్లు దుకాణాలు కౌలు మంజూరుకు అర్హులుకారని నిర్దేశించడం జగింది. గ్రేడు 2, గ్రేడు 3 మునిసిపాలిటీలలోను గీత పనివారు సహకార సంఘాలను నెలకొల్పి వారికి లైసెన్సు యివ్వడం జరిగింది. పెద్ద పెద్ద ములిసిపాలిటీలను, కార్పోరేషన్లు ఒమిట్ చేసారు. ఆ విధంగా కొన్ని రెస్ట్రిక్షన్సు పెట్టారు. ట్రీ ఫర్ టాపరు అనే దానిమీద 10 పర్సంటు రెంట్ ఎక్కువ పెంచారు. ట్రీటాక్సు మీద 25 పర్సంటు పెంచారు. ఓనరు టాక్సు అని 50 పర్సంటుకు పెంచారు. ఈ విధముగా టాడి టాపర్ను మీద పన్నులు పెంచి 40 కోట్ల రూపాయల ఆదాయము ఈ రాష్ట్ర

ప్రభుత్వము వసూలుచేస్తున్నది. ఈ విధముగా ఈ రాష్ట్ర ప్రభుత్వము వారి రక్తమును పిండుతున్నది. టూడీ టాపర్ను గురించి వెల్ఫేరు ఫండు స్కీము ఒకటి కేంద్ర రాష్ట్రంలో బాగా అమలు జరుగుతున్నది. అటువంటి స్కీము యిక్కడ కూడా ప్రవేశ పెడతామని రాష్ట్ర ప్రభుత్వము చెబుతున్నది. యిటువంటిది యిదివరలో నిడదవోలులో టూడీ టాపర్ను గురించి ఉన్నది. ఆ పొసైటీ డీఫంక్ట్ అయినది. దానిని రివైవ్ చేసి టూడీ టాపర్సుకు వెల్ఫేరు ఫండు ఎస్టాబ్లిష్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? డిస్టిలరీస్ విషయం చూసినట్టయితే గవర్నమెంటు సెక్టారులోను, కో-ఆపరేటివ్ సెక్టారులోను కాకుండా ప్రవేటు సెక్టారుకు తరలించుచున్నారు. ఆ విధముగా గవర్నమెంటుకు రావలసినటువంటి ఆదాయం రాకుండా పోతున్నది. కామారెడ్డిలో ఉన్ననటువంటి డిస్టిలరీని ఏ పబ్లిక్ సెక్టారుకో, ఏ కో-ఆపరేటివ్ సెక్టారుకో యివ్వడమో లేక నిజాం సుగర్ ఫ్యాక్టరీకి తరలించాలి అని అంటే దానిని యింతవరకు ఆమోదించలేదు. భీంసింగ్, హనుమాన్ జంక్షన్లో డిస్టిలరీస్ లై సెన్సులు యివ్వడానికి అవకాశం ఉంది. పబ్లిక్ సెక్టారులోను, కో-ఆపరేటివ్ సెక్టారులోను డిస్టిలరీస్ పెట్టినట్లయితే వీటి ద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం ప్రభుత్వానికి రావడానికి వీలు ఉంటుంది. ఇకపోతే సా. 8-40 ఎండోమెంట్సు చూసినట్లయితే గత సంవత్సరం తొందరపాటుగా ఒక చట్టాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. ఆ చట్టములో కొన్ని ప్రొవిజన్సు మీద సుప్రీం కోర్టులో ఛాలెంజ్ చేయడం, ఇప్పటికి కూడా సుప్రీం కోర్టు స్టే ఇచ్చి ప్రొవిజన్సు అమలు జరగకుండా మేటర్ ఇప్పటికి కూడా సుప్రీం కోర్టులో పెండిగులో ఉన్న విషయం తమకు తెలుసు. మరి సుప్రీం కోర్టులో పెండింగులో ఉన్నటువంటి విషయాలను, ఇక్కడ ప్రజా వ్యతిరేకత ఉన్నది. శాసనసభలో వ్యతిరేకత ఉన్నది. సుప్రీం కోర్టులో ప్రయిమా ఫేసీ కేసు ఉన్నది. దీనికి వ్యతిరేకంగాను అని చెప్పి స్టే ఇవ్వడం జరిగింది. మరి ఇంత లిటిగెంటుగా వర్క్స్ చేయకుండా, తెగేదాకా ఊరకే లాగకుండ, అక్కడ కూడా ప్రభుత్వం తప్పు అని మళ్ళీ అనిపించుకోకుండా, ఇప్పటికైనా ఆ సవరణలను ఆమోదించి ఆ ప్రొవిజన్స్ విత్డ్రా చేసుకుంటుందా? సర్వీస్ ఇనామ్సు సంబంధించి ఏమి, హెరిడిటర్ ట్రస్టీషిప్కి సంబంధించి ఏమి అన్యాక్రాంతానికి సంబంధించి ఏమి ఇటువంటి ప్రొవిజన్సుని ఇంత హేస్టీగా పెట్టడం అనవసరం. అధ్యక్ష! వీటిని ఇప్పటికైనా విత్డ్రా చేసుకుంటే మంచిదని మనవి చేస్తున్నాను. అలాగే దెవెండ్సుకి సంబంధించిన ప్రొవిజన్సు కూడా, వాళ్ళ దగ్గరనుంచి గుంజుకుని ఏదో అమ్ముకోవాలి అనుకోవడం కూడా మంచిదికాదు. అదికూడా విత్డ్రా చేసుకోవాలని మనవి చేస్తున్నాను. పోతే కామన్ గుడ్ ఫండు యూజు చేయడంలో గాని, తిరుపతి దేవస్థానం ఫండు యూజు చేయడంలో కూడా పొలిటికల్ డిస్క్రిమినేషన్ కనబడుతూ ఉంది. దేవాలయం విషయంలో, దేవుడి డబ్బు విషయంలో కూడా ఇది కనబడడం చాల అన్యాయం అని నేను మనవి చేస్తున్నాను. తక్కిన వాటి

విషయంలో కంటే, మరింత దేవాలయం విషయంలో కొంచెము మనం జాగ్రత్తగా ఉండవలసి ఉన్నది. తిరుపతి దేవస్థానం తాలూకు కల్యాణ మండపము కట్టించే విషయంలో ఏదో మండల స్థాయికి, తగ్గించి చిన్న స్థాయికి, గ్రామ స్థాయికి ఇది ఇవ్వము అన్నారు. అది యూనిఫారమ్‌గా ఉండాలి. అందరికి ఒకటిగానే ఉండాలి. గ్రామ స్థాయికి కొన్ని చోట్ల ఇచ్చారు. ఉదురుపాడు అని నర్సరావుపేట దగ్గర ఇచ్చారు. అలాగే నిమ్మకూరులో కట్టించారు ఒక ఆడిటోరియం. కాని లక్ష రూపాయలు మేము ఇస్తాము అన్నాము. ఎకరా స్థలం ఇస్తాము అన్నాము. ఒక మేజర్ పంచాయతి, మున్నంగి అనే గ్రామం నా నియోజకవర్గంలో, ఆ మండల హెడ్‌క్వార్టర్సుకి అక్కడ సంబంధించిన వారందరుకూడా మా మండల హెడ్‌క్వార్టర్సులో ఇది వరకు ఒకటి ఉన్నది. మాకు అక్కరలేదు, మున్నంగి గ్రామానికి ఇవ్వండి అని చెప్పి వారు కూడా కోరుతూ ఉన్నారు. అయినప్పటికి కూడా అక్కడ ఇవ్వరు. ఇటువంటి వాటిలో కూడా డిస్క్రిమినేషను, చూపించడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే ట్రస్టిస్ ఎప్పాయింటుమెంటు కనుక చూసినట్లయితే అది మరి విచిత్రంగా కనబడుతోంది, అసిస్టెంటు కమిషనర్‌ని గాని డిప్యూటీ కమిషనరునిగాని ట్రస్టీలను గురించి అడిగితే పోనీ టి. డి. పి. ఎం. ఏల్. ఏ రిప్రజెంటు చేసే కాన్స్టిట్యూయన్సీ కాకుండా మరి అప్పోజిషన్ పార్టీలు రిప్రజెంటు చేసే కాన్స్టిట్యూయన్సీలలో ఉన్నటువంటి వెంపుల్సు గురించి అడిగినప్పటికి కూడా పేరు. వాళ్ళ హెల్పులెస్ పొజిషన్ వారు ఎక్స్‌ప్రెస్ చేస్తూ తెలుగుదేశం ఎం. ఎల్. ఏ గారి నుంచి నేమ్సులిస్టు వస్తే గాని లేకపోతే తెలుగుదేశం పార్టీ సభ్యుడు అయినట్టుగా 22 రూపాయలు కట్టినట్టుగా రసీదు చూపించితే గాని అటువంటి వ్యక్తులను నియమించడం తప్ప యోగ్యత, అర్హతలతో నిమిత్తమే లేదని చెప్పి మేము నిస్సహాయులుగా ఉన్నాము అని వారి హెల్పులెస్‌నెస్ అసిస్టెంటు కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. ఇంతబాహాటంగా యోగ్యతతో నిమిత్తం లేకుండా అర్హతతో నిమిత్తం లేకుండా ఊరికే 22 రూపాయలు తెలుగుదేశం పార్టీలో ఎఫెక్టివ్ సభ్యత్వం ఉన్నట్లయితే వేయించడమో, లేకపోతే ఎం. ఎల్. ఏ. రికమెండు చేస్తే వేయించడము ఈ రకంగా దేవాలయాలను పొల్యూటు చేయవద్దు, వాటి పబ్లిసిటీ కేరెక్టర్‌ని క్వాలిటీని, నేచరుని ప్రొజెక్టుచేయాలి అంటే ఇది వర్ధతికాదు అది ఎవరైనా భక్తి ఉన్నవాళ్ళు వాటిని ఇంప్రూవ్ చేయాలని. శ్రద్ధ ఉన్నవారికి దానికి పెట్టిన క్వాలిఫికేషన్సు చూసి చేయాలి కాని ఈ క్వాలిఫికేషన్సును మాత్రం ప్రిఫరెన్సు ఇవ్వవద్దు అని మనవిచేస్తున్నాను, ఆ వర్ధతి పీడనాడాలి అని మనవి చేస్తున్నాను. అన్నీ చెడగొడితె, చెడగొట్టారుగాని కనీసం దేవాలయాలను అపవిత్రం చేయకుండా చెడగొట్టకుండా ఈ పార్టీ పోలటిక్సు వాడకుండా పార్టీ ప్రయోజనాలకు వాడకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

ఇక ఎండోమెంట్సు డిమాండులో మంత్రిగారు చూపెట్టారు, ఏదో గర్వముగా కూడా చెప్పారు. బుద్ధ విగ్రహాన్ని ఒకదానిని ఇక్కడ నిర్మిస్తూన్నాము అని దానికి రు. 80 లక్షలు మాత్రమే చేసినందుకుగాను ఖర్చు అట. ఈ రు. 80 లక్షలు ఎండోమెంట్సు డబ్బు కాదట. కల్చరల్ ఎఫైర్సు డిపార్టుమెంటు నుంచి దీనికి రియింబర్సుచేస్తాము అన్నారట. కాబట్టి ఇది మన డబ్బుకాదు అని చెబుతున్నారు. ఇది ఎండోమెంటు డిపార్టుమెంటు డబ్బుకాదేమో గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుశ్వం డబ్బు, ఆంధ్ర ప్రజల డబ్బు అని మాత్రం గుర్తు పెట్టుకోవాలి. 80 లక్షల రుపాయలు అది చెక్కడానికట. ట్రాన్సపోర్టు చేయడానికి రు. 2 1/2 కోట్లు, మళ్ళీ ఇక్కడ ఇన్స్టాల్ చేయడానికి 3 కోట్లా? ఈ రకంగాప్రజాధనం ఇట్లా దుర్వినియోగం చేయడం అది సబబుకాదు, అది న్యాయం కాదు. It for the sake of agrandisement of a single individual. ఏదో ఈ విగ్రహాలు వేయించి, జనం ఒక ప్రక్కన ఆకలిచావులు చస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, తిండిలేక. ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రజల డబ్బు ఇట్లా దుర్వినియోగం చేయవద్దు అని చెప్పి మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షను)

మిత్రులు సీతారాంగారు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. బెంగాలు కరువు తరువాత ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టికి పరిపాలనకు ఇచ్చి నప్పటికి క్రింపటి 25 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఆకలి చావులు లేవు, ఆత్మహత్యలులేవు, రైతులుగాని వీవర్సుగాని వ్యవసాయదారులు వీవర్సు ఆత్మహత్యలు ఈ ఆరు సంవత్సరాలలోనే వచ్చింది ఈ కర్మ ఈ రాష్ట్రానికి. ఇంతకు ముందు 25 సంవత్సరాలలో ఒకటి కూడా ఆత్మహత్యలు లేవు ఆకలి చావులు లేవు. అధ్యక్షా, ఇక రెవిన్యూ విషయానికి వచ్చినట్లయితే రెవిన్యూ అన్నది ఈ నాటికికూడా పరిపాలనకి మూల స్తంభము రెవిన్యూశాఖ అనేది అందరము గ్రహిస్తూనే ఉన్నాము. కాని ఇటువంటి శాఖకు సంవత్సరంన్నర పాటు అసలు మంత్రే లేకుండాను, ఆ పోర్టుఫోలియో ముఖ్యమంత్రిగారు ఎడిషనల్ పోర్టుపోలియోగా టేకప్ చేయడం శాసనసభలో ఏదో ఒక మంత్రిగారు దానికి ఎడిషనల్‌గా టేకప్ చేసి ఆన్సర్సు చెప్పడము ఇంత కాజువల్‌గా ఇంత అన్‌ఇంపార్టెంటుగా, ఇంత ఈజీగా రెవిన్యూ డిపార్టుమెంటుని టేకప్ చేయడం చేత పరిపాలన అంతా చిన్నా భిన్నము అయిపోతోందని మనవి చేస్తున్నాను. It is the king of administration. రెవెన్యూ అంటే. ఇటువంటి మూలస్తంభం అయినటువంటి రివెన్యూ డిపార్టుమెంటుని ఈ రకంగా కేజువల్‌గా ట్రీట్‌చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఎట్లాగైతే ఇప్పటి కైనా ఒక మంత్రిని వేశారు. దానికి సంతోషం. ఈ రెవిన్యూ ఎడ్మిన్‌స్ట్రేషన్ ఎట్లా ఉంది అంటే ఏ విధంగా అయితే ఇక్కడ మినిష్టరు విషయంలో లేకపోయినా నడుస్తుంది అని రెవిన్యూ డిపార్టుమెంటు అని అనుకుంటున్నారో

అదీ మాదిరిగా జిల్లా కలెక్టరు అంటే మెయిన్‌గా ఒక రెవిన్యూ డిపార్టుమెంటు కాదు ఎంటైర్ డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషనుకి హెడ్. ఆ జిల్లా కలెక్టరు ముఖ్యంగా ఎం.టి. రాజు గారి రికమెండేషన్సు వచ్చిన తరువాత అన్ని డిపార్టుమెంట్సుకి కలెక్టరుని హెడ్‌గా చేయడం ఆయనని రెస్పాన్సిబుల్‌గా పెట్టడం జరిగింది. మరి అటువంటి జిల్లా కలెక్టరుని ఏడాదికొకరిని, ఆరు నెలలకు ఒకరిని. ఇష్టము వచ్చినట్లు ట్రాన్స్‌ఫరు చేయడం ఒక నలుగురు వచ్చిచొక్కా వాళ్ళు ట్రాన్స్‌ఫరు చేసేయమంటే జిల్లా కలెక్టరుని ట్రాన్స్‌ఫరు చేసేసేయడం వెనుకా ముందు చూడకుండాను. అధ్యక్షా, మాజిల్లాలో గత ఆరు సంవత్సరాలనుంచి ఏడుగురు జిల్లా కలెక్టర్లను ట్రాన్స్‌ఫరు చేశారు. ఇప్పుడు రివ జిల్లా కలెక్టరు పని చేస్తున్నాడు. మరి ఆయనను కూడా ఎన్నాళ్ళు అట్టే పెడతారో తెలియదు. ఏ ఒక్క జిల్లా కలెక్టరుని మేము చెప్పినవారిని వేయలేదు. వారి తాలూకు వారు చెప్పిన వారినే వేస్తూ వచ్చారు. వేసిన అయనను మళ్ళీ ఆరు మాసాలు జరగక ముందే ట్రాన్స్‌ఫరుకి చూస్తూ ఉంటారు. ఈ రకంగా చెలగాటం ఆడుకుంటూ ఉంటే ఈ హెడ్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్‌లో పరిపాలన ఎట్లా సాగుతుంది. విషయం ఆయన అవగాహన చేసుకునేదానికి కూడా అక్కడ ఉంచరు. ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫరు చేసేస్తారు. రెవిన్యూ సఫర్ అవుతోంది. డెవలప్‌మెంట్ వర్కు సఫర్ అవుతూ ఉంది. లా అండ్ ఆర్డరు సఫర్ అవుతూ ఉంది. అన్ని డిపార్ట్‌మెంటులు కూడ ఇట్లాగే ఒరుగుతూ ఉంది. మరి ట్రాన్స్‌ఫర్లు చేయడమే కాదు. ఏప్పుడైతే ఇంత సులువుగా చులకనగా ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నారో ఒక నలుగురు వచ్చిచొక్కా వాళ్ళు వచ్చి, ఎం. ఎల్. ఏ.లు వచ్చి ట్రాన్సఫరు చేయమంటే ఇప్పుడు కలెక్టరు లాంటి అధికారులు కూడ చులకన అయిపోయారు, తేలిక అయిపోయారు, పబ్లిక్‌లో. దీనికి తోడు మండలాలు. మండలము పెట్టిన తరువాత నలుగురు వచ్చిచొక్కా వాళ్ళు వెళ్ళి మండల ఆఫీసరుని బెదిరించడం, వారు ఏ ఆర్డరు వేయమంటే ఆ ఆర్డరు వేయాలి, లేకపోతే ఆ పల్లెటూరిలో ఆయనకు దిక్కు కూడ లేదు. ఇటువంటి దురవస్థ ఈ ఎడ్మినిస్ట్రేషనుకి పట్టించారు. చౌకబారు చేశారు ఈ పరిపాలనని. ఇప్పుడు ఎట్లా ఉంది అంటే పరిపాలన పైన జరిగే తీరు చూస్తే ఏదో నక్కను తొక్కిన వాడల్లా వేటగాడు అంటారు, వచ్చిచొక్కా వేసుకుని వెళ్ళినాయనల్లా ప్రజా ప్రతినిధే. ఇపుడు ఆఫీసుల దగ్గర ఆ రకం వచ్చిచొక్కాలను చూసి వారు బెదిరిపోయే పరిస్థితి వచ్చింది. అటువంటిది కాకుండా ఇంటర్‌ఫియరెన్సు తగ్గించి ఈ రెవెన్యూ ఎడ్మినిస్ట్రేషను యొక్క గ్రివ్‌మెయిన్‌టెయిన్ చేయాలని మనవిచేస్తున్నాను. ఇకపోతే లాండు రెవిన్యూ మనం చూసినట్లయితే లాండు రెవిన్యూ అవుట్ మోడెడ్ అనేది, అది వెట్ ఎసెస్‌మెంటుగాని డ్రై ఎసెస్‌మెంటు గాని ప్రస్తుత పరిస్థితులలో దానిని విధించడం గాని వసూలు చేయడంగాని న్యాయం కాదని నా అభిప్రాయము. మనందరికంటే ముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు. దేవుడు ఇచ్చిన భూమికి శిస్తు ఎందుకుఅన్నా అని చెప్పాడు. చెప్పిన ఆయనే పెంచుతున్నాడు కాని తగ్గించడం లేదు. ఇంతకంటే వచ్చిమోసము మరొకటి లేదని చెప్పి

మనవి చేస్తున్నాను. ఇకపోతే డ్రయినేజి టాక్సు ఒకటి తీసుకువచ్చి పెట్టారు కొత్తగా ఈ టాక్సు వసూలు చేస్తున్నారు. 20 రూపాయలు, పైగా మెయింటెనెన్సు అని చెప్పి 8 రూపాయలు వసూలు చేస్తున్నారు. దానికి తోడు డ్రయినేజి కంట్రోలు ప్లడ్ కంట్రోలు ఫండ్సు అదనంగా కేంద్రం నుంచి వస్తున్నాయి. రాష్ట్రంనుంచి మళ్ళీ ఎదురు ఇస్తున్నాము అంటున్నారు. ఇన్ని చేస్తున్నారు గాని ఈ డ్రయినేజి పన్ను వసూలు చేసినప్పటికి చేయకుండా ఉన్నప్పటికి తేడా మాకు ఏమీ కనబడడంలేదు. కొత్త నీరు రాగానే వంటపాలాలు మునిగిపోతూ ఉన్నవి డ్రయినేజి ఇబ్బంది అట్లానే ఉంది తప్ప దానికి ఉపయోగము ఏమీ జరగటం లేదని మనవి చేస్తున్నాను. కాని దీనికి కమిటీలు మాత్రం చాల వండర్‌ఫుల్‌గా వేస్తున్నారు. వంట ఇంటిలో వారిని చూసి డ్రయినేజి కమిటీ అధ్యక్షులుగా వేశారు, పైగా తిడతారు కాంగ్రెస్ వారు ఏదో కరప్షన్ చేశారు, ఫ్రాడు చేశారు ఇది చేశారు అని. కాంగ్రెస్ హయాములో ప్రతిపక్ష నాయకుడికి ఇచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్యగారికి. ఆయన అనారోగ్యంవల్ల దానిని వదిలి వేస్తే ప్రతిపక్షంలో వున్నటుపంటి ఎం.వి.ఎస్. సుబ్బరాజుకి ఇచ్చారు. ప్రతిపక్షానికి సభ్యత్వం ఇచ్చారు. ఈనాడు ప్రతిపక్షంలో చైర్మన్ ఇవ్వకపోతేపోనీ సభ్యత్వం ఎక్కడైనా వుందా. ఈ బోర్డులోగాని ఈ కార్పోరేషన్‌లోగాని, మాకు ఇవ్వకపోతే ఇవ్వకపోయారు మిత్రపక్షాలకు అయినా వుందా, మిత్రపక్షాలకు ఇవ్వకపోతే ఇవ్వకపోయారు ఆ పక్ష మిత్రపక్షం ఒకటి వుందికదా వారికి కూడా ఇవ్వరు. ఒక మిత్రపక్షం వారిని కూడా నమ్మలేరా అచ్చంగా వంట ఇంటిలోని వారికి ఇస్తున్నారు. మీరు ఏ తీరులో ఈ కమిటీని నియమించారో ఆ తీరులోనే ఈ కమిటీలు పని చేస్తున్నాయి. ఈ కార్పోరేషనులు పని చేస్తున్నాయి. ఇది గమనించాలని మనవి చేస్తున్నాను. ఈ లాండ్ సా.శ.8-50గం॥ ఎసెస్‌మెంటుకు సంబంధించి ఈ మధ్య ఈ శాసన సభలోనే ప్రస్తావనకు వచ్చింది. వెట్ ఎసెస్‌మెంటు మీద ఒకసారి 1986 సంవత్సరంలో పన్ను పెంచారు. అట్లా పెంచిన దానిమీద 1988 సంవత్సరంలో మరల సవరణ చేశారు. లోగడ పన్నులే హెచ్చుగా వున్నాయని మేము ఈ సభలో వాకౌట్ చేశాము. దానిమీద రైతులు హైకోర్టులో రిట్ వేశారు. దానికి 1986 సంవత్సరం మే నెలలో పెంచిన పన్ను చెల్లదని స్టే యిచ్చారు. అట్లా కోర్టు వారు స్టే ఇచ్చిన తరువాత మరింత ఎక్కువ రేటు వసూలు చేసినారు. చేస్తున్నారని ప్రయిమా ఫేసి కేసు యాక్సెప్ట్‌చేసి వుందని చెప్పిన తరువాత కోర్టు స్టే ఇచ్చిన తరువాత ప్రభుత్వం తక్కువ రేట్లు వసూలు చేయాలి. కాని ఈ ప్రభుత్వం 1988 రేట్ల కంటే ఎక్కువ వసూలు చేసినారు. రామవరెడ్డిగారు చెప్పినట్లు రక్షించమని వెడితే కట్టెతో కొట్టినట్లు ఈ రేట్లు రైతులపై పెంచారు. నోరులేని రైతుల వద్దనుంచి ఈ రేట్లు పెంచి పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ పన్నులు వసూలు కూడా ఎట్లాగు వుండంటే నిజామ్ నవాబు, జమీందారులు, బ్రిటీష్ హయాములో పన్నులు వసూలు చేసే విధంగా

చేస్తున్నారు. ఎప్పుడు ప్రభుత్వ ఖజానా ఖాళీ అయితే అప్పుడు ఈ పన్నులు వసూలు చేయమనేవారు. ఆ విధంగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది. ఈ విధంగా చేస్తే కోర్టులను కూటా అపహాస్యం చేసినట్లు అవుతుంది, ఇపుడు కోర్టులో ఈ విషయం తేలిన తరువాత రిఫండు చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. కోర్టులను ధిక్కరించి మొదలు రైతుల నుంచి వసూలు చేయడమా? అట్లాగ హెచ్చు రేట్లతో 8 మాసాలు రైతులు పన్నులు కట్టిన తరువాత ఇపుడు 1975 సంవత్సరం ప్రకారం పన్నులు వసూలు చేస్తామంటున్నారు. ఇంతకంటే దారుణం ఏమైనా వుందా? ఎంత నిర్లక్ష్య వైఖరితో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది? ఇక ఈ లాండు ఎసైన్‌మెంటు కమిటీల విషయంలో చాలామంది సభ్యులు చెప్పారు. మంత్రిగారు ఈ కమిటీలలో సోషల్ వర్కర్సును వేసామని చెప్పారు. సోషల్ వర్కర్సు అంటే గండిపేట నుంచి వచ్చిన వారా? లేకపోతే పచ్చ చొక్కాలు వేసుకున్నవారా? అసలు పద్ధతి ఏమిటంటే ఈ కమిటీలకు మండల్ ఆఫీసరు ప్రపోజ్ చేయాలి. దాని మీద ఆ కమిటీ సభ్యులను ఆర్.డి.ఓ. జిల్లా కలెక్టరు అప్పాయింటు చేయాలి. కాని ఆ సభ్యుల పేర్లు వారికి తెలియవు. ఆ మనుషులు ఎవరో ఆఫీసర్సుకు తెలియదు. Subordinate must propose. Higher Officer should appoint. That procedure is not followed here. ఈ విధంగా నేకెడ్‌గా ఈ నియామకాలను పొలిటికలైజ్ చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇక ఫుడ్ కమిటీలలో అన్ని పార్టీలకు సంబంధించినవారికి రిప్రజెంటేషన్ ఇచ్చి వేసుకుంటామని ఈ శాసన సభలో హామీ ఇచ్చారు. అట్లాగ పార్టీకి ఒకరు చొప్పున వేశారు. తరువాత అట్లాగ వుండకూడదని ఇద్దరు యువకులు ఒక యువతి వుండాలని చెప్పి తమ పార్టీ వారినే నలుగురికి యితర పార్టీల వారికి ఒక్కరు చొప్పున యిచ్చారు. ఆ ఇద్దరు యువకులు కూడా గండిపేట నుంచి వచ్చేవారు. వారి పేర్లు కలెక్టరుకు తెలియదు. ఈ విధంగా కక్కుర్తితో, పక్షపాతంతో పరిపాలన నిర్వహిస్తున్నారు. తరువాత భూములు ఆక్యుపై చేసిన వారికి పట్టాలు ఇస్తామన్నారు. అయినా భూములలో వున్న వారికి పట్టాలు ఇవ్వడం లేదు. బంజరు భూముల పంపకం విషయంలో కూడా అదే విధంగా వుంది. ఒక స్ట్రెయిట్ ఆర్డర్ కలెక్టరు వేస్తే, అందులో తప్పులు ఏమైనా వుంటే, కమీషనర్ ల్యాండ్ రెవిన్యూ ఇంటర్‌వీన్ అయి ఆపుచేయవచ్చును. అట్లాగ కాకుండా డైరెక్టుగా లాండ్ రెవిన్యూ కమీషనర్‌కు సంబంధం లేకుండా మంత్రిగారే స్టే ఇస్తున్నారు. మాజీ మంత్రి శ్రీనివాసుల్ రెడ్డిగారు అటువంటి పాపపు పని చేసారు. అదేమంటే కౌంటర్ వేసిన తరువాత కొట్టివేస్తామన్నారు. ఆ తరువాత ఆయనే కొట్టుకుపోయారు. హరిజనులకు సంబంధించిన భూములు పరిష్కారముచేసి పట్టాలు ఇవ్వబోతూ వుండగా ఈ స్టేలు మంజూరు చేయడంవల్ల ఆ భూములకు పట్టాలు ఇవ్వకుండా అట్లాగే వున్నాయి. హరిజనులమీద భక్తి అంటూ చేసే చేష్టలు ఈ విధంగా వుంటున్నాయి. ఇక ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి కొత్తగా ఒక సవరణ తీసుకువస్తున్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంటుకు

లాండుకు సంబంధించి ఎడిషనల్ పవర్స్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇప్పుడు ప్రొవర్టీ ఇరిగేషన్ డిపార్టుమెంటుది అయినా అన్ని డిపార్టుమెంటులకు మదర్ డిపార్టుమెంటు యూ రెవిన్యూ డిపార్టుమెంటు కాబట్టి ఏమైనా ఎంక్రోచ్ మెంట్సు ఉన్నా దాని తాలూకు రికార్డులు రెవిన్యూ డిపార్టుమెంటు వారి దగ్గర వుంటాయి కాబట్టి రికార్డులు లేనివారు ఒకరిని ఎవిక్టు చేసి వేరొకరిని పేయడం జరుగుతుంది కాబట్టి ఈ పవర్సు అన్నీ రెవిన్యూ డిపార్టుమెంటు వారికే వుండాలి. లేకపోతే న్యాయం జరగదు. అందువల్ల ఇరిగేషన్ డిపార్టుమెంటుకు పవర్స్ ఇస్తే అవి మిస్‌యూజ్ అవుతాయని మనవి చేస్తున్నాను. ఇక సర్వే సెటిల్‌మెంటు ఆఫీసుల విషయం తీసుకున్నట్లయితే సర్వే సెటిల్‌మెంటు డైరెక్టరు ఒకరు. సర్వే అండ్ లాండ్ రికార్డుల డైరెక్టరు ఒకరు, సెంట్రల్ సర్వే ఆఫీసు ఒకటి వుంది. వీటిలో కావలసిన రికార్డులు దొరకవు. కాబట్టి ఈ డిపార్టుమెంటులను ఒకటి చేస్తే స్కెలిటెన్ స్టాఫ్ అయినా వుండి అక్కడ పనిచేయడానికి వీలు వుంటుంది. కాబట్టి సర్వే సెటిల్‌మెంటు డైరెక్టరు ఆఫీసును, సెంట్రల్ సర్వే ఆఫీసును రెంటినీ క్లబ్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాధికార వ్యవస్థను రద్దు చేశారు. అంతే కాకుండా తాలూకాలను కూడా రద్దు చేశారు. గ్రామాధికారులకు సబ్‌స్టిట్యూట్స్‌ను వేయలేదు. తాలూకాలు రద్దు చేసి మండలాలు అన్నారు. గ్రామాధికారులు కీలకమైన రికార్డులను ప్రభుత్వానికి అప్పచెప్పలేదు. వారిని ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. చాలా గ్రామాధికారులు ఈ రికార్డులను దాచుకున్నారు. అవి గవర్నమెంటు చేతిలోకి రాలేదు. కొన్ని రికార్డులను గ్రామాధికారులు డిస్ట్రాయ్ కూడా చేశారు. ఒక తాలూకా 8, 9 మండలాలు అయినపుడు వాటికి సంబంధించిన రికార్డులు ఏ మండలానికి పోయిండీ తెలియడంలేదు. ఈ విధంగా రెండు రకాలుగా రికార్డుల గల్లంతులు జరిగాయి. దానివల్ల వాల్యుబుల్, పర్మినెంటు రికార్డులు లేకుండా పోయాయి. వాటిని ఎక్కడ ట్రేస్ చేయాలి. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆ విధంగా లాండుకు సంబంధించిన గ్రామాలలో మైట్ ఈజ్ రైట్ ఫలితాలు ఆస్థి అనే విధంగా పరిస్థితి తీసుకువచ్చారు. నరసింహారావు కమిటీ వారు విలేజ్ ఆఫీసర్స్‌ను ఎబాలిష్ చేయాలన్నారు. అట్లా ఎబాలిష్ చేసిన తరువాత ఎలిజిబిలిటీ వున్న విలేజ్ ఆఫీసర్సుకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. అది హ్యూమనటేరియన్ గ్రౌండ్ క్రిందనే కాకుండా కోర్టుకు వెళ్ళినా వారు గెలుస్తారని చెప్పారు. కర్నాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టుకు వెళ్ళి గవర్నమెంటు సెక్షన మొట్టి విలేజ్ ఆఫీసర్సు ఉద్యోగాలు సంపాదించుకున్నారని, కాబట్టి ఎలిజిబిలిటీ వున్న విలేజ్ ఆఫీసర్సును ఉద్యోగాల లోనికి తీసుకోవాలనే నరసింహారావు కమిటీ సూచించింది. కాని కమిటీవారు ఎబాలిష్ చేయాలనే రికమెండేషన్‌ను అమలు పరిచారుతప్ప తిరిగి విలేజ్ ఆఫీసర్సును తీసుకోవాలనే రిపోర్టులోని అంశాలను కొట్టిపారేశారు. దాని ఫలితం ఏమైందిः సుప్రీం కోర్టుకు ఎన్ని రౌండ్స్ వెళ్ళి వచ్చారుः ఈ పాటి 7-00 లిటిగేషన్ కోసం ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారుः ఈ 4 సంవత్సరాలనుంచి

ప్రతిదానిలోనూ ప్రభుత్వం ఓడిపోవడమే కదా. పైగా ప్రభుత్వము మీద స్ట్రిక్చర్స్ కూడా పాస్ చేశారు కదా. ఇన్ని సార్లు ప్రభుత్వం స్ట్రిక్చర్స్ పాస్ చేయించుకోవడం విచారకరం అయినప్పటికీ విలేజ్ ఆఫీసర్స్‌ను ప్రభుత్వం అబ్జార్బ్ చేయలేదు. ఇప్పుడు సుప్రీం కోర్టుకు పోతున్నారు. ఇలా ప్రభుత్వం లిటిగెంట్‌గా తయారుకాకూడదు. వాళ్లకు అబ్జార్బ్ చేసి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను. ప్రస్తుతం 4, 5 గ్రామాలకు ఒక విలేజ్ ఆఫీసర్‌ను వేశారు. దానివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. చిన్న చిన్న యూనిట్స్‌చేసి ఇంకా చాలామందిని నియమించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇక విలేజ్ ఆఫీసర్ వ్యవస్థను రద్దుచేశారు కాబట్టి, గ్రామాలలో మెజిస్టీరియల్ బాధ్యత చూసేవారు లేకుండా పోయారు. అంతకుముందు గ్రామాలలో ఏదైనా గొడవలు జరిగే పరిస్థితి ఉంటే గ్రామాధికారులు వెంటనే దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు ఇన్‌ఫాం చేసేవారు. కాని ఇప్పుడు అలాంటివారు లేకపోవడం వల్ల గొడవలు జరిగాక తప్ప పోలీసువారికి తెలిసే అవకాశం లేకుండా పోయింది. అందువల్ల కనీసం విలేజ్ అసిస్టెంట్స్‌కు అయినా మెజిస్టీరియల్ పవర్స్ కన్‌ఫర్ చేయండి. దానివల్ల గ్రామంలో టెన్షన్ ఉంటే ముందుగానే అయిన పోలీసు స్టేషన్లో రిపోర్ట్‌చేసి నేరాలను నివారించే అవకాశం ఉంటుంది. పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టుచేసుకొనే శక్తిగల ప్రజలు గ్రామాలలో తరుగు కాబట్టి విలేజ్ అసిస్టెంట్స్‌కు మెజిస్టీరియల్ పవర్స్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇకపోతే మండలాలు ఏర్పాటుచేసి మూడు సంవత్సరాలైనప్పటికి మండలాలలో తగినంత స్టాఫ్ లేదు, స్కెలిటిన్ స్టాఫ్ మాత్రం ఉన్నారు. అదే విధంగా వాళ్లు రికార్డ్స్ దాచుకొనడానికి బీరువాలు కూడా లేవు. ముఖ్యంగా సర్వే స్టాఫ్ విషయం తీసుకొంటే వాళ్లకు ప్రాక్టికల్ ఇబ్బందులు ఉండేమాట నిజమే కావచ్చుకాని, పొలిటికల్ ఇన్‌ఫ్లుయన్స్ ఉపయోగిస్తున్న ఈ తరుణంలో సరైన రికార్డ్స్ లేకపోవడం మూలంగా ఒకరి పొలం తీసి మరొకరికి తేలికగ పెడుతున్నారు. అందువల్ల సర్వే సిబ్బందిపై సరైన సూపర్‌విజన్ ఉండవలసిన అవసరం ఉంది. ల్యాండ్ సర్వే న్యాయంగా చేసేటట్లు చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఫ్రీడం ఫైటర్స్ విషయానికి వస్తే మొట్టమొదట మనం 200 రూపాయలు పెన్షన్ యిచ్చాము. కేంద్రప్రభుత్వం కూడా 200 రూపాయలు ఇస్తుండేది. కాని ధరలు పెరగడంవల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌ను 700 రూపాయలుకు పెంచడం జరిగింది. కాని మనం ఇంకా 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నాము. బోగస్‌వారు ఉంటే వారి సంగతి వేరు, కాని నిజమైన స్వాతంత్రయోధులు చాలా కష్టపడుతున్నారు. వారు 200 రూపాయలతో జీవనం గడిపేది కష్టం, వారు చివరి దశలో కష్టాలు పడకుండా ఆ మొత్తాన్ని 500 రూపాయలకు పెంచాలని మనవిచేస్తున్నాను.

ఇకపోతే విలేజ్ వెట్టీస్‌కు నెలకు 200 రూపాయల జీతం ఇస్తున్నారు. వారు చాలీచాలని జీతంతో బాధపడుతున్నారు. కాబట్టి వారి జీతాన్ని కనీసం 400 రూపాయలకైనా పెంచవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఇకపోతే గ్రామాలలో ఈనాడు కాస్ట్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే పెద్ద ప్రళయం అయిపోయింది. ఇదివరకు గ్రామాధికారులు ఉన్నప్పుడు ఎవరు ఏ కులంవారో వారికి తెలిసిఉండేది, కులం సర్టిఫికేట్ ఇచ్చేవారు. కాని ఇప్పుడు కొత్తగా నియమించబడిన విలేజ్ అసిస్టెంట్లకు తెలియదు కాబట్టి ఎంక్వయిరీ చేయడానికి నెల రోజులు కావాలంటున్నారు. పైగా ఫీజు వుంటున్నది. సమయానికి ఒక్క సర్టిఫికెట్ కూడా దొరకడంలేదు. దానికొరకు బోలెడు డబ్బు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ఇదొక అనర్థం తెచ్చిపెట్టారు.

చైర్మన్ :— ఇప్పుడు లిబరలైజ్ చేశారు కదా. తెజిస్లేటర్స్ ఎం.పి.లు సర్టిఫికేట్లు ఇవ్వవచ్చు.

శ్రీ ఎ. ధర్మారావు :— తాను తీసుకొన్నది ఎప్పుడు సర్టిఫికేట్ అయితే తీసుకొన్న వాడికి తెలుస్తుంది. కాని సర్టిఫికేట్ ఇచ్చేవాడికి అది కరెక్ట్ సర్టిఫికేటో కాదో అన్ని సందర్భాలలో తెలియకపోవచ్చు. అయితే తప్పుడు సర్టిఫికేట్ తీసుకున్నవాడిపై చర్య తీసుకోవడమే కాకుండా ఇచ్చిన వారిని ఉద్యోగంలోంచి తీసివేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకొనేందుకు అవకాశం కల్పించారు. దీనితో అనవసరంగా రిస్క్ తీసుకోవడం ఎందుకు, మేము బాగ ఎంక్వయిరీ చేశాకే కాస్ట్ సర్టిఫికేట్ ఇస్తాం, అందుకు నెల రోజులు పడుతుందని అధికారులు అంటున్నారు.

చైర్మన్ :— సర్టిఫికేట్లు కొరకు ఇప్పుడు ఎం.ఆర్.ఓ. ల దగ్గరకు ఎవరూపోవడం లేదు, ఎం.ఎల్.ఏ.ల వద్దకు పోతున్నారు.

శ్రీ ఎ. ధర్మారావు :— అది మంచిదికాదు. వచ్చినవాడు తనది ఫలానా కులం, తనకు కాస్ట్ సర్టిఫికేట్ కావాలని అంటారు. మనం కాదనలేము, అది కరెక్ట్ కాకపోతే మనను పట్టుకొంటారు.

చైర్మన్ :— దానిలో అండర్‌టేకింగ్ ఇస్తారు. మనం డెస్పాన్సిబుల్ కాదు.

శ్రీ ఎ. ధర్మారావు :—కాస్ట్ సర్టిఫికేట్స్ ఇచ్చే అధికారం నాన్-అఫిషియల్స్‌కు ఉండడం మంచిది కాదు, అఫిషియల్సే కాస్ట్ సర్టిఫికేట్ ఇచ్చే పద్ధతి ఉండాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈనాడు ఒక ప్రాపర్టీ సర్టిఫికేట్ తీసుకోవాలన్నా ఇబ్బంది అయిపోయింది. ఇదివరకు కరణం దోసుకొనేవారని అంటున్నారు కాని కరణంగారికి ఒక పొరకాయ ఇస్తే ఏడాదిపాడవునా ఎన్ని సర్టిఫికేట్లు కావాలంటే అన్ని ఇచ్చేవారు. అలాంటి ఈనాడు చాలా ఇబ్బందికరంగా పరిణమించింది. జనియిన్ ప్రాపర్టీ సర్టిఫికేట్

కావాలన్నా విలేజ్ అసిస్టెంట్‌ను పట్టుకోవాలి, ఎం.ఆర్.ఓ.ను పట్టుకోవాలి, వందల రూపాయలు ఖర్చు పెట్టాలి, వ్యవసాయం పనులు మానుకొని నెల రోజులు తిరగాలి. ఈ రకంగా ప్రజలు కష్టాలపాలవుతున్నారని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఈనాడు మిత్రపక్షాలవారికి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మమ్మల్నికూడా ఒక విసురు విసిరే అలవాటు. కాంగ్రెస్‌వారికి చిత్తశుద్ధి లేదు, వారు చేసినట్టే మీరు చేస్తున్నారని ఈ ప్రభుత్వంవారిని అంటుంటారు. కాంగ్రెస్‌వారికి చిత్తశుద్ధి లేకపోవడం కాదు. లేకపోతే ఎస్టేట్ ఎబాలిషన్ చేయడం సామాన్యం కాదు. ఏనాడో కార్న్‌వాలీస్ పెట్టిన ల్యాండ్ సెటిల్‌మెంట్‌ను—ఎస్టేట్ ఎబాలిషన్ కాంగ్రెస్ హయాములో పెట్టామన్నది గుర్తు పెట్టుకోవాలి, కంప్లీట్ చేయడం జరిగింది. ఇదేకాదు, ఇనాములు, జాగీరులు ఎబాలిష్ చేయడం జరిగింది. బెనెన్సీ ఆక్టును తేవడం జరిగింది, అది పక్సెస్‌ఫుల్‌గా జరుగుతున్నది. ఎక్కడినుంచి ఎక్కడికి మార్పు వచ్చిందో ఒక్కసారి పర్యావలోకనం చేయాలని మనవి చేస్తున్నాను. ఈనాడు బెనెన్సీ ఆక్టు తెలంగాణాలో పటిష్టంగానే ఉంది కాని ఆంధ్ర ఏరియాకు సంబంధించి, ముఖ్యంగా డెల్టా ఏరియాలో బెనెన్సీ ఆక్టువల్ల ఉపయోగం కంటే నష్టమే ఎక్కువగా ఉంది. మంత్రిగారు డెల్టా ఏరియావారే కాబట్టి వారికి కూడా బాగా తెలుసు. బెనెన్సీ ఆక్టులో పండే పంటలో 30 శాతం లాండ్ లార్డ్‌కు, 70 శాతం బెనెంట్‌కు అని పెడుతున్నారు. లోగడ బ్రహ్మానందరెడ్డిగారు ఉండగా బాగా రేడికల్‌గా వుండాలని ఈ ఆక్టు తేవడం జరిగింది, అయితే బాగా రాడికల్‌గా వుండాలని ఈ ఆక్టు తెచ్చినందువల్ల వచ్చిన చిక్కు ఏమిటంటే ఎవ్వరుకూడా భూములను కౌలుకు ఇవ్వడంలేదు. ఇచ్చినా కౌలు రుజువు కావడానికి వీలులేదు, ఏదో లోపాయికారిగా వ్యవహారాలు జరుగుతున్నాయి తప్ప బెనెంట్లు లేరు. చాలామంది తమకు వ్యవసాయం చేతకాకున్నా, బెనెన్సీ ఆక్టుకు భయపడి కౌలుకు ఇవ్వడంలేదు. ఈ కౌలుచారీ చట్టం మేలుకంటే కీడే ఎక్కువ చేసింది. భూమి యజమానులు తాము స్వయంగా వ్యవసాయం చేయకుండా, ఇంకొకరికి కౌలుకు ఇవ్వకుండా ఉండే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని ఎఫెక్టివ్‌గా ఉండేట్టు చూడాలని
పా. 7-10 మనవి చేస్తున్నాను. తరువాత లాండు సీలింగు ఏక్టు చూసినట్లయితే సీలింగు ఏక్టులో విఠల్ రెడ్డిగారు చెబుతున్నారు; ఇటీవల జనతాదళ్ దాంట్లో ఏదో వగైరాలో సీలింగు సంగతి కూడ అని. ఎక్కడో ప్రస్తావించడం కాదు. తెలుగుదేశం మేనిఫెస్టోలో కిస్టల్ క్లియరుగా మెన్షన్ చేశారు లాండు సీలింగు గురించి "Profitable conditions will be created for the upliftment of the landless poor. Loopholes in the Land Ceiling Act will be plugged and land reforms effectively implemented so that the landless may be benefitted." లూప్‌హోల్సు ఏమైనా ఉంటే ప్లగ్ చేసేస్తాము, ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేస్తాము, పేదవాళ్ళందరికి పంచిపెట్టి వాళ్ళకు లాభము చేస్తాము అని చెప్పి స్పష్టంగా మీరు మేనిఫెస్టోలో

హామీ ఇచ్చారు. గతములో చట్టములో లూప్‌హోల్స్ ఏమీ లేవు. మా మార్క్సిస్టు మిత్రులు పాత పాట ప్రకారం కాంగ్రెస్‌ని కూడ ఒక మాట అంటారు. బిల్లు వగడ్‌బందీగా పెట్టడం జరిగింది. గతములో చట్టములో లూప్‌హోల్స్ లేవు. కాని దురదృష్టవశాత్తు ఏమి జరిగింది అంటే హైకోర్టు ఆ సెక్షన్ను ఇంటర్‌ప్రెట్ చేయడంలో తమకు బాగా తెలిసి ఉండవచ్చు అధ్యక్షా. కాంట్రాక్టు గాని, ఎగ్రిమెంటు గాని అది పార్టు పెర్‌ఫార్మెన్సు కనుక జరిగి ఉన్నట్లయితే జన్యుయిన్ కనుక అయినట్లయితే వాటిని లాండు లార్డు క్రింద లెక్క వేయడానికి వీలులేదు. ఆ పొలాలను, భూములను ఎలియనేట్ చేసినట్లు లెక్క వేయమని చెప్పి హైకోర్టు అది ఇంటర్‌ప్రెటేషన్ ఇవ్వడం జరిగింది. అది చట్టానికి విరుద్ధంగా ఉన్నది. అందు చేత దీనిమీద గతములో ఉన్న ప్రభుత్వము సుప్రీమ్ కోర్టుకు అప్పీలుకు వెళ్ళింది. అపీలులో ప్రభుత్వానికి అనుకూలంగా ఇవ్వడం జరిగింది. హైకోర్టు ఇచ్చినటువంటి ఎరోనియస్ ఇంటర్‌ప్రెటేషన్ వల్ల చట్టానికి తూట్లు పడ్డాయి. సుప్రీమ్ కోర్టు మళ్ళీ ఆ తూట్లు పూడ్చింది. ఈలోగ ఆ తూట్లు నుండి చాల పొలము కొట్టుకుపోయింది. ఈ మధ్య ఆ కొట్టుకుపోయిన పొలాన్ని తిరిగి లాక్కుంటామని చెబుతున్నాము. అదే తప్ప వేరే మీరు రాడికల్‌గా ఏమి పెట్టనక్కరలేదు. హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటుకి సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటుకి మధ్యలో ఉన్న రెండు మూడు సంవత్సరాలలో దాటిపోయిన పొలాలను తిరిగి పట్టుకోడానికి కావలసిన సింగిల్ నవరణ అధ్యక్షా. ఇప్పుడు మూడు బిల్లులు పాస్ చేశారే అట్లాగే దీన్ని మూడు నిమిషాలలో పాస్ చేయవచ్చు అటువంటిది పోయి ఆరేళ్ల నుంచి ఇంకా ఏదో ఆలోచిస్తున్నారట, ఇంకా ఏదో పరిశీలిస్తామని ఈ భూసంస్కరణల మీద చిత్తశుద్ధి లేక చెప్పే మాట ఇది అని మనవి చేస్తున్నాను. ఇకపోతే రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ చూసినట్లయితే రిలీఫ్‌కి సంబంధించి ప్రాజెక్టు ఏరియాలో ఉన్నటువంటి అనేక ప్రాంతాలలో మునిగి పోయినటువంటి, ఎఫెక్టు చేసినటువంటి వారికి రిహేబిలిటేషన్ కలగ జేయనందువల్ల నానాఇబ్బందులు పడుతున్నారు, కేంద్రప్రభుత్వం క్లియరెన్సు ఇవ్వకపోవడం కూడ యిందువల్లనే జరుగుతూ ఉంది. వీటికి తగిన ప్రాధాన్యత మనం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అది ఎంతదాకా ఈ రిహేబిలిటేషన్‌లో ప్రభుత్వం అధోగతిలో ఉంది అంటే తెనాలి సబ్ జెయిలులో సంవత్సరం క్రితం అండర్ ట్రయల్ ప్రిజనరు ఒకతను చనిపోయాడు,దావులూరి వీడు కొండలు అని, అతనికి వెయ్యిరూపాయలు ఇస్తామని కలెక్టరు ఎనౌన్సు చేశాడు. ఇవ్వడానికట ఆ వద్దు క్రింద వెయిరూపాయలు లేవట జిల్లాలో, గవర్నమెంటుకి, సెక్రిటేరియట్‌కి హైదరాబాదు వ్రాశాడు. ఇప్పటికి కూడ వెయ్యి రూపాయలు రాలేదు. అతని కుటుంబము ఇంకా ఎం.ఆర్.ఓ. దగ్గరికి తిరుగుతూనే ఉన్నారు. నేను ఒక లెటరు వ్రాశాను. వ్రాసినా కూడ ఏమీ ప్రయోజనం లేకుండాపోయింది. ఈ రకంగా హోప్‌లెస్‌గా ఉంది, రిలీఫ్‌కి సంబంధించి, ఫైర్ ఏక్సిడెంటు అటువంటిది జరిగినప్పుడు ఇమీడియట్‌గా 250 రూపాయలు

ఇవ్వడం ఇదివరకు ఉండేది టెంపరరిగా. అదల్లా రు. 500 చేశారు అన్నారు కాని ఇప్పుడు ఏదో కొత్త జి.ఓ. వచ్చింది, ఇప్పుడు ఏమీ ఇచ్చే వీలు లేదు సోషల్ సెక్యూరిటీ స్కీము క్రింద గవర్నమెంటాఫ్ ఇండియా వారు రు.150 ఇస్తున్నారు. ఆ రు. 1500 క్రిందికి పొండి మీరు, మీకు ఇమీడియట్ రిలీఫ్ ఇచ్చేది లేదు అని డిసైడ్ చేశారు. మా ప్రాంతంలో మాత్రం అసలు ఏమీ ఇవ్వడంలేదు; ఫైర్ ఏక్సిడెంట్సు జరిగినా ఏదో సోషల్ సెక్యూరిటి క్రింద గవర్నమెంటాఫ్ ఇండియా వారు 15 వందలు ఇస్తే మంచిదే అది వేరే ఇస్తారు ఇస్తుంది కాస్త తీసివేయడం ఎందుకుః దీనిని మరల పునరుద్ధరించాలని మనవి చేస్తున్నాను. సి.ఎం. రిలీఫ్ ఫండు చూసినా కూడ ఫైర్ ఏక్సిడెంటు జరిగిన అటువంటి ఘోరాలు జరిగినా, నా కాన్స్టిట్యుయన్సీలో మూడు విలేజస్‌లో ఒకరోజు ఘోరముగా జరిగితే దీన్ని గురించి సబ్ కలెక్టరు, జిల్లా కలెక్టరు, కమిషనర్ ఆఫ్ లాండు రెవెన్యూ, రిలీఫ్ కమీషనరు, రివెన్యూ సెక్రటరీ ఈ నలుగురు అథారిటీలు కూడ ఏకగ్రీవంగా రిలీఫ్ ఫండు నుంచి సహాయం ఇవ్వాల్సిన అవసరం ఉందని రిపోర్టు చేస్తే దాన్ని కూడ రిజెక్టు చేశారు. ముఖ్యమంత్రి గారిని కలసి నేను అడిగితే అస్తమానం ఇస్తూ పోవడమేనా అన్నారు, మరి ఏమిటి? వాళ్లని ఉద్ధరిస్తాను అంటాడు నలుగురు అథారిటీస్ కాన్స్టాంటుగా రికమండు చేసినటువంటి కేసులను రిజెక్టు చేసేసి ఇక్కడ కూడ డిస్క్రిమినేట్ చేస్తున్నారో అసలు ఫండు లేని దివాళా స్థితిలో ఉన్నారో నాకు అర్థము కావడం లేదు. నేచురల్ కెలామిటీస్ చూసినట్లయితే ఈ సంవత్సరము 8 వ ఫైనాన్సు కమిషన్ వారు మార్జిన్‌మని 24 కోట్ల నుంచి 43 కోట్ల 65 లక్షలకు పెంచారు; ఇది చాల శుభసూచకము, మంచిది అని మనవి చేస్తున్నాను. కాని ప్రభుత్వము ఈ నేచురల్ కెలామిటీస్ వచ్చినపుడు వెంటనే ఒక తెల్లకాగితము మీద వ్రాసి పంపడం రు. 16 కోట్లు కావాలి, రు. 36 కోట్లు కావాలి, రు. 236 కోట్లు కావాలి అని, దాని వల్ల ఏమీ ప్రయోజనము లేదు. నగుబాటుపాలు అవుతున్నాము మనము. నేచురల్ కెలామిటీస్ వచ్చినపుడు మన జోనా ఫైడింగ్‌ని నమ్మాలి అంటే, మనం ముందు కొంత ఖర్చు పెట్టాలి. ఇక్కడ మనం రూపాయి ఖర్చు పెట్టకుండాను ఆ వర్కు మనం అటెండు కాకుండాను ఒక కాగితం సెంటరు ముఖాన పారేసి తరువాత కేంద్రం ఇవ్వలేదు. మమ్ములను ఏమిచేయమంటారు అనడమో లేకపొతే కేంద్రం ఇంతవరకే ఇచ్చింది, ఇంతవరకే ఖర్చు పెట్టింది అనడం బాధ్యతారహితం అయిన నటువంటి వ్యవహారం అని మనవి చేస్తున్నాను. మన జోనా ఫైడ్సుని మన సిన్సియారిటీని సందేహించడానికి కూడ అస్కారము కలుగుతుంది మనం ఏమీ ఖర్చు పెట్టకుండా కాగితము వ్రాసి ఊరుకుంటే. ఇటీవల విజయవాడ రైయట్సుకి సంబంధించి 50 లక్షల రూపాయలు ప్రధాన మంత్రి తన రిలీఫ్ ఫండ్ నుంచి ఇచ్చారు: మన రిలీఫ్ కార్యక్రమాలకు. ఇక్కడ మేము ఏదైనా రిలీఫ్‌ఇవ్వమంటే ముఖ్యమంత్రిగారు ఏదో మా కాన్స్టిట్యుయన్సీ చూసో, మా ముఖము చూసో త్రోసి పారేస్తున్నాడే; ప్రధాన మంత్రికి విజయవాడ

రెయట్సు గురించి ట్రాస్తే ఢిల్లీ రైయట్సుకు ప్రధాన మంత్రి రిలీఫ్ ఫండు నుంచి ఇచ్చింది రు. 40 లక్షలు అయితే విజయవాడ రైయట్సుకి ఇచ్చింది రు.20 లక్షలు. కాని ఇక్కడ చేసేటటువంటి వసులలో మరి ముసళి చనిపోయినప్పుడు అన్ని షా ప్స్‌బద్దలు కొట్టేశారు. ఆస్తులు నష్టము అయ్యాయి, వారికి ఏమైనా రిలీఫ్ ఫండు ఇచ్చారా: రిలీఫ్ అంటూ ఆసలు ఎటెండు అయినారా: ప్రధాని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కూడ ఇవ్వాలి ఈ రిలీఫ్. కాని డిస్క్రిమినేషన్ మాత్రము ఉండకూడదు. అట్లా డిస్క్రిమినేషన్ లేకుండా అన్ని సందర్భాలలో అందరికి చేయాలని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. అర్బన్ సీలింగు ఏక్టులో కొన్ని అపకతవకలు జరిగినాయని చెప్పి ఈ సభలోనే చర్చ కూడ రావడం వచ్చినదాని మీదట జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాము అనడం జరిగింది. జుడీషియల్ ఎంక్వయిరీ అంటే ఎవరంటే జస్టిస్ కొండయ్య గారిది. పోనీ జస్టిస్ కొండయ్య గారి ఎంక్వయిరీకి కూడ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ఏమి ఇవ్వాలి: ఇక్కడ వచ్చినటువంటి సమస్య ఏమిటీ. రామారావు గారి తాలూకు నాచారం, అట్లాగే వెంకట్రిష్ణ స్టూడియో థియేటర్లు తాలూకు ఇర్రెగ్యులారిటి ఏమిటి జరిగింది అని. ఈ సభలో జుడిషియల్ ఎంక్వయిరీ వేస్తాము అని చెప్పి ఒప్పుకుని, జుడిషియల్ ఎంక్వయిరీ గత పది సంవత్సరాలనుంచి 1976 లగాయతు ఈ సీలింగు ఏక్టు అమలు లోనికి వచ్చిన నాటి నుండి యిచ్చిన పర్మిషనులు అన్నిటిని ఎగ్జామిన్ చేసి ఎక్కడైనా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయేమో కనుక్కోమనా, ఇది ఏమిటి. దీనికి అర్థము ఉందా: ఏదైనా ఎంక్వయిరీ అంటే కంప్లెయింటు ఉండాలి. ఆరోపణ వుండాలి. కంప్లయింటు లేనిచోట ఎంక్వయిరీ ఎట్లా: కంప్లెయింట్సు ముఖ్యమంత్రి గారి ట్రాన్సాక్షన్సు మీద ఉన్నాయి. మిగతా వాటి మీద ఈ వదేళ్ళ నుంచి చేసిన వాటి మీద కంప్లెయింట్సు లేవు, ఎవిడెన్సు లేదు. క్వశ్చను చేసిన వారు లేరు. వీటి మీద ఎంక్వయిరీ ఏమిటి: వీటి మీద ఆడిట్ చేయాలి, లేక ఇనస్పెక్షన్ చేయాలి అంతే తప్ప ఎంక్వయిరీ ఎట్లా చేస్తారు: అసలు కంప్లెయింట్స్ లేనిదే. ఇది అంతా తంతు కోసము: దీనిని డైల్యూట్ చేయడం కోసం, పది ఏళ్లనుంచి వ్యవహారం కూడా ఛీఫ్ మినిస్టరు గారి వ్యవహారంలో కలిపేస్తున్నారు. అంతే కాదు ఇంకా కలిపారు. మరింత డైల్యూట్ అయిపోయి అర్థము లేకుండా పోవడం కోసం కొండయ్య గారి ఎంక్వయిరీ ఏమి చేశారంటే ఈ అర్బన్ సీలింగు ఏక్టు రాష్ట్రములో పగడ్బందీగా పని చేయడానికి ఇతర్రా ఏ సవరణలు చేయాలో ఆ సవరణలు కూడ సూచించమని దీంట్లో కలిపారు. అంటే ఏమిటి, అసలు ముఖ్యమంత్రిగారి తాలూకు ఇర్రెగ్యులారిటిస్ అన్నీ కనబడకుండా పెట్టేశారు. ఈ రకంగా చేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. పంచ పాండవులు అంటే మంచము కోళ్లు అని చెప్పి చివరకి మూడు వేళ్లు చూపించినట్లుగా ఎంక్వయిరీ వేస్తాము అని

ఎప్పి చివరికి ఇట్లాచేశారు. వారి పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు క్లీన్ అండ్ ఎఫిషీయంటు ఎడ్మినిస్ట్రేషను అని చెప్పి-"The Telugu Desam party will ermove lock, stock and barrel the discredited culture created by the Congress (I) and provide clean and efficient administration." ఇదేన క్లీన్ అండ్ ఎఫిషియంటు ఎడ్మినిస్ట్రేషన్? నాచాలమేనా? క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ 40 రూపాయలు గజము చొప్పన నీకు ప్రభుత్వ స్థలము ఇస్తే 40 తీసి వేసి 15 రూపాయలు చేస్తావా గజము, నీదగ్గర అధికారము ఉంది కదా అని, ఈరోజు రూ. 4 వేలు అమ్ముతున్నది గజము. ఇంత రభస అయినా, ఈనాడైనా నాచారం వర్మిట్ మేము ఇర్రెగ్యులర్‌గా ఇచ్చాము; అర్బన్ సీలింగు ఫర్మిషన్ అది ఇప్పుడు విత్‌డ్రా చేసుకుంటాము అని యిప్పుడైనా విత్‌డ్రా చేసుకోడు. హెడ్ ఆఫ్ ది ఎడ్మినిస్ట్రేషన్ ఇంత అన్‌క్లీన్, ఇంత కరెప్టుగా వ్యవహరిస్తూ క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ ఈ రాష్ట్రానికి ప్రసాదిస్తాను అంటే ఎట్లా నమ్మేట్లు, ఎవరు ఉంటారు క్లీనుగా? ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా? ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ న్యాయంగా ఎట్లావుంటారు? చెప్పేది నీతులు చేసేది దానికి విరుద్ధంగా చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలను ఇట్లా మోసము చేయవద్దని మనవి చేస్తున్నాను.

Mr.Chairman :— Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 14th of March, 1989.

(The House then adjourned at 7.19 p m. to meet again at 8. 30 a. m. (on Tuesday, the 14th March, 1989).